01-03Pg1exHMNWJQE:Layout 1 3/1/23 12:35 AM Page 1

నాబుక్ గత వారంరోజుల్లో బెస్ట్‌సెల్లర్స్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం fb.com/vaartha
PUBLISHED FROM SRIKAKULAM, VISAKHAPATNAM, VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM
1-3-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 29, పేజీలు : 10+6 వెల : 6.50

**అమెరికా అధ్యక్ష బరిలోకి మళ్లీ జోబైడెన్**

**అక్కడ స్కూలు ఫీజు యేడాదికి రూ.1.34 కోట్లు**

# రైతులకు గట్టి 'భరోసా'



మంగళవారం తెనాలిలో 'వైఎస్సార్ రైతుభరోసా-పిఎం కిసాన్' నగదు చెక్కును అందిస్తున్న సిఎం జగన్

**రూ.1.45 లక్షల కోట్లతో రైతు సంక్షేమం**

**నాలుగో యేడాది మూడో విడతగా రైతు ఖాతాల్లో రూ.1,090 కోట్లు జమ**

**మాండూస్ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు రూ.77 కోట్ల జమ**

**తెనాలి బహిరంగసభలో సిఎం జగన్**

**తెనాలి (గుంటూరు), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో వైకాపాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి వరుసగా నాలుగో ఏడాది మూడవ విడత వైఎస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ కింద మంగళవారం అందించిన రూ.1,090 కోట్లతో కలిపి ఈ ఒక్క పథకం ద్వారా నాలుగేళ్ల కూడ గడవకముందే రైతుకుటుంబాలకు ప్రభుత్వం అందించిన సాయం రూ.27,06 కోట్లు అని సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. రైతన్నలకు ఇచ్చిన మాటనిలబెట్టుకోవటం అంటే ఇదే అన్నారు. రైతన్నలపై మమకారం అంటే ఇదే అన్నారు. అంతేకాదు వ్యవసాయంపై ప్రేమ అంటే ఇట్టా ఉంటుందని సగర్వంగా, సవినయంగా తెలియజేస్తున్నానని సిఎం పేర్కొన్నారు. మంగళవారం తెనాలిమార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటైన బహిరంగ సభ వేదికగా వరుసగా నాలుగో ఏడాది, మూడో విడత వైఎస్సార్ రైతు భరోసా సాయంను సిఎం జగన్ విడుదల చేశారు. ఈసందర్భంగా 51.12 లక్షలమంది రైతులకు రూ.2 వేల చొప్పున రూ.1090.76 కోట్లను లాప్‌టాప్‌లో బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో జమచేశారు.. అంతేకాకుండా మాండూస్ తుఫాన్ ప్రభావంతో పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీని కూడ సిఎం విడుదల చేశారు. తెనాలి మార్కెట్ యార్డులో జరిగిన బహిరంగ సభలో రైతులను, రైతు కుటుంబాలను ఉద్దేశించి సిఎం సుదీర్ఘ ప్రసంగం చేశారు. రైతులు, ప్రజలు, అభిమానుల హర్షధ్వానాల మధ్య సిఎం ప్రసంగిస్తూ దేవుడి దయతో రైతులకు సంబంధించి రెండు మంచి కార్యక్రమాలను తెనాలి నుంచి అమలు చేస్తున్నామని, అరకోటికి పైగా రైతుకుటుంబాలకు ఈ కార్యక్రమంవల్ల ఇవాళ మంచి జరుగుతోందన్నారు. మొదటిది వరుసగా నాలుగో ఏడాదికి సంబంధించి వైఎస్సార్ రైతు భరోసా-సిఎం కిసాన్ మూడోవిడతకు సంబందించి నిధులను బటన్ నొక్కివిడుదల చేశామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ మూడుసంవత్సరాల 9 నెలల కాలంలో నాలుగో ఏడాదికి సంబందించి చివరి విడతగా రైతుభరోసానిధులను విడుదల చేయటం జరిగిందన్నారు. అంతేకాకుండా పంటనష్టపోయిన రైతులకు ఇన్‌పుట్‌సబ్సిడీ పరిహారం అందించినట్టు తెలిపారు. రైతుభరోసా కార్యక్రమంద్వారా ఏటా రూ. 12,500చొప్పున నాలుగు సంవత్సరాల్లో ≫2



## 175 సీట్లలో పోటీచేసి గెలిచే సత్తా ఉందా?

**చంద్రబాబు, పవన్‌కు సిఎం జగన్ సవాల్**

**తెనాలి (గుంటూరు), ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికల్లో 175 నియోజకవర్గాలకు 175 నియోజకవర్గాల్లో పోటీల్లో చేసి గెలిచే ధైర్యం మీకుందా?అంటూ మంగళవారం తెనాలి బహిరంగసభ నుంచి టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌కు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి సవాల్ విసిరారు. రాష్ట్రంలో పేదల ≫2





**మంత్రి పదవులకు సిసోడియా, సత్యేంద్రజైన్**

# రాజీనామా

**వెంటనే ఆమోదించిన ఢిల్లీ సిఎం కేజ్రీవాల్**

**సిసోడియాకు సుప్రీంలో చుక్కెదురు**

**సిబిఐ అరెస్టుపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం**

**ఢిల్లీ హైకోర్టుకు అప్పీలు చేయొచ్చని సూచన**

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో మంగళవారంనాడు మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. లిక్కర్ స్కాంలో ఎనిమిది నెలల క్రితం అరెస్టయిన సత్యేంద్ర జైన్‌తో పాటు ఆదివారం నాడు అరెస్టయిన ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాలు తమ పదవులకు రాజీనామా చేశారు. వీటిని ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ వెంటనే ఆమోదించారు. మరోవైపు మద్యం కుంభకోణంలో మనీష్ సిసోడియాకు సుప్రీం కోర్టులో చుక్కెదురయ్యింది.తన అరెస్టు విషయంలో జోక్యం చేసుకోవాలని, అరెస్టును ≫13

## ఐదుగురికి బెయిలు 2లో



## ఏపీ పోలవరం జరిమానా?

**రాష్ట్ర ప్రభుత్వ వైఖరిపై సుప్రీం కోర్టు అసంతృప్తి**

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. పర్యావరణ ఉల్లంఘనలపై విధించిన జరిమానా చెల్లించకపోవడంపై సీరియస్ అయింది. మీ ఇష్టం వచ్చినప్పుడు చెల్లించడానికి జరిమానా ఏమీ దానం కాదని వ్యాఖ్యానించింది.ఆదేశాలు అమలు చేయకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. పర్యావరణ ఉల్లంఘనలను ధృవీకరిస్తూ రూ.24 కోట్లు జరిమానా విధించాలని గతంలో నిపుణుల కమిటీ సూచించింది.ప్రాజెక్టు వ్యయం ఆధారంగా గతంలో రూ.242కోట్లు ఎన్జీటీ పెనాల్టీ విధించింది.ఎన్జీజీ తీర్పును సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ వేసింది.నిపుణుల కమిటీ ధృవీకరించిన జరిమానా రూ.24కోట్లను చెల్లించాల్సిందేనని 17 అక్టోబరు2022న ఏపీ ప్రభుత్వానికి ధర్మాశనం ఆదేశాలను జారీ చేసింది.ఇక రూ.242 కోట్లు జరిమానా?లేదా?అన్నదానిపై విచారణ కొనసాగిస్తామని కోర్టు తెలిపింది. జరిమానా చెల్లింపుపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జరిమానా చెల్లించకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది.



**మాజీ మంత్రి నారాయణకు**

## సిఐడి నోటీసులు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని భూముల కేసులో తెలుగుదేశం నాయకుడు,మాజీ మంత్రి పొంగూరు నారాయణకు ఆంధ్రప్రదేశ్ సీఐడీ నోటీసులు జారీ చేసింది.41ఏ సీఆర్పీసీ కింద సీఐడీ ఈ నోటీసులను ఇచ్చింది. మార్చి6న సీఐడీ విచారణకు రావాలి సీఐడీ తన నోటీసుల్లో స్పష్టం చేసింది. నారాయణతో పాటు ఉద్యోగి ప్రమీల, రామకృష్ణ హౌసింగ్ ఎండీ అంజనీకుమార్, నారాయణ కుమార్తెలు సింధూర, శరణి,అల్లుళ్ళు పునీత్, వరుణ్‌కు సీఐడీ నోటీసులు జారీ చేసింది.నారాయణ కుమార్తెలు మార్చి7న విచారణకు రావాలని సీఐడీ నోటీసుల్లో తెలిపింది.అమరావతిలో రాజధాని ఏర్పాటవుతుందన్న నేపథ్యంలో తెలుగుదేశం నేతలు రూ. 1000కోట్లుపైగా నల్లధనాన్ని మళ్ళించి 169.7ఎకరాలఅసైన్డ్ భూములను ≫2

**రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా**

# విశాఖలో గ్లోబల్ సమ్మిట్

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక రంగాన్ని విస్తృత స్థాయిలో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం తీసుకుంటున్నట్లు చర్యలకు విస్తృత ప్రచారం ఇవ్వాలని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు.ఈ దిశలో మనం చేసే ప్రచారం పెట్టుబడులను ఆకర్షించడానికి సహకరించేవిగా ఉండాలని ఆదేశించారు.రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన తద్వారా ఉపాధి కల్పన మన లక్ష్యం, ఇందుకోసం రూ.2లక్షలకోట్లు పెట్టుబడులు రాబట్టేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తున్నా మన్నారు. పారిశ్రామిక అభివృద్ధికి మనం చేస్తున్న కృషి, అందిస్తున్న సహకారానికి ఉత్తేజితులై అనేక మంది ముందుకు వస్తున్నారని తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా పంగిడిలో రూ.1000 కోట్లు పెట్టుబడితో సోలార్ గ్యాస్ తయారీ పరిశ్రమను ఏర్పాటు చేయడానికి త్రివేణి గ్లాస్ లిమిటెడ్ వరుణ్‌దాస్‌గుప్తా ముందుకు వచ్చారు.ఆయన సీఎం జగన్‌ను కలుసుకుని ఇందుకు అవసరమైన ప్రాథ మిక,మౌలిక సదుపాయాల గురించి అభ్యర్థిం చారు.గ్లాస్ ప్లాంటు ఏర్పాటు ద్వారా 2వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందని ఆయన సీఎం జగన్‌కు వివరించారు.ఇందుకు అవసరమైన సహకారాన్ని అందించడానికి సీఎం జగన్ అంగీకరించారు. పారిశ్రామీకరణ దిశలో మనం ప్రతిఅడుగు అత్యంత క్రియాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్రంలో ఏ రకమైన పరిశ్రమలు అత్యధికంగా రావడానికి అవకాశం ఉందో అన్వేషిస్తున్నాం,ఆ దిశలో ముందుకు వస్తున్న వారికి సహకారం అందిస్తున్నామన్నారు.రాష్ట్రంలో ఖనిజ సంపద పుష్కలరీతిలో ఉందన్నారు.48 రకాల ఖనిజాలు ఇక్కడ వున్నాయన్నారు.దేశంలో ప్రధాన నరేంద్రమోడీ 11 ఇండస్ట్రీయల్ కారిడార్‌ల ఏర్పా టుకు అనుమతిని ఇచ్చారన్నారు.వాటిలో మూడు రాష్ట్రానికి రావడం సాధారణ విషయం కాదన్నారు. పరిశ్రమలకు మనం అందిస్తున్న ప్రోత్సహానికి అనుగుణంగా ప్రధాని ఈ అవకాశం కల్పించార న్నారు. పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ సిస్టమ్ ద్వారా 21 రోజుల్లోనే ఇండస్ట్రీయల్ ఫర్మిట్స్ అంది స్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు విమానాశ్రయాలున్నాయన్నారు.మూడు అంతరా జ్తీయ స్థాయిలో ఉన్నాయన్నారు.త్వరలోనే కొన్ని అందుబాటులోకి వస్తాయని వివరించారు.ఆరు పోర్టులు ఉన్నా యన్నారు.అదనంగా మరి కొన్ని పోర్టులు అందు బాటులోకి వస్తాయన్నారు. ప్రతి విమానాశ్రయానికి అనుసంధానంగా జాతీయ రహ దారుల అభివృద్ధి జరగాల్సి వుందన్నారు.ఎక్కడా విమానాశ్రయాలకు తగిన రోడ్లు లేవనే మాట రాకూడదన్నారు, భావనపాడు, రామాయపట్నం పోర్టుల పనులు త్వరలో ప్రారంభమవుతాయని సిఎంకు అధికారులు వివరించారు. ఫిషింగ్ హార్బర్లు రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీప ట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్ధిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెం డర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమ డక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఒడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. విజయవాడ-బెంగుళూరు, విశాఖ షీలానగర్- సబ్బవరం,అనకాపల్లి నుంచి ఆనంద పురం రోడ్డులో ఫ్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్త యిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుం దన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారరం గంలో అత్యంత పురోగతిని సాధించిందని ≫13

**పంగిడిలో వెయ్యి కోట్లతో గ్లాస్ తయారీ పరిశ్రమ**

**విస్తృత ప్రచారం ఇవ్వాలని అధికారులకు సిఎం జగన్ సూచన**

## ఉద్యోగులపై నమ్మకం లేదా! వలంటీర్లెందుకు?

**సర్కార్‌ను ప్రశ్నించిన హైకోర్టు**

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఉద్యోగులపై నమ్మకం లేక వాలంటీర్లను పెట్టారా?అని ఏపీ ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. రాజకీయ కారణాలతో తమను లబ్దిదారుల జాబితా నుంచి తొలిగించారని గారపాడ గ్రామానికి చెందిన 26 మంది గారపాడు గ్రామానికి చెందిన వారు ఏపీ హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేసారు.ఈ అంశంపై విచారణకు హాజరైన సెర్ప్ సీఈవో ఇంతియాజ్‌ను హైకోర్టు ప్రశ్నించింది. లబ్దిదారుల ఎంపిక బాధ్యతను వాలంటీర్లుకు ఎలా అప్పగిస్తారు?గతంలో లబ్దిదారులను గుర్తించింది.ప్రభుత్వ ఉద్యోగులే కదా? వాలంటీర్లుకు జవాబుదారీతనం ఏముంటుందని ధర్మాసనం ప్రశ్నించింది.సంక్షేమ పథకాల అమలుకు తాము వ్యతిరేకం కాదన్న హైకోర్టు.వాటి అమలుకు ఎంచుకున్న విధానమే చట్టవిరుద్ధమైందని పేర్కొంది.వాలంటీర్లు పేరుతో విద్యావంతులను దోపిడి చేస్తున్నారని,చట్టం అనుమతిస్తే వాలంటీర్లు సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని సూచించింది.శాశ్వత ఉద్యోగులుగా నియమించి సర్వీసు రూల్స్ పాటించాలని పేర్కొంది.

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు

**పూర్తిస్థాయిలో సహజ వనరుల వినియోగం**

**రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వివరిస్తాం: మంత్రి అమర్నాథ్**



**విశాఖపట్నం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** వచ్చేనెల మూడు నాలుగు తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు రాష్ట్ర ప్రగతికి మరింత ముందుకు తీసుకువెళ్లబోతుందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఆ సదస్సుకు సంబంధించి మంగళవారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పారిశ్రామిక అవకాశాలు సహజ వనరులు మౌలిక సదుపాయాలు రాష్ట్రంలోని పరిశ్రమల ప్రగతిని సదుస్సులో పారిశ్రామిక వేత్తలకు విస్తారంగా చాటి చెప్పనున్నామని తెలిపారు. దేశంలోనే ఎనిమిదివ అతిపెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో 974 కిలోమీటర్లు సుదీర్ఘ సముద్ర తీరం ఉందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నామని ఆయన తెలియజేశారు. మారీటైం బోర్డు ద్వారా 15వేల కోట్ల రూపాయలతో పోర్టులు ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ఇప్పుడున్న పోర్టులకు అదనంగా నాలుగు కొత్త పోర్టులు ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేయనున్నామని అని తెలిసే తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టుకు తొలి వెసెల్ రాబోతుందని అమర్నాథ్ చెప్పారు. శంకుస్థాపన చేస్తామని భావనపాడు పోర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ప్రతి పోర్టుకు ఆనుకుని ఐదు నుంచి పదివేల ఎకరాల భూమిని పరిశ్రమల కోసం కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఫుడ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి డిమాండ్ ఉందని వెల్లడించారు హ్యాండ్లూమ్స్ అండ టెక్స్టైల్స్ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయని అని చెప్పారు. ఇదిలా ఉండగా రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడును రాబట్టేందుకు అవకాశాలు ఉన్నాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. దీనికోసం రాష్ట్రంలో 29 ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. అదేవిధంగా 646 చదరపు కిలోమీటర్ల పరిధిలో పిసిపిఐఆర్ అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించామని అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న హెచ్పీసీఎల్ ఐటీసీ ఎన్‌టిపిసి తదితర కర్మాగారాలను ప్రపంచ స్థాయిలో ఫోకస్ చేచనున్నామని ఆయన చెప్పారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం నుంచి 1,44,000 కోట్ల రూపాయల ఎగుమతులు చేశామని చెప్పారు. మూడు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అలాగే రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 2వేల ఎకరాలలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నమని ఇందులో సుమారు 40వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు.70శాతం వర్కింగ్ ఏజ్ గ్రూప్ కలిగిన ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డిపిలో ప్రథమ స్థానంలో నిలిచిందని అని చెప్పారు హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ రంగంలో ≫13

## జగనన్న విద్యా దీవెన వాయిదా

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో జగనన్న విద్యాదీవెన నిధుల జమ కార్యక్రమం వాయిదా పడింది.రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల నిర్ణయించిన తేది ప్రకారం ఈ నెల 28న అంటే ఈ రోజు ఈ కార్యక్రమం కింద 10.50లక్షల మంది విద్యార్థులకు సుమారు రూ.700కోట్లు వారి,వారి తల్లుల ఖాతాలకు జమ కావాల్సి వుంది. అయితే ప్రభుత్వం ఈ చెల్లింపుల కార్యక్రమాన్ని వాయిదా వేసింది.ఆ మేరకు రాష్ట్రంలోని అన్ని గ్రామ/ వార్డు సచివాలయాలకు సమాచారాన్ని పంపించింది.ఈ కార ్యక్రమం అమలు తేదిన త్వరలోనే ప్రకటిస్తామని తెలిపింది.ఈ కార్యక్రమం కింద ఆయా కోర్సులను అభ్యసించే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రీఎంబర్సుమెంట్‌ను చేస్తుంది. ఈ రోజునే ప్రభుత్వం రైతన్నలకు వైఎస్సార్ రైతు భరోసా,ఇన్‌పుట్ సబ్సీడీకార్యక్రమాలను చేపట్టింది. రైతన్నలకు రైతు భరోసా కింద రూ.1,090,76 కోట్లు,ఇన్‌పుట్ సబ్సీడీ కింద రూ.76.99 కోట్లు జమచేసింది.ఈ కార్యక్రమం దృష్ట్యా జగనన్న విద్యా దీవెన వాయిదా పడింది.మార్చి మొదటి వారంతంలోగాని,రెండో వారంలోగాని విద్యా దీవెన నిధులు విడుదలవుతాయని అధికారులు తెలిపారు.

## మార్కెట్‌లోకి కొత్త లేబుళ్లతో కాలం చెల్లిన చాక్లెట్లు

**హైదరాబాద్‌లో నయవంచన**

**హైదరాబాద్ (బోడుప్పల్), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** కాలం చెల్లిన వస్తువులను రీ సైక్లింగ్ చేస్తూ ప్రజల ప్రాణా లతో చెలగాటమాడుతున్న ముఠా ఎస్‌ఒటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మేడిపల్లి పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. బోడుప్పల్‌లో బొమ్మకు శాంతమ్మ గార్డెన్ ఎదురుగా ఉన్న రెడ్డి కాలనీలోని బిల్డింగ్‌లోని రెండవ అంతస్తులో రెండు రూములలో రీ సైక్లింగ్ చేస్తున్న విషయాన్నితెలుసుకున్న పోలీసులు దాడి చేశారు. కాలం చెల్లిన చాక్లెట్లు, బిస్కెట్లు, లాలీపాప్స్, చిప్స్, సబ్బులు, డిటర్జెంట్లు, మహిళలు వాడుకునే శానిటరీ ప్యాడ్స్‌కు కొత్త లేబుళ్ల వేసి మార్కెట్లలోకి విడుదల చేస్తున్నారని పోలీసులు తెలిపారు. 2020, 2021లలో కాలం చెల్లిన వస్తువులకు 2023, 2024 వరకు తేదీలు మారుస్తూ కొత్త లేబుళ్ల ప్రింట్ చేసి అమ్మకాలు చేస్తున్నారని తెలిపారు. నకిలీవస్తువులు రీ సైక్లింగ్ చేస్తున్న ప్రాంతం నుండి సుమారు 6.50లక్షల ≫2





## నేటి నుంచి విజయ పాల ధర పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** వినియోగదారుల్లో మంచి బ్రాండెడ్ ఇమేజ్ కలిగిన విజయపాల ధరలను పెంచేసారు.మార్చి1 నుంచి అంటే బుధవారం నుంచి విని యోగదారులకు విక్రయించే విజయపాల ధరలు లీటరుకు రూ.రెండు పెంచుతున్నారు. ఈ ధరలు వెంటనే అమలులోకి వస్తాయి.రైతులపాల సేకరణ ధరలు,నిర్వహణ, రవాణా ఖర్చులు పెరిగినందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు కృష్ణా పాల ఉత్పత్తిదారుల పరస్పరసహాకార సంఘం(మిల్క్ ≫2



మంగళవారం కేంద్రమంత్రి గడ్కరీని సత్కరించి జ్ఞాపిక అందజేస్తున్న వైఎస్సార్సీపీ పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి

# విశాఖ పోర్టు, భోగాపురం 6 లైన్ల కోస్టల్ హైవే వేగవంతం చేయాలి

## కేంద్రమంత్రి గడ్కరీని కోరిన ఏపీ ప్రతినిధుల బృందం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** విశాఖపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ నుంచి రుషికొండ, భీమిలి మీదుగా భోగాపురం వద్ద జాతీయ రహదారి-16ని కలుపుతూ ప్రతిపాదిత 6 లైన్ల కోస్టల్ హైవే నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్లు రాజ్యసభ సభ్యులు వైఎస్సార్సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఏపీ ప్రతినిధుల బృందం మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి ఈ విషయంపై చర్చించినట్లు తెలిపారు అనంతరం ట్విట్టర్ వేదికగా ఈ అంశంతో పాటు మరికొన్ని విషయాలను వెల్లడించారు.

**నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం రిజర్వేషన్:** విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి అడ్మిషన్లలో 25 శాతం రిజర్వేషన్ కల్పించడం అత్యంత ప్రశంసనీయమని విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి తన బ్యాక్ గ్రౌండుతో సంబంధం లేకుండా ఉచితంగా, నిర్బంధంగా విద్య నేర్చుకునే హక్కు ఉందని అన్నారు.

**విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు అందరూ ఆహ్వానితులే:** విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ప్రతి ఒక్కరూ హాజరై రాష్ట్ర ప్రగతి, అందాలను ఆస్వాదించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను ఆహ్వానించిన విషయాన్ని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందరినీ విశాఖ సదస్సులో కలుస్తానని సీఎం పేర్కొన్నట్లు తెలిపారు.

**ఏడాది బిడ్డకు గుండె మార్పిడితో పునర్జన్మ:** ఏడాది వయసు గల బిడ్డకు గుండె మార్పిడి విజయవంతంగా నిర్వహించి తిరుపతి శ్రీ పద్మావతి చిన్న పిల్లల హృదయాలయ వైద్యులు ఊపిరి పోశారని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. కేవలం నెల రోజుల వ్యవధిలో రెండు గుండె మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన వైద్యులను అభినందిస్తున్నానని ఆయన తెలిపారు.

# ఐదుగురికి బెయిలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో సిబిఐ గత ఏడాది నవంబర్ నెలలో దాఖలు చేసిన ఛార్జి షీట్‌లో నిందితులుగా వున్న ఐదుగురికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మంగళవారం బెయిలు మంజూరు చేసింది. ఈ ఛార్జిషీట్‌కు సంబంధించి సిబిఐ ఇప్పటికే అరెస్టు చేసిన అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్‌లకు రౌస్ అవెన్యూ కోర్టు బెయిలు మంజూరు చేసిన ఈడీ కేసులో వారిద్దరు వాంటెడ్‌గా వుండడంతో ఇంకా తీహార్ జై ల్లో వున్నారు. కాగా ఇదే కేసులో అరెస్టు కాకుండా వున్న హైదరాబాద్ వాస్తవ్యులు ముత్తాగౌతం, అరుణ్ రామచంద్ర పిళ్లై, ఢిల్లీకి చెందిన కుల్‌దీప్ సింగ్, నరేంద్ర సింగ్ లకు తాజాగా బెయిలు లభించింది. ఇదే కేసులో సమీర్ మహేంద్రుకు కూడా బెయిలు లభించింది. కాగా ఈ కేసులో సిబిఐ, ఈడీలు ఇప్పటి వరకు 13 మందిని అరెస్టు చేయడం తెలిసిందే.

# రైతులకు గట్టి 'భరోసా'

≫ రూ.50వేలు ఇస్తామని ఎన్నికల వేళ మాట ఇవ్వటం జరిగిందని, మేనిఫెస్టోలో పెట్టామని,అయితే మేం చెప్పినదానికంటే మిన్నగా ఏటా రూ.13,500 నాలుగు కాస్తా ఐదు సంవత్సరాలకు పెంచి ప్రతి రైతుకు రూ.50వేలకాకు.. అక్షరాల రూ.67,500 ప్రతి రైతు చేతిలో పెట్టే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. నాలుగో ఏడాదికి సంబంధించి రైతు భరోసా కార్యక్రమంలో ఇప్పటికే రెండు విడతలను సంబంధించి రూ.12,500 ప్రతి రైతుకుటుంబానికి ఇప్పటికే ఇవ్వటం జరిగిందని పేర్కొన్నారు. తొలుత మే మాసంలో రూ.7,600 , రెండో విడత అక్టోబర్ మాసంలో మరో రూ.4వేలు ఇవ్వటం జరిగిందని గుర్తుచేశారు. మూడో విడతగా రూ.2వేల చొప్పున అక్షరాలా 51.12 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,090 కోట్లను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయటం జరిగిందని సగర్వంగా, మీ బిడ్డగా తెలియజేస్తున్నానని రైతుల, ప్రజలనుద్దేశించి సీఎం అన్నారు. ఇవాళ ఇచ్చిన సాయంతో కలుపుకుంటే ఇప్పటి వరకు కేవలం వైఎస్సార్ రైతు భరోసా-పిఎం కిసాన్ ద్వారానే రాష్ట్రంలో రైతు కుటుంబాలకు నాలుగేళ్ల కాలంలోనే ఒక్కొక్కటుంబానికి అందిసాయం అక్షరాలా రూ.54వేలు అందించినట్లు అవుతుందన్నారు. వైఎస్సార్ రైతు భరోసా సాయం అందుకున్న ప్రతిరైతుకుటుంబానికికూడ వచ్చేఏడాది కూడా ఇవ్వనున్న రైతుభరోసా రూ.13,500 కలుపుకుంటే మొత్తంగా ఈ ఐదేళ్ల కాలంలో రైతు కుటుంబాలకు రూ.67,500 ఇచ్చినట్లు అవుతుందన్నారు. అదేవిధంగా నేడు అందిస్తున్న రూ.1,090 కోట్లను కూడ కలుపుకుంటే , రైతుభరోసా అనే ఒకే ఒక్క పథకంతో నాలుగేళ్ళ కూడ గడవకముందే మన రైతు కుటుంబాలకు తాను అందిస్తున్న సాయం రూ.27,062 కోట్లు అని సగర్వంగా సవినయంగా తెలియజేస్తున్నానని సిఎం ప్రకటించారు. ఇది రైతులకిచ్చిన మాట నిలబెట్టుకోవటం అంటే ఇదే అని తెలియజేస్తున్నానని అన్నారు.

**పంటనష్ట పరిహారం సంబంధించి నిధులు:** ఆయా సీజన్‌లో పంట నష్టం జరిగితే ఆ సీజన్ ముగిసేలోగా పంటనష్ట పరిహారం అందిస్తున్నామని సిఎం జగన్ పేర్కొన్నారు. మరోసారి ఆ మాట నిలబెట్టుకుంటూ , 2022 డిసెంబర్‌లో మాండస్ తుఫాన్ వల్ల పంట నష్టపోయిన 91,237 మంది రైతులకు ఇవాళ రూ.77 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని రబీ 2022 ముగియక ముందే ఇవాళ వారి ఖాతాల్లో జమ చేయనున్నామని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. నేడు జమచేసిన రూ.77 కోట్లు కలుపుకుంటే 22.22 లక్షలమంది రైతులకు కేవలం ఇన్‌పుట్ సబ్సిడీ రూపేణా రూ.1,911 కోట్లు ఇచ్చినట్లు అయ్యిందని అన్నారు.

**పంట దిగుబడిలో మెరుగుదల:** రాష్ట్రంలో ఇప్పుడు పంట దిగుబడి ఏటా 12 లక్షల టన్నుల మేకు ఆహార ధాన్యాల దిగుబడి పెరిగిన పరిస్థితులుకన్పిస్తున్నాయన్నారు. గత పాలనలో ఆహార ధాన్యాల దిగుబడి సగటున 154 లక్షల టన్నులుగా ఉండగా, నేడు ఆహార ధాన్యాల దిగుబడి 166 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. అంతేకాకుండా నాలుగేళ్ల కాలంలో ధాన్యం సేకరణ రికార్డుస్థాయిలో పెరిగిందన్నారు. గత ప్రభుత్వం హయాంలో అయిదేళ్ల కలిపి వారు సేకరించిన ధాన్యం 2.65 కోట్ల టన్నులు అయితే, ప్రస్తుత వైకాపా పాలన మూడు సంవత్సరాల 8 నెలల కాలంలోనే ధాన్యం సేకరణ 2.94 కోట్ల టన్నులను ఇప్పటికే సేకరించటం జరిగిందన్నారు. ఐదేళ్ల లో2.65 కోట్ల టన్నులు కేవలం మూడు సంవత్సరాల 8 నెలల కాలంలోనే ఇప్పటికే ఆ సంఖ్యదాటి 2.94 కోట్ల టన్నులు సేకరించినట్లు తెలిపారు. ధాన్యం సేకరణపై గత ప్రభుత్వం ఐదేళ్లలోచంద్రబాబు చేసిన వ్యయం కేవలం రూ.40,237 కోట్లు అయితే వైకాపా పాలనలోని మూడేళ్ల 8 నెలలకాలంలోనే ఖర్చుచేసింది రూ.55,444 కోట్లు అని సగర్వంగా తెలియజేస్తున్నానని అన్నారు. ఉద్యాన పంటల పరిస్థితి గమనిస్తే ప్రస్తుతం కేవలం మూడు సంవత్సరాల 8 నెలలల



మంగళవారం తెనాలిలో జరిగిన సభకు హాజరైన రైతులు, ప్రజానీకం

కాలంలోనే మొత్తంగా1,43,901 హెక్టార్లు అదనంగా ఉద్యాన పంటల విస్తీర్ణం పెరిగిందన్నారు. దిగుబడి విషయంలో గత ప్రభుత్వ హయాంలో సగటున 28 లక్షల టన్నులు మాత్రమే ఉంటే. వైకాపా పాలన వచ్చిన తర్వాత ఏటా 332 లక్షల టన్నులకు పెరిగిందన్నారు. ఏకంగా 104 లక్షల టన్నులు ఎక్కువగా నమోదవుతోందన్నారు.

**అన్యాయస్తుడు ముఖ్యమంత్రి పాలనలో ఏటా కరువే..**

ఒకసారి మనం గతం గుర్తుచేసుకోవాలని, 2014 నుంచి 2019 వరకు గత ప్రభుత్వ హయాంలో ఒక అన్యాయస్తుడు సిఎంగా ఉండేవాడని, ఆ కాలంలో ఏటా కరువే అన్నారు. కనీసం ఏటా 300 మండలాలు కరువు మండలాలుగా ప్రకటించే పరిస్థితి ఉందన్నారు.. కరువుకు కేరాఫ్ అడ్రస్ 1995 నుంచి 2004 వరకు అప్పట్లో అదే అన్యాయస్తుడే సిఎం అని, మళ్లీ 2014 -19 వరకు అప్పట్లో ఇదే అన్యాయస్తుడే సిఎం అన్నారు. ఈ అన్యాయస్తుడు సిఎం అయినా ఎపుడు ఈ పెద్దమనిషి అధికారంలో ఉన్నా, ఆయన వచ్చినపుడల్లా కరువు కూడ కచ్చితంగా వచ్చే పరిస్థితి రాష్ట్రంలో ఎపుడూ కన్పించేదనానరు. గతాన్ని చూస్తే కన్పించే నగ్నసత్యం అని అన్నారు. అలాంటి పరిస్థితి ఈ నాలుగేళ్లుగా ఎక్కడా లేదన్నారు. వైకాపా పాలనలో ఒక్క మండలం కూడ కరువు మండలంగా ప్రకటించాల్సి అవసరం లేకుండా దేవుడి దయతో పరిపాలన సాగుతోందన్నారు. ఇంత నిబద్ధతతో చేశాం కాబట్టి ఏమీ చేయని చంద్రబాబుకు, వ్యవసాయం దండగ అన్న ఆయనకు, రైతుకు ఇచ్చిన మాట తప్పిన చంద్రబాబుకు, ఆయన భజన బృందానికి, దుష్టచతుష్టయానికి, వైకాపా ప్రభుత్వ పాలనపై కడుపు మండిపోతోందన్నారు. కడుపు మంటకు మందులేదని, అసూయకు అసలే మందులేదని అన్నారు. ఇది పేదల ప్రభుత్వమని, రైతుల ప్రభుత్వమని చెబుతూ, చంద్రబాబుది పెత్తందార్లపార్టీ అని వ్యాఖ్యానించారు.

**ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ వినతి మేరకు తెనాలికి సిఎం వరాలు**

తొలుత స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ, తెనాలి నియోజకవర్గానికి సంబంధించి ఎస్సీ కాలనీల్లో శ్మశానవాటిక స్థలం కావాలని దాని కోసం రూ.9 కోట్లు ఖర్చువుతుందని తెలపగా, వెంటనే ఆ నిధులు మంజూరు చేస్తున్నానని సిఎం జగన్ ప్రకటించారు. షాదీ ఖానా కోసం ముస్లిం సోదరులంతా అడుగుతున్నారని తెనాలిలో షాదీఖానా కోసం రూ.4కోట్లు మంజూరు చేస్తున్నామన్నారు. అదేవిధంగా కొల్లిపరలో అగ్రికల్చర్ మినీ మార్కెట్ యార్డు కోసం భూములు కొనుగోలుకు మరో రూ.5కోట్లు, దుగ్గిరాల-కొల్లిపర రోడ్డును విస్తరణకు రూ.10కోట్లు, తెనాలిలో మునిసిపాలిటీ నూతన భవన నిర్మాణం కోసం రూ.5కోట్లు మంజూరు చేస్తున్నట్టు ప్రకటిస్తూ, తెనాలి ప్రజలకు మంచి జరగాలని మనసారా కోరుకుంటున్నానని సిఎం జగన్ పేర్కొన్నారు.

# సిఐడి నోటీసులు

≫ కొనుగోలు చేసినట్లు అభియోగాలు వెలుగు చేసాయి. వీటిని వారి,వారి సిబ్బంది,పనిమనుషుల పేరుతో కాజేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి, అయితే వీటిని టీడీపీ నేతలు ఖండించిన సీఐడీ విచారణలో ఆరోపణలను బలపర్చే పలు ఆధారాలు లభించినట్లు సమాచారం. ఎన్‌స్పైర అనే షెల్ కంపెనీ పేరుతో అక్రమాలకు పాల్పడినట్లు అభియోగాలు. భూముల స్కామ్‌లో మాజీ మంత్రి నారాయణపైన,ఆయన కుటుంబ సభ్యులపైన సీఐడీ పలు అభియోగాలు మోపింది. ఈ క్రమంలో ఆయనకు సీఐడీ నోటీసులు జారీ చేసింది.

# కాలం చెల్లిన చాక్లెట్లు

≫విలువ చేసే వస్తువులను స్వాధీనంచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ వస్తువుల సేకరణ కోటీ ప్రాంతం నుండి జరుగుతున్నట్లు తెలిసిందన్నారు. ఇందులో జైన్ కుటుంబానికి చెందిన వ్యక్తి ఉన్నట్లు అక్కడ పనిచేస్తున్న కార్మికులు తెలిపారన్నారు. ముగ్గురు కార్మికులను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ప్రధాన నిందితుడు జైన్‌తోపాటు మరో ఇద్దరు కార్మికులు పరారీలో ఉన్నారన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**1-3-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె శతభిషం
దశమి పూర్తి; మృగశిర ఉ.11-48
వర్జ్యం రా.08-55 ల 10-39
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** జాయింటు వ్యవహారాలు పరిష్కారమవుతాయి.

**వృషభం:** విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. సమస్యలుంటాయి.

**మిథునం:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** శుభ కార్యాలకు అనుకూలం. శుభ వార్తలు వింటారు.

**సింహం:** శత్రువుల వల్ల సమస్యలు వచ్చే అవకాశం. ప్రయాణ సూచన.

**కన్య:** శుభ కార్యాల గురించి చర్చిస్తారు. రుణాలు చేస్తారు.

**తుల:** రుణాలు లభిస్తాయి. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**వృశ్చికం:** వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది, ప్రశంసలు లభిస్తాయి.

**ధనస్సు:** వృత్తి వ్యాపారస్తులకు ఆర్థికంగా బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**మకరం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ఆర్థికంగా బాగుంటుంది.

**కుంభం:** అదనపు ఆదాయానికై అన్వేషిస్తారు. సంతానం వల్ల సమస్యలు.

**మీనం:** ప్రయత్నాలు ఫలిస్తాయి. శుభ కార్యాలకు అనుకూలమైన సమయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# 175 సీట్లలో పోటీచేసి గెలిచే సత్తా ఉందా?

≫ ప్రభుత్వానికి, పెత్తందార్లపార్టీకి మధ్యయుద్ధం జరుగుతోందన్నారు. ప్రజలంతా ఆలోచన చేయాలని అన్నారు. మంగళవారం తెనాలిమార్కెట్ యార్డు ఆవరణలో ఏర్పాటైన బహిరంగ సభలో సిఎం ఉద్వేగంగా ప్రసంగించారు. వైకాపా ప్రభుత్వ పాలనలో మీకుటుంబంలో మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు తోడుగా ఉండండి అని ప్రజలనుద్దేశించి కోరారు.. ఇచ్చిన మేనిఫెస్టోలో 98.5 శాతం హామీలను నెరవేర్చగలిగామని గర్వంగా చెప్పగలుతున్నానని అన్నారు. మీ బిడ్డ మిమ్మల్ని ఓటు అడగటానికి ముందుకొస్తున్నాడని అన్నారు. రైతులకు ఒకే ఒక మాట చెబుతున్నానని, రాష్ట్రంలో ఇవాళ యుద్ధం జరుగుతోందన్నారు. రైతులను వంచించిన చంద్రబాబు ఒకవైపు ఉంటే.. రైతన్నకు అండగా ఉంటున్న వైకాపా ప్రభుత్వం మరోవైపు ఉండి యుద్ధం చేస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో యుద్ధం కరువుతో ఫ్రెండ్‌షిప్ ఉన్నచంద్రబాబు, వరుణదేవుడి ఆశీస్సులున్న వైకాపా ప్రభుత్వానికి మధ్య యుద్ధం జరుగుతోందని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యుద్ధం గజదొంగల ముఠా చేసేది దోచుకో, పంచుకో. తినుకో.. డిపిటి ఈ స్కీమ్‌ను సృష్టించిన చంద్రబాబుకు, గ్రామరూపురేఖలను మారుస్తూ గ్రామ సచివాలయాలు, గ్రామవాలంటీర్లు, ఆర్బీకేలు, ప్రభుత్వ బడుల్లో ఇంగ్లీషుమీడియం చదువులు, విలేజ్ క్లినిక్‌లు, రాబోతున్న డిజిటల్ లైబ్రరీలు, ఇలాంటి వాటి ద్వారా గ్రామ స్వరూపాన్ని మారుస్తూ ఎక్కడా లంచాలు లేకుండా, ఎక్కడా వివక్ష లేకుండా ఏ ఒక్క అర్హుడు కూడ మిస్ కాకూడదనే ఉద్దేశ్యంతో సోషల్‌ఆడిట్ కోసం అర్హుల జాబితాను ప్రదర్శించి, వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థ ద్వారా పేదలకు అక్షరాలా రూ.1.93లక్షల కోట్లు డిబిటీగా కేవలం ఒక్క బటన్ నొక్కటం, నేరుగా నా అక్కచెల్లెమ్మల బ్యాంక అకౌంట్లలోకి డబ్బులు జమచేశామని, లక్షా 93 వేల కోట్లు డిబీటీగా ప్రతి అక్కచెల్లెమ్మల కుటుంబానికి అందించిన వైకాపా ప్రభుత్వానికి మధ్య ఇవాళ యుద్ధం జరుగుతోందన్నారు. అప్పట్లో చంద్రబాబు హయాంలో బటన్ నొక్కే స్కీమ్‌లు ఎందుకులేవో ఆలోచన చేయండని అన్నారు. అప్పట్లో ఆడబ్బులన్నీ ఎవడి జేబుల్లోకి వెళ్లాయో గట్టిగా ఆలోచన చేయండి అని అన్నారు. మీ బిడ్డ ఏరోజూ ఎవరిపైన ఆధారపడలేదని, మీ బిడ్డ అధారపడింది.. ఒక్కటే ఒకటి అని మంచి చేశాం.. ఆ మంచి జరిగిందని మీకు అన్పిస్తే మీ బిడ్డకు తోడుగా ఉండండి అనిమాత్రమే కోరుకుంటాడని అన్నారు. మీ బిడ్డ ఆధారపడేది దేవుడి దయమీద, ప్రజల చల్లని ఆశీస్సుల మీద మాత్రమే ఆధారపడతాడని అన్నారు. అందుకే మీ బిడ్డకు భయం లేదని, 175కు 175 నియోజకవర్గాలు టార్గెట్ అని అడుగులు వేస్తున్నాడని అన్నారు. తాను సవాల్ విసురుతున్నానని, చంద్రబాబుకు, దత్తపుత్రుడుకు సవాల్ విసురుతున్నానని. 175 నియోజకవర్గాలకు 175 నియోజకవర్గాలు పోటీచేసి గెలిచే ధైర్యం మీకుందా? అని సవాల్ విసురుతున్నానని అన్నారు. ఆ ధైర్యం వాళ్లకు లేదని, కారణం ఏమంటే ఏ రోజూ వారి జీవితాల్లో వారు ప్రజలకు చేసిన మంచి పనిచేయలేదు కాబట్టే వారికా ధైర్యం లేదన్నారు. రాబోయే రోజుల్లో కుట్రలు ఇంకా ఎక్కువ కన్పిస్తాయని, రాజకీయాల్లో అన్యాయాలు ఇంకా ఎక్కువుగా కన్పిస్తాయన్నారు. అన్నీ గమనించాలని అన్నారు. మీ ఇంట్లో మంచి జరిగిందా? లేదా? అన్నదే ప్రామాణికంగా తీసుకోవాలన ఇకోరారు. మంచి జరిగి ఉంటే, మీ బిడ్డకు మీరే సైనికులుగా తోడుగా నిలబడండి.. అని అడుతున్నానని సిఎం పేర్కొన్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:28/02/23

| DAY - SINGAM SERIES Dr No:176 | DAY - KUIL SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 572973 | 1st Prize Rs.100000/- 173652 |
| 2nd Prize Rs.7000/- 27541 | 2nd Prize Rs.7000/- 85041 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08382 13175 15159 29102 32817 | 17603 17712 18680 21053 50768 |
| 61158 65076 74923 88205 91726 | 53863 64238 73967 93081 97345 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0569 1079 2218 2781 2882 6202 7787 | 0132 0634 0959 1363 2784 4791 5902 |
| 8578 9187 9567 | 8459 9054 9236 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0420 0510 1781 1804 2375 4536 6016 | 1011 1469 2494 4204 4775 6006 6464 |
| 6217 7139 9418 | 8054 9548 9573 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0071 1289 2411 4632 5945 6886 9193 | 0118 1735 3365 5187 6413 7917 9181 |
| 0109 1292 2467 4650 5958 6956 9291 | 0134 1811 3394 5192 6467 8019 9283 |
| 0155 1425 2630 4887 6084 7041 9327 | 0178 1836 4003 5349 6506 8221 9403 |
| 0243 1620 2708 4925 6086 7672 9428 | 0243 1855 4205 5371 6601 8290 9440 |
| 0260 1648 2936 4968 6128 7695 9626 | 0270 1985 4341 5376 6681 8324 9497 |
| 0341 1654 3193 4975 6136 7995 9647 | 0665 2223 4380 5740 6714 8353 9651 |
| 0465 1867 3374 5209 6225 8183 9813 | 0692 2278 4524 5756 6826 8457 9670 |
| 0527 1885 3399 5361 6398 8265 9875 | 0741 2646 4545 5858 7004 8584 9685 |
| 0566 1942 3444 5368 6465 8268 9923 | 1193 2675 4559 5969 7320 8747 9869 |
| 0651 1949 3634 5398 6499 8279 9933 | 1357 2777 4727 6021 7321 8771 9913 |
| 0711 2166 3969 5486 6542 8496 | 1477 3059 4746 6118 7348 8796 |
| 0797 2308 4018 5712 6550 8764 | 1521 3222 4773 6188 7471 8846 |
| 0960 2341 4140 5714 6637 8997 | 1528 3241 4802 6208 7491 8880 |
| 1113 2368 4152 5831 6695 9041 | 1594 3252 4865 6299 7540 8888 |
| 1212 2385 4186 5865 6706 9123 | 1627 3347 4909 6363 7828 8916 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:28/02/23

| DAY - ROSA SERIES Dr No:176 | DAY - DEAR SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.100000/- 432941 | 1st Prize Rs.100000/- 342168 |
| 2nd Prize Rs.7000/- 27158 | 2nd Prize Rs.7000/- 92063 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05356 36730 42409 56817 60875 | 02292 18505 20851 23488 45617 |
| 82726 84531 88614 91143 97088 | 51983 56307 68264 80190 87606 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0934 1044 2451 2905 5311 5891 7770 | 1211 1695 3330 5279 5434 5877 6729 |
| 7843 8351 8364 | 7956 8134 9880 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1030 3648 4602 5015 5059 6265 6383 | 0177 1201 2050 2348 2371 4196 6485 |
| 6592 8115 8434 | 8065 8352 9093 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0085 1925 2924 4388 6257 7892 9268 | 0146 1117 2927 4495 6041 7366 8749 |
| 0194 2022 2939 4475 6424 7930 9308 | 0218 1380 3107 4599 6050 7435 8895 |
| 0361 2048 3013 4616 6581 7947 9341 | 0323 1637 3163 4834 6160 7579 8956 |
| 0413 2049 3014 4753 6670 7958 9364 | 0522 1816 3201 4914 6172 7676 9054 |
| 0421 2126 3069 4816 6743 8167 9513 | 0542 1914 3315 5022 6256 7694 9454 |
| 0528 2127 3242 5064 6774 8171 9525 | 0546 1920 3374 5162 6275 7699 9479 |
| 0736 2152 3583 5071 6844 8194 9593 | 0550 2073 3415 5185 6665 7765 9833 |
| 0748 2153 3680 5139 6897 8555 9635 | 0655 2140 3722 5203 6710 7843 9877 |
| 0765 2185 3742 5650 6925 8602 9972 | 0693 2225 3909 5272 6725 7932 9890 |
| 1107 2225 3776 5662 6928 8920 9982 | 0776 2353 3945 5439 6866 7940 9961 |
| 1128 2244 4067 5924 6932 8981 | 0778 2570 3965 5753 6901 7974 |
| 1265 2309 4144 5964 7134 9087 | 0790 2706 4378 5777 6933 8227 |
| 1352 2494 4260 6127 7576 9123 | 0916 2753 4418 5825 7113 8543 |
| 1589 2793 4336 6177 7739 9224 | 0947 2822 4435 5869 7281 8692 |
| 1800 2806 4384 6231 7785 9249 | 0949 2826 4473 5961 7322 8721 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:28/02/23

| DAY - THANGAM SERIES Dr No:176 | DAY - VAIRAM SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.100000/- 638794 | 1st Prize Rs.50000/- 256115 |
| 2nd Prize Rs.7000/- 10045 | 2nd Prize Rs.7000/- 24682 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03330 10170 27936 44859 48366 | 04361 12792 21995 35749 38340 |
| 54298 55532 57089 62653 73699 | 40916 41250 43465 77885 87924 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0478 2424 3277 3422 3658 5300 6808 | 0956 3851 3995 4551 6123 6201 6674 |
| 9087 9121 9126 | 6756 6792 9909 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0154 0261 2421 3638 4500 4547 4699 | 1623 2783 2865 3245 3247 5524 5551 |
| 5503 7304 9841 | 6754 6884 9523 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0284 1669 2975 4325 5862 7698 9119 | 0065 1280 2536 4096 5702 7552 9163 |
| 0290 1715 3018 4378 5950 8029 9148 | 0116 1301 2551 4206 5716 7587 9210 |
| 0305 1812 3093 4768 6143 8044 9475 | 0181 1425 2557 4242 6150 7641 9237 |
| 0414 1888 3275 4875 6233 8166 9521 | 0310 1473 2721 4339 6269 7776 9293 |
| 0844 1911 3324 4936 6246 8181 9642 | 0486 1591 2771 4469 6290 7905 9419 |
| 0863 2264 3381 5228 6269 8389 9731 | 0539 1783 2786 4502 6516 8044 9553 |
| 0930 2307 3426 5272 6365 8420 9805 | 0548 1835 2866 4623 6528 8194 9610 |
| 1065 2362 3476 5287 6478 8478 9956 | 0594 1911 2992 4806 6600 8524 9656 |
| 1143 2410 3511 5288 6748 8497 9957 | 0771 2106 3063 5029 6757 8566 9684 |
| 1189 2429 3590 5448 6896 8582 9971 | 0822 2182 3069 5205 7050 8571 9800 |
| 1324 2503 3608 5618 6982 8615 | 0862 2226 3706 5257 7078 8672 |
| 1355 2597 3726 5655 7050 8827 | 0952 2266 3733 5273 7183 8819 |
| 1366 2671 3886 5702 7075 8932 | 0968 2379 3787 5444 7365 8900 |
| 1448 2745 3929 5732 7250 9009 | 1145 2426 3936 5604 7457 8970 |
| 1543 2776 3995 5820 7683 9024 | 1172 2491 4062 5696 7551 8996 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:28/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:176 | DAY - MANI SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 227931 | 1st Prize Rs.50000/- 791794 |
| 2nd Prize Rs.7000/- 94129 | 2nd Prize Rs.7000/- 90657 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 06318 08798 11782 12693 56956 | 09996 10287 17132 33834 74901 |
| 63380 70880 80010 81121 90690 | 75636 76637 80678 92016 99245 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0347 0660 0822 4104 5546 5727 6080 | 0715 3984 4200 4780 5088 6769 6776 |
| 7480 7874 9532 | 7345 8285 8765 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0180 0541 0751 1091 1219 6851 7052 | 0549 0581 0823 0959 1468 6188 6464 |
| 8000 8081 9666 | 7131 7925 7992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1603 3295 5003 6846 8256 9209 | 0037 1387 2682 4313 5645 6588 8668 |
| 0116 1751 3314 5037 6959 8272 9236 | 0169 1486 2786 4335 5658 7060 8682 |
| 0428 1779 3325 5076 7011 8279 9295 | 0216 1760 2850 4526 5686 7085 8758 |
| 0554 1840 3432 5081 7086 8327 9433 | 0322 1804 3094 4591 5689 7232 8787 |
| 0557 2139 3533 5348 7141 8380 9505 | 0351 1826 3188 4628 5728 7295 8926 |
| 0731 2387 3695 5411 7290 8385 9633 | 0355 1828 3320 4747 5738 7307 9070 |
| 0784 2523 3706 5514 7440 8472 9831 | 0466 1893 3321 4772 5793 7371 9271 |
| 0902 2680 3825 5529 7451 8484 9922 | 0514 1896 3396 4867 5794 7395 9586 |
| 0943 2714 3980 5537 7499 8667 9939 | 0902 2195 3440 4908 5823 7761 9758 |
| 0966 2795 4111 6094 7591 8690 9973 | 1003 2256 4045 4982 5835 8117 9901 |
| 1160 2847 4112 6125 7613 8878 | 1004 2263 4046 5064 5931 8131 |
| 1161 2849 4386 6180 7656 9033 | 1017 2392 4068 5065 6013 8237 |
| 1278 3056 4575 6597 7665 9035 | 1064 2508 4115 5215 6028 8242 |
| 1284 3109 4673 6610 7997 9130 | 1089 2550 4265 5486 6171 8517 |
| 1558 3141 4785 6620 8170 9205 | 1298 2658 4286 5548 6307 8531 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:28/02/23

| DAY - KUMARAN SERIES Dr No:176 | DAY - VISHNU SERIES Dr No:176 |
|---|---|
| 1st Prize Rs.50000/- 524953 | 1st Prize Rs.50000/- 635747 |
| 2nd Prize Rs.7000/- 48530 | 2nd Prize Rs.7000/- 73426 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04057 04478 11103 12556 18035 | 03526 11219 14925 22090 27291 |
| 18188 44481 68804 89813 90041 | 57725 60600 70299 90367 99019 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 0976 3507 3809 6330 6813 7134 | 0243 0610 2091 3056 3797 3942 4483 |
| 7759 7836 8344 | 7400 7814 7968 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0994 1060 3601 4173 5463 6435 6754 | 0370 0385 0422 0858 1355 2559 4962 |
| 6860 8649 9186 | 6534 7017 8561 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0167 1305 2378 4480 6306 7852 8947 | 0067 2197 3876 5419 6901 7852 8976 |
| 0196 1316 2405 4503 6558 7867 8966 | 0109 2410 4055 5499 7073 7856 9162 |
| 0204 1341 2422 4531 6589 7987 8985 | 0254 2530 4150 5637 7081 7868 9267 |
| 0486 1358 2914 4557 6705 8008 9071 | 0328 2650 4180 5709 7180 7886 9499 |
| 0589 1481 3054 4677 6732 8063 9379 | 0345 2689 4238 5777 7192 7973 9540 |
| 0636 1723 3186 5025 6823 8145 9614 | 0374 2691 4268 5818 7205 8088 9573 |
| 0699 1750 3588 5312 6919 8362 9806 | 0551 2694 4314 6231 7257 8159 9611 |
| 0729 1864 3754 5354 7101 8370 9839 | 0723 2728 4750 6233 7600 8166 9708 |
| 0783 1904 3782 5400 7110 8588 9899 | 0908 2942 4901 6237 7639 8298 9941 |
| 0787 1926 4215 5586 7177 8627 9974 | 0947 3103 5058 6249 7641 8573 9944 |
| 0841 1967 4242 5820 7235 8631 | 0990 3141 5113 6264 7672 8611 |
| 1153 2009 4243 6074 7490 8680 | 1449 3434 5229 6332 7697 8627 |
| 1218 2183 4396 6086 7508 8755 | 1924 3449 5378 6711 7702 8653 |
| 1237 2212 4415 6114 7697 8761 | 1996 3542 5399 6874 7767 8790 |
| 1265 2257 4460 6136 7741 8847 | 2150 3844 5401 6894 7804 8837 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:28/02/23

| SWARNALAXMI SERIES Dr No:176 | DAY - LION SERIES Dr No:35 |
|---|---|
| 1st Prize Rs.50000/- 454605 | 1st Prize Rs.50000/- 831946 |
| 2nd Prize Rs.7000/- 98345 | 2nd Prize Rs.7000/- 75112 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19505 21617 32236 32787 43951 | 18750 29215 31244 42481 53422 |
| 54895 65536 76335 87102 87816 | 64333 75331 75860 86873 97366 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0954 2622 4436 5503 6927 6981 7279 | 1397 2097 3271 3496 4920 6077 7510 |
| 7696 8210 9291 | 7644 9156 9484 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0512 2094 2368 3718 4387 5028 5197 | 0018 0521 0872 1742 4767 4955 5412 |
| 6006 8679 9741 | 5730 6796 8035 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0030 1198 2676 4594 5996 7461 8986 | 0146 1174 3029 4120 5827 7647 9270 |
| 0045 1504 2793 4649 6088 7672 9264 | 0275 1272 3329 4246 5954 8026 9314 |
| 0084 1553 2873 4698 6537 7695 9447 | 0290 1353 3380 4320 6039 8119 9673 |
| 0110 1676 2917 4752 6538 7852 9476 | 0305 1473 3411 4379 6086 8165 9735 |
| 0129 1882 3040 4823 6554 7935 9501 | 0336 1689 3435 4612 6087 8216 9813 |
| 0227 2048 3173 4850 6565 7941 9685 | 0379 2195 3534 4655 6266 8464 9818 |
| 0425 2161 3351 5123 6760 8079 9736 | 0477 2541 3709 4844 6417 8567 9848 |
| 0517 2178 3541 5191 6797 8133 9828 | 0483 2676 3775 4896 6890 8720 9851 |
| 0703 2320 3592 5203 6893 8174 9846 | 0490 2697 3806 5219 6900 8786 9881 |
| 0712 2369 3832 5502 6966 8204 9952 | 0514 2714 3850 5426 7162 8790 9904 |
| 0829 2477 3923 5600 7113 8240 | 0541 2746 3859 5500 7203 8813 |
| 0931 2534 3987 5735 7234 8243 | 0560 2775 3894 5588 7325 8893 |
| 0948 2550 4035 5745 7268 8316 | 0966 2858 3942 5683 7497 8897 |
| 1021 2652 4094 5876 7316 8386 | 0983 2908 3995 5699 7508 9212 |
| 1138 2654 4428 5954 7402 8941 | 1004 2942 4045 5741 7576 9235 |

# నేటి నుంచి విజయ పాల ధర పెంపు

≫యూనియన్) మేనేజింగ్ డైరెక్టర్ కొల్లి ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆరు రకాల ప్యాకెట్లుకు మాత్రమే పెరిగిన ధర వర్తిస్తుందన్నారు. ఇకపై ఇప్పటి వరకు అరలీటరు విజయలోఫ్యాట్(డీటీఎం) ప్యాకెట్టు ధర రూ.26 ఉండగా ఇకపై రూ.27కి విక్రయిస్తారు. ఎకానమీ(టీఎం) పాల ధర రూ.28కి బదులు రూ.29కి, ప్రీమియం(స్టాండర్డ్) రూ.30కి బదులు రూ.31కి, స్పెషల్(ఫుల్‌క్రీమ్) రూ.35కి బదులు రూ.36కి, గోల్డ్ ప్యాకెట్ రూ.36కి బదులుగా రూ.37కు. టీ-మేట్ రూ.33కి బదులు రూ.34కి పెరిగినట్లు తెలిపారు. పెరుగు, చిన్నపాల ప్యాకెట్లు, ఇతర పాలపదార్థాల విక్రయ ధరల్లో ఎటువంటి మార్పులేదని తెలిపారు. నెలవారీ పాలకార్డుదారులకు మార్చి 9 వరకు పాత ధరలే వర్తిస్తాయని వెల్లడించారు.

## ప్రిన్సెస్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయ్‌కి
# సనాతన ధర్మభారతీ స్ఫూర్తి పురస్కారం
## రేపు తిరుపతిలో ప్రదానం

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** సేవ్ టెంపుల్ భారత్,వేద విజ్ఞాన సమితి సంయుక్తంగా ప్రఖ్యాత రచయిత్రి,సనాతన ధర్మానికి నిరంతర సేవ చేస్తున్న ప్రిన్సెస్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయ్ సనాతన ధర్మభారతీ స్ఫూర్తి పురస్కారం అందిస్తుంది. ప్రిన్సెస్ అశ్వతి తిరుణల్ గౌరీ లక్ష్మీబాయ్ కేరళలోని ట్రావన్‌కోర్ రాజసంస్థానంకు చెందిన వారు. తిరువనంతపురం శ్రీపద్మనాభస్వామి దేవాలయానికి వంశపారంపర్య సభ్యులుగా ఉన్నారు. తిరుపతిలో మార్చి 2న విశాఖ శారదాపీఠం శ్రీస్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి, శ్రీస్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారి చేతుల మీదుగా పురస్కారాన్ని, అనుసరణగా మహా సత్కారాన్ని అందుకుంటారు. సేవ్ టెంపుల్ భారత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్, అకాడమీ ఆఫ్‌ఫైనార్ట్స్‌కు చెంది ప్రొఫెసర్ కృష్ణమాచార్యులు, కెఆర్‌హరిహరన్(బీమాస్ అశోక్), ఎస్. కొదండరాములు ఈ విషయాన్ని ఇక్కడ వెల్లడించారు. సనాతన ధర్మభారతీ స్ఫూర్తి పురస్కార ప్రధాన కార్యక్రమానికి స్పీకరు తమ్మినేని సీతారామ్, ఏపీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఆర్కె రోజా, వైవి సుబ్బారెడ్డి, టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి, శాసన సభ్యులు బి.కరుణాకర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, పి,బాబు, కాణిపాకం వరసిద్ధి వినాయక దేవస్థానం చైర్మన్ మెహన్‌రెడ్డి, శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ శ్రీనివాసులు, బిజెపి అధికార ప్రతినిధి భానుప్రకాశ్ తదితరులు పాల్గొంటారు.


## FORM - IV
(See Rule 8)

1. Place of Publication : AGA Publications Limited
D.No. 1 -187,
Kushalpuram,
Srikakulam Dist.
PIN: 532005
2. Periodicity of its publication : Daily
3. Printer's Name : Dr.Gireesh Sanghi
Nationality : Indian
Address : 396, Lower Tank Bund Hyderabad - 500 080.
4. Publisher's Name : Dr.Gireesh Sanghi
Nationality : Indian
Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080.
5. Editor's Name : Sai Baba Damerla
Nationality : Indian
Address : 396,Lower Tank Bund Hyderabad - 500 080.
6. Names & Addresses of individuals, who own the Newspaper & Partners or Shareholders holding more than 1% of the total capital. : AGA PUBLICATIONS LIMITED
396,Lower Tank Bund
Hyderabad - 500 080.
i) Dr. Giresh Kumar Sanghi
1-144, Omar Khan Diara,
Sanghinagar, Hayathnagar(M)
R.R.Dist - 501 511, Telangana.
ii) Smt. Alka Sanghi,
1-143, Sanghinagar,
R.R.Dist-501 511, Telangana
iii) Gaurav Sanghi,
Omar Khan Diara, Sanghinagar,
Koheda, R.R.Dist, Hyd-501 511,
Telangana
iv) Aashish Sanghi,
Omar Khan Diara, Sanghinagar,
Koheda, R.R.Dist, Hyd-501 511,
Telangana

I, Dr. Gireesh Sanghi, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 01.03.2023

Sd/-
Dr. GIREESH SANGHI
(Signature of Publisher)

## అభివృద్ధి నా అజెండా, సంక్షేమం జగనన్న లక్ష్యం

### శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** అభివృద్ధి నాఅజెండా. ప్రజాసంక్షేమం, పథకాల అమలు, నిరుపేదలనుఆదుకోవటం జగనన్న లక్ష్యం. నాపై ఎంతో నమ్మ కంతో సుమారు 40వేల మెజారిటితో గెలిపించి ప్రజల బాగోగులు, వారిని కంటికి రెప్పలా కాపాడుకోవటం తన బాధ్యత అని శాసనసభ్యుడు బియ్యపు మదు సూధనరెడ్డి అన్నారు. సోమవారం శ్రీకాళహస్తి నియోజకవర్గ టైలర్స్ అసోసియేషన్ సారధ్యంలో ఏర్పాటు చేసిన సభకు ముఖ్యఅతిధిగా విచ్చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్టైలర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షణలో సభనునిర్వహించుకున్నారు.


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఫీల్డ్ జనరల్ మేనేజర్ వారి కార్యాలయం
డి.నెం.47-7-30/2, 2వ అంతస్తు, మోహన్ మ్యాన్షన్, 4వ లేను, ద్వారకానగర్, విశాఖపట్నం-530016

**IT అసెట్స్ యొక్క AMC కోసం టెండర్ నోటిఫికేషన్**

బ్యాంక్ యొక్క విశాఖపట్నం జోన్ పరిధిలోని వివిధ శాఖలకు మరియు కార్యాలయాలలో ఇన్‌స్టాల్ చేసిన IT అసెట్స్ (పర్సనల్ కంప్యూటర్స్, ప్రింటర్స్ & స్కానర్స్) యాన్యువల్ మెయింటినెన్స్ కాంట్రాక్ట్ కొరకు 01.04.2023 నుండి 31.03.2024 కాలానికి సీల్డ్ కోటేషన్లను యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయం, విశాఖపట్నం వారు ఆహ్వానించడమైనది. అభ్యర్థనకు ప్రతిపాదన ఫార్మాట్‌లు మరియు నియమనిబంధనలతో బిడ్ ఫార్మాట్‌లను www.unionbankofindia.co.in (లేదా) https://etenders.gov.in వెబ్‌సైట్ల నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. సీల్డ్ కోటేషన్లను మా జోనల్ కార్యాలయంలో **తేది 16.03.2023, సా॥ 04.00 గం॥లోపు** సమర్పించవలెను. చిరునామా: యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఫీల్డ్ జనరల్ మేనేజర్ కార్యాలయం, విశాఖపట్నం, డి.నెం.47-7-30/2, 2వ అంతస్తు, మోహన్ మ్యాన్షన్, 4వ లేను, ద్వారకానగర్, విశాఖపట్నం-530016, ఆంధ్రప్రదేశ్.

ఏ కారణం చూపకుండానే ఏదైనా ఆఫర్‌ని అంగీకరించే లేదా తిరస్కరించే లేదా టెండర్‌ను రద్దు చేసే హక్కు బ్యాంక్‌కి ఉంది.

సం/- జోనల్ హెడ్


## ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం జగన్ కుట్ర రాజకీయం

### అప్రజాస్వామిక సిఎంకు గుణపాఠం చెప్పాలంటే పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించండి: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన వారిని గెలిపిం చుకునేందుకు అధికారులను అడ్డుపెట్టుకుని కుట్రలు కుతంత్రాలతో వ్యవహరిస్తున్నాడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ విమర్శించారు. జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో స్థానిక సంస్థలతోపాటు ఉపాధ్యాయులు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయని తన పార్టీ సభ్యులే మెజార్టీ ఉన్నా సీఎం జగన్ వాళ్లను నమ్మే పరిస్థితి కనపడటం లేదని ఎన్నికలపై విశ్వాసం లేకుండా పోయిందని దుయ్యబట్టారు. రాష్ట్రంలో ఎన్నికలన్నీ ఏకగ్రీవం చేసుకోవాలనే దుర్మార్గమైన ఆలోచనతో అధికారులను అడ్డుపెటుకుని దిగజారి పోయాడని ఏకరువు పెట్టారు. ఏపి అసెంబ్లీలో వైసీపీకి 155 మంది ఎమ్మెల్యేలు ఉన్నా రాష్ట్రానికి ఎలాంటి ప్రయోజనం లేదని తూర్పారబట్టారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి సీఎం జగన్ ఏమి చేశాడో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎం జగన్ అక్రమాలు, అన్యాయానికి పాల్పడి ఎలాగైనా గెలవాలనే కుట్రరాజకీయాలు చేస్తున్నాడని దేశంలో ఏ ముఖ్యమంత్రికూడా ఇలాఅప్రజా స్వామిక, అవినీతి అక్రమాలకు పాల్పడలేదనిఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గమైన ముఖ్యమంత్రి జగన్‌కు గుణపాఠం చెప్పేందుకు విద్యావంతులైన ఉపాధ్యాయులు,ఉద్యోగులు, అధ్యాపకులు, మేధావులు, డాక్టర్లు, ఇంజనీర్లకు అవకాశం వచ్చిందని దాన్ని సద్వినియోగంచేసు కోవాలన్నారు. రెండుఉపాధ్యాయస్థానాలు, 3 పట్టభద్రులస్థానాలకు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహా యకార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, కేశవరెడ్డి, రాజేష్‌గౌడ్, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది: సిఎం జగన్ ట్వీట్



**అమరావతి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుం టుందని సిఎం వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. రైతు సంక్షేమంపై సిఎం పలు వ్యాఖ్యలు చేశారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో వరుసగా నాలుగో ఏడాది కూడా వైఎస్సార్ రైతుభరోసా అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందన్నారు. రైతులకు ఏటా రూ. 12,500చొప్పున పెట్టుబడిసాయం అందిస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో హామీ ఇవ్వగా, అంతకంటే ఎక్కువగా ఏటా రూ.13,500 చొప్పున అందిస్తున్నామని, వరుసగా నాలుగోఏడాదిలో కూడా ఇప్పటికే రెండు విడతల్లో రూ.11,500 సాయం అందించినట్టు పేర్కొన్నారు. కాగా మూడోవిడత ఒక్కొక్కరికి మరో రూ.2వేలచొప్పున 51.12లక్షలమంది రైతుల ఖాతాల్లో రూ. 1,090.76 కోట్లను తెనాలిలో జరిగిన కార్యక్రమంలో సిఎం వారి ఖాతాల్లో జమచేశారు.

## ఎస్‌ఐ రాత పరీక్షా ఫలితాలు విడుదల

**విజయవాడ,ఫిబ్రవరి28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎస్‌ఐ ఉద్యోగాలకు ఇటీవల నిర్వహించిన ప్రాథమిక రాత పరీక్షా ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. ఈ ఫలితాలను పోలీస్ రిక్రూట్‌బోర్డు విడుదల చేసింది. ఈ నెల 19వ తేదీన 411 ఎస్‌ఐ పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించారు. ఉదయం, మధ్యాహ్నం రెండు సెట్లుగా ఈ రాత పరీక్షలను నిర్వహించారు. అత్యంత క్రమశిక్షణతో ఈ పరీక్షలు నిర్వహించారు. నిర్దేశిత గడువుకు నిమిషం ఆలస్యమైన పరీక్షకు అనుమతి నివ్వలేదు. మొత్తం1,51,288 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరయ్యారు. వారిలో 57,923మంది అర్హత సాధించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత కనీస మార్కుల శాతాన్ని ఎస్సీ.ఎస్టీ,ఎక్స్ సర్వీస్‌మెన్‌లకు 30శాతంగా నిర్ణయించారు. బీసీలకు 35 శాతం, ఓసీలకు 40శాతంగా నిర్ణయించారు. అభ్యర్థులనుంచి ఇప్పటి వరకు 1553 అభ్యంతరాలను స్వీకరించినట్లు రిక్రూట్‌మెంట్‌బోర్డు తెలిపింది. అర్హత సాధించిన అభ్యర్థులు మార్చి 4 ఉదయం 11గంటల వరకు ఓఎంఆర్ షీట్లు డౌన్‌లోడ్ చేసుకునే అవకాశం పోలీస్ రిక్రూట్‌బోర్డు కల్పించింది. రాత పరీక్షకు సంబంధించి రెండు సెట్లుగా ఉదయం, మధ్యాహ్నం రాసిన రెండు పేపర్లల్లో అర్హత సాధించిన వారికే దేహదారుఢ్య పరీక్షలను నిర్వహించనున్నట్లు పోలీస్ రిక్రూట్‌బోర్డు తెలిపింది. ఎస్‌ఐ రాత పరీక్షా ఫలితాలను పోలీస్ రిక్రూట్‌బోర్డు ఎగ్జామ్స్ నిర్వహించిన తొమ్మిది రోజుల్లోనే ప్రకటించింది.


![BAJAJ FINSERV]

## బంగారు ఆభరణాల వేలం కోసం దిన పత్రిక ప్రకటన

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్
రిజిస్టర్డ్ కార్యాలయం: ముంబయి-పూణె రోడ్డు, అకుర్ది, పూణె - 411035

గోల్డ్ లోన్ పొందే సమయంలో, ఆయా రుణ ఖాతాలలో మరియు రుణ మొత్తాన్ని చెల్లించలేకపోయిన డీఫాల్టర్స్ లేదా కావలసిన లాభాన్ని కేటాయించడంలో విఫలమైనవారు, నోటీసులను పునరావృతంచేసినా కూడా రుణగ్రహీతలుచే సెక్యూరిటీగా ఉంచబడిన గోల్డ్ జ్యూవెలరీ "యథాతథంగా మరియు ఎక్కడైతే మరియు ఎలా ఉందో దాని ఆధారంగా" వేలం వేయబడుతుందని ఇందుమూలముగా బీఎఫ్ఎల్ సంబంధిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియచేస్తోంది. బిడ్డర్స్ ఈ క్రింది నియమాలను అనుసరించాలని అభ్యర్థిస్తున్నాము:

(a) ప్రకటన గురించి పూర్తి వివరాలు తెలుసుకోవడానికి (లోన్, జ్యూవెలరీ, స్థూల బరువు, ప్రదేశం మరియు వేలం వేసే తేదీ) ప్రక్కన ఉన్న QR కోడ్ స్కాన్ చేయాలి;
(b) ఈ ప్రకటనకు సంబంధించిన బిడ్డర్ నియమాలు, షరతులు గురించి పూర్తిగా చదవడానికి ("నియమాలు&షరతులు") వెబ్‌లింక్ https://cms-assets.bajajfinserv.in/is/content/bajajfinance/bidder-tcpdf?scl=1&fmt=pdf పై క్లిక్ చేయాలి;
(c) నియమాలు&షరతులు అర్థం చేసుకోవడానికి, తదుపరి ధరావతు సొమ్ము రూ.25,000/- ను వేలం వేసే తేదీ నాడు లేదా అంతకు ముందు ఫండ్ ట్రాన్స్‌ఫర్ (ఎన్ఈఎఫ్‌టీ/ఆర్‌టీజీఎస్) ద్వారా డిపాజిట్ చేయడానికి;
(d) ఉదయం 10 గంటలకు వేలం వేసే వేదిక వద్దకు వ్యక్తిగతంగా హాజరవ్వాలి; మరియు
(e) వేలం వేసే వేదిక వద్దకు తమ చెల్లుబాటయ్యే ఐడీ కార్డ్/పాన్ (PAN) కార్డ్‌ను తీసుకురావాలి.

నన్ను స్కాన్ చేయండి

వేదికలో మరియు వేలం వేసే తేదీలో ఏవైనా మార్పులు ఉంటే, వేలం వేసే వేదిక వద్ద ప్రదర్శించబడతాయి. మీరు బిడ్ సమర్పించడం పైన చెప్పిన నియమాలను మీరు ఆమోదించినట్లుగా భావించబడుతుంది. ప్రజా వేలం సేల్‌ను రద్దు చేయడం/ఆపు చేయడం చేసినట్లయితే బీఎఫ్ఎల్ రుణగ్రహీత (లు) యొక్క విషయంలో కూడా ప్రైవేట్ సేల్ ద్వారా జ్యూవెలరీని విక్రయించే హక్కు బీఎఫ్ఎల్ కు ఉంది. మీకు ఏవైనా సందేహాలు ఉంటే మీరు మమ్మల్ని ఈ మెయిల్ ఐడీ పై సంప్రదించవచ్చు - gold.auction@bajajfinserv.in

అక్కయ్యపాలెం జీఎల్ (13-03-23): PI90GOL3677738, 3671857, 3795046, 3721478 అమలాపురం (13-03-23): P5T2GOL3764883, 3664683, 3725094, 3765154, 3764974, 3797258, 3781036, 3797176, 3673194, 3678409, 3664775 అనకపల్లి (13-03-23): P570GOL3772499, 3688044, 3690597, 3782011, 3702178, 3782067, 3781929, 3705451 అనంత్‌పూర్ (13-03-23): P567GOL3750230 చీరాల (13-03-23): P6R9GOL3687168, 3780528, 3780614, 3713938, 3743200, 3743665 కడప (13-03-23): P583GOL3779560, 3787138, 3667799, 3718703 ద్వారకానగర్ జీఎల్ (13-03-23): PI52GOL3707626, 3820048, 3770656, 3688100, 3805565, 3802463, 3797262, 3821466, 3772241, 3771878, 3712236 ఏలూరు (14-03-23): P566GOL3742995, 3698868, 3757807, 3672299, 3672332, 3757034, 3738330 గిద్దలూరు (14-03-23): PU35GOL3686618, 3701335, 3819400, 3670422, 3701484, 3681403, 3700087 గుడివాడ (14-03-23): P563GOL3718393, 3670544, 3809425, 3682691, 3665198 గూడూర్ (14-03-23): P5N7GOL3736769, 3795694 గుంతకల్ (14-03-23): P6Q1GOL3746141 గుంటూర్(14-03 23): P443GOL3721238, 3809715, 3749534 హెచ్‌బి కాలోని జీఎల్ (14-03-23): PI58GOL3802376 హిందూపూర్ (14-03-23): P4J6GOL3750331, 3750427, 3758025 జగ్గయ్యపేట (14-03-23): P6I2GOL3769593 జంగారెడ్డిగూడెం (15-03-23): PU29GOL3712634, 3682362, 3779551, 3779035, 3745888, 3745991, 3759010 కాకినాడ (15-03-23): P469GOL3681876, 3743829 కంచర పాలెం జీఎల్(15-03-23): PI54GOL3799048, 3694028, 3812219 కాసీబుగ్గ(15-03-23): P6X9GOL3694673, 3694567, 3694610, 3694633, 3672479 కావలి (15-03-23): P6L6GOL3805393, 3770355 కొత్తపేట గుంటూర్ (15-03-23): P73FGOL3820318, 3664332, 3689198, 3738179, 3820532, 3809249, 3815583 కూర్మన్నపాలెం జీఎల్ (15-03-23): PI57GOL3798055, 3787087, 3719013, 3692270, 3712055, 3707298, 3714338, 3726730, 3708658, 3769387, 3698374, 3667137, 3681229, 3759648 కర్నూల్ (16-03-23): P482GOL3803196, 3785425, 3699009, 3749645, 3758559, 3758486, 3699148, 3699097, 3688546, 3758425, 3758552 మచిలీపట్నం (16-03-23): P5L7GOL3737063, 3737111 మదనపల్లె (16-03-23): P6Q8GOL3796505, 3795168 మధురవాడ జీఎల్ (16-03-23): PI93GOL3682149, 3665194, 3764705, 3720110, 3714446, 3739505, 3820546 మార్కాపూర్ (16-03-23): PW03GOL3720695, 3737286 మురిపాలెం జీఎల్ (16-03-23): PI94GOL3680993 నంద్యాల్(16-03-23): P4J5GOL3713342, 3778210, 3787194, 3778539, 3719046, 3745152, 3713227 నరసారావుపేట (17-03-23): P6W7GOL3675427 నెల్లూర్ (17-03-23): P468GOL3683865, 3798297, 3759506, 3722004, 3698436, 3746838, 3749776, 3823552, 3683935, 3683782, 3765378, 3811451, 3782282, 3746905, 3683592, 3683458 నెల్లూరు జీఎల్ (17-03-23): P19IGOL3714825, 3687496, 3821338, 3759612, 3821605, 3795542, 3824334, 3823384, 3682027, 3714805, 3824647, 3824610, 3714713, 3714541, 3714279, 3714610, 3823543 కొత్త గాజువాక జీఎల్ (17-03-23): PI53GOL3713622, 3665318 పాత గాజువాక జీఎల్ (17-03-23): PB47GOL3719653, 3665558, 3706305, 3744954, 3720366, 3797942, 3725274, 3781172, 3822687 ఒంగోలె (17-03-23): P564GOL3678135, 3688655, 3664517, 3699092 పెద్ద వాల్తైర్ జీఎల్ (17-03-23): PI56GOL3686861 పెందుర్తి జీఎల్ (17-03-23): PI92GOL3719334, 3669865, 3810026, 3749838, 3699561, 3694533, 3712724, 3693757, 3749314, 3742692, 3766129, 3795215, 3788774, 3805623, 3714126, 3805439, 3737526, 3779809, 3757874, 3758957, 3797075, 3671642, 3788479, 3809236, 3771667, 3809127, 3738950, 3718207, 3689906 పిడుగురాళ్ళ (17-03-23): PT59GOL3700129, 3809464, 3809414, 3678012, 3701843 పిలేరు (17-03-23): P6U9GOL3762975, 3762934 రైల్వే కోడూరు (18-03-23): PW04GOL3707820 రాజంపేట్ (18-03-23): PT66GOL3693941, 3688653, 3757048 రవీంద్ర నగర్ జీఎల్ (18-03-23): PI95GOL3665346, 3683349 రాయచోటి (18-03-23): P6Y3GOL3700115, 3708450, 3719417, 3803460 శ్రీకాకుళం (18-03-23): P525GOL3680870, 3680835, 3822394, 3752475, 3752412 శ్రీకాళహస్తి (18-03-23): PX96GOL3706951, 3705855, 3736310, 3756976, 3757154, 3811331, 3680701, 3749723, 3787888 సూళ్లూరుపేట (18-03-23): PT47GOL3802237, 3725568 తాడేపల్లిగూడెం (20-03-23): P6I5GOL3778420 తాడిపత్రి (20-03-23): P6F5GOL3763282, 3739556, 3766033, 3762920, 3779012, 3763174, 3821807, 3744591, 3739478, 3762840, 3762883, 3763212, 3765716, 3765793, 3766280, 3763329, 3766221, 3762763 తణుకు (20-03-23): P6I4GOL3821458, 3725850, 3699099, 3725738, 3757647, 3699046, 3757599, 3821678, 3745029, 3816555, 3763110, 3725761, 3725650, 3744604 తెనాలి (20-03-23): P5L0GOL3778546, 3763327, 3720912 తిరుపతి (20-03-23): P442GOL3706507 తుని (20 03-23): P6I3GOL3720988, 3667819, 3666325 విజయవాడ (20-03-23): P409GOL3758558, 3737241, 3749581 విజయవాడ అడిషనల్ (20-03-23): PA76GOL3751568, 3743017, 3751434, 3751581, 3751487, 3742946, 3751510, 3751528 వైజాగ్ (20-03-23): P408GOL3713260, 3707308, 3664443, 3718283, 3749996, 3769629, 3757883, 3682451, 3684261, 3715131, 3750647, 3707415, 3718338, 3718353, 3707462, 3698805, 3707244, 3712561, 3744442, 3787029, 3713789, 3682599, 3796955, 3759350, 3770004, 3766083, 3786719, 3749646, 3780126, 3779345, 3699188, 3820735, 3692616, 3670407, 3682508, 3707307, 3707364, 3720507, 3744999, 3802838, 3750255, 3670462, 3707419, 3714981, 3724915, 3707189, 3707162, 3707203, 3769624, 3698876, 3688155, 3702278, 3749283, 3719550 వైజాగ్ గోపాలపట్నం జీఎల్ (20-03-23): PB91GOL3819335, 3682813, 3788778, 3815383, 3802086, 3804733, 3742847, 3778861, 3677462 విజయనగరం (20-03-23): P470GOL3673081, 3798257, 3799671, 3798018, 3705484, 3693072, 3797861, 3701425, 3823239, 3671463, 3673016, 3797745, 3824558, 3681405, 3804351, 3804460, 3797136, 3816529, 3802498, 3752768, 3752988, 3672945, 3752737, 3799885, 3788572

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్


## దేశానికి వెన్నెముక యువత

### జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ



విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 28 ప్రభాత వార్త:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఏక్ భారత్ శ్రేష్టభారత్ ఒక బృహత్తర పథకమని, భిన్నత్వంలో ఏకత్వం మనదేశ ప్రత్యేకత అని, ఆంధ్రప్రదేశ్ విభిన్న భాషల సంస్కృతి సంప్రదాయాల సమ్మేళమని, యువత దేశానికి వెన్నుముక అని మనం చేపట్టే ప్రతితి పనిలోనూ, మానవీయ కోణం ఉండాలని జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ఏర్పేడు మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన తిరుపతి ఐఐటిలో మంగళవారం ఏర్పాటు చేసిన 'ఏక్ భారత్, శ్రేష్ట భారత్' కార్యక్రమాలకు కలెక్టర్ ముఖ్యఅతిధిగా విచ్చేసారు. ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటులో 1953లో ఆంధ్రప్రదేశ్ ఏర్పడిందన్నారు. ప్రస్తుతం 26జిల్లాలతోఏర్పాటు చేసిన రాష్ట్రంలో తిరుపతిజిల్లా కలెక్టర్‌గా వెంకటరమణారెడ్డి విశిష్టమైన సేవలందిస్తున్నారన్నారు.

**ఆలయాల నిలయం తిరుపతి జిల్లా: ఐఐటి డైరెక్టర్:** తిరుపతి జిల్లా ఓ విశిష్ట ప్రాధాన్యత సంతరించుకుందన్నారు. తిరుపతి జిల్లాలో తిరుమలేశుని సన్నిధితో పాటు శ్రీకాళహస్తీశ్వరాలయం, గుడిమల్లాం, సురుటుపల్లి, నారా యణవనం ,సూళ్లూరుపేట, ప్రాంతాల్లో పేరెన్నిక గన్న ఆధ్యాత్మిక క్షేత్రాలు వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారని డైరెక్టర్ సత్యనారాయణ పేర్కొంటూ అనేక మంది వివిధ రాష్ట్రాల నుంచి పర్యాటకులు అతిధుల సందర్శనం ఉందన్నారు. ఈ కార్యక్రమం ఉత్తర భారత దేశం నుంచి దక్షిణ ప్రాంతాల పర్యటనతో ఏకత్వం సమైక్యత సాధన దిశగా ఏర్పడిందని వివరించారు. తిరుపతి ప్రాంత ప్రత్యేకతలు చరిత్ర,సంప్రదాయాలు అన్నిం టిని ఇతర ప్రాంతాల వారు తెలుసుకునేలా ఏక్ భారత్ శ్రేష్ట భారత్ కార్యక్ర మాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. నూతన ఆవిష్కరణలకు ఇలాంటి యాత్రలు ఎంతో ఉపకరిస్తాయన్నారు. ఇందులో అరుణాచల్ ప్రదేశ్ నుంచి వచ్చిన విద్యార్థులు ఉపాధ్యాయులు వారి అనుభవాలను పంచుకున్నారు. అనంతరం కలెక్టర్‌ను సత్కరించారు.

**విభిన్న రంగాల్లో సుస్థిర అభివృద్ధి సాధించాలి: కలెక్టర్:** ఈసభలో జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ యువసంఘం ఈ చక్కటి కార్యక్ర మాల్ని నిర్వహించటం సంతోషంగా ఉందన్నారు. ఈ యాత్రలో భాగంగా దేశంలోని విభిన్న ప్రాంతాల సంస్కృతి, సంప్రదాయాలు,పర్యటక ప్రాంతాలు ఆచార వ్యవహారాలు,ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అన్ని ప్రాంతాల వారికి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో ఐఐటి కళాశాల సిబ్బంది, యువ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఓటర్లకు స్లిప్పులు పంపిణీ

### రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్



**అనంతపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త బ్యూరో:** పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నుంచి జారీ చేస్తున్నామని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ కేతన్‌గార్గ్ ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి నెల 13వ తేదీన నిర్వహించనున్న కడప-అనంతపురం-కర్నూలు జిల్లాల పట్టభద్రుల, ఉపాధ్యాయ నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని పట్టభద్రుల, ఉపాధ్యాయుల ఓటర్లకు ఓటర్ స్లిప్పులు నేటి నఁుచి జారీ చేస్తున్నామని తెలిపారు. ఆ స్లిప్పులను సంబంధిత బిఆర్ఓ లేదా బూట్ స్థాయి అధికారుల నుంచి ఓటర్ స్లిప్పులు పొందాలని ప్రకటనలో జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

## రాష్ట్రంలో ఆలయంలేని ఊరు ఉండకూడదు

### మంత్రి కొట్టు సత్యనారాయణ



**సచివాలయం, ఫిబ్రవరి28, ప్రభాత వార్త:** రాష్ట్రంలో ఆలయంలేని ఊరు ఉండకూడదన్న లక్ష్యంతో పెద్దఎత్తున దేవాలయాల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఉప ముఖ్య మంత్రి, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ తెలిపారు. మంగళవారం అమరావతి సచివాలయంలో నాలుగో బ్లాక్ పబ్లిసిటీ సెల్‌లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ సిజిఎఫ్ కమిటీ సమావేశంలో పలు నిర్ణయాలను తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి దేవా లయ నిర్మాణానికి టీటీడీ శ్రీవాణి ట్రస్టు ద్వారా అందజేసే రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని ఈ నిర్మాణాలకు వినియోగించుకుం టున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా 1,465దేవాలయాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్ర తినిధుల అభ్యర్థన మేరకు నియోజకవర్గాల వారీగా మరో 200 దేవాలయాలు నిర్మా ణం చేపట్టేందుకు ఆమోదం తెలపడం జరి గిందన్నారు. శ్రీశైలంలో కొత్తగా సత్రాలు నిర్మించేందుకు ముందుకు వచ్చే వారి విష యంలో నూతన విధానాన్ని అమలు పరిచేందుకు పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కొత్తగా నిర్మించే రూములు విషయంలో దాదాపు 40శాతం మేర ఆదాయం దేవాలయాలకు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

## సిసిఎల్‌ఎకు ఎపి విఆర్‌ఎల వినతి

**విజయవాడ,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ జెఎసి రాష్ట్ర చైర్మన్ విఎస్ దివాకర్, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.ధైర్యం, ప్రధాన కార్యదర్శి కె.సత్య రాజు, ఎ.వెంకటరమణ, పి.ఎల్లయ్య తదితరులు మంగ ళవారం అడిషనల్ సిసిఎల్ఎ ఇంతియాజ్‌ను కలిసి వినతి పత్రాలు అందచేశారు. విఆర్ఏలు అను నిత్యం రీసర్వే, ఇతర పనుల విషయమై ఫీల్డ్‌లో ఉంటున్నందున ఫేస్‌యాప్ నుండి మినహాయింపు ఇవ్వాలని, డిఏ మంజూరు, గ్రామ రెవెన్యూ అధి కారుల ఖాళీ పోస్టులలో వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌గా గ్రామ రెవెన్యూ సహాయకులను పదోన్నతి ద్వారా, ఖాళీలను భర్తీ చేయవలసిందిగా వినతిపత్రంలో పేర్కొన్నారు.


# 15th DEATH ANNIVERSARY

"He Whose Mind is Not Shaken By Adversity, Who Does Not Hanker After Pleasures, Who is free from Attachment, Fear and Anger, He is The Saga of Steady Wisdom". Bhagvad Gita



D.O.B : 03 - 07 - 1921

D.O.D : 01 - 03 - 2008

## SHRI RAM SHARANJI SANGHI

Founder Chairman
Sanghi Group of Industries

IN LOVING MEMORY

His Guiding Spirit has Been and will always be the Source of Inspiration for all of us.

ANJANA ANAND SANGHI
SUDHIR - USHA SANGHI
RAVI - ANITA SANGHI
GIREESH - ALKA SANGHI
SHOBHA - RAMESH JAIN
JAISHREE - SHASHI MITTAL
ALL GRAND CHILDREN & GREAT GRAND CHILDREN
AND ENTIRE FAMILY

వార్త

శాస్త్ర పండితుడైనప్పటికీ లోకజ్ఞానం
లేకుంటే మూర్ఖునితో సమానమే.
-చాణక్యుడు

# విద్యావ్యాపారాన్ని నియంత్రించలేరా?

మేధస్సును పంచేవారు మనిషి, మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారు కరవైపోతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగిఎంతో ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఎందరో విద్యార్థినీవిద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా ముగిసిపోతున్నాయి. విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుంచి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. విద్యార్థులకు జరుగుతున్న కష్టనష్టాలపై అధ్యయనం చేసి లొసుగులను, లోపాలను సరిదిద్దే పర్యవేక్షక యంత్రాంగం దాదాపు లేదనే చెప్పాలి. ఎల్‌కెజి ముందు నుంచే ఈవ్యాపారం విస్తృతరూపం దాలుస్తున్నది. 'అమ్మా' అని స్పష్టంగా పిలవలేని మూడేళ్లు నిండని పసిపిల్లల కోసం ప్రీస్కూళ్ల పేరుతో లక్షలాది రూపాయలు వసూళ్లు చేసే కార్పొరేట్ పాఠశాలలు వెలిశాయి. ఇంటర్నేషనల్ స్కూల్‌పేరుతో ఎయిర్‌కండిషన్ గదులు, బస్సులు తదితర ఆకర్షణ చూపి ఒకటోతరగతి చదువులకే వేలు, లక్షలు దండుకుంటున్నారు. ప్రధానంగా కొవిడ్ మహమ్మారి సృష్టించిన బీభత్సం తర్వాత ఆ నష్టాలను పూడ్చుకునేందుకు అదనపు ఫీజులు వసూలు చేసే పాఠశాలలు కూడా లేకపోలేదు. ఇక ఏ గుర్తింపులేని పాఠశాలలు ఎన్ని ఉన్నాయో చెప్పలేని పరిస్థితి. హైదరాబాద్ లాంటి రాజధాని నగరంలోనే వందలసంఖ్యలో అనుమతి లేకుండా గుర్తింపులేని పాఠశాలలు ఏళ్లతరబడి నడుస్తున్నాయంటే పర్యవేక్షణ, తనిఖీలు ఏస్థాయిలో ఉన్నాయో చెప్పకనే చెబుతున్నాయి. ఇకప్రాథమిక విద్య పరిస్థితి అలావుంటే ఇంటర్మీడియేట్ విద్య కూడా ఇందుకు భిన్నంగా లేదు. ఇంటర్మీడియేట్ అనేది విద్యార్థుల భవిష్యత్ నిర్ణయంలో ఎంతో కీలకపాత్ర వహిస్తున్నది. ఇంటర్ విద్య ఉన్నత విద్యకు వారధిగా ఉంది. ఈ స్థాయిలోనే విద్యార్థులు తమ గమ్యాన్ని అందుకుంటారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుంటారు. ఆ దశలో పాలకులకు కూడా ఒక నిర్దిష్టమైన విధానం ఉండాలి. గత రెండు, మూడు దశాబ్దాలుగా పరిశీలిస్తే అధికారంలో పార్టీలు మారినప్పుడే కాదు, ముఖ్యమంత్రులు, చివరకు మంత్రులు మారినప్పుడు కూడా విధానాలు మారిపోతున్నాయి. దీంతో విద్యార్థుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతున్నది. ఇంటర్ స్థానంలో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించలేక ఆనాడు దాన్ని అధిగమించేందుకు ఎంసెట్ విధానాన్ని ప్రవేశపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పట్లో దాదాపు రెండువేల కేంద్రాల్లో పైగా ఇంటర్ పరీక్షలు నిర్వహించి ఎంసెట్‌ను మూడువందలకే పరిమితం చేసి పకడ్బందీ పర్యవేక్షణతో అవకతవకలకు అవకాశాలు లేకుండా నిర్వహించాలని నిర్దేశించారు. కానీ అందులో కూడా నాటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారు.ఎంసెట్ అనేది ఎంతో కీలకంగా మారిపోయింది. దీన్ని సొమ్ము చేసుకు నేందుకు ప్రైవేట్‌కాలేజీల యాజమాన్యాలు పోటీపడ్డాయి. గత రెండు దశాబ్దాలుగా ఎంసెట్ పరీక్షల నిర్వహణలో ప్రశ్నాపత్రాల లీక్, కాపీయింగ్ పరాకాష్ఠకు చేరిందనే చెప్పొచ్చు. కొన్నిసార్లు పేపర్లు రూపొందించే అధ్యాపకులు ప్రశ్నాపత్రాలు లీక్ చేస్తే మరికొన్నిసార్లు అవి ముద్రించే ప్రింటింగ్ ప్రెస్ యజమానులే లీక్ చేశారు. పోలీసులు అరెస్టులు, కేసులు ఏమీ చేయలేకపోయాయి. ఇక ఎంసెట్ పరీక్షల నిర్వహణలో ఒక్కసారి కూడా ప్రశ్నాపత్రాలు తప్పులులేకుండా ఇవ్వలేకపోయారంటే నిర్వహణ సామర్థ్యం ఏమాత్రం ఉందో అర్థమవుతుంది. ఇలా మార్పులు, చేర్పులు చేసుకుంటూ ఇంటర్ మార్కులు కలిపే (వేయిటేజ్) విధానానికి శ్రీకారం చుట్టారు. ఈ వేయిటేజ్ ఇవ్వడంవల్ల అరకొర వసతులతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నష్టపోతారని పెద్దఎత్తున అభ్యంతరాలు వచ్చినా పట్టించుకోలేదు. ఒక దశలోఎంసెట్ పూర్తిగా ఎత్తివేయాలనే విషయం కూడా చర్చకు వచ్చింది. ప్రొఫెసర్ దయారత్నం ఆధ్వర్యంలో ఒక కమిటీని కూడా అప్పట్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమించింది. ఈ కమిటీ మొత్తం అన్నిజిల్లాల్లో పర్యటించి విద్యాకేంద్రాల్లో సమావేశాలు పెట్టి అభిప్రాయాలు సేకరించింది. ఎక్కువ మంది ఎంసెట్ ఉండాలనే అభిప్రాయాన్ని వెల్లడించారు. ఇంటర్ సిలబస్ బోధన, పరీక్షా విధానాలను పటిష్టపరిచి పేపర్ లీకేజీని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలన్నీ అమలుపరిచి విద్యార్థులు, వారి తల్లిదండ్రుల్లో నమ్మకం కలిగించేలా ప్రభుత్వం వ్యవహరించాలని స్పష్టంగా పేర్కొంది. ప్రైవేట్ కళాశాలలకు దీటుగా ప్రభుత్వ కళాశాలలను కూడా రూపుదిద్దాలని, అందుకు అవసరమైన వనరులను కల్పించాలని ఇంటర్ బోర్డుపై రాజకీయ జోక్యం లేకుండా సంస్కరణలు చేపట్టాలని సూచించింది. వేయిటేజ్ విషయంలో కూడా ఆలోచించాలని సలహా ఇచ్చింది. అవన్నీ పక్కకుపెట్టి దశలవారీగా ఇంటర్ వెయిటేజ్ అమలుకు శ్రీకారం చుట్టారు. తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వపరంగా నడుస్తున్న జూనియర్ కాలేజీలలో తీవ్రమైన సిబ్బంది కొరత, వేలాదిమంది కాంట్రాక్టు గెస్ట్ లెక్చరర్లతో కాలం గడుపుతున్నారు. ఇంటర్ వెయిటేజ్ మార్కులు కలపడంతో జూనియర్ కాలేజీలకు ఎక్కడలేని ప్రాధాన్యత పెరిగింది. కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు సొమ్ము చేసుకోవడం ఆరంభించాయి. ఇప్పుడు తాజాగా వెయిటేజ్‌ను తీసివేయాలని ప్రతిపాదనలు ఉన్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఏ నిర్ణయాలు తీసుకున్నా దాని ప్రభావం లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుపై పడుతుందనే విషయాన్ని పాలకులు విస్మరించకూడదు.

భోగాలు పెరిగితే నరుడు
రోగాలపాలై కన్నీరు కార్చక తప్పదు.



సత్యసాయి బాబా

అసహ్యకర విషయాలను
అద్భుతరీతిలో వివరించగలగడమే
రాజనీతిశాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

# ప్రజావాక్కు



## యువతలో పెరుగుతున్న నేరచరిత

**దేశానికి** యువత వెన్నెముకలాంటివాళ్లు. దేశ ప్రగతిలో వారిది కీలకపాత్ర. మరి అలాంటి యువత రానురాను నేరచరిత్రను మూటకట్టుకోంటోంది. చిన్నగొడవలు, క్షణికావేశంలో దారుణాలు, హత్యలకు పాల్పడి వారి చేతులకు నెత్తురు మరకలు అంటించుకుంటున్నారు. ఇష్టపడిన అమ్మాయి దక్కలేదనో, తాను ప్రేమించిన యువతిని మరొకరు, ఆమె ఇంకొకరితో చనువుగా ఉంటుందని కోపంతో మట్టుపెడుతున్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్మెట్ పరిధిలో అత్యంత దారుణంగా తన స్నేహితుడిని హత్య చేసిన ఘటనే దీనికి ప్రత్యేక నిదర్శనం. అయితే ఇలాంటి హత్యలు,దారుణాల్లోడ్రగ్స్,గంజాయి,మద్యం సింహభాగంకారణమవుతున్నాయి. వీటిమత్తులో ఎంతటి ఘాతుకానికైనా తెగిడిస్తున్నారు. పాత కక్షలతో సైతం అత్యంత పాశవికంగా చంపుతున్నారు. వీటికి అడ్డుకట్ట వేయాలంటే యువతకు పోలీసులు, ప్రభుత్వం,స్వచ్ఛంద సంస్థలు నేరాల అనర్థాలు, జీవితం పట్ల అవగాహన కల్పించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

## అమ్మాయిలు తెగువ చూపాలి

**అమ్మాయిలు** అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగాఉన్నా,నిత్యం వాళ్లపైఅఘాయిత్యాలు దాడులు పెరుగుతూనే ఉన్నాయి. వేధింపులు, హేళనలు, అవమానాలకుభయపడుతూ ప్రాణాలుతీసుకోవడంబాధాకరం. అమ్మాయిలు తెగువ చూపించడమే వీటన్నింటికి పరిష్కారం. ఎవరికోసమో చూడకుండా ఎవరిపైనా ఆధారపడకుండా తనను తాను రక్షించుకునే శక్తిని పొందాలి. ఇప్పటికే ప్రగతిపథంలో దూసుకుపోతున్న అమ్మాయిల జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. ప్రతిఒక్కరూ స్త్రీలను కన్నతల్లిగా గౌరవించినప్పుడే దేశంప్రగతిపదంలో పయనిస్తుంది.అమ్మాయిలు ప్రతిరంగంలో అవకాశాలను అందిపుచ్చుకుంటూ అవరోధాలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసం పెంచుకుంటూ ముందడుగు వేయాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## రైతులను ఆదుకోండి

**ప్రధానమంత్రి** కిసాన్ సమ్మాన్ యోజన పథకం ద్వారా ప్రతి రైతుకు కేంద్రం విడుదల చేసిన డబ్బు ఆయా రైతుల ఖాతాల్లోకి జమకావడానికి మీరుఎంతో ఉదారంగా మరోసారి బటన్ నొక్కడం రైతులందరికీ చాలా సంతోషదాయకం. పంచాయతీ నిధుల్లా రైతుల అప్పులనో, కరెంట్ బిల్లు కట్టలేదనో దారి మళ్లించకుండా రైతులకు దక్కడం మీకు రైతుల పట్ల ఉన్న ప్రేమకు అద్దంపడుతున్నది.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## పాలకులకు వాస్తవాలు తెలియవా?

**వేసవిలో** విద్యుత్ కోతలు ఉండకూడదని ముఖ్యమంత్రి యధావిధిగా ఆదేశాలు జారీచేశారు.వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా అనధికారికంగా గత నెలరోజుల నుంచి విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయి. వ్యవసాయ పంప్‌సెట్లకు కనీసం నాలుగు గంటలు కూడా విద్యుత్ సరఫరా ఉండటం లేదు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలులేక దాదాపుసగం భూములు పంటలు వేయకుండా వదిలేశారు.అయినా వేసినపైర్లు విద్యుత్ లేక ఎండిపోతున్నాయి. రానున్న మూడు, నాలుగు నెలలు గడ్డు పరిస్థితి అనిచెప్పక తప్పదు. విద్యుత్ ఉత్పత్తి పెంచడానికి నిర్మాణాత్మక చర్యలు లేకపోవడమే ఈ దురవస్థకు కారణం. బయట నుంచి అత్యధిక ధరలకు విద్యుత్ కొనుగోలు చేసి వినియోగదారులపై మోయలేని భారం మోపడం సరైన విధానం కాదు. తిరోగమన విధానాలతో రాష్ట్రం సర్వనాశనం అయిపోతున్నది.

-ఉప్పలపాటి రాజా, ఏలూరుజిల్లా

## ప్రజలు బుద్ధిచెబుతారు

**డబ్బులున్న** ధనవంతులే రాజకీయాలలో ఉండగలుగుతున్నారు. వారే పార్టీలు పెట్టగలుగుతున్నారు. అవినీతి పనులు చేసి అక్రమంగా సంపాదించిన ధనాన్ని పెట్టుబడిగా పెట్టి ఎన్నికలలో గెలవగలుగుతున్నారు.అధికారంలోకి వచ్చి మంత్రులయి సీట్లకు అతుక్కుపోతున్నారు. ఆ తరువాత వీరికి తిరుగు ఉండటంలేదు. ఎంతోమంది ఏకమయినా వీరినేమీ చేయలేకపోతున్నారు. ఎన్నికలలో ఓడించలేకపోతున్నారు. దీంతో వీరు తమకిక ఓటమేలేదని విర్రవీగుతున్నారు.అన్నివర్గాల వారిని ఇబ్బంది పెడుతూ పాలన చేస్తున్నారు. అయితే మహానేతలే ఎన్నికల్లో ఓటమిపాలై తెరమరుగు అయిన చరిత్ర మనది. భవిష్యత్తులో వీరికే అలాంటి పరిస్థితే రాకమానదు. ప్రజలు వీరికి ఓటమి రుచి ఎలా ఉంటుందో చూపించకమానరు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## విద్యార్థుల ఆత్మహత్యలు విషాదకరం

**వరంగల్** వైద్యకళాశాలలో పిజివిద్యార్థి ప్రీతి ఆత్మహత్య అత్యంత విషాదకరం.ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న విద్యార్థులు తరచుగా బలవన్మరణాలకు పాల్పడడంఅసాధారణం. ఆత్మహత్యలకు పురిగొల్పిన పరిస్థితుల్ని, అధిగమించలేని బలహీన స్థితిని,వాటికి ఊతమిస్తున్న వాతావరణాన్ని లోతుగా పరిశీలించాల్సినఅవసరంఉంది.దశాబ్దకాలంలో ఉన్నత విద్యాలయాల్లో 122మంది ఇలా బలవన్మరణాలకు పాల్పడగా అందులో సగానికి పైగా బలహీనవర్గాల నుండి వచ్చిన వారే.పక్షపాతం లేని విధంగా పాలనా విధానాలు యూనివర్సిటీల్లో అమలు కావాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రాథమిక హక్కుల పట్ల అవగాహన అవసరం

*ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసిడిఒ) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్. పౌరహక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. 59 దేశాలు ఐసిడిఒలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌరరక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించి, ప్రపంచ మంతటా పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది.*

**రామ కిష్టయ్య సంగనభట్ల**

ప్రతి సంవత్సరం మార్చి మొదటి తేదీన, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ప్రపంచ పౌరరక్షణ దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1990లో ఇంటర్నేషనల్ సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ (ఐసిడిఒ) ఈ రోజును ప్రపంచ పౌర రక్షణ దినంగా ప్రకటించింది. ఐసిడిఒ అనేది ఒక లాభాపేక్ష లేని ఇంటర్ గవర్నమెంటల్ ఆర్గనైజేషన్. పౌరహక్కుల పరిరక్షణ, సౌకర్యాల కల్పన, ప్రజల ఎదుగుదల, సురక్షితంగా ఉండటానికి సహాయపడుతుంది. 59 దేశాలు ఐసిడిఒలో సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇది ఆయా దేశాలలోని పౌరరక్షణ దళాల మానవ వనరుల నిర్వహణను మెరుగుపరచడానికి అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. అన్ని దేశాలు, ప్రజలందరికీ ఆదర్శనీయమైన ఒక ఉమ్మడి ప్రమాణంగా పత్రాన్ని నిర్దేశిస్తూ 1948 డిసెంబరు 10న ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో ఐక్యరాజ్యసమితి సర్వప్రతినిధి సభ తీర్మానాన్ని ఆమోదించి, ప్రపంచమంతటా పరిరక్షించుకోవాల్సిన ప్రాథమిక మానవ హక్కులను తొలిసారిగా నిర్దేశించింది.ఆర్టికల్ ఒకటి ప్రకారం మనుషులందరికీ పుట్టుకతోనే స్వేచ్ఛ, సమానత్వం లభిస్తాయి.గౌరవం, హక్కుల విషయంలో అందరూ సమానులే. ఒకరితో మరొకరు సోదరాభావంతో మెలగాలి.ఆర్టికల్ రెండు ప్రకారం ఈ పత్రంలోని అన్ని హక్కులూ,స్వేచ్ఛలూ ప్రతిఒక్కరికీ ఉంటాయి. జాతి, రంగు, లింగం, భాష, మతంలాంటి అంశాల ప్రాతిపదికగాగాని,రాజకీయ నేపథ్యం వల్లగాని, భిన్నాభిప్రాయం వల్లగాని, జాతీయ లేదా సామాజిక మూలాలవల్లగాని, సంపదలో వ్యత్యాసాల వల్లగాని, పుట్టుక లేదా ఇతర ప్రాతిపదికల వల్లగాని వివక్ష చూపడానికి వీల్లేదు. వ్యక్తులను వారి దేశం, లేదా భూభాగం రాజకీయ లేదా అంతర్జాతీయ హోదా ఏమిటనేదాని ప్రాతిపదికగా ఎలాంటి విక్షా చూపరాదు. ఆర్టికల్ మూడు ప్రకారం జీవించే హక్కు, స్వేచ్ఛా హక్కు, స్వీయ భద్రతా హక్కు ప్రతి మనిషికీ ఉంటాయి. ఆర్టికల్ నాలుగు ప్రకారం ఎవ్వరినీ బానిసగా చేసుకోవడానికి వీల్లేదు. బానిసత్వాన్ని, బానిసవ్యాపారాన్ని అన్ని రూపాల్లో నిషేధించాలి. ఆర్టికల్ ఐదు ఎవ్వరినీ చిత్రహింసలకు గురిచేయరాదు.ఎవ్వరినీ క్రూరమైన అమానవీయమైన, అవమానకరమైన శిక్షకు గురిచేయరాదు.ఆర్టికల్ ఆరు ప్రకారం ప్రతిచోట చట్టం ముందు వ్యక్తిగా గుర్తింపు పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.ఆర్టికల్ ఏడు ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. ఎలాంటి వివక్ష లేకుండా చట్టపరమైన రక్షణ పొందే హక్కు అందరికీ ఉంది. ఆర్టికల్ ఎనిమిది ప్రకారం రాజ్యాంగం, లేదా చట్టం కల్పించిన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లే చర్యల విషయంలో సంబంధిత జాతీయ ట్రిబ్యునల్ నుంచి పరిష్కారం పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆర్టికల్ తొమ్మిది ప్రకారం ఎవ్వరినీ ఏకపక్షంగా అరెస్టు చేయడానికిగాని, నిర్బంధించడానికి కాని ప్రవాసానికి పంపించడానికిగాని వీల్లేదు. ఆర్టికల్ పది ప్రకారం క్రిమినల్ నేరాభియోగాలపైగాని, తన హక్కు లను, బాధ్యతలను నిర్ణయించే విషయంలోగాని స్వతంత్రనిష్పాక్షిక ట్రిబ్యునల్ ఆధ్వర్యంలో నిష్పాక్షిక,బహిరంగ విచారణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ సమానంగా ఉంది. ఆర్టికల్ 11 (1) ప్రకారం శిక్షార్హమైన నేరాభియోగాన్ని ఎదుర్కొంటున్న ప్రతిఒక్కరూ, బహిరంగ విచారణలో చట్టప్రకారం దోషిగా తేలేవరకు నిర్దోషిగానే భావించాలి. ఈమేరకు ఆ వ్యక్తికి హక్కుఉంది. ఈ విచారణలో తనను తాను రక్షించుకోవడానికి అవసరమైన అన్ని హామీలూ వ్యక్తికి ఉంటాయి. (2) ఎవరైనా వ్యక్తి చేసిన తప్పిదం లేదా పని అది జరిగిన సమయానికి జాతీయ, లేదా, అంతర్జాతీయ చట్టం ప్రకారం శిక్షార్హమైన నేరం కాకపోతే, ఆ వ్యక్తిని శిక్షార్హమైన నేరంలో దోషిగా ప్రకటించడానికి వీల్లేదు. శిక్షార్హమైన నేరం జరిగినప్పుడు వర్తించే శిక్షకన్నా తీవ్రమైన శిక్షను విధించడానికి కూడావీల్లేదు. ఆర్టికల్ 12 ప్రకారం ఏ ఒక్కరి వ్యక్తిగత గోప్యత, కుటుంబం, ఇల్లు,ఉత్తరప్రత్యుత్తరాల విషయాల్లో ఏకపక్షంగా జోక్యం చేసుకోవడానికిగాని, గౌరవ ప్రతిష్టలపై దాడి చేయడానికి కాని వీల్లేదు. అలాంటి జోక్యం, దాడుల నుంచి చట్టపరమైన రక్షణ పొందే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. ఆర్టికల్ 13(1) దేశంలో స్వేచ్ఛగా తిరిగే నివసించే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. (2) సొంత దేశం నుంచి లేదా ఏ దేశం నుంచి అయినా వెళ్లిపోయే హక్కు, తన దేశానికి తిరిగి వచ్చే హక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నాయి. ఆర్టికల్ 14 (1) పీడన నుంచి తప్పించుకొనేందుకు ఇతర దేశాలను ఆశ్రయం అడిగే, పొందే హక్కు ప్రతిఒక్కరికీ ఉన్నాయి. (2)ఐక్యరాజ్యసమితి సూత్రాలకు, ప్రయోజనాలకు విరుద్ధమైన చర్యలు లేదా రాజకీయేతర నేరాలపై నిజమైన ప్రాసిక్యూషన్ జరిగే సందర్భంలో ఈ హక్కు ఉండకపోవచ్చు. ఆర్టికల్ 15 (1) ఏదైనా జాతీయతను కలిగి ఉండే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది. (2) ఎవరికీ ఏకపక్షంగా జాతీయతను తొలగించకూడదు. అలాగే జాతీయతను మార్చుకొనే హక్కును నిరాకరించకూడదు. ఆర్టికల్ 16(1) జాతి, జాతీయత లేదా మతం పరిమితులు లేకుండా పెళ్లి చేసుకొనేందుకు, కుటుంబాన్ని కలిగి ఉండేందుకు వయోజనులైన మహిళలకు,పురుషులకు హక్కు ఉంది. వివాహం చేసుకొనేటప్పుడు, వివాహబంధంలో ఉన్న కాలంలో దీనిని రద్దు చేసుకొనేటప్పుడు వారికి సమానమైన హక్కులుంటాయి. (2) పెళ్లికి ఇద్దరు వ్యక్తుల్లో స్వేచ్ఛాయుత, సంపూర్ణ అంగీకారం ఉంటేనే పెళ్లి చేసుకోవాలి.(3) సమాజంలో కుటుంబమనేది ఒక సహజమైన, ప్రాథమికమైన భాగం. కుటుంబానికి సమాజం,రాజ్యం రక్షణ కల్పించాలి.ఆర్టికల్ 17(1) సొంతంగాగాని, ఇతరులతో కలిసి గాని ఆస్తులు కలిగి ఉండేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఎవరికీ ఏకపక్షంగా ఆస్తిని దూరం చేయడానికి వీల్లేదు. ఆర్టికల్ 18 ప్రకారం స్వేచ్ఛాయుత అంతఃచేతనత్వానికి, స్వేచ్ఛగా ఆలోచించడానికి మతాన్ని పాటించడానికి ప్రతి ఒక్కరికీ హక్కు ఉంది. మతాన్ని లేదా విశ్వాసాన్ని మార్చుకొనే హక్కు ఇందులో భాగం. ఒంటరిగాగాని, ఇతరులతో కలిసిగాని ప్రైవేట్‌గాగాని తన మతవిశ్వాసాలను పాటించే బోధించే స్వేచ్ఛ, పూజించే స్వేచ్ఛ అందరికీ ఉన్నాయి. ఆర్టికల్ 19 ప్రతి ఒక్కరికీ భావ ప్రకటనా హక్కు ఉంది. ఇతరుల జోక్యం లేకుండా సొంత అభిప్రాయాలు కలిగి ఉండేహక్కు. సరిహద్దులతో సంబంధం లేకుండా ఏ మార్గం నుంచైనా సమాచారం, ఆలోచనలు కోరే, స్వీకరించే హక్కు ఇందులో భాగం.ఆర్టికల్ 20(1)స్వేచ్ఛగా, శాంతియుతంగా సమావేశమయ్యేందుకు, సంఘంగా ఏర్పడేందుకు ప్రతి ఒక్కరికీ హక్కుంది. (2) ఏదైనా సంఘంలో భాగస్వామి కావాలని ఎవరినీ బలవంతపెట్టడానికి వీల్లేదు. ఆర్టికల్ 21 ప్రకారం ప్రతి ఒక్కరికీ తమ దేశ ప్రభుత్వంలో ప్రత్యక్షంగా లేదా ఎంచుకునే ప్రతినిధి ద్వారా భాగస్వామ్యమయ్యే హక్కు ఉంది. ఆర్టికల్ 22 ప్రకారం సమాజంలో సభ్యులుగా ప్రతి ఒక్కరికీ సామాజిక భద్రత హక్కు ఉంది. ఆర్టికల్ 23 (1)ప్రకారం ప్రతిఒక్కరికీ పని చేయడానికి హక్కుంది. (2) ప్రతి ఒక్కరికీ ఎలాంటి వివక్షా లేకుండా సమాన పనికి సమాన వేతనం పొందే హక్కు ఉంది.(3) పనిచేసే ప్రతి ఒక్కరికీ తాను తన కుటుంబ మానవ గౌరవంతో మనుగడ సాగించడానికి హామీ ఇచ్చేలా న్యాయమైన, అనుకూలమైన వేతనం పొందే హక్కు ఉంది. (4) ప్రతి ఒక్కరికీ తన ప్రయోజనాలను కాపాడుకోవడం కోసం కార్మిక సంఘాలు ఏర్పాటు చేయడానికి, వాటిలో చేరడానికి హక్కు ఉంది. ఆర్టికల్ 24ప్రకారం ప్రతి ఒక్కరికీ పనిగంటలకు హేతుబద్ధమైన పరిమితిని, నిర్దేశిత కాలానికి వేతనంతో కూడిన సెలవులను పొందే హక్కు, విశ్రాంతి, విరామం తీసుకునే హక్కు ఉన్నాయి. ఆర్టికల్ 25(1)ప్రతి వ్యక్తికీ ఆహారం, దుస్తులు, నివాసం, వైద్యసేవలు, ఇతర సామాజిక సేవలతోసహా తగిన జీవన ప్రమాణాలు పొందే హక్కు ఉంది. (2)మాతృత్వం సమయంలో మహిళలకు, బాల్యదశలో చిన్నారులకు ప్రత్యేక సేవ, సహాయాలు పొందే హక్కు ఉంది. ఆర్టికల్ 26 (1) ప్రతి ఒక్కరికీ విద్యాహక్కు ఉంది. (2) మానవ వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించేలా, మానవ హక్కులను, మౌలిక స్వాతంత్ర్యాలను గౌరవించేదిగా విద్య ఉండాలి. (3)తమ పిల్లలకు ఏతరహా విద్య అందించాలో ఎంచుకునే హక్కు తల్లిదండ్రులకు ఉంది. ఆర్టికల్ 27 ప్రకారం ప్రతి ఒక్కరికీ సమాజ సాంస్కృతిక జీవనంలో స్వేచ్ఛగా పాలు పంచుకోవడానికి, కళలను ఆస్వాదించడానికి, శాస్త్రీయ పురోగతిలో, వాటి ప్రయోజనాల్లో భాగం పంచుకోవడానికి హక్కు ఉంది. ఆర్టికల్ 28 ప్రకారం ఈ ప్రకటనలో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాలు సంపూర్ణంగా సాకారమయ్యే సామాజిక, అంతర్జాతీయ పరిస్థితులు పొందే హక్కు ఉంది. ఆర్టికల్ 29 ప్రకారం తన వ్యక్తిత్వం సంపూర్ణంగా వికసించడం సాధ్యమయ్యే సమాజం పట్ల ప్రతి ఒక్కరికీ బాధ్యతలు కూడా ఉన్నాయి. ఆర్టికల్ 30 ప్రకారం ఈ ప్రకటనల్లోని ఏ అంశమైనా, ఇందులో నిర్దేశించిన హక్కులు, స్వాతంత్ర్యాల్లో దేనినైనా ధ్వంసం చేసేందుకు లేదా ఏమైనా చేసేందుకు ఏ రాజ్యానికీ, సంఘానికి, వ్యక్తికీ వీలు కల్పిస్తున్నట్లు భావించరాదు. ●




# ప్రమాదం అంచున ప్రజాస్వామ్యం!

**జి.అశోక్ కుమార్**

ప్రజాస్వామ్యం అంటే ప్రజల కోసం ఏర్పడినటువంటి వ్యవస్థ. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభుత్వాలను నిర్దేశించే నియంతలు. కానీ అది ఎంతవరకు నిజం. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మన భారతదేశం. కానీ నిజానికి భారతదేశంలో ప్రజాస్వామ్యం ఉందా! ఉంటే అది ఎవరికోసం! భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి ఇన్నేళ్లయినా ప్రజలు ఇంకా చీకటి గదిలోనే, అరకొర ఆదాయంతో రోజువారీ జీవితాలను సాగదీస్తూ వస్తున్నారు. అయితే స్వాతంత్ర్యం సిద్ధించింది ఎవరికీ ప్రజలకా లేక పాలకులకా! దేశం మొత్తం ఆదాయంలో 40.5శాతం కేవలం ఒకశాతం వ్యాపారం చేసే వారి దగ్గరేఉంది. దీన్ని చూసి అర్థం చేసుకోవచ్చు మనదేశ ఆర్థిక వ్యవస్థ ఎలా ఉందో. స్వాతంత్ర్యనంతరం నుండి ఇప్పటి వరకు ప్రభుత్వాలు మారుతూ వచ్చాయి. అయినా మనదేశం స్థితిగతులు మార్చింది అంతంత మాత్రమే. విద్యకు మాత్రమే దేనినైనా మార్చగల శక్తి ఉంది. అలాంటి వ్యవస్థకు ప్రభుత్వాలు ఎంత ఎక్కువ ప్రాధాన్యత ఇస్తే అంత దేశం అభివృద్ధి చెందుతుంది. కానీ నిజానికి ప్రభుత్వాలు ఇలా చేయడం లేదు. భారతదేశంలో ఉన్న విద్యావ్యవస్థ ఒక వ్యక్తి మనుగడకు తోడ్పడటం చాలా కష్టం. అంతేకాకుండా ప్రభుత్వాలు ఈ విద్యావ్యవస్థను ఇంకా నిర్వీర్యం చేస్తున్నాయి.భారత రాజ్యాంగం ప్రకారం విద్య అనేది ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు. కానీ అది ఇప్పుడు వ్యాపారం అయిపోయింది. అందు వల్ల నాణ్యమైన విద్య సామాన్య ప్రజలకు అందుబాటులోలేదు. ప్రభుత్వం ప్రజలను ఎప్పుడు విజ్ఞానవంతులను చేయదు. చేసినట్లు నటిస్తుంది. ప్రజలు విజ్ఞానవంతులు అయితే ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తారు గనుక. ప్రజాస్వామ్యంలో ప్రజలదే పై చేయి ఉండాలి కానీ నాయకులది కాదు. కానీ ఇప్పుడున్న పరిస్థితులు దీనికి పూర్తిగా భిన్నంగా ఉన్నాయి. ప్రజల్లో విజ్ఞానం కరవై అజ్ఞానంతో ఒక పార్టీపైన ఒక నాయకుడుపైన అభిమానం పెంచుకొని ఆ అభిమానం తలకెక్కి బానిసలుగా మారి వాళ్ల ఏది చేసినా దానిని సమర్థిస్తూ వారిని వారు మోసం చేసుకుంటున్నారు. వీరు చేసే ఈ పనులు భావితరాలపైన ఏవిధంగా ప్రభావితం చూపుతాయో కనీసం అవగాహన ప్రజలకు లేదు. ప్రజలు బానిసత్వానికి అలవాటు పడ్డారు. అప్పుడేమో బ్రిటిష్ వారికి ఇప్పుడేమో సొంత పార్టీలు అనుకుంటున్న ప్రభుత్వాలకు. ఒక చట్టం ప్రవేశ పెట్టినా, ఒక పథకం ప్రవేశ పెట్టినా చర్చ ఉండదు. బిల్లు ప్రవేశపెట్టే ప్రోటోకాల్ అసలు పాటించరు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ఎక్కువ కాలం కొనసాగదని ఆనాడే డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ బిసిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో అన్నారు. ఎందుకంటే దానికి ఎన్నికల పద్ధతి కారణం. అది ఎలా అంటే ప్రభుత్వాలు తమ అభ్యర్థులను ఎలా ఎంపిక చేస్తుందో ప్రజలకు తెలియదు. ఒకవేళ పార్టీలు తమ అభ్యర్థులలో ఎవరినైనా నిలబెట్టినా ప్రజలు పార్టీ గుర్తును చేసి మాత్రమే ఓటువేస్తారు కానీ సమర్థవంతుడా కాదా అని ఎవ్వరూ చూడరు. పార్టీ ఎవరినైతే పోటీకి పంపుతుందో వారు మాత్రమే సరైన అభ్యర్థి అని ఓటువేస్తారు. అలా అక్కడ గెలిచేది పార్టీయే కానీ అక్కడ పోటీ చేసిన వ్యక్తి కాదు. అలాంటప్పుడు అతను పార్టీ చెప్పిన పనులు మాత్రమే చేస్తారు. ప్రజలు చెప్పినవి కావు. అభ్యర్థి కన్నా పార్టీ ముఖ్యం ఇలా జరగడం వల్ల అభ్యర్థి అర్హత నిర్ణయించడం లేదు. ఈ తంతుకు ఎప్పుడైతే స్వస్తి పలుకుతామో అప్పుడే ప్రజాస్వామ్యంలో బలోపేతం అవుతుంది. లేకపోతే ప్రజాస్వామ్యం కులం, మతం అనే కోరలో పడి పూర్తిగా నాశనమైపోతుంది. ●

# ఉచిత విద్య, వైద్యంపై ఏదీ స్పష్టత?

**ఫిరోజ్ ఖాన్**

అధికారంలోకి రాగానే ఉచిత విద్య,వైద్యం అందిస్తాం అని ప్రతి సమావేశంలో బిజెపి ఇస్తున్న ప్రధాన హామీ ఇది. ప్రజాసంగ్రామ యాత్ర సందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఇచ్చిన హామీని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఇప్పటికే అధిష్టానం కిందిస్థాయి క్యాడర్‌ను ఆదేశించింది. విద్య,వైద్యం ఉచితంగా అందితే ఒక కుటుంబానికి నెలకు ఏస్థాయిలో డబ్బులు మిగులుతాయో కూడా వివరించాలని చెప్పింది. హామీ సరే. మరి దీనిని ఎలా అమలు చేస్తారో విడమరిచి చెప్పేందుకు పార్టీ సిద్ధం కావడం లేదు. ఎందుకంటే దానిపై ఆ పార్టీ దగ్గరే సరైన ప్రణాళిక లేనట్టు అర్థమవుతున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో అనేక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలున్నాయి. వాటిన్నింటిలో విద్య ఉచితంగానే అందుతున్నది. ఆలస్యమవుతున్నా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ లాంటి స్కీమ్స్ కొనసాగుతూ ఉన్నాయి. ప్రస్తుతం తల్లిదండ్రులు ఛాయిస్ ప్రకారమే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను ఎంపిక చేసుకుంటున్నారు. టీచర్ల కొరత, సౌకర్యాల్లేమి అంశాలను పరిగణనలోకి తీసుకోకుంటే ఉచిత విద్య కావాలనుకున్న వాళ్లు ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించుకునే వీలుంది. అయితే ఇప్పుడు బిజెపి ఇస్తున్న ఉచిత విద్య హామీ అమలు ఎలా చేస్తారోననే సందేహం అందరిలో ఉన్నది. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలన్నింటినీ ప్రభుత్వ ఆధీనంలో తీసుకుంటారా? ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సంఖ్యను పెంచేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తారా? లేకుంటే తల్లిదండ్రులకే ఛాయిస్‌ను విడిచిపెట్టి ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించిన వారికి ఫీజును పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కడుతుందా? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే. కేంద్రం సమాధానమివ్వని ప్రశ్నలే. ఉచిత వైద్యాన్ని ఎలా అందిస్తారనేది కూడా మిలియన్ డాలర్ల ప్రశ్నే. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రులు, పిహెచ్‌సిలు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్యం ఉచితంగానే అందుతున్నది. కొన్ని సమస్యలున్నా ఆరోగ్యశ్రీ ద్వారా ప్రైవేట్ ఆస్పత్రులు, సెమీ గవర్నమెంట్ హాస్పిటల్స్‌లోనూ ఉచిత వైద్య సదుపాయం ఉన్నది. అంతేకాకుండా అత్యవసర సమయాల్లో ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని సిఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే 50 నుంచి 70 శాతం బిల్లును ప్రభుత్వం సంబంధిత వ్యక్తులకు చెల్లిస్తున్నది. అయితే కేంద్రం ఇస్తామన్న ఉచిత వైద్యం ఎలాంటిదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. ప్రైవేట్ హాస్పిటల్స్ అన్నీతమ ఆధీనంలోకి తీసుకొని, వాటిని ప్రభుత్వ ఆస్పత్రులుగా మార్చేస్తారా? లేకపోతే ఏదైనా ప్రత్యేక ఇన్సూరెన్స్ స్కీమ్‌ను ఉపయోగించి అందరికీ ఆరోగ్యబీమా చేయించి, రోగాలు వచ్చి ట్రీట్మెంట్ చేయించుకుంటే వాటికి బిల్లులు చెల్లిస్తారా? లేకపోతే సర్వరోగాలకు సవాలక్ష నిబంధనలున్నా ఆయుష్మాన్ భారత్‌ను నివారిణిగా చూపిస్తారా? ఇవి కూడా కేంద్రం చెప్పడానికి ఇష్టపడని ప్రశ్నలు.



జిహెచ్‌ఎంసి ఎలక్షన్ కంటే ముందు హైదరాబాద్‌లో వరదలు వచ్చాయి. వేలాది వాహనాలు ఆ వరదల్లో కొట్టుకుపోయాయి. అయితే జిహెచ్‌ఎంసి ఎన్నికల సమయంలో బండి సంజయ్ ఒక హామీఇచ్చారు. బిజెపి గెలిస్తే వరదల్లో కొట్టుకుపోయిన, దెబ్బతిన్న వాహనాలకు బదులు ఆ యజమానులకు ఒకకొత్త వాహనాలను కొనిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణలో అధికారం కోసం తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న కేంద్రం నోటికొచ్చిన హామీలు ఇస్తున్నా, వాటిని ఎలా అమలు చేస్తామని మాత్రం ప్రజలకు వివరించలేకపోతున్నది. అంతేకాకుండా బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో అమలవుతున్న హామీలను సైతం కొనసాగిస్తామని చెబుతున్నా వాటికి బడ్జెట్ ఎక్కడి నుంచి వస్తుందో చెప్పలేకపోతున్నది. ఇప్పటికే వ్యవసాయ మోటార్లకు మీటర్లు బిగించాలని రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వంఒత్తిడి తెస్తున్నది. అయితే ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయానికి అందుతున్న ఉచితవిద్యుత్‌ను కొనసాగిస్తుందా లేదాఅన్నది రాష్ట్ర యూనిట్ చెప్పలేకపోతున్నది.రుణమాఫీ గురించి అసలు మాట్లాడడానికే ఆ పార్టీ ఇష్టపడదు. ఎస్సీవర్గీకరణపై బిజెపికేంద్ర నాయకులు హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చి ఎనిమిదిన్నరేళ్లు గడుస్తున్నా ఆ హామీ జోలికే వెళ్లడంలేదు. అంతేకాకుండా పలు హామీల అమలులో బిఆర్‌ఎస్ విఫలమైందని కేంద్రం చెబుతున్న డబుల్ బెడ్రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, నిరుద్యోగ భృతి, బిసి లోన్లు వంటి హామీలను తాము ఎలా నెరవేరుస్తామనే భరోసాను సైతం బిజెపి ప్రజలకు ఇవ్వలేకపోతోంది. ప్రధాన మంత్రి మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రులు, బిజెపి జాతీయ నాయకులు కెసిఆర్ కుటుంబపాలన గురించి మాట్లాడడమే తప్పా తెలంగాణకు వారు ఏం చేద్దామనుకుంటున్నారో ఎప్పుడూ చెప్పడం లేదు. ఇప్పటివరకు తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులు? ఏయే రంగంలో ఎంత ఖర్చుచేశారు? భవిష్యత్తులో వేటికిఎంత ఖర్చు పెట్టబోతున్నారు? వంటివాటిని కూడా చెప్పలేకపోతున్నారు. కేంద్రప్రభుత్వం ప్రారంభిస్తున్న పలు పథకాలు దక్షిణాది రాష్ట్రాలనుంచి కాపీ కొట్టినవే.ఆయుష్మాన్ భారత్‌కు ఆధారం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీ అని అందరికి తెలిసిందే. కెసిఆర్ ప్రారంభించిన రైతుబంధును కాపీ కొట్టి కిసాన్ సమ్మాన్ అటూ సాయం చేయడం మొదలు పెట్టారు. చిన్నారులు, విద్యార్థులు, ఆడపిల్లల కోసం అమలు చేస్తున్నామని కేంద్రం చెప్పే చాలా పథకాలు దక్షిణాది రాష్ట్రాల్లో ఎప్పటి నుంచో అమలవుతున్నాయి. అధికారంలోకి వస్తామని మభ్యపెడుతున్న కేంద్రంలోని పార్టీ రాష్ట్రనాయకత్వం కార్యకర్తలతో పని చేయించుకుంటుంది. రాష్ట్రంలో అధికారంలోకి రావడంసాధ్యంకాదని కేంద్ర నాయకత్వానికి తెలిసినా ఇప్పటికి ఉన్న నాలుగు ఎంపి సీట్ల సంఖ్య ఆరుకు పెరగొచ్చనే అంచనాతోనే రాష్ట్రంపై కాన్సంట్రేషన్ పెంచింది. రాష్ట్రంలోని 119నియోజకవర్గాల్లో దాదాపుసగానికి పైగా సెగ్మెంట్లలో బిజెపికి అభ్యర్థులే లేరనే విషయం బహిరంగ రహస్యమే. బిజెపికి ఎంపిలున్న నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలో 28 అసెంబ్లీ స్థానాలున్నాయి. వీటిలో పార్టీ ఎన్ని గెలవచ్చో ఖచ్చితంగా చెప్పేవారు కూడా లేరు. సరైన ప్రణాళిక లేకుండా ఎంతసేపూ తెలంగాణలో అధికార పక్షంపై దూషణలతో కాలం గడుపుతున్న బిజెపి వద్ద, బిఆర్‌ఎస్‌ను ఢీకొట్టేలా ఒక్క కొత్త హామీ కూడా లేదనడం కాదనలేని వాస్తవం. ●

## చురుగ్గా సాగుతున్న ఉపమాక వెంకన్న కల్యాణోత్సవాల ఏర్పాట్లు

నిమగ్నమైన ఆలయ అధికారులు



7లో





విశాఖ పోర్టు భోగాపురం

## 6 లైన్ల కోస్టల్ హైవే వేగవంతం చేయాలి

-కేంద్రమంత్రి గడ్కరీని కోరిన ఏపీ ప్రతినిధుల బృందం : ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



విశాఖపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్ నుంచి రుషికొండ, భీమిలి మీదుగా భోగాపురం వద్ద జాతీయ రహదారి-16ని కలుపుతూ ప్రతిపాదిత 6 లైన్ల కోస్టల్ హైవే నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని కేంద్ర రోడ్డు రవాణా జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరినట్టు రాజ్యసభ సభ్యులు వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ సాయిరెడ్డి వెల్లడించారు. ఈమేరకు ఏపీ ప్రతినిధుల బృందం మంగళవారం న్యూఢిల్లీలో కేంద్రమంత్రిని కలిపి ఈ విషయంపై చర్చించినట్టు తెలిపారు అనంతరం ట్విట్టర్ వేదికగా ఈ అంశంతో పాటు మరికొన్ని విషయాలను వెల్లడించారు. నిరుపేద విద్యార్థులకు ప్రైవేటు స్కూళ్లలో 25 శాతం రిజర్వేషన్‌విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మరో అడుగు ముందుకేసి నిరుపేద మిగతా 13లో

## రాష్ట్ర ప్రగతికి దోహదపడనున్న పారిశ్రామిక సదస్సు

-పూర్తిస్థాయిలో సహజ వనరుల వినియోగం -రాష్ట్రంలో ఉన్న అవకాశాలను పారిశ్రామికవేత్తలకు వివరిస్తాం-రెన్యువబుల్ ఎనర్జీలో భారీ పెట్టుబడులకు అవకాశం- 2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చే అవకాశం : పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

విశాఖపట్నం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

వచ్చేనెల మూడు నాలుగు తేదీలలో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సు రాష్ట్ర ప్రగతికి మరింత ముందుకు తీసుకువెళ్ళబోతుందని పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఆ సదస్సుకు సంబంధించి మంగళవారం స్థానిక నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న పారిశ్రామిక అవకాశాలు సహజ వనరులు మౌలిక సదుపాయాలు రాష్ట్రంలోని పరిశ్రమల ప్రగతిని సదుస్సులో పారిశ్రామిక వేత్తలకు విస్తారంగా చాటి చెప్పనున్నామని తెలిపారు. దేశంలోనే ఎనిమిదివ అతిపెద్ద రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్‌లో 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్ర తీరం ఉందని దీనిని పూర్తిస్థాయిలో వినియోగించుకోబోతున్నామని ఆయన తెలియజేశారు. మారీటైం బోర్డు ద్వారా 15వేల కోట్ల రూపాయలతో పోర్టులు ఫిషింగ్ హార్బర్లను అభివృద్ధి చేయనున్నామని చెప్పారు. ఇప్పుడున్న పోర్టులకు అదనంగా నాలుగు కొత్త పోర్టులు ఫిషింగ్ హార బ్లర్లను అభివృద్ధి చేయనున్నామని అని తెలిసే తెలిపారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి రామాయపట్నం పోర్టుకు తొలి వెసెల్ రాబోతుందని అమర్నాథ్ చెప్పారు. శంకుస్థాపన చేస్తామని భావనపాడు పోటు నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు. ప్రతి పోర్టుకు ఆనుకుని ఐదు నుంచి పదివేల ఎకరాల భూమిని పరిశ్రమల కోసం కేటాయిస్తున్నామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ఫుడ ప్రాసెసింగ్ యూనిట్లకు మంచి డిమాండ్ ఉందని వెల్లడించారు హ్యాండ్లూమ్స్ అండ టెక్స్టైల్స్ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగాలు లభిస్తున్నాయని అని చెప్పారు. ఇదిలా ఉండగా రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో పెద్ద ఎత్తున పెట్టుబడును రాబట్టేందుకు అవకాశాలు ఉన్నాయని మంత్రి అమర్నాథ్ తెలియజేశారు. దీనికోసం రాష్ట్రంలో 29 ప్రాంతాలను గుర్తించామని చెప్పారు. అదేవిధంగా 646 చదరపు కిలోమీటర్ల పరిధిలో పిసిపిఐఆర్ అభివృద్ధి పై దృష్టి కేంద్రీకరించామని అని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న హెచ్పీసీఎల్ ఐఓసీ ఎన్‌టిపిసి తదితర కర్మాగారాలను ప్రపంచ స్థాయిలో ఫోకస్ చేయనున్నామని ఆయన చెప్పారు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం నుంచి 1,44,000 కోట్ల రూపాయల ఎగుమతులు చేశామని చెప్పారు. మూడు సంవత్సరాలుగా ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రం నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. అలాగే రాష్ట్రంలోని వివిధ పర్యాటక ప్రదేశాలను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయనున్నామని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 2వేల ఎకరాలలో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు చేస్తున్నమని ఇందులో సుమారు 40వేల మిగతా 13లో



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్‌సీపీ

## ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా గడప గడపకు ప్రచారం నిర్వహించిన ఆడారి

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా గడప గడపకు మన ప్రచారం నిర్వహించారు. ఈ నేపథ్యంలో పశ్చిమ నియోజవర్గం సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ పాల్గొని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాలు మేరకు ఓల్డ్‌కరాస న్యూ కరాస 52వ వార్డు నందు ఉత్తరాంధ్ర పట్టబద్రుల





వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థికి మద్దతుగా డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మార్చి 13న జరగబోవు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్సీపీ బలపరిచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని వారికి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మార్కెంటింగ్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ, నమ్మి శ్రీను, రామకృష్ణ, వార్డు సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, నాయకులు కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

-విద్యార్థులు అత్యున్నత ప్రతిభ కనపరచి విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలి: విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖ ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా మద్దిలపాలెంలో గల శివశంకర్ విద్యా నికేతన్ శివాజీ పాలెంలో గల అనుభవ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు స్వీయ ఆలోచన ప్రతిభతో జ్ఞానపరమైన సైన్స్ గణిత ఆవిష్కరణను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ స్వయంగా తిలకించారు తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలోవివిధ రకాల ప్రాజెక్టులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సర్ సివి రామన్





ఫిబ్రవరి 28న ఎఫెక్ట్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన తరుణంలో భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అతున్నత ప్రతిభతో జ్ఞానపరమైన సైన్స్ గణిత ఆవిష్కరణను ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ స్వయంగా తిలకించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో వివిధ రకాల ప్రాజెక్ట్లను పరిశీలించారు కార్యక్రమంలో మాట్లాడుతూ సర్ సివి రామన్ ఫిబ్రవరి 28న ఎఫెక్ట్ రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరించిన తరుణంలో భారత ప్రభుత్వం జాతీయ సైన్స్ దినోత్సవంగా ప్రకటించిందని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు అత్యున్నత ప్రతిభ మిగతా 13లో

## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు పటిష్ట భద్రత

- ప్రముఖులు ప్రయాణించే మార్గాల్లో 2500 మందితో బందోబస్తు

- ఆ రెండు రోజులు ట్రాఫిక్ ఆంక్షలు: విశాఖ నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్

(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగరంలో వచ్చేనెల 3, 4వ తేదీల్లో ప్రతిష్టాత్మంగా జరగబోయే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు పటిష్ట భద్రత ఏర్పాట్లను చేసినట్టు నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్స్ వద్ద జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి 3, 4వ తేదీలలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ నేపథ్యంలో నగరానికి వచ్చే దేశ విదేశాల ప్రతినిధులు పారిశ్రామిక వేత్తలు ప్రముఖులు కోసం ఇప్పటికే 2500 మంది సిబ్బందితో వారు ప్రయాణించే మార్గాలలో, ఎంజీఎం పార్క్ వద్ద, వేదిక ప్రాంగణంలో పూర్తిస్థాయిలో పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్టు తెలియజేశారు. సదస్సు జరిగే రెండు రోజులు విమానాశ్రయం నుంచి ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వరకు అలాగే బీచ్ రోడ్‌లో ట్రాఫిక్ ఆంక్షల దృష్ట్యా పౌరులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్ళాలని తెలియజేశారు. ఆయా తేదీల్లో బీచ్‌కు వచ్చేవాళ్ళు తమ వాహనాలను ఎపిఐఐసీ గ్రౌండ్స్‌లో పార్కింగ్ చేసుకోవాలని తెలియజేశారు. గత వారం రోజులుగా సదస్సుకు వచ్చే ప్రతినిధులు ప్రయాణించ బోవు మార్గాలలో, ఎంజీఎం పార్క్ వద్ద వేదిక ప్రాంగణంలో యాంటీ సాబొటేజ్ టీమ్స్‌తో తరచూ తనిఖీ చేస్తూ, మల్టీ లేయర్ భద్రతా ఏర్పాట్లు చేసినట్టు చెప్పారు. ఎటువంటి అవాంఛనీయం సంఘటనలు జరగకుండా అన్ని విధాలుగా పోలీస్ శాఖ సంసిద్ధంగా ఉందని ఈ సందర్భంగా నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్ తెలియజేశారు.





## గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన అమర్నాథ్



విశాఖపట్న, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

స్థానిక ఆంధ్రా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్‌లో వచ్చేనెల మూడు నాలుగు తేదీలలో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర సమ్మిట్ ఏర్పాట్లను గ్లోబల్ ఇనెవ్వెస్టర్ సమ్మిట్ ఏర్పాట్లను రాష్ట్ర పరి శ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సదస్సు ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామని రెండవ తేదీ నాటికి ప్రాంగణం మొత్తం అందుబాటులోకి వస్తుందని తెలియజేశారు. మంత్రి అమర్నాథ్ వెంట పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్, పరిశ్రమల శాఖ డైరెక్టర్ సృజన తదితరులు ఉన్నారు.



## విశాఖ పోలీస్ శాఖకు జీవీఎంసీ సహకారం

- విప్స్కో లిమిటెడ్ ద్వారా బీచ్ పెట్రోల్, క్యుఆర్‌టి వాహానాలు అందజేత

- రూ. 27.23 లక్షల సీఎస్ఆర్ ఫండ్స్‌తో కొనుగోలు

- వాహనాలను లాంఛనంగా ప్రారంభించిన జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు

: కృతజ్ఞతలు తెలియజేసిన సీపీ శ్రీకాంత్



(విశాఖ క్రైమ్, ప్రభాతవార్త)

విశాఖ నగర పోలీస్ శాఖకు విప్ స్కో లిమిటెడ్ సీఎస్ఆర్ నిధులతో బీచ్ పెట్రోల్, క్యుఆర్‌టి వాహానాలను అందజేసి జీవీఎంసీ సహకారం అందించింది. మంగళవారం పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్‌లో జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు చేతుల మీదుగా వాహానాలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా విశాఖ నగర పోలీస్ కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ విశాఖ నగరం అంతర్జాతీయ వేడుకలకు వేదిక కాబోతున్న నేపథ్యంలో ఇక్కడ పర్యటించే ప్రముఖుల భద్రత కొరకు రెండు పెట్రోలింగ్ వాహానాలను అందివ్వాలని జీవీఎంసీ కమిషనర్ రాజాబాబును కోరినట్టు ఆయన పేర్కొన్నారు దానికి స్పందించిన జీవీఎంసీ కమిషనర్ మిగతా 13లో

## చంద్రబాబు విశాఖ పర్యటన ఖరారు



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మార్చి 13న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో మార్చి నెల 7వ తేదీన మాజీ సీఎం ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు విశాఖపట్నం రానున్నారని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జిలతో మధురవాడ వి కన్వెన్షన్‌లో సమావేశం కానున్న టీడీపీ నాయకులు తెలిపారు.

## అవంతి కళాశాలలో పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశం







7లో

## పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామం విశాఖ

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఈ పేరు చెప్పగానే సువిశాల సముద్రతీరం.. ప్రకృతి సోయగాలు గుర్తుకు వస్తాయి. పారిశ్రామిక రాజధానిగా గుర్తింపు పొందిన ఈ విశాఖ నగరం త్వరలోనే పరిపాలన రాజధానిగా రూపాంతరం చెందబోతోంది. పారిశ్రామిక, విద్య, వైద్య రంగాలలో గణనీయ ప్రగతి సాధించిన ఈ నగరం త్వరలోనే దేశంలోని ప్రధాన నగరాల సరసన నిలవబోతుందని ఏమాత్రం సందేహం లేదు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దూరదృష్టి విశాఖ చరిత్రను తిరగరాయబోతోంది. జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన కేవలం మూడున్నర సంవత్సరాలలోనే విశాఖ నగరంతో పాటు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో పలు పరిశ్రమలను స్థాపించి వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి ఊతమిచ్చారు. రాష్ట్ర ప్రగతికి బాటలు వేస్తున్న జగన్మోహన్‌రెడ్డి విశాఖ నగరానికి ప్రపంచ పటంలో సముచిత స్థానం కల్పించాలన్న ఉద్దేశ్యంతో దేశ విదేశాలలోని ప్రముఖ కంపెనీలను విశాఖకు రప్పించే మహాయజ్ఞాన్ని ప్రారంభించారు. మనకున్న వనరులను వినియోగించుకుని తద్వారా పెట్టుబడులను రాబట్టాలన్న సంకల్పంతో ఆయన అడుగులు ముందుకు వేస్తున్నారు. రాష్ట్రంలోని సరళమైన పారిశ్రామిక విధానం.. మౌలిక సదుపాయాలు.. మానవ వనరుల గురించి, దేశ, విదేశాలలోని పారిశ్రామిక దిగ్గజాలకు వివరించి వారి దృష్టిని ఆంధ్రప్రదేశ్ వైపు మళ్లించేందుకు ఏర్పాటు చేసిందే. ఈ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్. ఈ సమ్మిట్ ద్వారా రాష్ట్రంలో మరో పారిశ్రామిక విప్లవం రాబోతోందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. పారిశ్రామిక, పర్యాటక రాజధానిగా ఉన్న విశాఖ రాష్ట్రానికి ఆర్థిక రాజధానిగా కూడా మారుతుందని చెప్పక తప్పదు. మార్చి 3, 4 తేదీల్లో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోతున్న ఈ సదస్సుకు దేశ, విదేశాలకు చెందిన మిగతా 13లో



# సైన్స్ అభివృద్ధి చెందితేనే దేశ ప్రగతి



**చోడవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**


చోడవరం శాఖా గ్రంథాలయంలో సైన్స్‌డే కార్యక్రమంలో భాగంగా సీవీరామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిని మాట్లాడుతూ ఏ దేశ ప్రగతి అయిన ఆ దేశ అవసరాలకు అనుగుణంగా సైన్స్ జరిగే పరిశోధనల వలనే సాధ్యమవుతుందన్నారు. నిజం చెప్పాలంటే సైన్స్‌కు మతం, కులం, ప్రాంతం లాంటి బేధాలు లేవు. సైన్స్ అభివృద్ధి చెందాలంటే దానికి తగిన వాతావరణం ఏర్పాటు చేయాలి. సరైన ప్రయోగశాల వుండాలి. శాస్త్రీయ దృక్పదం అలవరుచుకోవాలి. భారతదేశ భవిష్యత్ అంత కూడా శాస్త్రీయ విజ్ఞానం సంపూర్ణంగా అన్వయించుకోవడం మీదనే ఆధారపడి వుంది. కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిఎల్‌పురంలో యువకుడు హత్య

**- కాళ్ళూచేతులు కట్టినూతిలో పడేసిన దుండగులు**

**- అదేగ్రామంలో పాలికాపుగా పనిచేస్తున్న యువకుడు**





**పాయకరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**





అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పిఎల్‌పురం గ్రామంలో 23ఏళ్ళ యువకుడు కాళూ చేతులు కట్ట నూతిలో పడేసి అత్యంతదారుణంగా హతమార్చారు. డిఎస్పీ ప్రవీణ్‌కుమార్‌ఆధ్వర్యంలో సిఐ అప్పలరాజు ఎస్ఐ రమేష్‌లు సంఘటనా స్థలానికి వెళ్ళి విచారణనిర్వహిస్తున్నారు. హత్యకు సంభందించి పూర్తివివరాలు తెలుసుకునేందుకు క్లూస్‌టీంనురప్పిం చారు. వివరాలలోనికి వెళితే హత్యకు గురైన వడ్లమూరినాగేంద్ర(23) దళిత యువకుడు అదేగ్రామంలో పడాల దివాణం అనేభూస్వామి దగ్గర గత 5ఏళ్ళుగా పాలికాపుగా పనిచేస్తున్నాడు. రోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకూ గేదెలను కాపుకాస్తూ సాయంత్రం మేతవేసి గేదెలకుపాలుతీసే వ్యక్తులు వచ్చిన తర్వాత ఆపని చూసుకుని రోజూ ఇంటికి వచ్చేస్తుంటాడు. ప్రతిరోజూఉదయం 5 గంటలకు పిఎల్‌పురంలోని గేదెలమకాం దగ్గరకు వెళ్ళి గేదెలకు సంభందించిన పేడకళ్ళుఅన్నీ తీసేసి వాటికి గడ్డివేసి అనంతరం పాలుతీసిన తరువాత వాటికి ఉదయం 7.30,8 గంటల సమయంలో నాగేంద్ర భూస్వామి దివాణం ఇంటికి వెళ్ళిపాలు ఇచ్చేసి తిరిగి తనఇంటికి నాగేంద్రవెళ్ళిపోయి మళ్ళీ చల్దిఅన్నం తిని 10 గంటలసమయానికి గేదెలు కాసేందుకువస్తుంటాడు. గత 5 ఏళ్ళుగా ఇదే తతంగం జరుగుతోంది. నాగేంద్రకు ఎలాంటి మందుఅలవాట్లుగాని చెడుస్నేహాలు గానీ లేవు. అందరితో సన్నిహితంగా ఉంటాడు. సోమవారం రాత్రిఅదేవిధంగా ఇంటికి వెళ్ళిపోయాడు. ఎప్పుడు లేనివిధంగా తెల్లవారుజామున 3గంటలప్రాంతంలో నాగేంద్రకు మకాం దగ్గరకు రమ్మని ఫోన్‌రావడంతో ఇంటిదగ్గరచెప్పి మకాందగ్గరకువెళ్ళాడు. ఎప్పుడూ 5 గంటలకు వెళ్ళే నాగేంద్ర ఆరోజు 3గంటలకే ఎవరు ఫోన్‌చేస్తే వెళ్ళాడనేవిషయం సస్పెన్సుగా ఉంది. అక్కడకు వెళ్ళిన నాగేంద్రను ఒకపధకం ప్రకారం కాళ్ళూచేతులకుతాళ్ళుకట్టి మకాంలో ఉన్న ఒకపెద్దనూతిలో పడేశారు. నాగేంద్రఫోన్ మెడలో ఉండే టవల్‌నూతిపక్కనే పడిఉన్నాయి. ఇంత దారుణానికి ఎవరు ఒడిగట్టారో ఎవరికీ అంతుచిక్కడం లేదు. ఎప్పుడపాలుతీసుకుని ఇంటికి వచ్చేపాలికాపు ఇంటికి రాకపోవడంతో పడాలదివాణం పిఎల్‌పురంవారి బందువులకు ఫోన్‌చేసి ఆరాతీయగా మకాందగ్గరకు వెళ్ళాడని వారి బందువులు చెప్పారు. ఇంకా నాగేంద్రరాలేదు మకాం దగ్గరకు వెళ్ళిచూడమని చెప్పడంతో బందువులు మకాం అంతావెతికిచూడగా నూతిప్రక్కన సెల్‌ఫోన్ టవల్ పడిఉన్నాయి. దీంతో అనుమానం వచ్చి నూతిలో చూడగా నూతిలో నీటిఅడుగున భాగంలో కాళ్ళూచేతులు కట్టివేసిన శవం కనిపించింది. దీంతో బందువులు లబోదిబోమంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకుని డిఎస్పీ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో సిఐ అప్పలరాజు ఎస్ఐ రమేష్‌లు విచారణ నిర్వహిస్తున్నారు. నాగేంద్ర ఎవరైనా పెద్దింటి అమ్మాయిని ప్రేమించి ఉండవచ్చునని ఈ హత్యకు వారే కారణం అయిఉండవచ్చునని సంఘటనా స్థలం వద్ద గుసగుసలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా పొలంలో దొంగతనంగా గడ్డికోస్తున్న వారిని నాగేంద్రప్రశ్నించినందునే వాళ్ళు ఈపనికి ఒడిగట్టారని మరికొంతమంది అనుమానం వ్యక్తం చేస్తున్నారుఎలాంటి చెడువ్యసనాలు లేని నాగేంద్ర హత్యకు గురయ్యాడంటే గుట్టుచప్పుడు కాకుండా ఎవరినైనా ప్రేమించి ఉండవచ్చునన్న ఆకోణంలో కూడా పోలీసులు విచారణ నిర్వహిస్తే నిజాలు వెలుగులోనికివచ్చే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడుతున్నారు. పోలీసులు అనుమానాస్పద మృతిగాకేసు నమోదు చేసి విచారణ అనంతరం అసలు నిజాలు బయటపెట్టే అవకాశాలు ఉన్నాయి. పిఎల్‌పురం గ్రామంలో ఇలాంటి సంఘటనలు ఎప్పుడూ చోటు చేసుకోకపోవడంతో ఆ గ్రామస్తులఆందోళన చెందుతున్నారు.

# మండలవ్యవస్థ రద్దు చేస్తానన్న వైసీపీకి పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలి


**బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్**



**పాయకరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మండలవ్యవస్థ రద్దుచేస్తానన్న వైసీపీకి ఉత్తరాంధ్రా పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ఎమ్మెల్సీ అభ్యర్థి మాధవ్ అన్నారు. స్థానిక రాజుగారిబీడు వెనుకవైపు వేపచెట్టు దగ్గర బీజేపీపార్టీ కార్యాలయాన్ని మాధవ్ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్రాలోబీజేపీ సహకారంతో అన్ని మౌళికసదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. విశాఖరైల్వేజోన్ తెచ్చిన ఘనత బీజేపీదేనన్నారు. గతంలో తనను ఎమ్మెల్సీగా గెలిపించిన పట్టభద్రులందరికీ తనను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తాను ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి కూడా గుణపాఠం చెప్పాలన్నారు. బీజేపీనాయకులు తోటనగేష్ మాట్లాడుతూ 2024 ఎన్నికల్లో మళ్ళీకేంద్రంలో బీజేపీ అధికారంలోనికిరావడం ఖాయమని పిలుపునిచ్చారు. పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాధవ్‌ను గెలిపించి ఉత్తరాంధ్రాభివృద్ధికి సహకరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి బీజేపీ ఎంతో కృషిచేసిందనిఇందులో భాగంగానే రైతుభరోసా ఉచితబియ్యం గ్రామీణప్రజలకు అందజేసిందని అన్నారు. గ్రామీణప్రాంతాల్లో సామాన్యప్రజలకు పద్మశ్రీబిరుదు ఇచ్చిన ఘనత మోడీప్రభుత్వానిదే అన్నారు. గతంలో పద్మశ్రీ అవార్డులు డబ్బులతో కొనుక్కునే సాంప్రదాయం ఉండేదని ఆసాంప్రదాయాన్ని బీజేపీ లేకుండా చేసిందన్నారు. అనంతరం పట్టబద్రుల ఓటర్లతో తోటనగేష్ ఆధ్వర్యంలో ఆత్మీయసమావేశం జరిగింది. సమావేశంలో నగేష్ మాట్లాడుతూ ప్రతిఒక్క పట్టబద్రుడుబీజేపీ మద్దతుతో పోటీచేస్తున్న మాధవ్‌కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గకన్వీనర్ మందాలసింహాచలంనాయుడు, బీజేపీనాయకులుమంగాదేవి, ఇంజరం సూరిబాబు, రవిరాజు, పెంకేశ్రీను, కెకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల శిక్షణ అనంతరం మళ్ళీ పేట ఎన్‌ఫోర్సుమెంట్ సిఐగా తేజో వెంకటకుమార్



**పాయకరావుపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

మూడునెలల శిక్షణ అనంతరం మళ్ళీపాయకరావుపేట ఎన్‌ఫోర్సుమెంట్ సిఐగా తేజోవెంకటకుమార్ బుధవారంనుండి విధులను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వంసిఐ తేజోవెంకటకుమార్‌కు ఎస్ఇబి సిఐగా ప్రమోషన్ ఇచ్చినప్పటికీప్రభుత్వనిబంధనల ప్రకారం శిక్షణ ఇవ్వలేదు. కాగా మూడునెలల క్రితం ఒంగోలులోఇవిధంగా ప్రమోషన్ ఇచ్చిన వారందరికీ శిక్షణాతరగతులు నిర్వహించారు. ఇందులో భాగంగా పాయకరావుపేట సిఐ తేజోవెంకటకుమార్‌కు కూడా శిక్షణ ఇచ్చారు. శిక్షణముగిసిన అనంతరం ఎక్సైజ్ అసిస్టెంటు కమీషనర్ ఆదేశాల మేరకు బుధవారంనుండిమళ్ళీ తేజోవెంకటకుమార్ ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి సిఐగా ఉద్యోగబాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన శిక్షణాతరగతుల గురించి మాట్లాడుతూ ఇప్పటివరకూ తమకు గన్‌ఫైరింగ్‌పైశిక్షణ ఇవ్వలేదని నేటిశిక్షణాతరగతుల్లో గన్‌ఫైరింగ్ గురించికూడా శిక్షణ ఇచ్చారని అన్నారుప్రతిరోజూ వాకింగ్, యోగా, మెడిటేషన్, స్పోర్ట్స్ తదితర వ్యాయామాలతోపాటుఉద్యోగ నిర్వహణలో ఏమేరకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలో అన్నదానిపై కూడా శిక్షణఇచ్చినట్లు తెలిపారు. శిక్షణ అనంతరం మంచి జాబ్‌చిట్‌ఇస్తూ బైటకు పద్మాని శిక్షణ కాలం చాలా సంతృప్తి కరంగా ముగిసిందని అన్నారు. ఒంగోలులో మూడు నెలలపాటు శిక్షణపొందిన పాయకరావుపేట ఎస్‌హెచ్‌ఓ ఎస్ఇబి సిఐ తేజోవెంకటకుమార్‌ను పలువురు అభినందించారు. శిక్షణ పొందిన సమయంలో టైనింగ్ ఇచ్చిన అధికారులు ఆటుశిక్షణ ఇచ్చిన తమతోటిఉద్యోగులతో సత్సంబంధాలు కలిగి శిక్షణలో మంచియాక్టివ్‌తో లోపాలేకుండానిందుకు గాను తేజోవెంకటకుమార్‌కు బెస్టుటేర్నీసర్టిఫికేట్ అవార్డు లభించింది.

# ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన



**నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

జాతీయ సైన్సుదినోత్సవం సందర్భంగా మంగళవారం జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల వేంపాడులో ప్రధానోపాధ్యాయులు కోడి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన పలునమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. పర్యావరణ స్పృహతో కూడిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. ఎయిర్‌కూలర్, వాటర్‌ఊటాల అలారం జీవవైవిధ్యం జలుసక్రమ నీటిపునియోగం డ్రిప్ ఇరిగేషన్ కృత్రిమ రోబో మొదలగు నమూనాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమంలో సైన్సు ఉపాధ్యాయులు ఎమ్.మూర్తిరాజు, డిరాజు, సిహెచ్‌సర్వ మణికుమార్ ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు తయారు చేసిన నమూనాల పట్ల ఉపాధ్యాయుల ప్రశంసలు



**నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త**

జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల డిఎల్‌పురంలో మంగళవారం జాతీయసైన్సుదినోత్సవం అలాగే అంతర్జాతీయ దర్జీల దినోత్సవం సంధర్భంగా విద్యార్థులతో తయారు చేసిన నమూనాల ప్రదర్శన కార్య క్రమం ప్రధానోపాధ్యాయులువేమగిరి నూకరాజు ప్రారంభించి విద్యార్డులు తయారుచేసిన నమూనాలు అన్నింటినీ చూసి విద్యార్థులకుపాఠశాల ఉపాధ్యాయులను ప్రశంసించారు. ముఖ్యంగా జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో క్రాఫ్ట్ టీచర్‌గా పనిచేస్తున్న కొర్నిలక్ష్మి 3వ తరగతి నుంచి 10వ తరగతివరకూగల విద్యార్థులచే తయారుచేయించి ప్రదర్శింపచేసిన నమూనాలు అందరినీ ఆకరి ్షంచాయి. పనికిరాని వస్తువులతో అధ్భుతమైన కళాఖండాలు తయారుచేయించిటైలర్సుడే సందర్భంగా ప్రదర్శింపచేసిన లక్ష్మిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే ఉపాధ్యాయుల ప్రశంసించారు. ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులలో సృజనాత్మకశక్తి పెరుగుతుందని విద్యార్డులలో శాస్త్రసాంకేతిక రంగాల పట్ల ఇష్టంపెరుగుతుందని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులుతెలియజేశారు. ఈ కార్యక్రమంను సైన్సు ఉపాధ్యాయులు శివజ్యోతి, సిహెచ్‌శ్రీను, లక్ష్మి నిర్వహించారు. ఉపాధ్యాయులు కెవెంకటరమణ, అరుణ, సుబ్రహ్మణ్యం, వ్యాయామ ఉపాధ్యాయులు కిరణ్ పాల్గొన్నారు.

# ఐదు దశాబ్దాల ఆత్మీయ కలయిక



**గోపాలపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

వారంతా వృద్దులు. కుటుంబ భారాన్ని మోసి జీవితంలో అలసి సొలసిపోయారు. అయిన వారినందరి అభివృద్ధిని కాంక్షించి అన్ని విధాలుగా పనిచేసి ఆద ర్శంగా నిలిచారు. ఇక కృష్ణా రామా అంటూ కాలం గడిపే సమయంలో ఒక్కసారిగా చిన్న పిల్లలు అయి పోయారు. 50 ఏళ్ళ క్రితం వయస్సులో ఎంత చలాకీగా గడిపారో అదే సరదాతో ఆటపాటలలో మునిగి తేలిపోయారు. గోపాలపట్నం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1970 నుంచి 72 సంవత్సరం వరకు పదవ తరగతి చదువుకున్న వారంతా ఆత్మీయంగా కలుసుకున్నారు. ఒకరికొకరు తమ జీవిత విశే షాలను, సాధించిన విజయాలను చెప్పుకుంటూ పొంగిపోయారు. అలనాటి చిలిపి పనులను నెమరు వేసుకున్నారు. అప్పటి మాస్టార్లను, క్లాసులు ఎగ్గొట్టి చేసిన అల్లరి పనులను గుర్తుచేసుకుని ఆనందంగా గడిపారు. మొత్తం మీద అయిదు దశాబ్ధాల తర్వాత అందరూ ఒక్క వేదికపై కలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ ఉల్లాసంగా గడిపారు. ఈ సంధర్భంగా వారిలో ఒక్కడైన వానపల్లి పక్ష వాతం కారణంగా ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకుని ఆర్థికంగా అండదండలందించారు.

# ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవం



**గోపాలపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

స్థానిక నావికా సమర శాస్త్ర మరియు సాంకే తిక ప్రయోగశాల (ఎన్ఎస్‌టిఎల్)లో మంగళవారం జాతీ య సైన్సు దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపు కున్నారు. సంస్థ డైరెక్టర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ముఖ్య అతిధులుగా హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వి.శేషుభాయ్, ఈస్ట్రర్న్ నావల్ కమాండ్ రియర్ అడ్మిరల్ ఆర్.రవిలు పాల్గొని ప్రసంగించారు. ఈ సంధర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సైంటిస్ట్ డి పి.సుమంత్‌కు సిలికాన్ మెడల్‌ను అందజేసారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన వ్యాసరచన పోటీలు, క్విజ్, పెయింటింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులందజేసారు.

# బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం సింగంపల్లి గిరిజన సంక్షేమ బాలికోన్నత పాఠశాలలో ప్రధానోపాద్యాయురాలు పి.సుబ్రమ ణ్యేశ్వరి అద్యక్షతన మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. సైన్స్ ఉపాద్యాయురాలు పర్యవేక్షణ విద్యార్థినులు తయారు చేసిన సైన్స్ ప్రయోగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. బిందుసేద్యం, నేలలో కలిసిపోయే వస్తువులు, కలవని వస్తువులు, ఆకులతో వైద్యం, జీవ వైవిద్యం, మన పర్యావరణం.. మన బాధ్యత ఇలా 14 రకాలను విద్యార్థినులు ప్రదర్శించారు. ప్రయోగాల వివరాలను విద్యార్థినులు వివరించారు. నిరుపయోగంగా ఉన్న వస్తువులుతో విద్యార్థినులు మఠం జెస్సికరాణి, ఈకా మోషిత, చోడి గంగాభవాని తయారుచేసిన స్టెత్‌స్కోప్‌ను ఉపాద్యాయులు చూసి అందరి విద్యార్థినులను, సైన్స్‌టీచర్ స్రవంతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఎం. పి.సుబ్రమణ్యేశ్వరి, మహిళా ఉపాధ్యాయులు లక్ష్మీబాయి, శాంతిపాప, స్రవంతి, గౌతమి, సత్యవతి, ఫ్లారెన్స్‌మణి, నళిని, జాస్మిన్, రాజ్యలక్ష్మి, లక్ష్మి, వార్డెన్ వరలక్ష్మి, సిబ్బంది లక్ష్మి పాల్గొన్నారు.

# స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల సర్వేని పూర్తి చేయండి : ఎంపిడిఓ బాపన్నదొర

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఐక్యరాజ్యసమితి 192 దేశాలల్లో చేపట్టిన సస్టైన్‌బుల్ డెవలఫ్‌మెంట్ గోల్స్ (స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు) సర్వేని అన్ని శాఖలు సమన్వయంతో ఇంటింటికీ వెళ్ళి గుర్తించాల్సిన 17 అంశాల్లో ఎన్ని ఉన్నాయనే వివరాలను నమోదు చేయాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర తెలిపారు. రాజవొమ్మంగి విద్యాశాఖ కార్యాలయ మీటింగు హాలులో యంపిడిఓ మాట్లాడుతూ 2015 సం.లో చేపట్టిన ఈసర్వేలో ఆరోగ్యం, తాగునీరు, విద్య వీటిపై సర్వే జరిగిందని, ఇంకా మిగతా అంశాలు కూడా ఎస్.డి.జి సర్వే పూర్తి కావాలన్నారు. 2030 సం.నాటికి ప్రతీ ఇంటా అన్ని స్థిరమైన అభివృద్ధి లక్ష్యాలు పూర్తి కావాలన్నారు. అంగన్వడీ కేంద్రాలు ద్వారా అందిస్తున్న సేవలను ఐసిడియస్ సిడిపిఓ మణెమ్మ వివరించారు. సచివాలయాల్లో అర్జీదారుల సమస్య వెంటనే పరిష్కరించాలన్నారు. సచివాలయ ఎఎన్ఎమ్‌లు హాస్టల్స్ తనిఖీలు చేయాలని, శానిటేషన్, తాగునీరు, రక్తహీనత సమస్యను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో యంపిడిఓ బాపన్నదొర, సిడిపిఓ మణెమ్మ, యంఇఓ కె.తాతబ్బాయిదొర, ఐసిడియస్ సూపర్‌వైజర్లు నాగజయలక్ష్మి, సచివాలయాల ఎఎన్ఎమ్‌లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

# దోనెలపాలెంలో గిరిజన రైతుకు చెందిన జీడిమామిడి దగ్ధం



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామానికి చెందిన మైలబోయిన ప్రసాద్ అనే గిరిజన రైతులకు చెందిన 8 ఎకరాల జీడిమామిడి తోట మంగళవారం అగ్నిప్రమాదంలో కాలిపోయిందని సర్పంచ్ సవిరాల చంద్రుడు తెలిపారు. రెవిన్యూ అధికారులు దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళడం జరుగుతుందని చంద్రుడు అన్నారు.

# పదోతరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంపిడిఓ బాపన్నదొర

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



పదోతరగతి పలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణత సాధించాలని రాజవొమ్మంగి యంపిడిఓ కోసు బాపన్నదొర ఎపిఆర్ విద్యార్థినులకు సూచించారు. మంగళవారం రాజవొమ్మంగి ఎపిఆర్ ఉన్నత పాఠశాలను ఎంపిడిఓ తనిఖీ చేశారు. విద్యార్థినులు ఆరోగ్య సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఎనిమిదో తరగతి విద్యార్థినులు బైజ్యూస్ యాప్‌ను వినియోగిస్తున్నారని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్.సత్యవేణి, యంపిడిఓ బాపన్నదొర, యంఇఓ కె.తాతబ్బాయిదొర, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, ఎఎన్ఎమ్‌లు, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహిళా సంఘ రుణాలు రికవరీ వేగంగా పూర్తి చేయాలి

**ఏపిఎం ఆదినారాయణ**



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

మహిళా సంఘాలకు ఇచ్చిన రుణాల వసూలు లక్ష్యం పూర్తి చేయాలని సిసిలకు వెలుగు ఏపియం ఆదినారాయణ ఆదేశించారు. మంగళవారం రాజవొమ్మంగి మండల వెలుగు కార్యాలయంలో సిసిలతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదినారాయణ మాట్లాడుతూ వన్‌ధన్ పథకంలో ఇచ్చిన పసుపు, చింతపండు, చీపుర్లను మహిళా సంఘాలకు అమ్మిన సొమ్ములు, కోళ్ళు అమ్మిన సొమ్ములను వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపియం ఆదినారాయణ, వెలుగు సిసిలు సూర్యనారాయణ, పూర్ణిమ, నిర్మల, గౌరమ్మ, సింహాచలం, నానిబాబు, సిబ్బంది రాజశేఖర్, అనూష పాల్గొన్నారు.

# 98వ వార్డులో పట్టభద్రుల ఎన్నికల ప్రచారం

**సింహచలం, ప్రభాతవార్త**



98వ వార్డు కార్పొరేటర్ పి.వి.నరసింహం ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రులు తెలుగుదేశం పార్టి అభ్యర్ధి వేపాడ చిరంజీవిని ఓటు వేసి గెలిపించాలి అని భీమిలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోరాడ. రాజబాబు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల భీమిలి నియోజకవర్గ పరిశీలకులు శ్రీరావి వెంకటేశ్వరరావు ,అడవివరం, మద్యవీధి, పలు ప్రాంతాలులో ఇంటింట ప్రచారము చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు పంచదర్లా .శ్రీనివాసరావు ,గుసిడి అవినాష్, రాష్ట్ర యవత ప్రచార కార్యదర్శి సతివాడ శంకరరావు తదితరులు పాల్గోన్నారు.

# చింతలవీధి వద్ద బోల్తా పడిన ప్రైవేటు జీపు

**ప్రమాదంలో ముసిడిపుట్టు పాఠశాల టీచర్ జయలక్ష్మి దుర్మరణం**

**మరో ఇద్దరికి తీవ్రగాయాలు**





**పాడేరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

విధులు నిర్వహించుకుని జీపులో ఇంటికి వస్తున్న టీచర్‌పై జీపు అదుపుతప్పి అమెపై పడటంతో అక్కడిక్కడే దుర్మరణం చెందగా జీపులో ఉన్న మరో ఇద్దరు మహిళలు తీవ్రగాయాలు పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.. మంగళవారం సాయంత్రం అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయిలు మండలం ముసిడిపుట్టు ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న వాలంగి జయలక్ష్మి(36) విధులు ముగించుకుని ప్రైవేటు జీపులో పాడేరుకు పయణం అయ్యారు. పాడేరు మండలం చింతలవీధి గ్రామ సమీపానికి వచ్చే సమయంలో రోడ్డు ప్రక్కన ఉన్న మట్టి రోడ్డు నుంచి బొలోరా వాహనాన్ని ఒక్కసారిగా జీపుపైకి దూసుకు రావడంతో జీపు డ్రైవర్ సడన్‌గా బ్రేకు వేయడంతో జీపు అదుపు తప్పి బోల్తా పడింది. బోల్తాపడిన జీపు టీచర్ వాలంగి జయలక్ష్మిపై పడటంతో అక్కడికక్కడే దుర్మరణం చెందారు. అలాగే ఈ జీపులో గోమంగి పిహెచ్‌సిలో విధులు ముగించుకుని పాడేరు పట్టణం గుడివాడలో నివసిస్తున్న లక్ష్మిలనే వ్యక్తికి అలాగే పెదబయిలు కేంద్రంలో వ్యాపారం నిమిత్తం వెళ్ళి జీపులో వస్తున్న పాడేరు పట్టణం సుండ్రుపుట్టు కు చెందిన కృష్ణవేణి అనే మహిళలు ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు పాలయ్యారు. దీంతో క్షతగాత్రులను 108లో జిల్లా ఆస్పత్రికి తరలించి అత్యవసర చికిత్సలు అందిస్తున్నారు. జీపు ప్రమాదానికి గురికావడం కేవలం రహదారి ఇరువైపులా కోతకు గురై ఉండటంతోనే అదుపు తప్పి జీపు బోల్తాపడిందని ప్రయాణికులు పేర్కొన్నారు. ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయిని జయలక్ష్మి భర్త హానుమంతరావు విశాఖ రైల్వే లో ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. ప్రమాదంలో మృతి చెందిన టీచర్ జయలక్ష్మి పెదబయిలు మండలం గుల్లేలు గ్రామానికి చెందిన వ్యక్తి. జీపు ప్రమాదం సమాచారం తెలుసుకొని పాడేరు పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్లు రంజిత్, లక్ష్మణరావు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకొని సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించారు. ప్రమాదంలో మృతి చెందిన ఉపాధ్యాయిని జయలక్ష్మి మృతదేహాన్ని పాడేరు జిల్లా ఆస్పత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. జీపు ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ లక్ష్మణరావు తెలిపారు. జీపు ప్రమాదంలో టీచర్ మృతి చెందారనే వార్తతో తోటి ఉపాధ్యాయుల్లో విషాదం అలుముకుంది.

# పరవాడ పైడిమాంబ అమ్మవారి పండుగకు ఏర్పాట్లు

**పరవాడ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



పైడిమాంబ అమ్మవారి పండుగ ఈనెల7వ తేదిన నిర్వహిస్తున్నామని సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం గ్రామ పెద్దలతో కలసి పంచాయితీ కార్యాలయంలో అమ్మవారి పండుగ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ ఏడాది అమ్మవారి పండుగ మార్చి5,6,7 తేదిల్లో మూడు రోజుల పాటు జరగనుంది. ప్రతి ఏడాదిలాగే గ్రామం అంతటా రంగురంగుల విద్యుత్ దీపకాంతులు ఏర్పాట్లు చేస్తున్నామని మూడు రోజుల పాటు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయని సర్పంచ్ అప్పలనాయుడు తెలిపారు. ఈగోడ పత్రిక ఆవిష్కరణలో వైసిపి సిఇసి సభ్యులు, ఎంపిటిసి పైల శ్రీనువాసరావు, సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, మాజి సర్ప ంచ్ చుక్కరామునాయుడు, ఉపసర్పంచ్ బండారు రామారావు, పెద్దచెరువు అయకట్టుదారుల సంఘం అద్యక్షులు రెడ్డి శ్రీనువాసరావు, వార్డు మెంబర్లు పోతల అప్పలనాయుడు, పైల హారీష్, సిరపురపు రాజేష్, వైసిపి నాయకులు పైల అప్పలనాయుడు, సిరిపురపు అయ్యబాబు, పైలపైడంనాయుడు, కార్తీక్, బంగారుబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**కశింకోట ఫిబ్రవరి 28,ప్రభాతవార్త**

జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డి.పి.ఎన్. జెడ్.పి.హెచ్ ఉన్నత పాఠశాల, కశింకోటలో విధ్యార్థులు వివిధ రకాల సైన్స్‌లో వస్తున్న అభివృద్ధికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని తెలుపు తూ, తక్కువ వ్యయంతో చక్కని నమూనాలను తయారు చేసిన పిల్లలను ప్రధానో పాధ్యాయులు ఎ.శ్రీధర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులంతా సి.వి రామన్ అక్షరమాల రూపంలో కూర్చొని అందరినీ అలరించారు. కార్య క్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు ఆచంట రవి, కె.అప్పారావు, వి.ప్రభాకర్, దేవానంద్, సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

# పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కూఎడ్ల రమాప్రభను గెలిపించండి

**ఎమ్మెల్సీ ఐవి నాగేశ్వరరావు విజ్ఞప్తి**

**కశింకోట ఫిభ్రవరి 28 ప్రభాతవార్త**

పి.డి.ఎఫ్.ఎమ్మెల్సీ అభ్యర్థిని కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని పి.డి.ఎఫ్ ఎమ్మెల్సీ ఐవి నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ప్రచారంలో భాగంగా మండలంలోని బయ్యవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు అందరూ రమాప్రభను ఓట్లు వేసి పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఎమర్జెన్సీ పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మనుషులకు స్వేచ్ఛ లేదని ఆవేదన చెందారు. ఎమ్మెల్సీలను కూడా ప్రచారానికి వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డుకుంటున్నారని ప్రచారం చేసుకునే హక్కు అందరికి ఉందని ఆయన తెలిపారు. అత్యధిక మెజారిటీతో కోరట్ల రమాప్రభను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానొపాధ్యయుని మలసాని రమణశ్రీ ఉపాధ్యాయ బృందం ఐద్వా జిల్లా అధ్యక్షురాలు డి.డి వరలక్ష్మి రైతు సంఘం నాయకులు బాలకృష్ణ పార్ట్‌టైం టీచర్స్‌యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు నంబారు సత్యారావు తదితరులు పాల్గొన్నారు.



# టిడిపి అభ్యర్థిని గెలిపించండి

**కశింకోట ఫిభ్రవరి 28,ప్రభాతవార్త**

మంగళవారం మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పీలా గోవింద సత్యనారయణ ఆధ్వర్యంలో కశింకోట మండలంలోని కశింకోట బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నతపాఠశాలలో మరియూ కన్నూరుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎం.ఎల్.సి ఎన్నికల ప్రచారంలో భాగంగా టీ.డీ.పి ఎమ్.ఎల్.సి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి, ఎమ్మెల్సీ ఎన్నికలు పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగ జగదీష్, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్ రాజు ప్రచారంలో పాల్గొన్నారు.

# 6నుంచి రేవళ్లశాంతి దుర్గమ్మ జాతర మహోత్సవాలు

**ముమ్మర ఏర్పాట్లు చేస్తున్న ఉత్సవకమిటీ సభ్యులు**



**కొయ్యూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**

ఈనెల6నుండి 8వరకు మండలంలోని రేవళ్ల శాంతిదుర్గమ్మ అమ్మవారి 14జాతర మహోత్సవాల నిర్వహణకు ఉత్సవకమిటిసభ్యులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఇప్పటికే కరపత్రాలతో చుట్టుప్రక్కల గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈనెల6న ప్రత్యేకపూజలతో జాతరను ప్రారంభించిన 7న సాయంత్రం 3గంటలనుండి లక్ష్మిగణపతిభజన బృందంవారిచే భజనాకార్యక్రమం నిర్వహించనున్నట్టు, అలాగే రాత్రి 10గంటలకు విశాఖపట్నంవారిచే డ్యాన్స్‌బేబీడ్యాన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు, అలాగే 8న ఆలయప్రాంగణంలో భారీఅన్నసంతర్పణ నిర్వహించనున్నట్టు వివరించారు. ఈ జాతరమహోత్సవాలకు భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్సవకమిటిసభ్యులు కోరుతున్నారు.

# సైన్స్‌పై ప్రతీఒక్కరికి అవగాహన అవసరం

**ఆశ్రమ పాఠశాలలు, మహిళా డిగ్రీ కళాశాలలో 'సైన్స్‌డే'**

**కొయ్యూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**




నేటి ఆధునికయుగంలో ప్రతీఒక్కరూ సైన్స్‌పై అవగాహన కలిగియుండాలని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం జాతీయసైన్స్‌డే సంధర్భంగా మండలంలోని పెదమాకవరం, కొమ్మిక, తదితర ఆశ్రమపాఠశాలల తోపాటు మర్రిపాలెం మహిళాడిగ్రీకళాశాలలో సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. పెదమాకవరంలో హెచ్ఎం దేవేశ్వరావు ఆధ్వర్యంలో సైన్స్‌ఉపాధ్యాయులు వి.సత్య వతి, ఎస్.కుమారి విద్యార్థినులకు సర్ విరామన్ గూర్చి , ఆయన చేసిన ప్రయోగాలగూర్చి వివరించారు. ఈ సంధర్భంగా కాంతి ప్రయోగంగూర్చి సోదాహరణగా వివరించారు. సముద్రం నీలిరంగులో ఉండటానికిగల సైన్‌టిఫిక్ కారణాలను ప్రయోగాత్మకంగా వివరించారు. అలాగే కొమ్మికలో హెచ్ఎం ఎస్.సంధ్య, డిప్యూటీవార్డెన్ పి.శాంతికుమారి, ఎన్ఎస్‌ఉపాధ్యాయురాలు ఎ.చింతల్లి తదితరులుపాల్గొని విద్యార్థులకు సైన్స్‌యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే మర్రిపాలెం మహిళాడిగ్రీకళాశాలలో జాతీయసైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌హరూన్, గణితశాస్త్రఉపన్యాసకులు మంగమ్మ, తెలుగుపన్యాసకులు మహలక్ష్మి, రసాయనశాస్త్ర ఉపన్యాసకులు శ్రీవిద్య, చరిత్ర ఉపన్యాసకులు ఆనంద్, అలాగే మిగతా ఉపన్యాసకులు శ్రీనివాస్, పుష్ప, గోవింద్, రమణమ్మ తదితరుల ఆధ్వర్యంలో విద్యార్థులకు నిత్యంజీవితంలో సైన్స్‌యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే పలుపాఠశాలల్లో సివిరామన్, అబ్దుల్‌కలాం తదితరుల చిత్రపటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.

# ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ వాలంటీర్లను పునర్ నియమించండి

**సిఎం జగన్‌కు అరకు పార్లమెంటు సభ్యురాలు గొడ్డేటి మాధవి వినతి**

**కొయ్యూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త**



ఏజన్సీలోని వివిధ గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలల్లో హెల్త్‌వాలంటీర్లను పునర్ని యమించాలని సిఎం జగన్‌కు అరకు పార్లమెంటుసభ్యురాలు గొడ్డేటిమాధవి విన్నవించారు. మంగళవారం తాడేపల్లిలోని సిఎం క్యాంపు కార్యాలయంలో సిఎంజగన్‌ను ఎంపిమాధవి మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా గిరిజన ప్రాంతంలో పలుఅంశాలను ఎంపిమాధవి ప్రస్తావించారు. రాష్ట్రంలోని వివిధ ఆశ్రమ, గురుకుల 971 గిరిజన పాఠశాలల్లో 1141మంది హెల్త్‌వాలంటీర్లు పనిచేసేవారని, తిరిగివారిని విధుల్లోనికి తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వివరించారు. అలాగే గిరిజనసంక్షేమ, సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో పనిచేసిన నైపుణ్యవికాస ట్రైనర్లను తిరిగి నియమించేందుకు చర్యలుతీసుకోవాలని సిఎంను కోరారు. ఈ ట్రైనర్లు లేకపోవడంతో 400పైబడిన పాఠశాలలకు కేటాయించిన లాప్‌టాప్‌లు, కంప్యూటర్‌ల్యాబ్‌లు నిరుపయోగంగా ఉన్నాయ న్నారు. దీంతో గిరిజన విద్యార్థినివిద్యార్థుల్లో నైపుణ్యత కొరవడిందన్నారు. ప్రస్తుతం ఎపిహెచ్ 560 ఎపి ఏజెన్సీ ముఖ్యమంత్రి పాఠశాలలు, దీనికి పునర్నియామకాలు అందించిన సిఎంజగన్‌కు ఎంపి కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఏజెన్సీలో నిర్మించాల్సిన రోడ్లుకొరకు సిఎంజగన్‌కు ఎంపిమాధవి వినతిపత్రం అందించగా దీనిపై సిఎం సానుకూలంగా స్పందించినట్లు ఎంపి కార్యాలయ వర్గాలు ఒకప్రకటనలో తెలిపాయి.

## 100 మంది జనసేన కార్యకర్తలకు సభ్యత్వ నమోదు

నర్సీపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఎం తో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్ర మంలో భాగంగా నర్సీపట్నం జనసేన పార్టీ నాయకులు అల్లు నరేష్ 100 మం ది జనసేన కార్యకర్తల చేత సభ్యత్వం నమోదు చేయించారు. ఈ సందర్భంగా అల్లు నరేష్‌ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజా వీరసూర్యచంద్ర ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం సూర్యచంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం నర్సీపట్నం నియోజకవర్గంలో విజయవంతమైంద న్నారు. అల్లు నరేష్ 100 మందికి సభ్యత్వాలు నమోదు చేయించడం మంచి పరిణామని కొనియాడారు.

## గిరిజన ప్రజా ప్రతినిధుల పట్ల ఎంపిడిఒ తన తీరు మార్చుకోవాలి

### సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధుల ఆగ్రహం



విఆర్ పురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లం ఘించటమే కాకుండా, వివిధ సందర్భాల్లో గిరిజన ప్రజా ప్రతినిధులను అగౌరపరుస్తు న్న స్థానిక ఎంపిడిఒ తీరు మార్చుకోవాల ని, పెద్ద మట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రతీఫ్ కుమార్, శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతో ష్ కుమార్, ఇతర ప్రజా ప్రతినిధులు ఎం పిడిఒపై ధ్వజ మెత్తారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిపి కారం లక్ష్మి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత ఎంపిడిఒ ఆర్ ఫణీంద్ర శాఖల వారిగా సమీక్ష పత్రం చదివి వినిపించారు. దీంతో ఇటీవల ములకనపల్లి గ్రామంలో జరిగిన ప్రభుత్వ కార్యక్రమంలో ఎంపీడిఒ వ్యవహరించిన తీరుపై సర్పంచ్ పులి సంతోష్ కుమార్, ఎంపిటిసి పూనెం ప్రతీఫ్ కుమార్‌లు చర్చలేవనెత్తి ఎంపిడిఒపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాటి అధికారిక సమావేశంలో ఎంపిడిఒ గిరిజన ప్రజా ప్రతినిధులను అవమానపర్చటమే కాకుండా, అధికారిక సమావేశాన్ని రాజకీయ పార్టీ వేదికగా మార్చారని వారు ఆరోపించారు. అదే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించటానికి వెళ్ళి, ఎంపిడిఒ ఏకంగా సర్పంచ్ కుర్చీలో కూర్చోని, సర్పంచ్‌ని అగౌరపర్చారన్నారు. దీనిపై వివరణ ఇవ్వాలని సభ్యులు పట్టు బట్టటంతో, సమావేశం రసాభసగా మారి అర్థ గంటపాటు సమీక్ష నిలిచిపోయి తిరిగి కొనసాగింది. కుందులూరు గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామాల్లో తీవ్రమైన నీటి సమస్య ఉందని, గిరిజనులకు తాగునీరు అందించటంలో అధికారులు విఫలమయ్యారని ప్రజా ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంపిపి కారం లక్ష్మి, జడ్‌పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల జవాబు దారిగా మెలగాలన్నారు.

**పునరావాసం కల్పించి మమ్ములను తరలించండి**

పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా ప్రతీ ఏటా గోదావరి వరదలతో విసిగిపోతున్నామని, తమకు పునరావాసం కల్పించి ఇక్కడి నుండి తరలించండని తుమ్మిలేరు సర్పంచ్ సంబంధిత అధికారులను కోరారు. దీనిపై తహశీల్దార్ శ్రీధర్ మాట్లాడారు. నిర్వాసితుల కోసం ప్రభుత్వం అన్ని చర్యలు చేపడు తుందని, ఎవరు ఆందోళన చెందనవసరం లేదన్నారు. విద్యుత్ అటవీశాఖ, వెలుగు, విద్యా శాఖ, గృహ నిర్మాణశాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, శిశు సంక్షేమ శాఖ, గ్రామీణ నేటి పారుదల శాఖ, పంచాయితీ రాజ్ శాఖలపై సమీక్ష జరిగింది. ప్రజా ప్రతినిధులు సవలం మారయ్య, వెట్టి లక్ష్మి, పూనెం సరోజిని, అందెల సీతారాంరెడ్డి, వాళ్ళ వెంకటేశ్వర రెడ్డి, కారం బుచ్చమ్మ, ఎంఇఒ లక్ష్మి నారాయణ, విద్యుత్‌శాఖ జెఇ పరశురాం, ఎఒ రఘుకుమార్, గ్రామ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చేప పిల్లలను వేటాడడంపై కలెక్టర్‌కు ఫిర్యాదు

దేవీపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



దేవీపట్నం మండలం దేవీపట్నంలో గోదావరిపై కొంతమంది వేరే ప్రాంతానికి చెందిన వ్యక్తులు గోదావరిలోని చిన్న చేప పిల్లలను వేటాడడంపై జిల్లా కలెక్టర్కు గంగపుత్ర సొసైటీ ప్రెసిడెంట్ మల్లాడి శ్రీను ఫిర్యాదు చేశారు. దేవీపట్నం మం డలం దేవిపట్నంలో చిన్న చేప పిల్లలను వేరే గ్రామా నికి చెందిన కొంతమంది వేటగాళ్లు చిన్న సైజు వలలను వేసి మత్యుకార సంపదను పాడు చేస్తున్నారని గంగపుత్ర సొసైటీ ప్రెసిడెంట్ మల్లాడి శ్రీను దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయక కలెక్టర్ ఆదేశాల మేరకు సీనియర్ ఇన్‌స్పెక్టర్ దుర్గాకుమారి ఆధ్వర్యంలో విచారణ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ సంబంధిత వ్యక్తులపై చర్యలకు సిఫార్సు చేయడానికి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత అధ్యక్షులు లంక హరి రాముడు పాల్గొన్నారు.

## తెదేపా కార్యాలయంలో సమావేశం



యలమంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో యలమంచిలి సమావేశం మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతి థులుగా నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వర రావు యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్ని కల పర్యవేక్షణ నందిగామ మాజీ ఎమ్మెల్యే తంగి రాల సౌమ్య రాష్ట్ర అంగన్వాడీ ప్రధాన కార్యదర్శి ఇంటిమాల ప్రవీణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఎన్నికల గురించి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ క్లస్టర్లకు, యూనిట్ ఇన్‌చార్జ్‌లకు పలు సూచనలు చేశారు. ప్రతి గ్రామంలో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్లు గుర్తించి మరి ఫోన్ నెంబర్లు సేకరించాలని ప్రతి ఓటర్ను గ్రామస్థాయి నాయకులు కలవాలని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆదే శించారు. ఈ ఎన్నికల్లో గెలవడం ద్వారా తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరుతుందని అన్నారు. ప్రధానంగా పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో సవాల్ చేసిన మాదిరిగా రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనని అసెంబ్లీకి పంపించే విధంగా కష్టపడి పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి చంద్రబాబునాయుడుకి బహుమతిగా ఇవ్వాలని, ప్రతి క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, కలిసి ప్రతి గ్రామంలో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థికి ఓటు వేయా లని సూచించాలని తెలిపారు. ప్రాధాన్యత ఓటును తెలుగుదేశం పార్టీ తరఫున అభ్యర్థిగా పోటీ చేయు చున్న వేపాడ చిరంజీవికి ఓటు వేసి గెలిపించాలని సూచించారు. అనంతరం మాజీ ఎంపీ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు మాట్లాడుతూ క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు గ్రామస్థాయి నాయ కులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించాలని సూచిం చారు. యలమంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద కళాకారునికి వీల్ చైర్ బహూకరణ

యలమంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో ఫిబ్రవరి 11న జరి గిన ఘంటసాల వర్ధంతి కార్యక్రమంలో ప్రా చుర్యం పొందిన పేద కళాకారులను సన్మా నించారు. ఈ సందర్భంగా పక్షవాతానికి గురై లేవలేని స్థితిలో ఉన్న కసింకోట మండలం పల్లపు సోమవరం గ్రామానికి చెందిన ప్రము ఖ హార్మోనిస్టు పుల్లా వీరినాయుడికి మంగళ వారం యలమంచిలిలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో విశాఖ డైరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ వీల్ చైర్‌ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్మన్ పిల్లా రమకుమారి, డిసిసిబి మాజీ చైర్మన్ సుకుమార వర్మ కౌన్సిల్ సభ్యులు ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎడారి పూరి జగన్నాథం, సభ్యులు మండల సత్యనారాయణ యలమంచిలి అప్పారావు ఆడారి చిన్న తదితరులు పాల్గొన్నారు.

## చిరంజీవిని గెలిపించి వైసిపికి బుద్ధి చెప్పాలి



మాడుగుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

త్వరలో జరుగనున్న ఎంఎల్‌సి ఎన్నికలలో తెలు గుదేశం పార్టీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుని గెలిపించి వైసిపికి గట్టి బుద్ధి చెప్పాలని మాడు గుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయ కులు పైల ప్రసాద్‌రావు పిలుపునిచ్చారు. మంగళ వారం ఆయన మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో పట్టభద్రులను కలుసుకుని టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధా న్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక నేతలతో కలిసి ఇంటి ఇంటి కు అనర్హులను సమీప గుర్తించారు. వాటిని తొలగించాలని అధికారులను కోరారు. వైకాపా నేతలు అధికారులతో కలిసి అక్రమాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. పట్టభద్రులు తమ ఓటు శక్తితో చిరంజీవి రావును గెలిపించి, సరైన బుద్ధి చెబుతారని అన్నారు.

## మోదమ్మ జాతరలో పాల్గొన్న బూడి

మాడుగుల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మాడుగుల మండలం కేజే పురం గ్రామంలో మంగళవారం పీలా మోది నాయుడు కుటుంబ సభ్యులు నిర్వహించిన మోదకొండమ్మ పం డుగలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి ముత్యా ల నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీలా రాంబాబు అమ్మవారికి 2.5కేజీల వెండి పాదాలను ఉపముఖ్యమంత్రి ముత్యాలనాయుడు ద్వారా సమర్పించారు. గ్రామ పెద్దలు స్థానికులు ఈ జాతరలో పాల్గొన్నారు.

## ఘనంగా పంచామృతాభిషేకాలు



మాడుగుల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మాడుగుల మండలం ఎం.కోడూరు గ్రామం లో వేంచేసియున్న కాశీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్ర మణ్య స్వామి వారి ఆలయంలో జరుగు తున్న విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్య క్రమంలో భాగంగా మంగళవారం ఆల యంలో నాగసర్ప ప్రజలకు సామూహిక పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అలాగే సాయంత్రం అంగ హోమాలు శక్తి హోమాలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ ఉత్సవాల్లో భాగంగా బుధవారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు వైభవంగా నిర్వహించినట్టు కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎంపీ భీశెట్టి సత్యవతి తదితరులు హాజరవుతారని కమిటీ అధ్యక్షుడు చింత వెంకటనారాయణ మూర్తి మంగళం తెలిపారు.

## రీసర్వే బృందాలకు ప్రత్యేక శిక్షణ

### మాడుగులలో జిల్లా స్థాయి శిక్షణ

మాడుగుల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జగనన్న భూ సర్వే కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమంలో సర్వే బృందాలు సకాలంలో పనులు పూర్తి చేసేం దుకు అనుసరించాల్సిన విధివిధానాలు తెలు సుకునేందుకు మంగళవారం మాడు గుల మండల రెవెన్యూ కార్యాలయంలో అనకాపల్లి జిల్లా స్థాయిలో రీసర్వే బృందాలకు ప్రత్యేక శిక్షణ నిర్వహించారు. మొత్తం 24 మండలాల నుంచి ఒక రీ సర్వే డీటి, సర్వేయరు, వీఆర్వోలతో కూడి న సర్వే బృందాలకు అవగాహన కల్పించారు. మాడుగుల మండలంలో సకాలంలో రీసర్వే పూర్తి చేయ డం పట్ల జిల్లా కలెక్టర్ అభినందనలు తెలియజేస్తూ, ఇందుకు గల కారణాలు తీసుకుంటున్న చర్యలు తదితర అంశాలపై మిగిలిన వారికి అవగాహన కల్పించాలని ఆదేశించడంతో ఒకరోజు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహశీల్దార్ పీవీరత్నం మాట్లాడుతూ రీసర్వే సమయం లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, రైతుల నుంచి అభ్యంతరాలు వస్తే ఏ విధంగా పరిష్కరించాలి, రీ సర్వే సమయంలో రైతు సహకారం ఎలా పొందాలి, సకాలంలో ఏ విధంగా పూర్తి చేయాలి అనే అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే ప్రత్యేక అధికారి వైవిఎస్ ప్రసాద్, ఈడీఎం సుబ్రమణ్యం, స్థానిక ఉప తహశీల్దార్ పి.సత్యనారాయణ తదితరులు సర్వే బృందాల కు తగు సూచనలు చేశారు.

## బుధవారం తెల్లవారు జామునే ఇంటి ముందు వాలంటీర్లు

### వైఎస్సార్ పెన్షన్ కానుక పంపిణీ సర్వం సిద్ధం -మొత్తం 63.66 లక్షలు మందికి రూ.1754.64 కోట్లు విడుదల : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బూడి వెల్లడి



మాడుగుల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మార్చి నెలకి సంబంధించి వైఎస్ఆర్ పెన్షన్ కానుక సిద్ధమైనట్టు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పంచాయితీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు చెప్పారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆయన ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 63.66 లక్షల మంది లబ్ధిదారులకు రూ.1754.64 కోట్లు విడుదల చేసినట్టు చెప్పారు. బుధవారం తెల్లవారుజాము నుంచే వాలంటీర్లు లబ్ధిదారుల తలుపు తడతారని చెప్పారు. ఇందుకోసం రెండు లక్షల 66 వేల మంది వాలంటీర్లు సిద్ధంగా ఉన్నార న్నారు. ఐదు రోజుల్లో పెన్షన్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని, సాంకేతి క కారణాల పేరుతో ఏ ఒక్కరికి పెన్షన్ అందలేదన్న విషయం రాకూడదని సూచించారు. ప్రతి జిల్లాల ను డిఆర్డిఏ కాల్ సెంటర్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని, లబ్ధిదారులకు బయోమెట్రిక్ విధానం ద్వారా పెన్షన్ పంపిణీ జరుగుతుందన్నారు. ఈ నెల నుంచి కొత్తగా ఆధార్ ముఖ గుర్తింపుతోపాటు ఆర్.బి.ఐ.ఎస్ ద్వారా ముఖ గుర్తింపు ఉంటుదన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానికంగా 15000 మంది ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు, వార్డు సచివాలయ కార్యదర్శులు పర్యవేక్షిస్తారని మంత్రి చెప్పారు. కాబట్టి పెన్షన్లు అందరూ మార్చి నెల కానుకలు పొందాలని కోరారు. ఏమైనా ఇబ్బందులు ఎదురైతే స్థానిక అధికారుల దృష్టి తీసుకెళ్లాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

## జైతవరంలో నేడు లేగ దూడల ప్రదర్శన

మాడుగుల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

చీడికాడ మండలం జైతవరం గ్రామంలో బుధవారం లేగ దూడల ప్రదర్శన జరుగనున్నదని చీడికాడ పశు వైద్య అధికారిని డా.జి.గాయత్రీదేవి మంగళవారం తెలిపారు. ఉదయం 9గం.కు జైతవరం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం, పశుసంవర్ధక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సంవత్సరం లోపు గల అన్ని రకాల జాతుల లేగదూడల ప్రదర్శన జరుగుతుందని, మేలు రకం పెయ్యిలను ప్రదర్శనకు తీసుకురావచ్చని తెలిపారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించండి : టిడిపి యువనేత కిల్లో శ్యామ్

అరకులోయ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిగా పోటీ చేస్తున్న చిరంజీవిరావును పట్టభద్రులందరూ అత్య ధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ మంగ ళవారం మండలంలోని చినలబుడు పంచాయితీలో టిడిపి అరకులోయ నియోజక వర్గం ఇన్‌చార్జి కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు మండల తెలుగు యువత నాయకుడు, యూనిట్ ఇన్‌చార్జి కిల్లో శ్యామ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ రమేష్, టిడిపి అరకు నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షులు రత్నరాజు ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం జరిగింది. కిల్లో శ్యామ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగులకు, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగుతుందన్నారు. వైసిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పేలా ఎమ్మెల్సీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. శాసనమండలిలో నిరుద్యోగుల గొంతు వినపడాలంటే ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవిరావు లాంటి విద్యావంతులను గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు గుండన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ జన్మదిన వేడుకలు



అరకులోయ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అరకులోయ మండలంలోని బోడిగుడ గ్రామం లో మంగళవారం స్థానిక మండల ప్రజాపరిషత్ అధ్యక్షు రాలు రంజపల్లి ఉషారాణి అధ్వర్యంలో అరకు శాసన సభ్యులు శెట్టి ఫాల్గుణ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఆదివాసి గిరి జన ప్రజల మధ్య అంబరాన్నంటే రీతిలో పండుగ వాతావరణంలో ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా అరకు శాసన సభ్యులకు బొడుగుడ గ్రామ ప్రజలు ఆదివాసి గిరిజన సాంప్రదాయ బాజాలు, థింసా నృత్యాలతో వైభవంగా ఘనమైన స్వాగతం పలికారు. కాగా ఆదివాసి గిరిజన ప్రజల మధ్య నాయకులు ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ అభిమానుల సమక్షంలో ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ భారీ కేక్‌ను కట్ చేశారు. అంతకుముందు గ్రామ గిరి సంప్రదాయం ప్రకారం గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లిని ఎమ్మెల్యే దర్శిం చుకున్నారు. అలాగే ఈ వేడుకలో భాగంగా వైసీపీ సీనియర్ నాయకులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం శాసనసభ్యులు చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. వేడుకల్లో రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చెట్టి వినయ్, వైసీపీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర స్వామి, అరకు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజా రమేష్ బోస్, జడ్పీటీసీలు కూడ బొంజుబాబు, చటారి జానకమ్మ, డుంబ్రిగుడ మండల ఎంపీపీ బాక ఈశ్వరి, అనంతగిరి మండల ఎంపీపీ శెట్టి నీలవేణి హుకుంపేట మండల ఎంపిపి కూడ రాజుబాబు, వైస్ ఎంపీపీలు కిల్లో రామ న్న, శెట్టి ఆనందరావు, పంచాండి లలితదేవి, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు లబుడు బారికి కిరణ్ కుమార్ అల్లూరి జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు బత్తిరి రవి ప్రసాద్, అల్లూరి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు గెడ్డం నరసింగరావు, అల్లూరి జిల్లా కల్చరల్ విభాగం అధ్యక్షులు గంపరాయి దిలీప్ కుమార్, అల్లూరి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బోండా అప్పలరాజు, జిల్లా వైసీపీ సోషల్ మీడియా కో-కన్వీనర్ మొశ్య రంజిత్ కుమార్, నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ నరసింగరావు, వైసీపీ సీనియర్ నాయకులు, శెట్టి అప్పాలు, సమర్ధి రఘునాథ్, జర్సింగి సూర్యనారాయణ, గంపరాయి సూరయ్య, రంజపల్లి అర్జున్, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పాడి రమేష్, కాతారి సురేష్ కుమార్, మండలాల వైసిపి అధ్యక్షులు వంతల ఆనంద్, శెట్టి గోపాల్, పాంగి మల్లికార్జునరావు, వైసిపి సీనియర్ నాయకుడు ఎంటి ఆర్ సాంబయ్య, ఆరు మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు, సోషల్ మీడియా ప్రతినిధులు వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ ఎల్లమ్మ జాతర మహోత్సవం

భీమునిపట్నం, ఫిబ్రవరి, 28, ప్రభాతవార్త

స్థానిక రెల్లివీధిలో గల శ్రీ ఎల్లమ్మ వారి జాతర మహోత్సవాలు ఘనంగా జరిగాయి. మంగళవారం భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ఉత్సవ కమిటీ సభ్యులు వెరిపండా శేఖర్, ఆనంద్, సత్య నారా యణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఆలయ పూజారి వెరి పండా రామారావు భక్తులచే పూజలు చేయించారు. గుర్రాల బాజీ రావు, రేవతి, గుర్రాల సతీష్ కుమార్ విచ్చేసిన భక్తులకు పంపిణీ చేశారు. ఆలయ సమీపంలో కూడా భక్తులకు ప్రసాద వితరణ జరిగింది.

## చురుగ్గా సాగుతున్న ఉపమాక వెంకన్న కళ్యాణోత్సవాల ఏర్పాట్లు

### నిమగ్నమైన ఆలయ అధికారులు

నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని ఉపమాక క్షేత్రంలో రెండో తేదీ నుంచి జరగనున్న వేంకటేశ్వరస్వామివారి వార్షిక కళ్యా ణోత్సవాలకు ఏర్పాట్లు కనీవిని ఎరుగని రీతిలో చేస్తున్నారు. ఈ ఏడాది విజయవంతంగా నిర్వహిం చేందుకు ఆలయ అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలు దగ్గర పడడంతో చేస్తున్న ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఉత్సవాల్లో భాగంగా 3వ తేదీ తెల్లవారుజాము నుంచి 4వ తేదీ ఉదయం వరకూ జరిగే కళ్యాణోత్సవాలకు ఈ ఏడాది లక్షలాది మంది భక్తులు ఉపమాక వస్తారని అంచనా వేస్తు న్నారు. ఇందుకు సంబంధించి టీటీడీ ఆధ్వర్యంలో గత నాలుగు, రోజుల నుంచి చక, చకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆలయానికి వచ్చే భక్తులకు ఎండ తీవ్రత లేకుండా ప్రధాన రాజగోపురం బయట విశాలమైన రెండు షెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయం లోపల భక్తులు ప్రదక్షిణ చేసే ఆస్థాన మండపం చుట్టూ టెంట్లు ఏర్పాటు చేశారు. స్వామివారి పుష్కరిణి వద్ద భక్తులు జల్లుకట్టు స్నానాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. తిరువీధి, సేవలకు సంబంధించి స్వామివారు ఊరేగింపుకు సంబంధించి పలు వాహ నాలకు రంగులు వేసి ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. ఇప్పటికే ఆలయంలో వున్న పలు కట్టడాలు, గోపు రాలకు పెయింటింగ్ పనులు కూడా పూర్తయ్యాయి. కొండపైకి భక్తులు వెళ్లే మెట్లు మార్గంలో రెయిలింగ్ మరమ్మతు పనులు కూడా పూర్తి చేశారు. ఐదు రోజుల పాటు స్వామివారి విశేష సేవలు, తిరువీధి సేవలు జరిగే మాడవీధుల్లో విద్యుద్దీపాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది రికార్డు స్థాయిలో భక్తులు వస్తారని ఆలయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. బుధవారం నుంచి ఆలయం బయట క్యూలైన్లు నిర్మిస్తారు. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలోనూ, ఆలయం లోపల భక్తుల సౌకర్యం కోసం గ్రీన్‌కలర్ మ్యాట్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే బందరు సరస్సుతోపాటు చెరువు చుట్టూ భక్తులు వచ్చే మార్గం అంతా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఆలయ అధికారులు అధిక సంఖ్యలో భక్తులు వస్తారని అం చనాలకు రావడంతో సంబంధిత పోలీస్ అధికారులతో మాట్లాడారు. మరోపక్క ఎండిఓ దెందుకూరు సీతారామరాజు, తహశీల్దార్ నీరజ పిఓపిఆర్డి వెంకటనారాయణలు పంచాయితీ అధికారులు ఈ ఉత్స వాలకు సంబంధించి సిబ్బందికి పలు సూచనలను జారీ చేస్తున్నారు. భక్తులకు అసౌకర్యాలు జరగ కుండా అందరూ అప్రమత్తంగా ఉండేటట్లు చర్చిస్తున్నారు. మరో పక్క గుడి చర్ల వైద్యాధికారి కిషోర్ కుమార్ వైద్య శిబిరాలు ఏర్పాటు విషయమై సిబ్బందితో చర్చించారు.

## అవంతి కళాశాలలో పట్టభద్రుల ఎన్నికల ప్రచార సమావేశం

భీమునిపట్నం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బలపరిచిన ఉత్తరాంధ్ర పటభద్రుల అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకోసం తగరపువలస అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేట్‌లతో అవంతి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మూడు జిల్లాల కో- ఆర్డి నేటర్ టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేయగా నియోజకవర్గం వైసిపి శ్రేణులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అవంతి శ్రీనివాసరావు చేతులు మీదుగా ఆయనకు ఆధ్యాత్మికతకు చదు వులకు సంగీతానికి ప్రతీక అయిన తంతివాయిద్య వీణను బహుకరించి మర్యాదపూర్వకంగా శాలువా కప్పి సన్మానించారు. ప్రచార సమావేశంలో భాగంగా ఆయన గ్రాడ్యుయేట్‌లతో మాట్లాడుతూ విద్యా వంతులైన మీరు 13న జరగబోయే ఎన్నికల్లో వైసిపి పార్టీ బలపరచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి వేసి ఉత్తరాంధ్రని అభివృద్ధి పథంలో నడిపేందుకు తోడ్పడాలని కోరారు. అవంతి శ్రీనివాసరావు మాట్లా డుతూ గాంధీ కలలు కన్న స్వరాజ్యం జగనన్నతోనే సాధ్యం అనేలా సచివాలయం వ్యవస్థ వాలంటీర్లతో ఎక్కడా అవినీతి లేని పాలనతో పలు సంక్షేమ పథకాలు అమలు చేయడమే కాక అంబేద్కర్ రచించిన రాజ్యాంగంకి విలువనిస్తూ చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించి ప్రతీ పదవుల్లో పెద్దపీట వేశారని త్వరలో విశాఖ జిల్లాకు రాజధాని వస్తున్న తరుణంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని దానితో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని వైసిపి అభ్యర్థి సీతంరాజు సుధా కర్ విద్యావంతుడు తనసొంత నిధులతో ఎన్నో సమాజ సేవలు అందించారని సౌమ్యుడు నిరంతరం ప్రజలకి సేవలు అందించడంలో ముందుండే నాయకుడు ఆయనకు ఓటేసి గెలిస్తే మన ఉత్తరాంధ్రకి మరిన్ని సేవలు అందిస్తారని అన్నారు. అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని గ్రాడ్యుయేట్‌లు అందరికి అవంతి శ్రీనివాసరావు పరిచయం చేశారు. సుధాకర్ మాట్లాడుతూ స్వతహాగా సమాజ సేవలు చేయడం చాలా ఇష్టం అని ఆ ఇష్టంతోనే రాజకీయాలలో ఉండి మరిన్ని సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలో వైసిపి తరుపున పోటీ చేయడం జరుగుతుంది కనుక మీరంతా ఓటేసి గెలిపిస్తే మరిన్ని సేవలు అందిస్తానని కోరారు. ఈ ప్రచార సమావేశంలో మూడు మండలాల ఎంపిపిలు జెడ్పి టిసిలు వైస్ ఎంపిపిలు ఎంపిటిసిలు సర్పంచ్‌లు ఆయా పదవుల్లో ఉన్న వారు జీవిఎంసి నాయకులు సచివాలయం కన్వీనర్‌లు గృహ సారథులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ మూడో వార్డులో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### పాల్గొన్న భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు పర్యవేక్షకులు రావి వెంకటేశ్వరరావు

భీమునిపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం పరిధి జీవీఎంసీ మూడో వార్డు పరి ధిలో ఎయిడెడ్ స్కూల్లు, కాలేజీలు, మిషనరీ స్కూళ్లలో ప్రచారం నిర్వహించి ఉపాధ్యాయులను తమ అమూల్య మైన ఓటును తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి డా. వేపాడ చిరంజీవిరావుకి ఒకటో నెంబర్ మొదటి ప్రాధా న్యత ఓటును వేసి అధిక మెజార్టీని ఇచ్చి గెలిపించాలని ఉపాధ్యాయులను సమావేశపరిచి తెలియజేసిన భీమిలి నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు వారితోపాటు భీమిలి నియోజకవర్గం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు మాజీ శాసనసభ్యులు రావి వెంక టేశ్వరరావు పాల్గొనడం జరిగింది. అలాగే రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



భీమునిపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

స్థానిక ఎస్.వి.ఎల్.ఎన్.ఎస్. ప్రభుత్వ డిగ్రీ కళా శాల భీమునిపట్నం నందు మంగళవారం జాతీ య విజ్ఞాన దినోత్సవం కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్. మంజుల అధ్యక్షతన ఐక్యూఏసి, సైన్స్ డిపా ర్టమెంట్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సంద ర్భంగా డా.శరత్ చంద్ర సైంటిస్ట్ బి గ్రేడ్ సింగపూర్ వారు విద్యార్థులను ఉద్దేశించి రోబోటిక్స్ రంగం నందు ప్రస్తుత అభివృద్ధిని వెబినార్ ద్వారా వివరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.ఆర్.మం జుల విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఎం.రాజేశ్వరరావు, డా.బి.సహదేవుడు, ఆర్. ఉమామహే శ్వరరావు, బి.సీతమ్మ నాయుడు, డా.ఎస్.అప్పలనాయుడు, ఎస్.శ్రీను, డా.ప్రసాద్ చిన్నం నాయుడు తదితర ఉపన్యాసక సిబ్బంది విద్యా ర్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, పోస్టర్ ప్రసంటేషన్ పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు.

## న్యూలైఫ్‌లో ఆకట్టుకున్న సైన్స్ ఎగ్జిబిషన్

ఆనందపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని ఆనందపురం మండలం గొట్టిపల్లిలో గల న్యూ లైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని, సముద్రం నీలిరంగులో ఎందు కుంటుంది? ఆకాశం నీలి రంగులోనే ఉండటానికి కారణం ఏంటి? పగలు నక్షత్రాలు ఎందుకు కనపడవు? ఇలాంటి ప్రశ్నలకు తన పరిశోధనలతో శాస్త్రీయంగా నిరూపించిన మహోన్నతుడు సైన్స్ పితామహు డైన సివి రామన్‌ని జ్ఞాపకం చేసుకుంటూ, న్యూ లైఫ్ పాఠశాల నందు ప్రధానోపాధ్యాయులు జయశ్యామ్ ఆధ్వర్యంలో సైన్స్ ఉపాధ్యాయులు శైలజ, నియో బి ఇతర ఉపాధ్యాయుల సహకారంతో సైన్స్ ఎగ్జిబిషన్ ఘనంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొని వివిధ రకాలైన 60 రకాల నమూనాలు ప్రదర్శించారు. ఇందులో నీటిపై తెలియాడే ఇల్లు నిర్మాణం, ద్విచక్ర వాహనా లపై ప్రయాణం ప్రమాదాల నివారణ, రిఫ్రిజిరేటర్‌లో నీటి నిలువలు నివారణ, ఎలక్ట్రికల్ హీటర్ ప్రమాదాల నివారణ అంశాలకు సంబంధిం చిన నూతన ఆలోచనలు జాతి స్థాయిలో ఆకట్టుకున్న నమూనాలను న్యూలైఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించారు. సివి రామన్ క్రాంతిపై ప్రయోగం, న్యూట్రిన్ స్కాడిల్, లైట్ హౌస్, కార్బన్ రసాయనిక సమ్మేళనాలు ట్రాఫిక్ సింబల్స్ బాగా ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, బైబిల్ కళాశాల విద్యార్థుల నమూనాలను పరిశీలించి అభినందనలు తెలియజేశారు.

## నూతన క్వారీ ఏర్పాటుపై రెడ్డిపల్లి గ్రామ సచివాలయం దగ్గర గ్రామసభ



పద్మనాభం,ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం రెడ్డిపల్లి గ్రామపంచాయి తీలో ఉన్న సచివాలయం వద్ద మంగళవారం నూతన క్వారీ ఏర్పాటు విషయమై గ్రామసభను జిల్లా అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా జాయింట్ కలెక్టర్ విశ్వనాథన్, ఆర్డీవో భాస్కర్ రెడ్డి కాలుష్య నియంత్రణ ఈ.ఈ. శ్రీనివాసరావు పాల్గొని ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఆనందపురం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. భీమిలి మండలం అవమాం గ్రామానికి చెందిన చిల్లా వెంకటలక్ష్మి (48) అనారోగ్య కారణంగా విశాఖ పట్నం కెజిహెచ్ చికిత్స నిమిత్తం ఆటోలో వస్తుండగా పెద్దిపాలెం బ్రిడ్జి పైన వెనుక నుండి వస్తున్న కారు అదుపుతప్పి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వెంకటలక్ష్మి రోడ్డుపై పడి తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అక్కడ ఆమె మృతి చెందింది. తల్లి చిల్లా భవాని ఫిర్యాదు మేరకు ఎస్సై శ్యాంసుందర్ దర్యాప్తు చేస్తున్నారు. మన్యం జిల్లా గరుగుబిల్లి మండలం శివ్వాం గ్రామానికి చెందిన పెద్దింటి శివప్రసాద్(20) పాండ్రంకి కార్తీక్(21) బైక్పై ఆనందపురం వైపు వస్తుండగా సోమ వారం పెద్దిపాలెం బ్రిడ్జిపై అదుపుతప్పి డివైడర్ ఢీకొన్నారు కార్తీక్ బైక్ నడుపుతుండగా శివప్రసాద్ వెనుక కూర్చొని రోడ్డుపై పడిపోవడంతో గుర్తు తెలియని వాహనం ఈడ్చుకుంటూ వెళ్లిపోవడంతో శివప్రసాద్ అక్కడికక్కడే మృతిచెందాడు. బైక్ నడిపే వ్యక్తి విజయనగరం జిఎంవలస పాండ్రంకి కార్తీక్ గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసును ఎస్ఐ నరసింహమూర్తి దర్యాప్తు చేస్తున్నారు

## స్క్రాప్ దుకాణాన్ని వెంటనే తొలగించండి.. లేదంటే చర్యలే

### 7వ వార్డులో జోనల్ కమిషనర్ తనిఖీలు -టైలర్స్ కోలనీలో స్క్రాప్ దుకాణానికి నోటీసులు



పీఎం పాలెం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 7వ వార్డులో ఇళ్ల మధ్యలో తుక్కు వ్యాపారాలు పెరిగిపోయాయి. దీంతో దోమల స్వైర విహారంతో పాటుగా విపరీతమైన దుర్గంధం వెదజల్లడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం జివిఎంసి, జోన్-2 కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో పౌర సంక్షేమ సంఘం జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మికి ఫిర్యాదు చేశారు. ప్రజల సమస్యలను పరిగణలోకి తీసుకొని దృష్టి సారించాలని విన్నవించుకొన్నారు. దీంతో పౌర సంక్షేమ సంఘం ఫిర్యాదు మేరకు జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి 7వ వార్డు, టైలర్స్ కోలనీలో ఇళ్ల మధ్యలో ఉన్న స్క్రాప్ దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. స్థానిక ప్రజల నుండి స్క్రాప్ దుకాణం వలన ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. దీంతో ఇళ్ల మధ్యలో తుక్కు వ్యాపారం చేయకూడదని సంబంధిత వ్యాపారస్తులకు తెలియజేశారు. వెంటనే తుక్కు వ్యాపారాన్ని నిలిపివేయాలని లేదంటే చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. అనంతరం నోటీసులు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## సత్య కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం

మాధవధార, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సైన్స్ డేను జరిపారు. మొట్టమొదటిగా భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. రామన్ ఎఫెక్ట్ను కనుగొన్నందుకు ఆయన జ్ఞాపకార్థంగా ప్రతి సంవత్సరం సైన్స్‌డేను సైన్స్ విలువలను గౌరవించడానికి, మానవజాతి జీవన విధానంపై అది చూపిన ప్రభావాన్ని గుర్తుచేసుకునేందుకు ఇది జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం మొదలైన పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం.శశిభూషణ్‌రావు మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం విశ్వ శ్రేయస్సు కొరకు ప్రపంచ విజ్ఞాన శాస్త్రాన్ని ఉపయోగం అని, విద్యార్థులు శాస్త్రీయ సాంకేతిక విజ్ఞానాన్ని పెంపొందించుకొని మారుతున్న టెక్నాలజీ కనుగుణంగా వారి పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవాలని, సాంకేతిక రంగాలలో సాధించే అభివృద్ధి ప్రపంచ శ్రేయస్సు కొరకు ఉపయోగపడాలని అన్నారు. ఇలా ఉన్నప్పుడే మంచి అవకాశాలను అందిపుచ్చుకోగలరని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.వి.సాయి దేవమణి కళాశాల ఎన్సిసి ఆఫీసర్లు కెప్టెన్ ఎం.సత్యవేణి, ఎం.ఉదయ్‌కిరణ్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ బి.సూరపు నాయుడు సైన్స్ అధ్యాపకులు, అధ్యాపక అధ్యాపకేతర బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికలే లక్ష్యంగా వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి : ఎమ్మెల్యే గణేష్



గొలుగొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాబోవు సార్వత్రిక ఎన్నికలను లక్ష్యంగా చేసుకుని వైసిపి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ గెలుపుకు కృషి చేయాలని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ ఇంటి వద్ద ఏర్పాటు చేసిన పార్టీ అంతర్గత సమావేశంలో నాయకులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి కృషికి తామంతా సమిధలుగా నిలిచి ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుకి పాటుపడాలన్నారు. ప్రజాసంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్టభద్రులను చైతన్యం చేసి వైసిపి బలపరిచిన అభ్యర్థిని గెలిపించేందుకు పాటుపడాలన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండింటినీ సమానంగా పాలనలో చూపిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్న ముఖ్యమంత్రికి ఈ గెలుపుని బహుమతిగా అందిస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో ఏర్పాటుచేసిన కమిటీ పూర్తిస్థాయిలో గ్రామస్థాయిలో పనిచేసి ఓటర్లను ఆకట్టుకోవాలి అన్నారు. ప్రభుత్వం చేస్తున్న కృషి పట్టభద్రులకు వివరించి ఓట్లు తమ అభ్యర్థికి వేసేలా చూడాలని గెలుపు నాందిగా నిలపాలని కోరారు. నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పిటిసి స్వర్ణ వెంకటగిరిబాబు, అనకాపల్లి జిల్లా వైసిపి ఎస్సీ విభాగం అధ్యక్షురాలు నోటిలో సుజాత, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మండల పార్టీ అధ్యక్షుడు లెక్కలు సత్యనారాయణ, సచివాలయాల మండల కన్వీనర్ కొరుప్రోలు పాణి శాంతారాం, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, జక్కు నాగమణి, యూత్ అధ్యక్షుడు మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, ఎమ్మెల్సీ ఎన్నికల కమిటీ సభ్యులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## మాలతాంబ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం

మధురవాడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



జీవీఎంసీ 6వార్డు పరిధి అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం కూడలిలో గల మాలతాంబ విద్యానికేతన్‌లో జాతీయసైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థి దశలో శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించడంలో మాలతాంబ విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చూపారు. ముఖ్యఅతిథిగా హాజరైన పాఠశాల కార్పొరెంట్ ఎన్.ఐ.ఎఫ్.ఎస్. విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి సైన్స్-డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థిని విద్యార్థులు నమూనాలను ప్రదర్శిస్తూ అవి ఏవిధంగా పనిచేస్తాయో విశ్లేషణాత్మకంగా వివరణ ఇచ్చారు. ఈసందర్భంగా సునీల్ మహంతి మాట్లాడుతూ పూర్వాశ్రమంలోనే విద్యార్థి దశ నుండే బీజం వెయ్యాలని, విద్యార్థులలో శాస్త్రీయ భావనలను అన్వేషించడానికి, శాస్త్రీయ దృక్పథాన్ని ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వి.ఎం.రాజు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.గాయత్రీ దేవి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

## తెదేపా ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్



యలమంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి ఎదురుగా 30వ రోజు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిడిపి ఎన్నారై మహిళా విభాగం ఆర్థిక సహాయంతో ప్రజలు నాగేశ్వరరావు కృషితో మాజీ పార్లమెంట్ సభ్యులు చలపతిరావు సూచనలతో నిర్వహిస్తున్నారని తెలిపారు. ఐదు రూపాయలకే ఉన్నంత భోజనం అందించడం చాలా సంతోషంగా ఉందని ఈ పథకం 2015లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో నిర్వహించారని మరల ఆయన ముఖ్యమంత్రి అయితే అన్న క్యాంటీన్ తెరుస్తారని ప్రజలు అనుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ సెక్రెటరీ రమణబాబు, క్లస్టర్ ఇన్చార్జ్ శ్రీనివాసరావు, ఐటిడిపి రామకృష్ణ, గొర్లె బాబూరావు పంచ శీను కోన హరికృష్ణ సాగర్ హుస్సేన్ శ్రీశైల చిన్నారావు కరణం ప్రకాష్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ టైలర్స్ దినోత్సవం

యలమంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో మంగళవారం అంతర్జాతీయ టైలర్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్థానిక పీవీజీ కాంప్లెక్స్ మేడ మీద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్పర్సన్ రమకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమకుమారి మాట్లాడుతూ ఆధునిక పద్ధతులతో టైలర్స్ అందరూ ఉండాలని ప్రస్తుత ప్రపంచ దానికి పోటీగా మార్పులతో టైలర్స్ తర్ఫీదు పొందాలని అన్నారు. టైలర్లకు ఈ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని తెలియజేశారు. అనంతరం టైలర్స్ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బెజవాడ నాగేశ్వరరావు గుప్త యలమంచిలి పట్టణ వైసిపి అధ్యక్షులు దొర మాజీ జడ్పిటిసి మెంబర్ శ్రీధర్, ఉత్తరాంధ్ర టైలర్ వేదిక వ్యవస్థాపకులు అధికం శెట్టి సత్యనారాయణ, యలమంచిలి మండల టైలర్స్ సంఘం అధ్యక్షులు బియ్యపు సత్తిబాబు, డి.శేషుబాబు, అందే మహేష్, బ్రహ్మాజీ, నాయుడు, భద్రరావు, వేగి విజయ, మండలంలో గల టైలర్లు పాల్గొన్నారు.

## పొదలలో మృతదేహం... విచారిస్తున్న పోలీసులు

యలమంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

యలమంచిలి జాతీయ రహదారి ఏర్రవరం సమీపంలో రోడ్డు పక్కన పొదలలో గుర్తు తెలియని మహిళా మృతదేహం ఎవరిది అనే కోణంలో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సై సాపినాయుడు పనిచేసే ఎస్సై సన్నీ బాబు మహిళా మృతదేహం ఎవరిది, హత్య ఎవరు చేశారు, హంతకులు ఎవరు.. వెలికి తీసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ మహిళా మృతదేహం వార్త పట్టణంలో చర్చనీయాంశం మారింది, మృతదేహం ఆ ప్రాంతంలో కనుగొన్నప్పుడు ట్రాన్స్‌జెండర్ అయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తం చేశారు కాని అది మహిళా మృతదేహం అని ఇంకా నిర్ధారణ కాలేదు కాని అదే కోణంలో దర్యాప్తును ప్రారంభించారు. యలమంచిలి ప్రాంతంలో వరుస మృతదేహలు లభ్యం అవటం వల్ల ఈ ప్రాంత ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి పట్టుకోవాల్సిందిగా యలమంచిలి ప్రాంతవాసులు కోరుతున్నారు.

## పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించండి

### పోలింగ్ ప్రక్రియపై పూర్తి స్థాయి శిక్షణ పొందండి : జేసి శివ శ్రీనివాసు



పాడేరు,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో సమర్థవంతంగా నిర్వహించేందుకు పూర్తి స్థాయి శిక్షణ పొందాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు పోలింగ్/సహాయ పోలింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలక్టరేట్ సమావేశమందిరంలో పట్టభద్ర, ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌పై నిర్వహించిన మొదటి విడత శిక్షణా తరగతుల్లో జేసి పాల్గొ న్నారు. ఈ సందర్భంగా జేసి శివ శ్రీనువాసు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం నిబంధనల ప్రకా రం పట్టభద్ర ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల విధులు సమర్థవంతగా నిర్వహించాలన్నారు. పోలింగ్ ప్రక్రియ లో ఎలాంటి అనుమానాలు ఉన్న మాస్టర్ ట్రైనర్లచే సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అందజేసి న మెటీరియల్ క్షుణ్ణంగా చదవి అవగాహన చేసుకోవాలని, అప్పటికీ సందేహాలుంటే రెండవ విడత శిక్షణలో నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పలు అంశాల గురించి జేసి వివరిం చారు. పోలింగ్‌కు ముందు పేపర్ సీలుతో బ్యాలెట్ బాక్స్ సీలు చేయటం, పోలింగ్ ముగిసిన తరువాత సీలు చేయటం, టెండర్ ఓటు, ఛాలెంజ్ ఓటు, బ్యాలెట్ ఎకౌంటు, ప్రిసైడింగ్ అధికారి డైరీ, తదితర అంశాల గురించి జేసి వివరించారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సీరియస్‌గా తీసుకొని బ్యాలెట్ బాక్స్, బ్యాలెట్ పేపర్, ఇతర పోలింగ్ మెటీరియల్‌తో పాటు సదరు పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన పొంది బాధ్యతాయుతంగా ప్రవర్తించాలని జేసి ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గ దర్శక సూత్రాలను అవగాహన చేసుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియకు సంబంధించి ఎలాం టి ఫిర్యాదు వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని సంయుక్త కలెక్టర్ హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్ఓ పి.అంబేద్కర్, ప్రత్యేక ఉప కలెక్టర్ శర్మ, మాస్టర్ ట్రైనీలుగా ఉప కలెక్టర్ రమణ, అరకు తహశీల్దార్ వేణుగోపాల్, పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అర్చరీ పోటీలకు పాడేరు డిగ్రీ విద్యార్థి ఎంపిక

పాడేరు, ఫిబ్రవరి28,ప్రభాతవార్త



పాడేరు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్, బి.ఎ తృతీయ సంవత్సరం స్పెషల్ ఇంగ్లీష్ విద్యార్థి వాలంటీర్ కె.ఉపేంద్ర ఇటీవల జరిగిన జిల్లా స్థాయి ఆర్చేరీ పోటీలలో గెలుపొంది విజయవాడ జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చిట్టిబ్బాయి పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థికి కళాశాల ప్రిన్సిపల్ డా.వి.చిట్టిబ్బాయి, వైస్ ప్రిన్సిపల్ డా.టి.ఎన్.రసూల్, కళాశాల అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్ ప్రసాద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రమేష్, గౌరీ శంకర్‌రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ అభినందించారు.

## పింఛన్ల పంపిణీపేరుతో వైఎస్సార్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిలుపుదల చేయాలి : సీపీఐ

పాడేరు, ఫిబ్రవరి28,ప్రభాతవార్త

రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలులో ఉండగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ పార్టీ పదేపదే ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి ఓటర్లను ప్రభావితం చేయడానికి యత్నాలు కొనసాగిస్తూనే ఉంది. ఇటువంటి అక్రమ పద్ధతులను వైసీపీ పార్టీ చర్యలను మా పార్టీ రాష్ట్ర కమిటీ ఎలక్షన్ కమిషన్ దృష్టికి ఎప్పటికప్పుడు ఫిర్యాదు చేస్తుందని సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి.అప్పలనర్స పేర్కొన్నారు. మార్చి 1-3 తేదీల వరకు జరిగే పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో వైసిపి పార్టీ మండల ఇన్‌ఛార్జిలు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు (వైఎస్సార్ పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలు) పాల్గొనాలని శాసన సభ్యులకు సమాచారం పంపారని ఆయన తెలిపారు. పింఛను పంపిణీ చేసేటప్పుడు పార్టీ కేడర్ అంతా పాల్గొని ప్రతి లబ్ధిదారులతో ఫోటో తీసుకుని జెసియస్ మండల వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేయాలని ఆదేశాలు ఇచ్చారని, ఎన్నికల కోడ్‌ను లెక్క చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం ఓటర్లను ప్రభావితం చేయడానికి విశ్వప్రయత్నం చేస్తున్నదని అప్పలనర్స ఆరోపించారు. గత వారంరోజుల్లో అధికారపార్టీ కోడ్ ఉల్లంఘనలపై ఎలక్షన్ కమిషన్‌కు సిపిఎం రాష్ట్ర కమిటీ రెండు లేఖలు రాసింది. వాటిపై ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. వైసిపి పార్టీ యధేచ్ఛగా ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా తన ప్రచార కార్యక్రమాలు చేసుకుంటూ పోతోంది. ఇప్పటికైనా ఎలక్షన్ కమిషన్ జోక్యం చేసుకొని ఎన్నికల కోడ్ పటిష్టంగా అమలు జరిగేటట్లు చర్యలు తీసుకోవాలని, అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని, ఎమ్మెల్సీ ఎన్నికలు స్వేచ్ఛగా జరిగేందుకు వీలు కల్పించాలని కోరుతున్నానన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును గెలిపించండి

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, నాయకులు ప్రచారం

పాడేరు, ఫిబ్రవరి28,ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వేపాడ చిరంజీవిరావుకి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ పాడేరు మండలం కందమామిడి ఆశ్రమ పాఠశాల, కిండంగి ఎంపియుపి స్కూల్, తుంపాడ ఎంపియుపి స్కూల్, వంతాడపల్లి, నక్కలపుట్టు జిపి స్కూల్స్ పాఠశాలల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టభద్రులను కలిసిన టిడిపి అభ్యర్థి చిరంజీవిరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని టిడిపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, నియోజకవర్గం ఎస్టీ సెల్ ప్రెసిడెంట్ బుక్క జగదీష్, పాడేరు మండలం తెలుగు యువత అధ్యక్షులు డుంబేరి విశ్వనాథ్, పాల్గొన్నారు.

## ఆధార్ లింక్డ్ జనన నమోదులు జరగాలి : జేసి శివ శ్రీనివాసు



పాడేరు, ఫిబ్రవరి 28,ప్రభాతవార్త

జిల్లాలో ఆధార ఆధారిత జనన నమోదులు జరగాలని, తద్వారా అందరికీ ఆధార్ కల్పించే వీలుంటుం దని జిల్లా సంయుక్త కలెక్టర్ జే.శివ శ్రీనివాసు పేర్కొన్నారు. మంగళవారం కలక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షక కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జేసి మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని మారుమూల గిరిశిఖర గ్రామాలలో అనేక మందికి ఆధార్ లేనందున ఆధార్ నమోదుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ప్రతి ఆధార్ కార్డు దారుడు వారి వారి మొబైల్ నంబరును ఆధార్‌తో లింక్ చేసుకోవాలని సూచించారు. ఉడాయ్ ప్రతినిధి గిరిధర్ మాట్లాడు తూ ప్రతి నెలా సగటున రెండు వేల జననాలు జరుగుతున్నప్పటికీ ఆధార్ ఆధారిత రిజిస్ట్రేషన్లు అతి తక్కువగా ఉంటున్నందున, ప్రసవ సమయంలో సంబంధిత డాక్టర్లు, పేరా మెడికల్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆధార్ లింక్డ్ బర్త్ రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లల బర్త్ సర్టిఫికేట్ తీసుకుని తల్లి లేదా తండ్రి తన బిడ్డకు ఆధార్ చేయించాలని, అందుకు బిడ్డ వేలి ముద్రలు, ఫోటో, ఐరిష్, అవసరం లేదని వివరించారు. ఆధార్ నంబర్లతో అనేక మోసాలు జరుగుతున్నందున, కోర్టు ఉత్తర్వుల మేరకు ఆధార్ ప్రతులు ఎవ్వరూ అడగకూడదని, ఎవ్వరూ ఇవ్వకూడదని చెప్పారు. తప్పని సరి పరిస్థితులలో ఇవ్వాల్సి వస్తే మాస్క్ ఆధార్ మాత్రమే ఇవ్వాలన్నారు. 10సం.లు దాటి ఆధార్ పొందిన వారు ఒకసారి అప్డేట్ చేయించుకోవాలని సూచించారు. కొన్ని సచివాలయాలలో కొన్ని పథకాలకు ఆధార్ ఎక్సెప్షనల్ విధానంలో ఇస్తున్నట్లు ఉడాయ్ గుర్తించిందని, వాటిపై సమగ్ర పరిశీలన చేయాల్సి ఉందని సూచించారు. నిజంగానే ఆధార్ అవ్వటం లేదా, లేక ఏమైనా మోసం జరుగుతుందా అని చూడాలన్నారు. జిల్లాలో 6,82,172 ఆధార్ కార్డు దారులు డాక్యుమెంట్లను అప్‌లోడ్ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఆధార్‌కు సంబంధించి అనేక విధాలుగా విస్తృత ప్రచారం చేస్తున్నప్పటికీ అనేక మంది ఆధార్ లేకుండా ఉండటం బాధాకరమని, జిల్లా యంత్రాంగం ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఆధార్ నమోదు చేయించాలని సూచించారు. అదేవిధంగా ఎక్కడైనా కొత్త నమోదు కేంద్రాలు ఏర్పాటు లేదా తొలగింపు ప్రతిపాదనలు పంపిస్తే పరిశీలించి చర్యలు చేపడతామని ఉడాయ్ ప్రతినిధి వెల్లడించారు. ఈ సందర్భంగా ఆధార్ అప్డేషన్ పోస్టర్లను జేసి ఆవిష్కరించారు. జిల్లా రెవెన్యూ అధికారి పి.అంబేద్కర్, ఎల్‌డిఎం ఎన్.రవితేజ, సిడిపిఓ ఝాన్సీ, ఈ.గవర్నెన్స్ జిల్లా కో-ఆర్డినేటర్ సంతోష్ కుమార్, జివిఎస్‌డబ్ల్యూఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ కే.సునీల్ కుమార్, సిపిఓ ఎస్ఎస్ఆర్కె పట్నాయిక్ పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ సీతంరాజు సుధాకర్ గెలిపించండి

### పట్టభద్రులను కోరిన ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు ప్రచారం

పాడేరు, ఫిబ్రవరి28,ప్రభాతవార్త



మార్చి నెల 13న జరగనున్న ఉత్త రాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్ని కలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరచిన అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి అమూల్యమైన ప్రాధమిక ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పాడేరు మండలంలోని వనుగుపల్లి పంచాయితీ బంధపొలం పరిధిలోని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, పాడేరు మండల ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు సతక బుల్లిబాబు మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతీ ఒక్క ఓటరు ఇంటింటికీ తిరిగి అమూల్యమైన ప్రాధమిక ఓటును వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సీతం రాజుసుధాకర్‌కి వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని చైర్మన్ ఓటర్లను కోరారు. వైసీపీ ప్రభుత్వం మాత్రమే యువతకు అత్యధిక ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించిందని రానున్న రోజుల్లో వివిధ శాఖలకు సంబంధించిన అనేక ఉద్యోగాలు భర్తీకి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సూపర్ సర్పంచ్ ఆనంద్, వైస్ ఎంపీపీ కనకాలమ్మ, అగ్రికల్చర్ చైర్మన్ సరస్వతి, పంచాయితీరాజ్ శాఖ జిల్లా అధ్యక్షులు చిట్టిబాబు, తుంపాడు ఎంపిటిసి నరసింహార్తి, మాజీ మండల అధ్యక్షులు కూడా సింహాచలం, మాజీ సర్పంచు కన్నా పాత్రుడు, సీనియర్ నాయకులు బొజ్జన్న, మార్కెట్ డైరెక్టర్ రమా సత్యవతి, పాడేరు ఎంపీటీసీ చిట్టెమ్మ గృహసారథులు కన్వీనర్లు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతం రాజు సుధాకర్‌ని గెలిపించుకుందాం

జి.మాడుగుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్ఆర్సిపి అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించు కుందామని జి.మాడుగుల వైసీపీ నాయకులు గ్రాడ్యుయేట్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జి.మాడుగుల పంచాయితీలో సాడేకు కొమ్ములు మామిడి దొబ్బులోవ కొత్తపల్లి కరకాపల్లి పాలమామిడి చిన్నబంధావిధి సింగర్భ పంచాయితీలో భారం రోలంగిపుట్టు, ఎం.నిట్టాపుట్టు రచ్చపల్లి గ్రామాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. జి.మాడుగుల మండలం జి.మాడుగుల పంచాయితీ పాలమామిడి సింగర్భ పంచాయితీలలో వైసీపీ మండల అధ్యక్షులు ఎన్.మత్యకొండంనాయుడు, జి.మాడుగుల పరిశీలకులు పాడేరు మాజీ ఎంపీపీ ఎస్.వి.రమణ, లువ్వాసింగి ఎంపీటీసీ జి.సన్యాసి దొర, ఫోరమ్ అధ్యక్షులు ఎస్.రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కె.రాంబాబు సింగర్భ సూపర్ సర్పంచ్ ఎం.గంగరాజు కొడపల్లి సూపర్ సర్పంచ్ ఎం.వెంకటరమణ ఆధ్వర్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్లను కలిసి సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని అభ్యర్థించారు.

## డా.కోరెడ్ల రమాప్రభను గెలిపించాలి



జి.మాడుగుల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జి.మాడుగుల మండల కేంద్రంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.కోరెడ్ల రమాప్రభను గెలిపించాలని మాతృ భాష నేటివ్ స్పీకర్ జిల్లా కార్యదర్శి కొర్ర సర్భునాయుడు గిరిజన సంఘం జిల్లా ఉపా ధ్యక్షులు సాగిన ధర్మన్న పడాల్ కలిసి మం డలంలో గల పట్టభద్రుల ఓటర్లను కలిసి ఉత్తరాంధ్ర సమస్యలపై అలాగే ఉద్యోగుల కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ నిరుద్యోగుల సమస్యలపై శాసన మండలిలో గళం ఎత్తేందుకు డా.కోరెడ్ల రమాప్రభను శాసనమండలిలో పంపించాలని కోరారు. అలాగే మాతృభాష వాలంటీర్ల సంఘం సమావేశానికి హాజరై ఆ సమావేశంలో కొర్ర సర్భునాయుడు సాగిన ధర్మన్న పడాల్ మాట్లాడుతూ రమాప్రభ గెలిస్తే భాష వాలంటీర్లకు రెన్యువల్ చేయుటకు కనీస వేతనాలు అమలు చేయుట కొరకు మన తరపున పోరాటాలు చేయుటకు శాసనమండలిలో చర్చించుటకు రమాప్రభను గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరి మీద ఉందని తెలియజేశారు. మాతృభాష వాలంటీర్లు అందరూ రమాప్రభ గెలుపుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. మాతృభాష వాలంటీర్ల సంఘం మండల అధ్యక్షురాలు ఎస్.చిన్నమ్మి మండల కార్యదర్శి పి.కేశవరావు కోశాధికారి పి.కృష్ణకుమారి పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంఇఓగా సిహెచ్ బాబురావు పదవి బాధ్యతలు

హుకుంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



ఇన్‌చార్జ్ ఎంఇఓగా సిహెచ్ బాబురావు పదవి బాధ్యతలు స్వీకరించారు. మండలంలో ఉ(గ్రా)డబొద్ద పుట్టు ఎంపీపీ ఎస్ పాఠశాలలో గత నెల 14న విద్యుత్ స్తంభం పడి విద్యార్థిని మృతి చెందిన సంఘటనలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్, ఎంఈఓలను బాధ్యులను చేస్తూ జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. అప్పటి నుండి మండలంలో విద్యాశాఖ ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికులకు సంబంధించిన బిల్లులు జీతాలు అందించడంలో ఆలస్యం కావడంతో ఉపాధ్యాయ సంఘాలు ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన అధికారులు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న బాబురావును ఇన్‌చార్జ్ ఎంఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో నేషనల్ సైన్స్ డే



నర్సీపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నర్సీపట్నం డిగ్రీ కళాశాలలో మంగళవారం సైన్స్ డిపార్టుమెంట్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రాజు మాట్లాడుతూ విద్యార్థుల చిన్నతనం నుండి శాస్త్రీయ దృక్పదాన్ని అలవర్చుకోవాలన్నారు. కొత్త కోర్సులను నేర్చుకుంటూ కొత్త అవకాశాలను అందుకోవాలని, దానికి అనుగుణంగా విద్యార్థుల కృషి చేయాలని ఆకాంక్షించారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ఎస్.కృష్ణ తన ప్రసంగంలో సివి.రామన్ చేసిన కృషిని వివరించారు. కళాశాల ఎనకమిక్స్ లెక్చరర్ డా.కె.సుభాషిణి ఈ సంవత్సరం నేషనల్ సైన్స్ డే థీమ్, గ్లోబల్ సైన్స్ ఫర్ గ్లోబల్ వెల్ బ్రింగ్ ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల ఎల్బీఎసి కో-ఆర్డినేటర్ కె.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సైన్స్ విద్యార్థులు ఇంగ్లీషు భాషపై పట్టు సాధించాలని, ఆ భాషలో లభించే పుస్తకాలు, ఇంటర్నెట్ సుపాయాలతో సైంటిఫిక్ నాలెడ్జిని మెరుగుపర్చుకోవలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

## నర్సీపట్నం రవీంద్రభారతి స్కూల్లో విజ్ఞానశాస్త్ర వేడుకలు

నర్సీపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



నర్సీపట్నం శారదానగర్ రవీంద్రభారతి స్కూల్లో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫేర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులంతా చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. సైన్స్ డే సందర్భంగా స్కూల్లో నాలుగు రోజుల పాటు సైన్సే డే వేడుకలు జరిగాయి. మొదటి రోజు విజ్ఞాన శాస్త్రం ప్రాముఖ్యతను గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు తెలియజేశారు. రెండవ రోజు సైన్స్‌లో మెళుకువలను, ఏజిల్స్ విద్యార్థులు ఉపాధ్యాయ పర్యవేక్షణలో చేశారు. మూడవ రోజు సైన్స్ అవుట్ ఆఫ్ బాక్స్ నిర్వహించారు. దీనిలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన శాస్త్రానికి సంబంధించిన ప్రశ్నల బాక్స్‌లో వేయించి ఆ ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన విద్యార్థులను విజేతలుగా ప్రకటించారు. నాల్గవ రోజు విద్యార్థులు తయారు చేసిన సైన్స్‌కు సంబంధించి మోడల్స్, ఎక్స్‌పరిమెంట్లను సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కె.స్రవంతి మాట్లాడుతూ సైన్స్ డే ప్రాముఖ్యతను గురించి సర్ సివి.రామన్ ఆవిష్కరించిన రామన్ ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు తెలియజేస్తూ ఆయన పుట్టిన రోజు, సైన్స్ డే జరుపుకుంటామని, అంతేకాకుండా విద్యార్థులందరూ భవిష్యత్లో కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి గొప్ప శాస్త్రవేత్తలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎజిఎం మూర్తి, డీన్ మాధవీపాత్రో, జిఎం రమ్య, జెడ్ఐ వెంకటేష్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తనను గెలిపిస్తే సమస్యలపై చట్టసభల్లో ప్రశ్నిస్తా

### టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు



నర్సీపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ యువత సమస్యలను చట్టసభలలో ప్రశ్నిస్తానని తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు అన్నారు. మంగళవారం నర్సీపట్నంలో మాజీమంత్రి అయ్యన్నపాత్రుడు ఇంటి వద్ద పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చిరంజీవిరావు మాట్లాడుతూ మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు సహకారంతో విజయం తథ్యమన్నారు. వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల రాష్ట్రంలో అన్ని వర్గాలు వ్యతిరేకంగా ఉన్నాయన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోనే జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు స్వస్తి పలకాలన్నారు. ఉత్తరాంధ్ర యువతకూ వైసిపి ఏం చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, యువత సమస్యలను చట్టసభలలో పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు, నర్సీపట్నంకు చెందిన ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## పొంగలిపాకలో తనిఖీలు నిర్వహించిన ఎంపీడీవో

మాడుగుల ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మాడుగుల మండలం పొంగలిపాక సచివాలయం పరిధిలో ఎంపీడీవో పీఎస్ఎల్వీ మీనాకుమారి మంగళవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, పంచాయితీ కార్యాలయం, సచివాలయం, వెల్నెస్ సెంటర్ నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఆయచోట్ల జరుగుతున్న పనులను, నిర్వహిస్తున్న కార్యక్రమాలను ఆమె సమీక్షించారు. అనంతరం సచివాలయంలోనూ పంచాయితీలోనూ సిబ్బంది వాలంటీర్లతో సమీక్ష సమావేశం నిర్వహించి ఆ పంచాయితీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్ర మాలను సమీక్షించారు. అలాగే పొంగలి పాకలో సంపద కేంద్రాన్ని కూడా సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. అంతకుముందు కింతలి గ్రామ పంచాయితీ కార్యాలయంలో సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి అక్కడ జరుగుతున్న పనులను పరివేక్షించారు. విధి నిర్వహణలో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని నిర్లక్ష్యం పనిచేయడంతో సిబ్బందికి హితవు పలికారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



బాడంగి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం సిద్ధాంతం త్రినాథ రావు ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బాడంగి మండల తహశీల్దార్ మురళీ కృష్ణ, ఎంపిడిఓ అక్కారావు హాజరై విద్యార్థుల సైన్స్ ప్రదర్శనలను తిలకించి అభినందనలు తెలిపారు. అనంతరం తహశీల్దార్ మురళీకృష్ణ మాట్లాడుతూ చంద్రశేఖర్ వెంకటరామన్ (సి.వి. రామన్) 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారు. దీంతో ఈ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటారు. అంతే కాదు ఆయన చిన్నతనం నుంచి భౌతికశాస్త్రంలో ఎన్నో అద్భుతాలను సృష్టించారు.నా మతం సైన్సు.. దానినే జీవితాంతం ఆరాధిస్తా అని చెప్పి తుదిశ్వాస వరకూ మనమధ్యే నిలిపేలా అయన స్ఫూర్తి అందరికీ అందేలా విద్యా సంస్థల్లో సైన్స్ దినోత్సవాలు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎంపీడీఓ అక్కారావు మాట్లాడుతూ విద్యార్థులు వైజ్ఞానిక దృక్పథాన్ని అలవర్చుకోవాలని సైన్సు ఫలాలు మంచిపనులకు మాత్రమే విద్యార్థులు వాడాలని కోరారు హెచ్ఎం త్రినాథరావు ముగింపు సందేశంలో మాట్లాడుతూ సి.వి.రామన్ పేరు మీద అనేక సంస్థలు టాలెంట్ టెస్ట్‌లు, సైన్స్‌కు సంబంధించిన కార్యక్రమాలు చేపడుతున్నాయని విద్యార్థినీ, విద్యార్థుల్లో ఆయన స్ఫూర్తిని నింపుతూ సైన్స్ అంటే మక్కువ కలిగేలా మన పాఠశాలలో కూడా ప్రతీ ఏడాది సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహిస్తన్నామని ప్రతీ విద్యార్థి సృజనాత్మక ఆలోచనలతో కొత్త విషయాలను తెలుసుకోవాలని సైన్స్ మాత్రమే నిజమని, సైన్స్ పరిశోదనలు మానవాళి అభివృద్ధికి సైన్స్ కీలక పాత్ర పోషించిందని మానవులు సుఖమైన జీవనానికి సైన్స్ మాత్రమే కీలకమని అలా అని సైన్స్ ను దుర్వినియోగం చేస్తే జీవుల మనుగడే ప్రమాదంలో పడుతుందని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రాజెక్ట్స్ చూపరులను ఆకర్శించాయి. ప్రధానోపాధ్యాయులు స్వయంగా తయారు చేసిన పిఎస్ఎల్వి రాకెట్ నమూన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎపిఎం భాగ్యలక్ష్మి,సైన్స్ ఉపాధ్యాయులు రమేష్, ప్రసాద్, సత్యన్నారాయణ, భాస్కరరావు, ఈశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు విజ్ఞతతో వ్యవహరించాలి

### టిడిపి మండల కమిటి అధ్యక్షుడు ఆనంద్‌కుమార్



నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ఎంఎల్‌సి ఎన్నికల సమయంలో పట్టభద్రులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు విజ్ఞతతో వ్యవహరించి టిడిపి అభ్యర్థి వేపాడ చిరంజీవిరావును గెలిపించేందుకు కృషిచేయాలని టిడిపి మండల కమిటి అధ్యక్షుడు కడగల ఆనంద్‌కుమార్ సూచించారు. నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటలో మంగళవారం జరిగిన ప్రచార కార్యక్రమంలో ఆనంద్‌కుమార్ పాల్గొన్నారు. గ్రామంలో వీధుల్లో తిరిగి పట్టభద్రులను కలిసారు. చిరంజీవిరావుకు ప్రధమ ప్రాధాన్య ఓటు వేసి విజయానికి భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ టిడిపి ఎంఎల్‌సిలతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ జరుగుతుందని అన్నారు. మేధావులు, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వానికి బుద్ది చెప్పే సమయం ఆసన్నమయిందని అన్నారు. వైసిపి ప్రభుత్వ దుర్మార్గపు చర్యలను వ్యతిరేకించేందుకు చిరంజీవిరావు లాంటి విద్యాధికుడు , మేధావి అవసరమని అన్నారు. వైసిపి ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల వారిని విదేశీ విద్యకు దూరం చేసిందని అన్నారు. రాష్ట్రంలో విద్యావ్యవస్థ సర్వనాశనం అయిందని అన్నారు. జాబ్ క్యాలెండర్ అని, మెగా డిఎస్‌సి అని వైసిపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసంచేసిందని ఆనంద్‌కుమార్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర పంచాయితీ కమిటి ప్రధాన కార్యదర్శి, కౌన్సిలర్ అవనాపు సత్య నారాయణ, జిల్లా మహిళా విభాగం అధికార ప్రతినిధి కింతాడ కళావతి, పార్టీ నాయకులు పోలుబోతు సత్యనారాయణ, కాళ్ల రాజశేఖర్, కాళ్ల సత్యవతి, మద్దిల సత్యవతి,అన్నపూర్ణ, దొంక సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచమంతటా సైన్స్ ఏకైక మార్గంగా నిలుస్తుంది



గుర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : ప్రపంచమంతటా సైన్స్ మాత్రమే ఏకైక మార్గంగా నిలుస్తుందని స్తానిక ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ సింహాచలం పేర్కొన్నారు. మంగళవారం గుజ్జంగివలస గ్లోబల్ ఆంగ్ల పాఠశాల నందు సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్ ఘనంగా నిర్వహించారు. ఈ ఫెయిర్‌లో ప్రతీ విద్యార్థి వారు చేసిన ప్రాజెక్ట్స్ ప్రదర్శించడం జరిగింది. సైన్స్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులు పీరియడక్ టేబుల్, సేవ్ ఎన్విరాన్మెంట్, హైడ్రాలిక్ బ్రిడ్జ్ పనితీరు, వ్యవసాయ శాస్త్రీయవిధానం, డే అండ్ నైట్ వర్కింగ్, మానవ జీర్ణప్రక్రియ, తదితర సంబందించి పిల్లలు తయారు చేసిన స్టాల్స్‌ను వచ్చిన తల్లి దండ్రులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ రెడ్డి మురళీధరరావు మాట్లాడుతూ భారతీయ శాస్త్ర విజ్ఞానం ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత శాస్త్రవేత్త నోబెల్ పురస్కార గ్రహీత సి.వి.రామన్ జ్ఞాపకాలను ప్రతీఏటా ఫిబ్రవరి 28 జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. నిత్య జీవితంలో సైన్స్ ప్రాముఖ్యతపై వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న బ్యాంకు మేనేజర్ మట్లాడుతూ భవిష్యత్తులో సైన్స్ మాత్రమే ప్రపంచాన్ని ఏకైక మార్గం గా నిలుస్తుంది అని చెప్పారు. సైన్స్ గొప్ప తనాన్ని పిల్లలకు వివరించారు. ప్రతీ విద్యార్థి ఉన్నత లక్ష్యాలను సాధించడానికి పట్టు దలతో కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సైన్స్‌డే సందర్భంగా సర్ సివి రామన్‌కు నివాళులు



గజపతినగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలంలోని స్థానిక ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో పాటు పలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా చేపట్టారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవంలో ప్రధానోపాధ్యాయులు డి.గౌరినాయుడు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయులు సి.వి.రామన్ ప్రయోగాలను విద్యార్థులకు వివరిస్తూ, సమాజంలో సైన్స్ పై ప్రాధాన్యతను తెలియజేశారు. అంతకుముందు విద్యార్థులు పాఠశాలలో ప్రదర్శించిన ఎగ్జిబిట్స్‌ను ఉపాధ్యాయులు, విద్యార్థులు తిలకించారు. ఉత్తమ ఎగ్జిబిట్స్ తయారు చేసిన విద్యార్థులను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు.

# పేదలకు చీరలు పంపిణీ



మక్కువ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలంలో గల వెంటక భైరిపురం గ్రామానికి చెందిన మరడ భాస్కరరావు ఆ గ్రామంలో గల వంద మంది నిరుపేదలకు చీరలు పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు. ఇంజనీరింగ్ అధికారిగా పని చేసి పదవీ విరమణ చేసిన ఆయన ఉద్యోగ రీత్య హైదరాబాద్‌లో ఉంటున్నారు. అయితే ఆయన ఏటా గ్రామంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామానికి తనకు తోచిన విధంగా సహయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలో పేదలకు మంగళవారం బట్టలు పంపిణీ చేయడంతో గ్రామస్తులు భాస్కరరావుని అబినందిస్తున్నారు.

# జగన్ ప్రభుత్వాన్ని నమ్మి మోసపోవద్దు

### – టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : సాలూరు మండలం ఖరాసవలస, చంద్రంపేట, శివరాంపురం గ్రామాల్లో టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వాన్ని నమ్మి మరోసారి మోసపోవద్దని, రానున్నది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల పట్టభద్రులు ఎమ్మెల్సీ టిడిపి అభ్యర్థి డా.వేపాడ చిరంజీవి రావుని పట్ట భద్రులు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. విద్యావంతులు ,విద్యార్థులు, ఉద్యోగస్తులు గుర్తించి జగన్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు.వైసీపీ.ప్రభుత్వం విద్యార్థులకు, ఉ ద్యోగస్తులకు ఆర్థికంగా, మానసికంగా అనేక ఇబ్బందులను గురి చేస్తున్నందున టీడీపీ అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా యల్లమ్మ సిరిమానోత్సవం



గుర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలంలో పల్లిగండ్రేడు గ్రామంలో వెలసిన యల్లమ్మ తల్లి జాతర సిరిమానోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతరను తిలకించేందుకు మండల నలుమూలలు నుండి భక్తులు పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని దర్శించి మొక్కులు తీర్చు కున్నారు. అత్యంత భక్తిశ్రద్దల తో అమ్మవారిని పూజించడానికి భక్తులు తండోప తండాలుగా తరలి వచ్చారు. జామి వారి ఇంట వెలసిన యల్లమ్మని పూజారి ఊర్లపు రామారావు( రాము)సిరిమానును అధిరోహించి భక్తులకు ఆశీర్వాదం అందించారు. ఒక్కరోజు జరిగే ఈ యాత్రకు సుమారు చుట్టుపక్కల ఇరవై గ్రామాల నుండి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.గ్రామ పురవీధుల నుండి రథం అమ్మవారి గుడికి చేరుకుని, పూజారి సిరిమానుఅధిరోహించి అమ్మవారిని దర్శించి,భక్తులను ఆశీర్వదిస్తారు.

# జెమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



గరుగుబిల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : తోటపల్లి దేవాలయం డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సహకారంతో తోటపల్లిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 350 మంది సేవలు వినియోగించుకున్నారు. ఇందులో 35 మందికి ప్రత్యేక వైద్యం కోసం బస్సును ఏర్పాటు చేసి బుధవారం రాగోలు తీసుకొని వెళుతున్నారు.వచ్చిన రోగులకు ఉచిత భోజనం ఏర్పాట్లు మొనంగి ప్రకాష్, ఖడ్గవలస శ్రీహరి హైదరాబాద్ నివాసి జామి భవాని భాస్కర్, సత్యం మాస్టారు, శిల్పి సింహాచలం, వారణాసి శ్రీహరి, వడ్డి వరప్రసాద్, వడ్డి మహేష్, ద్వారపురెడ్డి ధనుంజయరావు సహరించారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి



సాలూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : సాలూరు మండలం జీగిరం సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి తీవ్ర గాయాలు పాలై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయిన ఘటన జరిగిందని పట్టణ ఎస్ఐ పాపారావు స్థానిక విలేకరులకు తెలిపారు. మంగళవారం ఉదయం ఆయన చెప్పిన వివరాల ప్రకారం గత రాత్రి జీగిరం గ్రామం సమీపంలో ఒరిస్సా మల్కనగిరి జిల్లా సింగిగూడా గ్రామానికి చెందిన దురక జగ న్నాథ్ (30) అనే వ్యక్తిని గుర్తుతెలిన వాహనం వేగంగా ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం అందిందన్నారు. వెంటనే మృతదేహాన్ని పట్టణ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమన్నారు. ఒరిస్సా కు చెందిన ఈ వ్యక్తి సిమెంట్ పని కోసం నెలిపత్తి లో ఉంటున్నాడని గత రాత్రి వ్యక్తి గత పనిపై రోడ్డుపై వస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టినట్టుగా ప్రాథమిక విచారణలో తెలిసిందన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ పాపారావు తెలియజేశారు.

# వైసీపీ పాలనలో ఉద్యోగులు మోసపోయారు

### – టీడీపీ యువనేత గొంప



శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : వైసీపీ పాలనలో ఉద్యోగులు మోసపోయారని ఎస్.కోట నియోజకవర్గ టీడీపీపార్టీ యువనేత గొంపక్రిష్ణ తెలిపారు. మంగళవారం మండలంలోని ధర్మవరం, మామిడిపల్లి, ఆలుగుబిల్లి గ్రామాల్లో నిర్వహించిన ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో టీడీపీ యువనేత గొంపక్రిష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని చంద్రబాబు ఆదేశాలు మేరకు టీడీపీపార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో పట్టభద్రుల ఇంటింట ఆయన సుడిగాలి ప్రచారం చేపట్టారు. వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను, ఉద్యోగులు పట్ల కూడా వ్యతిరేక, నిర్లక్ష్యవైఖరి విధానాలును గురించి ఆయన ఎమ్మెల్సీ ఓటర్ల దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ కార్యక్రమంలో విశాఖ టీడీపీ పార్టీ పార్లమెంటు ఉపాధ్యక్షులు రాయవరపు చంద్రశేఖర్ మండల టీడీపీ పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం, మండల ఐటిడిపి అధ్యక్షులు కిలపర్తి హరి,మాజీ ఎంపీటీసీ ఆడారి రమేష్ పలువురు టీడీపీ నాయకులు క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్లవి విద్యామందిర్ పాఠశాలలో ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శన



విజయనగరంటౌన్, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త) : జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా స్థానిక పల్లవి విద్యామందిర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్‌పో విశేషంగా ఆకట్టుకుంది. విద్యార్థులు తయారు చేసిన వివిధ అంశాలతో కూడిన ప్రాజెక్టులు ఆసక్తి రేకెత్తించాయి. సుమారు 150 రకాల సైన్స్ ప్రాజెక్టులను విద్యార్థులు ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన సేంద్రీయ వ్యవసాయం, సోలార్ పవర్ సిస్టం, చంద్రయాన్, సీపీఆర్, ఎలక్ట్రానిక్స్, డిజిటల్ వంటి ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. వీటితో పాటు సైంటిఫిక్ ట్రిక్స్‌కు సంభందించి మొండెం లేని తల, శరీరాన్ని ముక్కలు చేయడం, మాయా బావి, దెయ్యాల కోట వంటి ప్రాజెక్టులు కూడా సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎస్.శేఖర్, ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మిలు మాట్లాడుతూ మనిషి పుట్టినప్పటి నుండి మరణించే వరకు సైన్సు మానవ జీవితంలో పెనవేసుకుని ఉంటుందని, మానవ జీవితం ఉజ్వలంగా సాగాలంటే సైన్స్ పరిజ్ఞానం అవసరమన్నారు. పిల్లల్లో ఉన్న సృజనాత్మకత, సైంటిఫిక్ పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు ఇలాంటి సైన్సు ప్రదర్శనలు ఉపయోగపడతాయన్నారు. సృజనాత్మక ఆలోచనల నుంచే కొత్త ఆవిష్కరణలు పుట్టుకొస్తాయని, ఆ విధంగా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయ ఎడ్యుకేషనల్ సెక్రటరీ పి.విష్ణు గణేష్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన మారిక రోడ్డు పనులు



వేపాడ ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : వేపాడ మండలంలో అసంపూర్తిగా ఆగిపోయిన మారిక రోడ్డు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. మారిక రోడ్డు నిర్మాణానికి నిధులున్నా, అనుమతులు ఉన్న పులి పేరుతోనో, వర్షం పేరుతోనో రోడ్డు నిర్మాణం ఆగిపోయింది. ఈ నేపథ్యంలో సిపిఎం నాయకుడు చల్లా జగన్ మారికలో మూడు రోజులు గిరిజనులతో అంతర్గత సమావేశాలు జరిపి మరో పోరాటానికి మార్చి ఒకటి నుంచి వేపాడ ఎంపీడీవో కార్యాలయం ముందు వంటావార్పుతో పిల్లాపాపలతో భారీ నిరసన చేపడతామన్న విషయాన్ని ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో అధికారులు, కాంట్రాక్టర్ స్పందించి పనులను ఎట్టకేలకు ప్రారంభించారు.


పనులు ప్రారంభించినందున మార్చి ఒకటి నుంచి నిర్వహించ దలచుకున్న వంటావార్పు కార్యక్రమాన్ని వాయిదా వేసుకున్నట్టు చల్లా జగన్ తెలిపారు. ఏది ఏమైనా సిపిఎం నాయకుడు చల్లా జగన్ హెచ్చరికతో రోడ్డు పనులు ప్రారంభం కావడం హర్షనీయమని ఈ సందర్భంగా గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేశారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years
బుధవారం, 01 మార్చి 2023

# అస్తవ్యస్థంగా 13వ సచివాలయం పనితీరు

### – మేయర్ వార్డులో అందుబాటులో లేని ఉద్యోగులు – కమిషనర్‌తో చర్చించిన మేయర్





విజయనగరం కార్పొరేషన్ (ప్రభాత వార్త) : నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి ప్రాతినిధ్యం వహిస్తున్న 11వ వార్డులోని 13వ సచివాలయం పనితీరు అస్తవ్యస్థంగా తయారైంది. సచివాలయానికి ఏ ఉద్యోగి ఎప్పుడు వస్తారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. సచివాలయ ఉద్యోగులు అందుబాటులో లేకపోవడం వల్ల అనేక ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. ముఖ్యంగా ఎడ్యుకేషన్ సెక్రటరీ పోస్టు ఖాళీగా ఉండడం వల్ల చాలా సమస్యలు పరిష్కారంలో జాప్యం జరుగుతోందని వారంటున్నారు. నగరపాలక సంస్థఅధికారులు కూడా ఈ సచివాలయం పనితీరు గురించి పట్టించుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది సెక్రటరీలు సర్వేలు, ఇతర అధికారిక కార్యక్రమాల పేరుతో బయట తిరగడంతో వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగర ప్రథమ పౌరురాలైన మేయర్ వార్డులోనే సచివాలయాల పనితీరు ఇలా ఉంటే.. మిగతా వార్డుల్లో సచివాలయాల పనితీరు ఎలా ఉంటుందో వేరే విధంగా చెప్పనవసరం లేదని వారంటున్నారు. నగరంలోని సచివాలయాల పనితీరుపై ఆకస్మిక తనిఖీలు చేసినప్పుడు జిల్లా కలెక్టర్ సూర్యకుమరి ఎప్పటికప్పుడు అసంతృప్తి వ్యక్తం చేస్తూనే ఉన్నారు. అయినప్పటికీ సచివాలయం ఉద్యోగుల పనితీరులో ఏమాత్రం మార్పు కనిపించడం లేదు. కమిషనర్ శ్రీరాములునాయుడు, అసిస్టెంట్ కమిషనర్ ప్రసాద్ ప్రత్యేకంగా దృష్టి సారించకపోవడం వల్లే సచివాలయ ఉద్యోగుల పనితీరు అస్తవ్యస్థంగా తయారైందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 13వ సచివాలయం పనితీరు గురించి కమిషనర్ రెడ్డి శ్రీరాములునాయుడు దృష్టికి నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి మంగళవారం తీసుకువెళ్లారు. ఈమేరకు మేయర్ చాంబర్‌లో కమిషనర్‌తో మేయర్ చర్చించారు. సచివాలయ పనితీరును మెరుగుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న ఎడ్యుకేషన్ సెక్రటరీ పోస్టును భర్తీ చేయాలని చెప్పారు.

# మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా వీరఘట్టం



కురుపాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : కురుపాంలో నెల రోజులు పాటు నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్లో విజేతగా వీరఘట్టం టీం నిలిచింది. చివరగా పార్వతీపురం, వీరఘట్టం టీంలు నిలవగా మంగళవారం రెండు టీంలు పోటీపోటీగా ఆడగ వీరఘట్టం టీం విజేతగా నిలిచింది. పార్వతీపురం మన్యం జిల్లా వైస్సార్ పార్టీ అధ్యక్షుడు పరిక్షిత్ రాజు, మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఆధ్వర్యంలో జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షులు అంధవరపు కోటేశ్వరరావు నిర్వహణలో జరిగిన కురుపాం మెగా క్రికెట్ టోర్నమెంట్లు మంగళవారంతో ముగిసింది. మంగళవారం జరిగిన ఫైనల్ ఆటలో వీరఘట్టం, పార్వతీపురం రెల్లివీధి టీం పోటీ పడ్డాయి, టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన పార్వతీపురం జట్టు నిర్ణీత 20 ఓవర్‌లలో 130 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన వీరఘట్టం టీం19ఓవర్లులలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేధించి విజేతగా నిలిచింది. విజేతలకు ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి కురుపాం కెపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ విజేత వీరఘట్టం, రన్నర్ గా పార్వతీపురం. విజేతగా నిలిచిన జట్టుకు జ్ఞాపికతో పాటు,20,000 నగదును, రన్నర్ జట్టుకు జ్ఞాపికతో పాటు 10,000 నగదు నుఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అందజేశారు. ఈ కార్యక్రమంలో లో ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పీటీసీ గొర్లి సుజాత, సర్పంచ్ గార సుజాత, జిల్లాపరిషత్ కో ఆప్షన్ సభ్యుడు నిషార్,ఎంపీటీసీ బంగారునాయుడు, ఉప సర్పంచ్ అదిల్, సువ్వన చంటి తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్లోబల్ వ్యూ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



రామభద్రపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : మండలంలో గ్లోబల్ వ్యూ స్కూల్‌లో మంగళవారం జాతీయసైన్స్ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా స్కూల్‌లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను తల్లిదండ్రులు తిలకించి అభినందించారు. ఈ వైజ్ఞానిక ప్రదర్శనలో సుమారుగా 200 పైగా అన్ని రకాల మోడల్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో స్కూల్ చైర్మన్ పోల వెంకటరమణ, కరస్పాండెంట్ చంద్రమోహన్, ప్రిన్సిపాల్ సంధ్య, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎన్నికల్లో పోలింగ్ అధికారులది కీలక పాత్ర




పార్వతీపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : శాసన మండలి ఎన్నికలు సజావుగా, పగడ్బందీగా జరిగేందుకు పోలింగ్ అధికారులు కీలక పాత్ర పోషించాలని జిల్లా రెవెన్యూ అధికారి జల్లేపల్లి వెంకటరావు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో పోలింగ్ అధికారులు, సెక్టార్ అధికారులతో ఎన్నికల ప్రక్రియ, విధులు సమర్థవంతంగా నిర్వహించేందుకు అవగాహన శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలని అన్నారు. ఈ నెల 12వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రిసెప్షన్ సెంటర్ లో ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. కేటాయించిన పోలింగ్ కేంద్రాల బయట ఓటర్ల అవగాహనకు పోటీలో నిలిచిన అభ్యర్థుల పేర్లు, చిహ్నాలను బయట గోడకు అతికించలని చెప్పారు. ఎన్నికలు 13 తేదీ ఉదయం గం.8 ల నుంచి సాయంత్రం గం.4 వరకు ఉంటుందని, పోలింగ్ అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. పోలింగ్ సమయం ముగిసే సరికి క్యూలైన్ లో ఉన్నవారికి మాత్రమే అనుమతించి స్లిప్ లు జారీచేయాలని తెలిపారు. పోలింగ్ ఏజెంట్లకు, ఇతరులకు మొబైల్ ఫోన్లు, కెమెరాలు వంటివి అనుమతి లేదని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల రిసోర్స్ పర్సన్‌లు పాలకొండ సబ్ కలెక్టర్ నూరుల్ కమర్, పార్వతీపురం ఆర్డీవో కె.హేమ లత, పోలింగ్ అధికారులు, సెక్టార్ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా వెంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



గరివిడి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త : స్థానిక శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం వైభవంగా జరిగాయి. ఆలయ అనువంశిక దర్మకర్త ఇ.గున్నేశ్వరరావు దంపతులు బ్రహ్మోత్సవాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. మంగళవారం ఉదయం సుప్రభాత సేవ నిర్వహించారు. అర్చన, బాభోగ నివేదన, విశ్వక్సేణ ఆరాదన తదితర కార్యక్రమాలు నిర్వహించగా గురుడు ప్రతిష్ట, గురుడ హోమం, శాస్త్రబద్ధంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వెంకటేశ్వరస్వామిని దర్శించుకుని భక్తితత్వంలో మునిగిపోయారు.

## వైసిపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలి

### ఎమ్మెల్యే కడుబండి ప్రచారం



**కొత్తవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** శృంగవరపుకోట నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రుల ఓటర్లు అందరూ వైసీపీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌ని గెలిపించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తవలస మేజరుపంచాయితీ పరిధి ఒకటవ సచివాలయం పరిధిలోని రాజపాత్రునిపాలెంలో శాసనమండలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తవలస మేజర్ పంచాయతీ పరిధిలోని ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి అభ్యర్థి సీతమ్మరాజు సుధాకర్‌ని గెలిపించాలని కోరుతూ ఆ రెండు గ్రామాల్లోనూ పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ప్రతి ఓటర్ నూ వ్యక్తిగతంగా కలుస్తూ జగనన్న పాలనకు మద్దతు అవ్వాలని కోరారు. అదేవిధంగా గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు గ్రామ నాయకులతో కలిసి ప్రచారాన్ని ఏ విధంగా చేయాలో సవివరంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నీలం శెట్టి గోపమ్మ, పిఎసిఎస్ ఛైర్మన్ గొరపల్లి శివ, మండల పార్టీ అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, జే సి యస్ మండల ఇంచార్జ్ బోంతల వెంకటరావు, మేలాస్త్రి అప్పారావు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీను, కొత్తవలస మేజర్ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, స్టేట్ డైరెక్టర్ లెంక లక్ష్మీ, లెంక రామన్న పాత్రుడు, పి యస్ యన్ పాత్రుడు, వార్డు సభ్యులు మహాపాత్రుని బాలరాజు, పొలమరుశెట్టి రామకృష్ణ, పుసర్ల రఘు, ఏడుకొండలు, లెంక సూరిబాబు, మండల యువజన విభాగం అధ్యక్షుడు ఐతంశెట్టి అనిల్, దెందేరు సర్పంచ్ విరోతీ వెంకటరమణ, గనిశెట్టి పాలెం సర్పంచ్ జామి ఈశ్వర రావు, జామి సల్మాన్ రాజు, బంగారు శ్రీను, బంగారు కృష్ణా, సూరిబాబు, దాడి శ్రీను, తాతారావు, చిడివలస రాము, వైయస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవాలి

### – బొప్పడాం హైస్కూల్ హెచ్‌ఎం నగేష్‌కుమార్



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ప్రతి విద్యార్థి సైన్స్ పట్ల ఆసక్తిని పెంచుకోవడంతో పాటు సైన్స్ ప్రయోగ నమూనాల తయారీకి ముందుకు రావాలని మండలంలోని బొప్పడాం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం.నగేష్‌కుమార్ సూచించారు. ఆ పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని హెచ్‌ఎం నగేష్‌కుమార్, పాఠశాల సిఎంసి ఛైర్మన్ చందక స్వామినాయుడు, ఉపాధ్యాయులు సర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య జీవితంలో సైన్స్ ఆవశ్యకత గురించి ప్రతి విద్యార్థి అవగాహన చేసుకోవాలని అన్నారు. మానవ జీవితం సైన్స్‌తో ముడిపడి ఉందని, ఈ విషయాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు భౌతిక శాస్త్రం, జీవ శాస్త్రాలకు సంబంధించి సుమారు వంద ప్రోజెక్టులను తయారు చేసి ఎగ్జిబిషన్‌లో ప్రదర్శించారు. పోటీల్లో గెలిచిన విద్యార్థులకు హెచ్‌ఎం నగేష్‌కుమార్ చేతుల మీదుగా బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఛైర్మన్ స్వామినాయుడుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిరిపురపు విద్యార్థులు ప్రతిభ



**సంతకవిటి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రాష్ట్ర స్థాయిలో మెరిసిన సిరిపురం క్రీడా కారులు. మండలంలో సిరిపురం జడ్పీ హెచ్‌ఎస్ హైస్కూల్లో విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో 800, 1500 మీటర్ల రన్నింగ్‌లో ప్రథమ స్థానంలో పాండ్రంకి శ్రీలత నిలిచారు. అథ్లెటిక్స్‌లో సిరిపురం ప్రతిభ రాష్ట్ర స్థాయి యూత్ అథ్లెటిక్స్ మీట్‌లో సిరిపురం విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వజ్జ వెంకటరావు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

## చురుగ్గా గ్రంథాలయ సభ్యత్వం నమోదు



**బాడంగి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండలంలోని గ్రంథాలయం ఆధ్వర్యంలో ధరావత్తు(సభ్యత్వం నమోదు) కార్యక్రమం వేగంగా జరుగుతుంది. లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో శాఖా గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. గ్రంథాలయ పుస్తకాలను ఇంటికి తీసుకువెళ్లి ఖాళీ సమయాల్లో వీటి ద్వారా జ్ఞానాన్ని పొందుతున్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మండలంలో ఉన్న విద్యార్థులు అందరూ గ్రంథాలయ సభ్యత్వం తీసుకుని భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని కోరారు. పోటీ పరీక్షలకు సిద్ధం అవుతున్న విద్యార్థులకు అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధా కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అభివృద్ధిలో పూర్తి సహాయ సహకారాలు అందజేస్తున్న లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకుమారి వారికీ బాడంగి గ్రంథాలయాధికారి దుర్గాప్రసాద్ ధన్యవాదాలు తెలిపారు.

## 2 వేల మంది పార్టీ సభ్యత్వం పొందారు

### – జనసేన నాయకులు వబ్బిన



**శృంగవరపుకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రెండు వేలమంది జనసేనపార్టీ సభ్య త్వం పుచ్చుకుని జనసైనికులుగా మారారని ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్య నారా యణ తెలిపారు. మంగళవారం ఆయన "ప్రభాతవార్త"తో మాట్లాడుతూ జనసేన పార్టీ అధిష్టానం ఆదేశాలు మేరకు ఫిబ్రవరి10వ తేదీ నుంచి 28వ తేదివరకు నిర్వహించిన జనసేనపార్టీ మూడవ విడత క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఎస్.కోట నియోజకవర్గంలో ఎస్.కోట, వేపాడ, లక్కవరపుకోట, కొత్తవలస, జామి మండలాలు నుంచి సుమారు రెండు వేలమంది పార్టీ సభ్యత్వం తీసుకున్నారని తెలిపారు. ఈ నమొదు కార్యక్రమంలో స్వచ్ఛందంగానే రెండు వేలమంది పార్టీలో చేరారని ఇందులో ముఖ్యంగా యువత, వీరమహిళలు పార్టీ లో చేరడం విశేషమని తెలిపారు. జనసైనికుల కుటుంబాలకు భరోసా కల్పించేలా సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించామన్నారు. పార్టీలో చేరిన జనసైనికులకు పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. అలాగే భ్రష్టు పట్టిన రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలంటే రాష్ట్రంలో జనసేనపార్టీ అధికారంలోకి రావాలని పవన్ కళ్యాణ్ సీఎం అయితే రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమంతో పాటు ముఖ్యంగా యువతకు మంచి భవిష్యత్ జరుగుతుందని తెలిపారు. అందువలన ప్రతీ ఒక్కరూ జనసేన పార్టీలో చేరి జనసైనికులుగా మారాలని జనసేన పార్టీ సీనియర్ నాయకులు వబ్బిన సత్యనారాయణ తెలిపారు.

## ఘనంగా సైన్స్‌డే కార్యక్రమం



**సంతకవిటి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** సంతకవిటి మండలం మందరాడ గ్రామంలో గల జడ్పీహైస్కూల్లో మంగళ వారం సైన్స్ డే కార్యక్రమం జరిపించారు. 8, 9, 10 తరగతి విద్యార్థులతో సైన్స్ పట్ల ఉన్న ప్రతిభతో కొన్ని పరికరాలను తయారుచేసి ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గెలుపొందిన వారికి ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు కూడా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం డి కృష్ణారావు సైన్స్ మాస్టర్ ఎం శ్రీనివాసరావు తదితర ఉపాధ్యాయులు జిఎంఆర్ వాలంటీర్ వి.చిన్ననాయుడు పాల్గొన్నారు. విద్యార్థులకు సైన్స్ పట్ల బాగా పరిశోధన కలిగి ఉండాలని సరసి విరామం అనంతరం కాకపోయినా కొంతవరకైనా ప్రతిభచూపాలని విద్యార్థులకి హెచ్‌ఎం సూచించారు.

## రైతు సేవలు అన్ని రైతు భరోసా కేంద్రంలోనే

### – జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ మజ్జి శ్రీనివాసరావు




**చీపురుపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకుని రైతులకు అండగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అని, రైతులకు అన్ని సేవలు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుతాయని జడ్పీచైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. రైతులు పంటలు సాగుకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదనే ఆర్.బి.కె.లు ఏర్పాటు చేశారన్నారు. విత్తనం నుంచి విక్రయం వరకు రైతు భరోసాల కేంద్రం ద్వారా ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా పథకం కింద 50 లక్షల పై చిలుకు రైతులకు రూ.1091 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారని, ఉమ్మడి విజయనగరం జిల్లాలో 3.94 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.82.93 కోట్లు జమ అయినట్టు తెలిపారు. చంద్రబాబు, దత్తపుత్రుడు, ఎల్లో మీడియా ఎంత మంది కలిసొచ్చినా 2024 లో ఉమ్మడి విజయనగరం జిల్లాలో 11 అసెంబ్లీ, 3 పార్లమెంట్ స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు విజయం సాధిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సూర్యనారాయణరాజు, ఇప్పిలి అనంతం, చీపురుపల్లి మండల వైస్సార్సీపీ అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మెరకముడిదాం నాయకులు తాడి వేణు, ఏ ఎం సీ ఛైర్మన్ దన్నాన జనార్దన్, గరివిడి నాయకుల్ను విశ్వేశ్వరరావు, పతివాడ రాజారావు, కోరుకొండ దాలయ్య, శివాలయం డైరెక్టర్ ప్రభాత్‌కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్ మొండేటి కిషోర్, కో కన్వీనర్ పేకాపు ప్రసాద్, మహంతి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



**విజయనగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** స్థానిక పోర్ట్‌సిటీ పాఠశాలలో సర్ చంద్రశేఖర్ వెంకటరామన్ జన్మదినాన్ని పురస్కరించుకుని మంగళ వారం పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా జరి గింది. ఈ సందర్భంగా స్టేట్, సిబిఎస్ఇ విద్యార్థులకు బి.ది.వన్ స్పెల్‌బి, పోస్టల్ డిజైనింగ్, క్విజ్, వక్తృత్వం, మారథాన్‌రన్, స్మార్ట్ సైన్స్ తదితర పోటీలను నిర్వహించి గెలుపొం దిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రకాలైన ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి. కొంతమంది విద్యార్థులు నృత్య ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కె.ఎ.పి.రాజు (శివ) మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించి విద్యార్థులను ప్రశంసించారు. సి.వి.రామన్ గురించి కొన్ని విషయాలను తెలియజేశారు. సైన్స్ పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవా లన్నారు. పాఠశాల వైస్ ఛైర్మన్ చంటి, ప్రిన్సిపాల్ గిరిజారాణి, అకడమిక్ అడ్వయిజర్, రోయినా ఖాన్, డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ, ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చెయ్యాలి : గొంప కృష్ణ



**కొత్తవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీజాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి రావును మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. గొంపకృష్ణ నివాసం అయిన కొత్తవలసలో గల రోయాల్సిటీ వద్ద, శృంవరపుకోట తెలుగుదేశం పార్టీ విసృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శృంగవరపుకోట టీడీపీ పరిశీలకులు కిల్లి వేణుగోపాలస్వామి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శృంగవరపుకోటనియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిని గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎన్నికలు పోలింగు మార్చి 13న జరుగుతాయి. చాలా తక్కువ సమయం ఉన్నందున శృంగవరపు కోట నియోజకవర్గంలో ఉన్న పట్టభద్రులను, విజ్ఞానవంతులు, విద్యావేత్తలు, నిరుద్యోగ యువత, ఉపాధ్యాయులను పట్టభద్రులను కలిసి మరింత ఎన్నికల ప్రచారము తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జిల సహాయసహకారాలతో వేగవంతం అయ్యేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గొరపల్లి రాము, టీడిపి పార్లమెంట్ ఉపాధ్యక్షులు లెంక శ్రీను, తూరుబిల్లి శ్రీరాములు, చంటి, మాజీ సర్పంచ్ జగ్గా రావు, గుమ్మిడి ప్రసాద్, చిన్నాప్ప, సతీష్, వార్డు మెంబర్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## పైడితల్లమ్మ జాతర ఏర్పాట్లను పరిశీలించిన సిఐ



**రాజాం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** శ్రీ పోలిపల్లి పైడితల్లమ్మ జాతర ఏర్పాట్లును రాజాం టౌన్ సీఐ రవికుమార్ పరిశీలించారు. భక్తులకు జాతరలో ఎటు వంటి ఇబ్బందులు లేకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసి పోలీస్ సిబ్బందిని అప్రమత్తం చేశారు. వారి పలు సూచనలు సలహాలు ఇచ్చారు.

## వీడిన హత్యకేసు మిస్టరీ

### – గంట చిన్నమ్మడును హత్యచేసింది బూరాడ చిన్నంనాయుడు

### – వెల్లడించిన రాజాం రూరల్ సిఐ ఉపేంద్ర రావు



**వంగర, ఫిబ్రవర 28 ప్రభాతవార్త :** కొండచాకరాపల్లి గ్రామానికి చెందిన గంటచిన్నమ్మడు, అదే గ్రామానికి చెందిన బూరాడ చిన్నంనాయుడు (68) దారుణంగా హత్యచేసినట్లు రాజాం రూరల్ సి.ఐ ఉపేంద్రరావు, ఎస్ఐ బి.లోకేశ్వరరావు తెలియజేశారు. వీరిరువురి మధ్య అక్రమసంబందం చిన్నమ్మడు (62) హత్యకు దారితీసింద దర్యాప్తులో వెల్లడైంది. వంగర పోలీసుస్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఇరువురు వెల్లడించారు. వీరి కథనం ప్రకారం దారుణహత్య ఉదంతం ఈవిదంగా ఉంది. కొండచాకరాపల్లి గ్రామానికి చెందిన బూరాడ చిన్నంనాయుడుకు, మృతి చెందిన చిన్నమ్మడకు గత ఐదు సంవత్సరాలుగా వివేహేతర సంబంధం ఈ మధ్య కాలంలో చిన్నమ్మడు భర్త మృతి చెందాడు. ఆమె భర్త మరణంతో గత కొన్నాళ్లుగా చిన్నమ్మడు మండలంలో నీలయ్యవలస గ్రామంలో గల ఆమె చిన్న కుమార్తె అయిన పుణ్యవతి ఇంటివద్ద ఉంటుంది. ఈ మేరకు నీలయ్యవలసలో కొన్నాళ్లుగా ఉండటంతో ఆమెతో వివాహేతర సంబంధం ఉన్నటువంటి, బూరాడ చిన్నంనాయుడు, అదేగ్రామంలో గల వేరే ఆమెతో అక్రమ సంబందం పెట్టుకున్నారు. దీంతో చిన్నంనాయుడు, చిన్నమ్మడు మధ్య వివేదాలు రోజు రోజుకు తారాస్థాయికి చేరాయి. దీంతో చిన్నమ్మడును చంపేందుకు పథకం వేసి జొన్నచేలులో పథకం ప్రకారమే తలపై బలంగా కొట్టాడు. దీంతో ఆమె స్పృహ కోల్పోయింది. చీరతోనే చిన్నముడును మెడకు చుట్టి ఊపిరాడక చేయడంతో ఆమె మృతి చెందిందని నిందితుడు పోలీసులు వద్ద తెలిపాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టుకు తరలించారు.

## రాముని చరిత విశ్వవ్యాప్తం : కంచికామకోటిపీఠాధిపతి



**విజయనగరం, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త) :** రాముడు సకలగుణాభిరాముడని ఆదర్శప్రాయుడని కంచికామకోటిపీఠాధిపతి స్వామి శంకర విజయేంద్ర సరస్వతి పేర్కొన్నారు. ఆయన రామనారాయణం ప్రాంగణంలో మీడియాతో మాట్లాడుతూ రామచంద్రుడు ఘనకీర్తికలిగిన వారని, రాముడు గురించి థాయ్‌లాండ్, ఇండోనేషియా ప్రాంతాలలో కూడా వినబడుతుందన్నారు. రాముని చరిత విశ్వవ్యాప్తమన్నారు. రామనారాయణ ప్రాంగణంలోని వేద పాఠశాల ఉపయుక్తంగా ఉందని, బోధనా విధానం బాగుందన్నారు. విద్యార్థులకు ధర్మబోధన, భక్తి బోధన, సదాచారం, ఆత్మ విశ్వాసం కలిగేలా బోధిస్తున్నారన్నారు. విలువలతో కూడిన విద్యావిధానం వలన సత్ప్రవర్తన కలుగుతుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేసారు.

## రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది

### – టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్



**గజపతినగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, ఈ పాలనకు ప్రజలు స్వస్తి పలికే రోజులు దగ్గర పడ్డాయని తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి, నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం స్థానిక ఎన్జీవో హోంలో ఆ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు అట్టాడ లక్ష్మనాయుడు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రశ్నించే గొంతు నొక్కడం, కక్షలు ,దాడులతో జగన్మోహన్ రెడ్డి పాలన ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్రంలో మత్తు పదార్థాలు విచ్చలవిడిగా పంపిణీ చేస్తూ, యువత బంగారు భవిష్యత్తును ఈ ప్రభుత్వము నాశనం చేస్తుందన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డిని చూసి రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావడం లేదన్నారు.

**ఎమ్మెల్సీ అభ్యర్థి "వేపాడ"ను భారీ మెజార్టీతో గెలిపించాలి :**

పార్టీ బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావును భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆదిరెడ్డి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ ఎన్నిక మనకు సెమీఫైనల్స్ లాంటిదని, దీని ప్రభావం రాబోయే అసెంబ్లీ ఎన్నికలపై ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ సమిష్టిగా పనిచేసి ఈ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ లభించేలా కృషి చేయాలన్నారు .మాజీ ఎమ్మెల్యే ,నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ కె.అప్పలనాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు గెలుపుతో నాంది పలకాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల పట్ల అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు కోరాడ కృష్ణ ,కొండపల్లి భాస్కరరావు, పెద్దింటి మోహన్, రాష్ట్ర కార్యదర్శి పి.వి.వి. గోపాలరాజు, తెలుగు యువత జిల్లా అధ్యక్షులు వేమలి చైతన్య బాబు, వైకుంఠం ప్రదీప్ కుమార్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వయంశక్తితో ఎదిగేందుకు దర్జీ వృత్తి దోహదపడుతుంది

### – టైలర్స్ డే శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే జోగారావు



**పార్వతీపురం రూరల్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** స్వయంశక్తితో ఎదిగేందుకు ఎంతగానో దోహదపడే దర్జీ వృత్తి చేపట్టి స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు అందరికీ టైలర్స్ డే శుభాకాంక్షలు ఎమ్మెల్యే అలజంగి జోగారావు తెలిపారు. మండలంలోని కొత్తవలసలో వైసీపీ నాయకులు అనితా భవానీ చేత నూతనంగా ఏర్పాటు చేసిన నవదుర్గాబోటిక్ లేడీస్ టైలర్ షాప్ ఘనంగా ప్రారంభించారు. టైలర్స్ డే సందర్భంగా మహిళలు సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద సత్య టైలరింగ్ అసోసియేషన్ సభ్యులు సమక్షంలో ఎమ్మెల్యే కేక్ కట్ చేసి అందరికీ తినిపించి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 167ఏండ్ల కిందట సూదీ, ధారం ఉపయోగించి చేతితో తమకు అవసరమైన రీతిలో దస్తులను కుట్టుకునే రోజులవి, జర్మనీ దేశానికి చెందిన విలియమ్స్ హౌవే తన భార్య దుస్తులు కుట్టుకునేందుకుపడుతున్న అవస్థలు ప్రత్యేకంగా గమనించాడని, ఎలాగైన కుట్టుమిషన్ ఉంటే బాగుంటుందని దాదాపు 11నెలల పాటు శ్రమించి 1846లో ఫిబ్రవరి 28న కుట్టుమిషన్‌ను కనిపెట్టాడని అప్పటినుంచి ప్రపంచవ్యాప్తంగా కుట్టుమిషన్లు వినియోగంలోకి వచ్చాయన్నారు. ఫిబ్రవరి 28న ప్రపంచవ్యాప్తంగా దర్జీల దినోత్స వేడుకలను ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోను గౌరీశ్వరి, పార్టీ పట్టణ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న శ్రీ చైతన్య విద్యార్థుల విజ్ఞాన ప్రదర్శనలు



**బొబ్బిలి, ఫిబ్రవరి 28 (ప్రభాత వార్త) :** స్థానిక చర్చ్ సెంటర్‌లోని శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ దినోత్సవాన్ని మంగళ వారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సైన్స్ నమూనాలు ప్రదర్శించారు. ఆటోమెటిక్ స్ట్రీట్‌లైట్స్ నమూనా, బిందు సేద్య నమూనా, తక్కువ భూమిలో ఎక్కువ సేద్యం వంటి నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రీజినల్ ఇన్‌ఛార్జి శ్రీనివాసరావు, స్థానిక పాఠశాల ప్రిన్సిపాల్ కోట మురళిధర్, వైస్ ప్రిన్సిపాల్ గోన చంద్రశేఖర్, పాఠశాల పీఠాధిపతి దుర్గాప్రసాద్, సి.ఇన్‌ఛార్జి ప్రసాద్, పాఠశాల ఫిజిక్స్ హెచ్‌ఓడి నాగేంద్రకుమార్, కెమిస్ట్రీ హెచ్‌ఓడి పాదాల నాయుడు, బయోలజీ హెచ్‌ఓడి సూర్యనారాయణ, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బొత్స విస్తృత ప్రచారం



**గజపతినగరం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య మంగళవారం గజపతినగరం మండలంలోని పలు గ్రామాల్లో పార్టీ బలపరిచిన పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ కోసం విస్తృత ప్రచారం చేపట్టారు. తొలిత ఆయన కొత్త శ్రీరంగ రాజపురం నుంచి ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఆ తర్వాత లింగాలవలస, జిన్నాము, రామన్నపేట, వేమలి, కెంగువ లోగిశ, తుమ్మకాపల్లి గ్రామాల్లో పర్యటించి పట్టభద్రు ఓటర్లను కలిశారు. సీతంరాజు సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరారు. అత్యధిక మెజార్టీతో సుధాకర్‌ను గెలిపించాలని కోరారు. అనంతరం ఆయన పార్టీ ఇటీవల నియమించిన గృహసారధులతో సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. గృహసారధులే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయానికి రథ సారదులుగా నిలవాలని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్య క్రమంలో ఆయన వెంట జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షుడు బూడి వెంకటరావు, మండల సచివాలయ కన్వీనర్ కనకల సుబ్రహ్మణ్యం, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ, సామంతుల పైడిరాజు తదితరులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన మూడేళ్ల బాలిక తల్లి వద్దకు చేర్చిన పోలీసులు



**విజయనగరం క్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:** ఎల్లమ్మ జాతరలో తప్పిపోయిన మూడేళ్ల బాలికను వన్ టౌన్ పోలీసులు తల్లి వద్దకు సురక్షితంగా చేర్చినట్లుగా ఒకటో పట్టణ సిఐ బి.వెంకటరావు తెలిపారు. స్థానిక రంజని థియేటర్ సమీపంలో మంగళవారం ఎల్లమ్మ జాతరలో అమ్మవారి దర్శనానికి వచ్చిన ధర్మపురి గ్రామానికి చెందిన 3 సంవత్సరాల మజ్జి నవ్యశ్రీ అనే అమ్మాయి జన సంద్రంలో కలిసిపోవడంతో తల్లిదండ్రుల నుండి తప్పిపోయింది. తల్లి నుండి విడిపోయిన గమ్యం తప్పి జనాల్లో ఏడుస్తున్న నవ్యశ్రీ ని అక్కడ విధులు నిర్వహిస్తున్న 1వ పట్టణ పోలీసులు గమనించి, ఆమెను చేరదీసారు. పాప తల్లిదండ్రుల గురించి, వాకబు చేసి, వారిని గుర్తించారు. నవ్యశ్రీని ఆమె తల్లికి 1వ పట్టణ సిఐ బి.వెంకటరావు అప్పగించడంతో కథ సుఖాంతం అయ్యింది. నవ్యశ్రీ తల్లి వద్దకు పోలీసులు చేర్చడంతో తల్లి 1వ పట్టణ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

**VIZIANAGARAM MUNICIPAL CORPORATION**

e-Proc.Short NIT No.579/28/E/TO/2022-23, Dt.24-02-2023

Roads, Drains, Culverts, Pot holes, SS Railing & Granite work, Water supply works, pipe Lines etc., under GGMP, 14th FC, 15th FC Grant & General funds.

| | |
|---|---|
| Approx.No.of works & Est.cost | 35 Works, Rs.242.11 Lakhs. |
| Download start date & time | 01-03-2023, 3.30 P.M. |
| Download end date & time | 09-03-2023, 3.30 P.M. |
| Bid Submission Closing Date & time | 09-03-2023, 4.00 P.M. |
| Bid opening date & time | 09-03-2023, 4.30 P.M. |

Contact Nos.9849906481, 9849908296. Further datails can be seen at www.apeprocurement.gov.in.

For COMMISSIONER

## మార్చి 7న శ్రీఆంజనేయస్వామి వారి దేవాలయంలో మన్యుసూక్త హోమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మార్చి 7వ తేదీన విశాఖపట్నం, నగర మేయర్ రోడ్డు నందు గల శ్రీ ఆంజనేయస్వామి వారి దేవాలయంలో పౌర్ణమి నాడు ఉదయం 9 గంటల నుంచి మన్యుసూక్త హోమం జరుగునని రుసుము రూ. 516/-లు గాను ఈ మన్యుసూక్తహోమం ఫలితం సర్వశత్రునాశనం, ఋణ బాధ నివారణ గృహ దోష శాంతి, కార్యసిద్ధి కలుగును అని దేవాలయం కార్యనిర్వహణాధికారి అల్లు జగన్నాథరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## అనకాపల్లి పట్టణం ఉత్తరాంధ్ర టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి చిరంజీవిరావు ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణం ఉత్తరాంధ్ర తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా అనకాపల్లి పట్టణంలో డిగ్రీ కాలేజీలు, జూనియర్ ఇంటర్ కాలేజీలో ఉద్యోగులందరిని కలుసుకుని మార్చి 13న జరిగే పట్టభద్రుల ఎన్నికల్లో వేపాడ చిరంజీవిరావు పక్షాన ఒకటే ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. అనంతరం ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ, ముమ్మిడివరం మాజీ శాసనసభ్యులు పీలా గోవింద్ సత్యనారాయణ, ముమ్మిడివరం మాజీ శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు, చోడవరం మాజీ శాసనసభ్యులు కె ఎస్ ఎన్ రాజు, అనకాపల్లి పార్లమెంట్ అధ్యక్షులు బుద్ద నాగజగదీష్,



తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మళ్ల సురేంద్ర రాష్ట్ర కార్యదర్శి కొట్టిన బాలు, పోలవరపు త్రినాథ్, బొడ్డేడ జోగినాయుడు, వేగి కృష్ణ, మరువురెడ్డి సత్యనారాయణ, ఆకుల నానాజీ భాను చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## శ్రీయోగ సిద్ధాంజనేయునికి సుందరాకాండ పారాయణ



జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జాతీయ రహదారి సూర్యనగర్లో వెంచేసి ఉన్న శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి ఆలయ సన్నిధానంలో భక్తులచే సామూహిక సుందరకాండ పారాయణ జరిగింది. ఆలయ అర్చకులు శ్రీకాంత్ ఆచార్యులు శ్రీపాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో శ్రీయోగ సిద్ధాంజనేయ స్వామి వారికి, ఉత్సవ మూర్తికి సింధూర అర్చన ప్రత్యేకపూజలు నిర్వహించారు. విచ్చేసిన భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు పేరుమళ్ళ సుబ్బరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్, ఆలయ కమిటీ సభ్యులు పలువురు ప్రాంతవాసులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ పేపర్పై ఓటరు ప్రాధాన్యతలను గుర్తించడం ఎన్నికలకు ప్రత్యేకం

### రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బ్యాలెట్ పేపర్ పై ఓటరు ప్రాధాన్యతలను గుర్తించడం శాసన మండలి ఎన్నికలకు ప్రత్యేకమని రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ అన్నారు. మంగళవారం వియంఆర్డిఏ చిల్డ్రన్ ఏరినాలో పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ప్రిసైడింగ్ అధికారులకు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఆర్ఓ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రిసైడింగ్ అధికారి ఎలక్టోరల్ రోల్ బుక్ కాపీలను తాజాగా తీసుకువచ్చి పోలింగ్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉంచేలా చూడాలన్నారు. రిటర్నింగ్ అధికారి ప్రతి పోలింగ్ స్టేషన్ అధికారి ద్వారా అతని విధులు నిర్వహించబడతాయన్నారు. వివిధ ఓటరు పోలింగ్ కేంద్రం నుంచి బయటకు వెళ్లిన వెంటనే బ్యాలెట్ బాక్స్ లీడును మూసి పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో భద్రపరచాలన్నారు. పోలింగ్ ముగిశాక ప్రిసైడింగ్ అధికారి ఫారం 16 (పార్ట్-1 మాత్రమే)లో బ్యాలెట్ పేపర్ ఖాతాను పేపర్ సీల్ ఖాతాను సూచించిన ఫారంలో రూపొందించాలన్నారు. బ్యాలెట్ పేపర్ ఖాతా చాలా ముఖ్యమైన ఎన్నికల పత్రాలలో ఒకటి కనుక ప్రిసైడింగ్ అధికారి దానిని తయారు చేయడంలో చాలా జాగ్రత్త వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిసైడింగ్ అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఎన్నికల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేదపండితులు సీతారామాచార్యులకు ఘన సత్కారం



జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

శృతిలయ సాంస్కృతిక సేవాసంస్థ ఆధ్వర్యంలో జీవిత నిర్వాహించిన శ్రీనివాస కళ్యాణం దైవానుగ్రహంతో విజయవంతమైన సందర్భంగా అభినందన సభ నిర్వహించి కార్యక్రమానికి సహకరించిన దాతలను సేవకులను ఘనంగా సత్కరించారు. దీనిలో భాగంగా జీవితం తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో ఆగమ సాంప్రదాయాల మీద జాతీయ స్థాయిలో సదస్సు జరిగింది. ఆ సదస్సులో పాల్గొని శ్రీపాంచరాత్ర ఆగమసంప్రదాయంపై ప్రసంగించి ప్రముఖుల ద్వారా ప్రశంసలు అందుకున్న సింహాచలం దేవస్థానం పురోహితులు శ్రీమాన్‌కరి సీతారామాచార్యులను ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శృతిలయ వి.ప్రభాకర్, ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎం.వి.రాజశేఖర్ శ్రీమాన్ పి.రంగరాజ ఆచార్యులు కొణాల రాజు, సిహెచ్.సత్యనారాయణ, వి.ఫణీంద్ర తదితరులు పాల్గొని సీతారామాచార్యులను ఘనంగా సత్కరించారు.

## మేధో సంపత్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు

### జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్ చంద్రకళ

ఆరిలోవ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



విద్యార్థుల భవిష్యత్ ఎదుగుదలలో వైజ్ఞానిక సదస్సులు ఎంతగానో దోహదపడతాయని జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్. చంద్రకళ అన్నారు. ఈమేరకు స్థానిక 10వ వార్డు తోటగరువు



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జికెడి భవాని నేతృత్వంలో వైజ్ఞానిక సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈఓ కె. చంద్రకళతో పాటు సర్వశిక్ష ఏపిసి శ్రీనివాసరావు హాజరయ్యారు. విద్యార్థులు తయారు చేసిన 130కి పైగా నమూనాలను సదస్సులో ప్రదర్శించారు. విద్యార్థుల ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనలు డీఈఓ ఆసక్తిగా పరిశీలించి, వాటిని రూపొందించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న మేధో సంపత్తిని పెంచేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థుల నైపుణ్యతను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టుల రూపకల్పనలో విజయం సాధించాలన్నారు.

## కస్బా జగన్నాధపురం మోదకొండమ్మ పండుగలో పాల్గొన్న డిప్యూటీ సీఎం బూడి

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



పీలా మోది నాయుడు కుటుంబ సభ్యులు కస్బా జగన్నాధపురం గ్రామంలో వేంచేసిన మోదకొండమ్మ పండుగలో రాష్ట్ర డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు పాల్గొన్నారు. ముందుగా శ్రీ అమ్మవారికి ఆయన విశేష పూజలు నిర్వహించారు. శ్రీ అమ్మవారికి దేశ ప్రజలు సుభిక్షంగా వుండాలని ఎటువంటి విపత్తు పరిణామాలు జరగకూడదని ప్రార్థించారు. శ్రీ అమ్మవారికి పసుపు కుంకుమా సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పీలా రాంబాబు అమ్మవారికి రెండు కేజీల వెండి పాదాలను ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు ద్వారా సమర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు దేవాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గంలో జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం 14వ వార్డు బిఎస్ లే ఔట్ రామేర్ సాఫ్ట్ రసపూర్ణఫుడ్ సంస్థ ఆఫీసులో, 51వ వార్డులో కళింగనగర్ వుడా కోటర్స్‌లో 14, 51 వార్డు కార్పొరేటర్లు కె.అనిల్‌కుమార్ రాజు, రెయ్యి వెంకటరమణతో కలిసి విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొన్నారు. మార్చి 13న జరగనున్న పట్టభద్రుల ఎన్నికలలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సీతంరాజు సుధాకర్‌కి మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర బాణాల శ్రీనివాసరావు, 26వ వార్డు ఇంచార్జి పీలా వెంకటలక్ష్మి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిరణ్‌రాజు, సింహాచలం దేవస్థానం ట్రస్టు బోర్డు మెంబర్ సంపంగి శ్రీను, రామేర్ సాఫ్ట్ రసపూర్ణ ఫుడ్ సంస్థ చైర్మన్ ప్రభాకరవర్మ, అమర్‌రెడ్డి, విశ్వనాధరాజు దయమంతి కె చిన్నా, వరలక్ష్మి సారిపిల్లి సంతోష్, శ్యామల లత శ్యామ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపుతోనే ఉపాధ్యాయ, ఉద్యోగ, యువత సమస్యలు పరిష్కారం

### -మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ, పరిశీలకులు దాట్ల సుబ్బరావు,
### -పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, యువత సమస్యలను చట్టసభలలో ప్రశ్నించే గొంతుకనవుతానని ఎమ్మెల్సీ అభ ర్థి డా.వేపాడ చిరంజీవిరావు అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలతోనే జగన్‌రెడ్డి నిరంకుశ పాలనకు స్వస్తి పలకాలన్నారు. ఉత్తరాంధ్ర యువతకూ వైకాపా ఏంచేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు. మంగళవారం అనకాపల్లి పట్టణంలో వివిధ విద్యా సంస్థలలో, వివిధ జాతీయ బ్యాంకులలో, వివిధ కోచింగ్ సెంటర్లలో మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి పీలా గోవంద సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా.వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్సీ ఎన్కిల పరిశీలకులు, మాజీ ఎమ్మెల్యే దాట్లసుబ్బరాజు, పార్లమెంట్ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగజగదీష్, మాజీ ఎమ్మెల్యే కెఎస్ఎన్ రాజు, ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తనను గెలిపిస్తే ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, యువత సమస్యలను చట్టసభలలో పరిష్కారానికి కృషిచేస్తానని అన్నారు. ఈ సందర్భంగా తమ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోత్ని బాలాజీ, మాదంశెట్టి నీలబాబు, మళ్ళ సురేంద్ర, బిఎస్ఎంకె జోగినాయుడు, పోలవరపు త్రినాథ్, సూరిసతీశ్, నమ్మి అనంత, ఎంఎస్ఎన్, ఎస్ఎఫ్ఐ, చదరం కాశి, తలారి కాశీనాయుడు, వేగి కృష్ణా, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఈవీ స్టార్ట్ అప్ రివర్ స్కూటర్లలో ఎస్‌యువీ ఇండీ విడుదల

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బెంగళూరుకి చెందిన రివర అనే ఎలక్ట్రాక్ వెహికల్ స్టార్ట్ ఆప్ ఇండీ అనే స్కూటర్లలో ఎస్‌యూవీ వంటి స్కూటర్‌ని ప్రవేశపెట్టింది. ఈ స్కూటర్ విప్లవాత్మకమైన డిజైన్ మునుపెన్నడు చూడని లక్షణాలతో స్కూటర్ వినియోగాన్ని పెంపొందించేలా తయారచేయ్యబడింది ఇండీ రివర్‌అర్ డి పరిశోధన సౌకర్యంతో బెంగళూరులో రూపొందిచబడింది. నగర పరిసరాల్లో ఉనన రివర్ ఫ్యాక్టరీ లో తయారు చేయ్యిబడుతుంది. మా మొదటి ఉత్పత్తి ఐన ఇండ్లీ ఒక బోల్డ్ స్టేట్మెంట్ ఇది వాడక జీవనశైలి వంటి రెండు విభిన్నమైన విధానాలని కలుపుతుంది. ఇది ప్రాక్టీకాలిటీ సామర్థ్యం స్టైలల సరైన కలయకతో అత్యంత తెలివైన స్కూటర్ అని వ్యవస్థాపకుడు ముఖ్య కార్యానిర్వహణాధికారి అరవింద్ మణి తెలిపారు.

## కృష్ణా కళాశాలలో ఘనంగా జాతీయ దినోత్సవం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



డా.విఎస్ కృష్ణప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో అన్ని సైన్ విభాగాలలో విద్యార్థులచేత ప్రయోగ పోస్టర్సను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సరౌండింగ్‌లో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు స్కూల్స్ లో చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్యులు డా.ఐ.విజయబాబు ప్రారంభిస్తూ విద్యార్థులు నైపుణ్యం సాధించి భవిష్యత్తులో ఉత్తమ శిఖరాల అధజరోహించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా భావిశాస్త్ర వేత్తలుగా అభివర్ణించారు. అదేవిధంగా ముఖ్యఅతిధిగా డాక్టర్ ఎన్.రాంబాబు టెక్నికల్ ఆడిటర్ మినిస్ట్రీ ఆఫ్ కామర్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమానికి విచ్చేశారు. విశిష్టఅతిధిగా డా. గోపాలకృష్ణ గీతం విశ్వవిద్యాలయంలో డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ నుంచి కార్యక్రమానికి విచ్చేశారు. వీరు భౌతిక శాస్త్ర సంబంధిత అంశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో వివిధ విభాగాల అదిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ అభివృద్ధి ప్రదాత సిఎం జగన్




జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రిగా సిఎం జగన్మోహనరెడ్డి భాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి విశాఖ అభివృద్ధికోసం, ఉత్తరాంధ్ర అభివృద్ధికోసం నిరంతరం పాటుపడుతున్నారని, దశాబ్దాల కాలం నుంచి వెనుకబడిన ఉత్తరాంధ్ర ప్రాంతంలో విశాఖపట్నంను పరిపాలనా రాజధానిగా ఏర్పాటుచేశారని ఉత్తరాంధ్ర రాష్ట్రీయ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు రాజుగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం జగదాంబ జంక్షన్లో గల సంస్థ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకోసం నిధులు కేటాయించారని, అనేక పరిశ్రమల ఏర్పాటుకు తెలుగు చిత్రసీమను విశాఖకు తీసుకురావడానికి కృషి చేస్తున్నారన్నారు. దేశంలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్-2023ను విశాఖపట్నంలో ఏర్పాటుచేయడం జరిగిందని, అధేవిధంగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని విశాఖపట్నం తీసుకొచ్చి 11 వేల కోట్ల రూపాయల అభవృద్ధిథకాలకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ప్రతిపక్ష పార్టీల నుంచి ఎంత ఇత్తిడిలు ఏర్పడినా, విశాఖపట్నంను పరిపాలన రాజధానికికట్టుబడి ఉన్నారన్నారు. విశాఖ నుంచే పరిపాలనచేయడానికి సిఎం జగన్మోహనరెడ్డి నిశ్చయించుకున్నారని వివరించారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని వినతి

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న విద్యావంతులు సీతంరాజు సుధాకర్‌ని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించి అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా అంతర్జాతీయ మానవ హక్కుల సంఘం ఆంధ్రప్రదేశ్ శాఖరాష్ట్ర అధ్యక్షులు పప్పల రామ్మోహన్‌రావుని కలిసి మానవ హక్కుల సంఘం గురించి కృషి చేస్తున్న మానవ హక్కుల కార్యకర్తలు, గ్రాడ్యుయేట్స్ మద్దతును వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌కి ఓటు వేసి గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రకళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ డా.సనపల రవీంద్రభరత్ కరపత్రం ఇచ్చి అభ్యర్థించారు. మానవ హక్కుల సంఘం ఎపి రాష్ట్ర శాఖ అధ్యక్షులు రామ్మోహన్‌రావు మాట్లాడుతూ మానవ హక్కుల సంఘం మూడు జిల్లాల కార్యకర్తల అందరి మద్దతు తప్పకుండా సుధాకర్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు గెలిపించడానికి ఈ సందర్భంగా చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బొడ్డేపల్లి దామోదరరావు, జిల్లా ఉపాధ్యక్షులు కెవిఎస్ నాయుడు, విశాఖ జిల్లా అధ్యక్షులు పి.మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రగతితో పాటు దేశ రక్షణ కీలకం

### గీతం సైన్స్ దినోత్సవంలో బార్క్ అణు శాస్త్రవేత్త డాక్టర్ చిదంబరం

రుషికొండ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త




దేశాన్ని శాస్త్ర, సాంకేతిక రంగాలలో అభివృదిధ పథం వైపు నడిపించడంతోపాటు దేశ రక్షణకు సంబంధించిన అంశాలు కీలకమైనవని భారతప్రభుత్వ శాస్త్ర విభాగం మాజీ సలహాదారు, బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం అనుబంధ హోమీబాబా చైర్ ప్రొఫెసర్, ప్రముఖ అణుశాస్త్రవేత్త డాక్టర్ ఆర్.చిదంబరం పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం దాదాపు రూ.45 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధిచేసిన 'మూర్తి' కేంద్రీయ పరిశోదన శాఖలను మంగళవారం ఆయన ప్రారంభించిన అనంతరం జరిగిన జాతీయ సైన్స్ దినోతసవం వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూ జాతీయ భద్రత, జాతీయఅభివృద్ధి అనేవి ఒకే నాణేనికి రెండు వైపుల ఉన్న ప్రాధాన్యత అంశ్రాలన్నారు. భారతదేశంలతో అంతరిక్ష విజ్ఞానాన్ని, అణు పరిఝ్ఞానాన్ని పంచుకోవడానికి అభివృద్ధి చెందిన దేశాలు నిరాకరించిన సందర్భంగా పట్టుదలగా ఆయా రంగాలలో ప్రగతిని సాధించి నేడు ప్రపంచానికి ఆదర్శంగా నిలిచామన్నారు. శాస్త్రవిజా క్షన రంగంలో దేశం క్రమేపి బలోపేతం అవుతుందని కృత్రిమ మేధ వంటి నూతన అంశాలో సహితం భారత శాస్త్రవేత్తలు స్వదేశీ పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయాలని, నూతన ఆవిష్కరణలను ప్రపంచానికి పరిచయం చేయడంలో వెనుకడుగు వేయరాదన్నారు. పరిశోధన, అభివృద్ధి, ఫలితాలను సమాజానికి బదలాయించడంలో మరింత శక్తివంతంగా కృషిచేయాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జితేంద్రశర్మ మాట్లాడుతూ విదేశాల నుంచి అధిక ధరకు కొనుగోలుచేసే ఎమార్ఐ వంటి వైద్య పరికరాలను తక్కువ ఖర్చుతోనే మెడ్‌టెక్ జోన్‌లో అభవృద్ధి చేస్తున్నామన్నారు. అలాగే కోవిడ్‌సమయంలో దేశీయంగా ఆర్‌టిపిసిఆర్ టెస్ట్‌కిట్‌లను, అక్సిజన్ సిలిండర్లను, వెంటిలేటర్లను విశాఖనుంచి దేశంలోని వివిధ ప్రాంతాలకు అందించామని తెలిపారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ సహకారంతో రానున్న రోజులలో దేశంలో అతి తక్కువ వ్యయంతో ఆరోగ్య సేవలు అందేలా సాంకేతిక పరిజా క్షనం అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడించారు. గీతం అధ్యక్షుడు ఎం.శ్రీభరత్ మాట్లాడుతూ దేశంలో శాస్త్రవ ఇజా క్షనం బలోపేతం కావాల్సి ఉందన్నారు. గీతం విశ్వవిద్యాలయంలో రూ.45 కోట్ల వ్యయంతో పరిశోధన శాలలను అభివృద్ధి చేసినట్టు తెఇలపారు. నూతన విజా క్షన శాస్త్రం అభివృదిధచెందాలంటే పరిశోధకులలో అంకిత భావం, పరిశోధన కాంక్ష అవసరమన్నారు. శాస్త్ర విజానాన్ని సమాజ హితానికి ఉపయోగించాలని పిఉలపునిచ్చారు. ఈ సందర భ్ంగా ఎపి మెడ్‌టెక్ జోన్‌తో గీతం డీమ్ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందంపై సంతకాలుచేసింది. గీతం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ దయానంద సిద్దపట్టం మాట్లాడుతూ శాస్త్ర పరిశోలనలు ప్రోత్సహించడానికి మెడ్‌టెక్‌జోన్‌తో పాటు విశాఖలోని పలు కేంద్ర పరిశోధన సంస్థలతో కలిసి పనిచేయనున్నామని తెలిపారు. దీనికి సంబంధించి పలుప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి అందించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో గీతం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ ఎం.గంగాధరరావు, ప్రొ-వైస్ చాన్సలర్‌లు ప్రొఫెసర్ జయశంకర్ వారియర్, ప్రొఫెసర్ వై.గౌతమ్ రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ బాలాకుమార్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్‌కె.వేదవతి, సీనియర్ ప్రొఫెసర్‌లు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వేడుకగా ఎన్టీఆర్ స్మారక పురస్కారాల ప్రదానం

### ఆకట్టుకున్న కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



దాసరి నారాయణరావు కల్చరల్ అకాడమి, విశాఖరత్న కళాపరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక పౌరగ్రంధాలయంలో నందమూరి శతజయంతి వేడుకలు పదవ నెల కార్యక్రమాన్ని న్విహించారు. నెలవారీ నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా ఉత్తరాంధ్రప్రాంతాలకు చెందిన కళాకారులచే సాంస్కృత ప్రదర్శన నిర్వహించారు. డిటిఎస్ ఆనంద్‌మిమిక్రీ, చందు జాగ్లింగ్‌షో, శ్రీనివాస్ జానపద గీతాలు, మల్లికా, రామారావు, భాస్కర్ తదితరుల కామెడీ స్కిట్‌ల్స ప్రేక్షకులనుఎంతగానో మెప్పించాయి. అనంతరం వివిధ రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న వారికి ఎన్టీఆర్‌స్మారక పురస్కారాలు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమానికి అతిధులుగా సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి, శంకారావం సంస్థ అధ్యక్షుడు బొమ్మిడి సత్యనారాయణ, ఆంధ్రాబ్యాంక్ మాజీ మేనేజర్ సుబ్రహ్మణ్యం తదితరులు హాజరై అవార్డుగ్రహీతలను ఘనంగా సత్కరించారు. డాక్టర్ కందుకూరి విజయమోహన్‌రావు, నమ్మి అప్పలరాజుయాదవ్, దొరబాబు, రామకృష్ణ, మల్లఅప్పారావు, డిటిఎస్ ఆనంద్ వరప్రసాద్‌కరకమలస కృష్ణమూర్తి, టివిఎల్ పద్మ, అరుణకుఆరి, జిఎస్ఎన్ మూర్తి, రాము, కోరాడ నారాయణరావు, జగదీష్ తదితరులను ఎన్టీఆర్ పురస్కారాలతో అతిధులు సత్కరించారు. సంస్థ వ్యవస్థాపకుడు పిఎ భాస్కరావు, కార్యదర్శి మల్లి నిర్వహణలో అడవిరాజు, భాస్కర్ పాల్గొని సహకరించారు.


పంజాబ్ నేషనల్ బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
... విశ్వాసానికి మరో పేరు !

CIRCLE SASTRA CENTRE : VIZAG
డి.నెం.9-13-45/2/9/1, 8వ అంతస్తు
ఎం.వి.ఆర్. వినాయగర్ సెంటర్
విఐపి రోడ్డు, విశాఖపట్నం-530003

**డిమాండ్ నోటీసు**

(ఋణగ్రహీత/హామీదారుకు 60 రోజుల నోటీసు)

టు: తేది.03-02-2023

**శ్రీమతి అరసాడ నాగజ్యోతి,** భర్త : ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం - 530001. **వేరొక చిరునామా: శ్రీమతి అరసాడ నాగజ్యోతి,** భర్త : ఎ. ఆదిశేఖర్, ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజుపురం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002. **శ్రీ అరసాడ ఆదిశేఖర్,** ఫ్లాట్ నెం.202, ఎస్పీ సౌధ, రైతు బజార్ దగ్గర, నరసింహ నగర్, అల్లిపురం, విశాఖపట్నం - 530001. **వేరొక చిరునామా : శ్రీ అరసాడ ఆదిశేఖర్,** ఫ్లాట్ నెం.156, రింగ్ రోడ్డు, కృష్ణరాజుపురం, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ - 535002.

**డియర్ సర్,**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI) యొక్క సెక్షన్ 13(2) ప్రకారం నోటీసు.**
**విషయం: శ్రీమతి అరసాడ నాగజ్యోతి మరియు అరసాడ ఆదిశేఖర్ గారు ఖాతా నెం.048100ND70000169 లోన్ పొందియున్నారు.**

**మా పంజాబ్ నేషనల్ బ్యాంక్, విజయనగరం బ్రాంచి నుండి మీరు శ్రీమతి అరసాడ నాగజ్యోతి మరియు అరసాడ ఆదిశేఖర్ గారు దిగువ పేర్కొన్న ఋణసౌకర్యములు పొందియున్నారు.**

| క్ర.సం | సౌకర్యం | పరిధి (రూ.) | 31-01-2023 నాటికి మొత్తం బకాయి (రూ.) |
|---|---|---|---|
| 1 | టెర్మ్ లోన్: 048100ND70000169 | రూ.25,00,000/- | రూ.37,71,061/- + తదుపరి వడ్డీ |

రిజర్వు బ్యాంకు వారి మార్గదర్శకాల ప్రకారం **తేది.03.02.2023** నాటి లెటర్ సదరు బకాయి వాయిదాలు/వడ్డీ/అసలు చెల్లించుటలో విఫలమైనందున సదరు ఖాతా **తేది.17-04-2018**న నిరర్థక ఖాతాగా వర్గీకరించడమైనది. ఈ కారణం వలన పై ఖాతాలను కొనసాగించలేము. అందుచే మేము సదరు బకాయిలు చెల్లించవలెనని కోరుచున్నాము.

**తేది.31-01-2023** నాటికి బకాయి మొత్తము **రూ.37,71,061/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) మరియు **తేది.01.02.2023** నుండి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. పై సౌకర్యాల యొక్క బకాయి సెక్యూర్డ్ అయ్యేందుకు మీరు దిగువ ఆస్తులు/ఎసెట్స్ తనఖా ద్వారా సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఏర్పరచినారు.

**ఆస్తి వివరములు:**

సమాన తనఖాలో గల విశాఖపట్నం, జీవిఎమ్‌సి పరిధి, జోన్-5, రైతు బజార్, అల్లిపురం, నరసింహ నగర్, వార్డు నెం.34, ప్లాట్ నెం.11, ఎస్.నెం.538/6&7, "ఎస్పీ సౌధ" నివాస ఫ్లాట్ మొదటి అంతస్తు నందు డోర్ నెం.45-57-12/4తో గల ఫ్లాట్ నెం.202. **ఆస్తి హద్దులు (స్థలం / భూమి) : తూర్పు :** ప్లాట్ నెం.10లోని ఆస్తి (శ్రీ సాయి నరసింహా టవర్స్), **దక్షిణం :** రోడ్డు, **పడమర :** రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం.12ఎలోని ఆస్తి. **ఆస్తి హద్దులు (ఫ్లాట్) : తూర్పు :** ఖాళీ స్థలం, **దక్షిణం :** కారిడార్, లిఫ్ట్ & ఫ్లాట్ నెం.201 తదుపరి మెట్లు, **పడమర :** ఖాళీ స్థలం, **ఉత్తరం :** ఖాళీ స్థలం.

మేము మీకు **SARFAESI** (యాక్టు 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం ఈ నోటీసు జారీచేయుచూ మిమ్ములను మొత్తం బకాయి **రూ.37,71,061/-** (అక్షరాల ముప్పై ఏడు లక్షల డెబ్బై ఒక్క వేల అరవై ఒక్క రూపాయలు మాత్రమే) + కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం **తేది.01.02.2023** నుండి వడ్డీ & ఇతర ఛార్జీలు పూర్తి చెల్లింపు తేదీ వరకు లెక్కించి ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా చెల్లించవలెనని కోరుచున్నాము. అట్లు చేయక విఫలమేనచో చట్టబద్ధంగా బ్యాంకుకు గల ఇతర అధికారములు ఉపయోగించుటతో పాటు SARFAESI యాక్టులో సెక్షన్ 13(4) లోని ఏదైనా లేదా అన్ని హక్కులు ఉపయోగించుటకు బ్యాంకు వారు నిర్ణయించినారు.

**సెక్యూర్డు బకాయి చెల్లించనట్లయిన బ్యాంకువారు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించిన ఆస్తులు వివరములు పైన తెలుపబడినవి.**

చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

దయచేసి గమనించవలసినది ఏమనగా సెక్షన్ 13(13) లోని నియమాల ప్రకారం మీరు నోటీసు స్వీకరించిన తదుపరి పై సెక్యూర్డు ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతరములు గా బదిలీచేయరాదు. అట్లు చేయుటకు బ్యాంకు అనుమతి తప్పనిసరి, దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో సదరు యాక్టు ప్రకారం స్టాట్యూటరీ ఇంజంక్షన్/రిస్ట్రేయింట్ ఉపయోగించబడును.

ఏదైనా కారణంగా సెక్యూర్డు ఆస్తులను సాధారణ వ్యాపారం కాక వేరే విధంగా అమ్మిన / లీజుకి ఇచ్చిన దానివల్ల పొందిన సొమ్మును లేదా ఆదాయాలను బ్యాంకు డిపాజిట్/చెల్లింపులు చేయవలెను. అట్లు రాబట్టే సొమ్ములను ప్రత్యేకంగా ఖాతా నిర్వహించవలెను.

*** మాకు ఇతర సెక్యూర్డు ఆస్తుల పైకూడా చర్య తీసికొను హక్కు కలదు.**
*** దయచేసి ఈ నోటీసులోని డిమాండ్ ప్రకారం అనుసరించి మీకు ఇబ్బందిలేకుండా చూసుకోవలెను.**

ఒకవేళ మీరు దీనికి వ్యతిరేకంగా వ్యవహరించినచో, తగిన చర్యలు తీసికొని మీ వద్ద నుండి బకాయి మొత్తం ఖర్చులు అయిన ఛార్జీలు అన్నీ రాబట్టుకొనబడును. దీనికి మీరు బాధ్యులు. ఈ నోటీసును ఎటువంటి పక్షపాతం లేకుండా, బ్యాంకువారు డిఆర్‌టి/కోర్టు వారి ఎదుట చట్టబద్ధంగా చర్యలు తీసుకొనుటకు గల హక్కులకు భంగం లేకుండాను జారీచేయబడినది.

తేది : 24-02-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విశాఖపట్నం పంజాబ్ నేషనల్ బ్యాంక్

## శానిటరీ సిబ్బందికి విధినిర్వహణ సామగ్రి పంపిణీ

### పాల్గొన్న జి.వి.ఎం.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 49వ వార్డు కార్పొరేటర్ అల్లు శంకరరావు



మాధవధార, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

49వ వార్డు వార్డు శానిటరీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా జి.వి.ఎం.సి. డిప్యూటీ ఫ్లోర్ లీడర్, వార్డు కార్పరేటర్ అల్లు శంకరరావు పాల్గొన్ని వారి చేతుల మీదు వార్డు శానిటరీ సిబ్బందికి దినసరి విధి నిర్వహణకు అవసరమగు హెండ్ గ్లవుజులు, ఏప్రానులు, చీపురులు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ అల్లు శంకరరావు మాట్లాడుతూ వార్డు మౌళి కవసతుల్లో శానిటరీ ముఖ్యమైనదని, వేకువ జామున శానిటరీ అధికారులు, సిబ్బంది, విధి నిర్వహణలో భాగంగా వార్డు పరిసర ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా వుంచడం ద్వారా ప్రజానీకానికి మంచి ఆరోగ్యం అందించడంలో మీసేవలు ముఖ్యమైనవన్నారు. శానిటేషన్ విషయంగాను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని అధునాతనమైన యంత్ర సామాగ్రిని ఎప్పటికప్పుడు అందిస్తూ విశాఖను సుందర నగరంగా తీర్చిదిద్దడం జరుగుతుందని వార్డు విషయంగా శానిటరీ అధికారులు, ఇన్‌స్పెక్టర్, సచివాలయాల సెక్రటరీ, సిబ్బంది. పూర్తి సహకారాలు అందిస్తున్నందుకు అభినందించారు. భట్ట రాజులు డెవలప్‌మెంట్ డైరెక్టర్ నిడిమోళి రవి కుమార్, కర్రి రామిరెడ్డి, వార్డు యూత్ అధ్యక్షులు ఎల్.వి.సుధాకర్, జె.వెంకటరావు, కె.మున్నా, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, సచివాలయ సెక్రటరీలు, ఈ.శ్రీను, జి.శ్రీనివాసరావు, జె.గణేష్, వాసు, పాల్గొన్నారు.

## సీతంలో మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ అవగాహన సదస్సు

మాధవధార, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




సీతం ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో వారిచే మాదకద్రవ్య రహిత ఆంధ్రప్రదేశ్ అనే అంశంపై అవ గాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకు వక్తగా వచ్చిన స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో విజయనగరం అదనపు పోలీస్ సూపరింటెండెంట్ ఆస్మా ఫర్వీన్ మాట్లాడుతూ యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావడం వలన ప్రస్తుత కాలంలో ఏర్పడుతున్న ప్రమాద కర పరిస్థితులను, పర్య వసానాలను గ్రహించి, మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్యాల రవాణా, వినియోగాలలో పడి తమ భవితను నాశనం చేసుకోరాదని సూచించారు. స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో విజయనగరం సిఐ బి.మధుకుమార్, అతని సిబ్బంది విద్యార్థులతో మాట్లాడుతూ మాదక ద్రవ్యాల సంబంధిత కార్యకలాపాలకు దూరంగా ఉండడం ద్వారా ఆరోగ్యకరమైన జీవన శైలి వైపు అడుగులు వేయవచ్చని హితవు పలికారు. కళాశాల డైరెక్టర్ డా.ఎం.శశిభూషణరావు విద్యార్థులు తమ చదువులకు దృష్టి సారించాలని, మత్తు పదార్థాలకు బానిసలు కారాదని అన్నారు. విముక్తి కో–ఆర్డినేటర్, ఇన్‌చార్జి కాళీ ప్రసాద్, ప్రగడ జయసూర్య పిహెచ్ సి గాజులరేగ, కళాశాల ప్రిన్సిపల్ డి.వి.రామమూర్తి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎన్.సతీష్‌కుమార్, సీతమ్ సిబ్బందితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యాలయ స్కూల్‌లో సైన్స్‌డే ఎగ్జిబిషన్



మధురవాడ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

విశాఖ జివిఎంసి 5వ వార్డు మారికవలస విద్యాలయ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ శివానంద్ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా 3వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థిని విద్యార్థులుచే వివిధ రకాల పరిశోధన కార్యక్రమాలను తయారీ చేసి సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. భారత దేశంలో ప్రతి సంవత్సరం సి.వి.రామన్ 28 ఫిబ్రవరి 1928 పరిశోధన ఫలితాన్ని ధ్రువ పరుచుకున్నారని, వారి శ్రమకు గుర్తింపు పొందారు కావున ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న నేషనల్ సైన్స్ డేగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివానంద్, శ్రీను, సాయి, మాధవి, భవాని, తేజ కుమారి స్వాతి, ఉపాధ్యాయుల బృందం పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు




యలమంచిలి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

యలమంచిలి పట్టణంలో మంగళవారం శ్రీ చైత న్య పాఠశాల ఆవరణలో జాతీయ సైన్స్ దినో త్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన అనేక వైజ్ఞానిక నమూనాల ప్రదర్శనను సీఐ గఫూర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థుల్లో ఉన్న వైజ్ఞానిక ప్రతిభను ఉపాధ్యాయులు అభినందనీయమని అన్నారు. విద్యార్థులు బాల్యదశ నుండి మంచి అవగాహనతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్ర మానికి పాఠశాల ప్రిన్సిపాల్ రిషికేశ్ దాస్, ఆర్ఐ రమణ, ఏసిఓ వెంకటరమణ, డీన్ దత్తు ఏవో ప్రకాష్, అసిస్టెంట్ డీన్ లోవేశ్వరరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 1,63,009 మంది రైతులకు రైతు భరోసా

### వైఎస్ఆర్ రైతు భరోసా, పి.ఎమ్.కిసాన్ పథకం నాల్గవ ఏడాదిలో మూడవ విడత నిధులు విడుదల

పాడేరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వై.ఎస్.ఆర్.రైతు భరోసా – పి.ఎం.కిసాన్ పథకం మూడవ విడత ద్వారా జిల్లాలోని 1,63,009 మంది రైతులకు రూ.34.09, 59,500 కోట్లు లబ్ది చేకూరిందని జిల్లా వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, వై.ఎస్.ఆర్.రైతు భరోసా– పి.ఎం.కిసాన్ పథకం వరుసగా నాల్గవ ఏడాదిలో మూడవవిడత నిధుల పంపిణీ కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక కాఫీ హౌస్ సమావేశమందిరంలో జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి గుంటూరు జిల్లా తెనాలిలో నిర్వహించిన రైతు భరోసా కార్యక్రమంలో పాల్గొని రాష్ట్రంలోని రైతు భరోసా లబ్ధిదారుల చెల్లించాల్సిన లబ్ధిని డి.బి.టి విధానంలో మీట నొక్కి రైతుల ఖాతాలకు జమచేశారు. అనంతరం జిల్లాలోని 1,63,009 మంది రైతులకు రూ.34.09,59,500 కోట్లను వారి ఖాతాలోకి జమ చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారులు నమూనా చెక్‌ను రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి.విజయ కుమార్, ఎం.వి శ్రీనివాస్, ఎం.శ్రీధర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం

పాడేరు, ఫిబ్రవరి28,ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాడేరు, డాక్టర్.సర్. సి.వి.రామన్, రామన్ ఎఫెక్టును కనుగొన్న సందర్భంగా జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవంను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.చిట్టబ్బాయి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు శాస్త్ర విజ్ఞానం పట్ల అభిరుచిని కలిగి ఉండాలని తెలిపారు. డాక్టర్.టి.ఎన్.రసూల్ విద్యార్థులు మూఢ నమ్మకాలను వదిలి శాస్త్ర విజ్ఞానాన్ని ఉయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు శాస్త్ర ప్రదర్శనలు ప్రదర్శించారు. అలాగే విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సైన్స్ అధ్యాపకులు ఏ.సాంబమూర్తి, డా.చంద్రకళ, చంద్రశేఖర్, రమేష్ కుమార్, అనిత, వినీల, అనిత, కొట్టం నాయుడు, ప్రసన్న, లావణ్య, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఉత్తరాంధ్ర పట్టభద్రులు వైఎస్ఆర్ అభ్యర్థి సుధాకర్‌ను గెలిపించండి : ఎమ్ఎల్ఎ భాగ్యలక్ష్మి

చింతపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి మంగళవారం చింతపల్లి మండలం కొత్తపాలెం, బెన్నవరం గ్రామ సచివాలయాల పరిధిలోని శాసనమండలి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొత్తపాలెం పంచాయితీ పరిధిలోని మామిడిపల్లి, బెన్నవరం లోనూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసన మండలి అభ్యర్థి సీతమ్మరాజు సుధాకర్ గెలిపించాలని కోరుతూ ఆ రెండు గ్రామాల్లో నూ పర్యటించి పట్టభద్రుల ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ప్రతి ఓటరునూ వ్యక్తిగతంగా కలు స్తూ జగనన్న పాలనకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పోతురాజు బాలయ్య పడాల్, వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోరి రవి, మండల కన్వీనర్ కురసా తిరుపతి, బెన్నవరం సర్పం చ్ బొజ్జన్నదొర, తమ్మెంగుల సర్పంచ్ లక్ష్మయ్య, మామిడిపల్లి సర్పంచ్ సోమరత్నం, పార్టీ నాయకులు బెన్న బాబు, హేమంత్ కుమార్, బుజ్జిబాబు, వైస్ ఎంపీపీ గోపీనాయక్ శారద, వైఎస్సార్పీపీ కార్యకర్తలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

నర్సీపట్నం ఫిబ్రవరి 28 ప్రభాతవార్త




టైలర్స్ డే పురస్కరించుకొని నర్సీపట్నం లో మంగళవారం శ్రీ అల్లూరి సీతా రామరాజు వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించి అనంతరం జరిగిన సమావేశంలో టైలర్లు పాల్గొని వృత్తిపరంగా సహకారం అందించుకోవాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బ్రహ్మాజీ, కార్యదర్శి కామేశ్వరరావు, కోశాధికారి రమేష్, ఉపాధ్యక్షుడు ఏంఏసర్, ఉపాధ్యక్షుడు సంజీవరావు, సభ్యులు పాల్గొన్నారు.

## నేను సైతం ఫౌండేషన్ అధినేత శివప్రసాద్ ఆర్థిక సహాయం



చింతపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

బ్రెయిన్ క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న పంపోతి కొండబాబు అనే వ్యక్తికి నేను సైతం చారిటబుల్ ఫౌండేషన్ ద్వారా రూ.15వేలు ఖరీదు చేసే మందులు ఐదువేల రూపాయల నగదును శివప్రసాద్ మంగళవారం అందజేశారు. ఈ మేరకు చింతపల్లి మండలం చింతపల్లి గ్రామానికి చెందిన పంపోతి కొండబాబు గత కొంత కాలంగా బ్రెయిన్ క్యాన్సర్‌తో వ్యాధితో బాధపడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అరుకు ఎంపి గొడ్డేటి మాధవి వెంటనే స్పందించి నేను సైతం ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శివప్రసాద్ కు తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి రెండు నెలలకు సరిపడా రూ.15 వేలు విలువగల మందులతోపాటు రూ.5వేల నగదును అందజేశారు. అలాగే ప్రతీ నెల చికిత్స నిమిత్తం కావలసిన మందులను ఉచితంగా అందజేయనున్నట్లు శివప్రసాద్ దంపతులు హామీ ఇచ్చారు. ఎంపీ గొడ్డేటి మాధవి శివప్రసాద్ దంపతులకు కొండబాబు కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నేను సైతం ఛారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ సురేష్, పట్నాయక్, లోకేష్, పృధ్వీరాజ్, శేఖర్, శివ, చైతు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ పాల్గొన్నారు.

## అంబరాన్నింటిని తాజంగి దొంతులమ్మ జాతర

### ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే భాగ్య లక్ష్మి, ఎంపీ మాధవి, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి

చింతపల్లి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మండలంలోని తాజంగి గ్రామంలో దొంతులమ్మ అమ్మవారి జాతర (రామడోలి) ఘనంగా జరిగింది. మంగళవారం ఆలయ పూజారులు గిరిజన సంప్రదాయం ప్రకారం నలుగురు చిన్నారులను 60 అడుగు ల ఎత్తులో ఊయల ఊపి జాతరను అమ్మవారి జాతర నిర్వహించారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహించే తాజంగి దోంతులమ్మ అమ్మవారి జాతర సోమవారం ప్రారంభమైంది. అమ్మవారు ఆలయ పూజారులు ఏడు సం.ల తర్వాత ఊయల జాతర ఏర్పాటు చేయడంతో వేల సంఖ్యలో భక్తులు కొండపైకి తరలి వచ్చారు. ఉయ్యాల జాతర కోసం స్థానిక భక్తులు పది రోజులుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆలయం నుంచి జ్యోతిని భక్తులు గ్రామానికి తీసుకువచ్చి గ్రామంలో జ్యోతిని ఇంటింటికి తీసుకు వెళ్లి పూజలు నిర్వహించారు. ఊయల జాతరలో పాల్గొనేందుకు ఐదేళ్ల వయసుగల గ్రామానికి చెందిన నలుగురు చిన్నారులను ఎంపిక చేసి వారం రోజులపాటు దేవాలయంలో ఉపవాసంతో ప్రత్యేక పూజలు చేయించారు. మధ్యాహ్నం ఊయల పండుగ ప్రారంభానికి ముందు భక్తులు సంప్రదాయ థింసా నృత్యాలతో ఆలయం నుంచి చిన్నారులను ఊయల ప్రాంతానికి తీసుకువచ్చారు. రాముడు లక్ష్మణుడు భరతుడు శత్రుఘ్నుడు వేషాలల్లో ఉన్న చిన్నారులు 60 అడుగుల పైనున్న ఉయ్యాలకు తాళ్ల సహాయంతో ఎక్కారు. చిన్నారులు పైన కూర్చున్న తర్వాత ఆలయ పూజారులను వృత్తాకారంలో ముందు నుంచి, వెనకనుంచి, ముందుకు వేగం గా ఊపారు. చిన్నారులు ఊయల జాతర 10 నిమిషాల పాటు సాగింది. అనంతరం కిందకి దిగిన చిన్నారులు వెనక్కి తిరిగి చూడకుండా ఆలయానికి వెళ్ళిపోయి పూజలు నిర్వహించి ఉపవాస దీక్షను విరమణ చేశారు. దీనితో దొంతులమ్మ జాతర ముగిసింది. ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ఎంపీ గొట్టేటి మాధవి, మాజీ మంత్రి మణికుమారి, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, ఎంపీపీ అనూషదేవి జడ్పిటిసి సభ్యుడు బాలయ్య తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కాంతమ్మ చల్లంగి జ్ఞానేశ్వరి లక్ష్మణరావు, ఎంపీటీసీలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ప్రజలు హాజరయ్యారు.

## జీవో నెంబర్ 3పై రివ్యూ పిటిషన్ వేశారా?

### అయితే పిటిషన్ కాపీ విడుదల చేయండి -గిరిజన ఎంపీ ఎమ్మెల్యేలు వివరణ ఇవ్వాలంటున్న ఆదివాసి జెఏసి

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



గిరిజనులకు గుండెకాయ లాంటి జీవో 03 మీద రివ్యూ పిటిషన్ ప్రభుత్వం వేసిందా? అయితే పిటిషన్ కాపీ విడుదల చేసి గిరిజన ప్రజలందరికీ చూపించాలని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మిని ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు, జిల్లా కన్వీనర్ రామరావుదొర ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంతంలో శతశాతం ఉద్యోగ రిజర్వేషన్ కల్పించే జీవో 03ని సుప్రీంకోర్టు రద్దు చేసిన వెంటనే ఆదివాసీ సంఘాలు ఎన్నో నిరసన కార్యక్రమాలు చేపట్టి ప్రపంచ మహమ్మారి కరోనాని కూడా లెక్కచేయకుండా రెండు తెలుగు రాష్ట్రాలలో రోడ్డెక్కి ధర్నాలు, ర్యాలీలు, వినతులు, విన్నపాలు చేసిన ప్రభుత్వం నుండి గానీ ఆదివాసీ ఎమ్మెల్యేల నుండి గానీ రివ్యూ పిటిషన్ వేస్తామని హామీ ఇవ్వలేదని 2021లో అసెంబ్లీ వర్షాకాల సమావేశాలలో రివ్యూ పిటిషన్ మీద నిర్ణయం తీసుకొంటారని ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసీ ఆధ్వర్యంలో రెండురోజుల బంద్ చేస్తే గిరిజన సలహా మండలి (టిఏసి) సమావేశం ఏర్పాటు చేసి పిటిషన్ వేయాలని నిర్ణయం తీసుకొని ముఖ్యమంత్రిని కలిసి రివ్యూ పిటిషన్ వేయాలని కోరడం తప్ప రివ్యూ పిటిషన్ వేయలేదని ఎంపీ ఎమ్మెల్యేల సమర్థత పాలనకు ఇది నిదర్శమని అన్నారు. తర్వాత ఆదివాసీ సంఘాలు రివ్యూ పిటిషన్ వేశాయి తప్పా ప్రభుత్వం నుండి పిటిషన్ దాఖలు చేయలేదని ఇది చాలా దారుణమని వందుపడ్డారు. ఒకవేళ రివ్యూ పిటిషన్ వేస్తే, వేశామని ఇన్ని రోజులు ఆదివాసీ ఎమ్మెల్యేలు కానీ ఎంపీ కానీ వైకాపా నాయకులు గానీ ఎందుకు చెప్పలేదని, ఎమ్మెల్సీ ఎన్నికల సమయంలో పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మీడియాతో చెప్పడం హాస్యాస్పదమన్నారు. రివ్యూ పిటిషన్ వేస్తే కాపీని వెంటనే విడుదల చేసి ప్రజలందరికీ చూపించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులకు ఉందని తెలిపారు.

## కేజీబీవీలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

గూడెంకొత్తవీధి ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



గూడెంకొత్తవీధి మండలం కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలో విద్యార్థులచే ప్రదర్శన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రముఖ భౌతిక శాస్త్ర పరిశోధకుడు నోబెల్ బహుమతి గ్రహీత సర్ సివి రామన్ ప్రత్యేకతలను విద్యార్థులకు వివరించారు. 1928 ఫిబ్రవరి 28న రమన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పసుపులేటి వినాయకరావు దంపతులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాల, పట్టుపురుగుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్



కూనవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

కూనవరం మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలైన బోదునూరు, పైడిగూడెం లలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ మంగళ వారం ఆకస్మికంగా సందర్శించారు. కలెక్టర్ నేరుగా పాఠశాలలను సందర్శించడం జరిగింది. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్నం భోజన పథకం మెనూ గూర్చి విద్యార్థులను పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొందరు విద్యార్థులు బూట్లు వేసుకుని రాకపోవడంతో, అందరూ విధిగా బూట్లు వేసుకోవాలని సూచించారు. పాఠశాలలోని విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. అనంతరం పైడిగూడెం గ్రామంలో గిరిజనులు పెంచుతున్న పట్టుపురుగుల కేంద్రాన్ని పరిశీలించారు. నాణ్యమైన పట్టుపురుగులను పెంచి మహిళలు ఆర్థిక అభివృద్ధిని సాధించాలని కోరారు.

## కూనవరంలో ఘనంగా టైలర్స్ డే

కూనవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రపంచ టైలర్స్ డే దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకొని కూనవరం లోని విఘ్నేశ్వర సాయి టైలర్స్, వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం గ్రామ సచివాలయం ఆవరణలో సీనియర్ టైలర్స్ ఈమంది సుబ్బారావు, మార్త నరసింహా రావులకు, గ్రామ కార్యదర్శి సురేష్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టైలర్ యూనియన్ అధ్యక్షులు నోముల శ్రీనివాసరావు, సుధారాణి, టైలర్స్ పాల్గొన్నారు.

## నక్కపల్లి హైస్కూల్‌లో ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన




నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

స్థానిక హైస్కూల్‌లో జాతీయ విజ్ఞాన శాస్త్ర దినోత్సవం హెచ్.ఎం. రాణీలలిత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సైన్సు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు నమూనాలు అందరినీ ఆకర్షించాయి. దీనిలో భాగంగా ముందుగా సి.వి.రామన్ చిత్రపటానికి నివాళులర్పించారు. విద్యార్థులు ప్రదర్శించిన హైడ్రాలిక్ క్రేన్ నమూనా, దర్పణాలతో పూలతోట, రెయిన్ అలారం, ఊపిరితిత్తుల పనిచేయువిధానం, తదితర నమూనాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఎన్.అప్పారావు, ఎన్.వి.ఎస్.ఆచార్యులు, టి.వి.రమణ, సుందరరావు, విశ్వనాథ్, ఎస్.వి.లక్ష్మి, సుమబిందు, అనంతలక్ష్మి, సత్యవతి కె.సత్తిబాబు, అరుణ పాల్గొన్నారు.

### నేను శాస్త్రవేత్తనవుతా...



నాకు చిన్నతనం నుండి సైన్స్ అంటే చాలా ఇష్టం. మా ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో వివిధ ప్రోజెక్టులను రూపకల్పన చేసి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని ఉన్నతాధికారుల ప్రశంసలను అందుకున్నాను. వారి ప్రోత్సాహమే నాకు స్ఫూర్తి. (ఎన్.ఎస్.వి.డి. నాగేంద్ర రాష్ట్ర సైన్స్ కాంగ్రెస్‌లో పాల్గొన్న విద్యారి, తొమ్మిదో తరగతి, ఇంగ్లీషు మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నక్కపల్లి)

### నేను డాక్టర్‌నవుతా..



నాకు సైన్స్ అంటే చాలా భయం ఉండేది. కానీ మా పాఠశాలలో ఉపాధ్యాయులు ప్రోత్సాహంతో నాలో సైన్స్ పట్ల ఆసక్తి, ఆత్మవిశ్వాసం పెరిగాయి. వివిధ ప్రోజెక్టలను చేయాలనే ఆసక్తి నెలకొంది. నేను డాక్టరు నవుతాను. (జి.షర్మిళ, తొమ్మిదో తరగతి, ఇంగ్లీషు మీడియం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నక్కపల్లి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



ఎస్.రాయవరం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని సర్వసిద్ధి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల సైతారుపేట గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ క్లినిక్‌ను జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కె.వీరా జ్యోతి ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆసుపత్రి రికార్డులను తనిఖీ చేసిన ఆమె అందుబాటులో ఉన్న మందులు, ల్యాబరేటరిలో ఉన్న కిట్లు, ఎం.ఎల్.హెచ్. పి.ఏ.ఎన్.ఎం.ల రికార్డులు, ఎస్.డి.జి.సి.డి.ఎన్. సర్వే టార్గెట్ గోల్స్ రికార్డులను, పరిశీలించి సంతృప్తి ని వ్యక్తం చేశారు. ఆసుపత్రిలోగల సదు పాయాలను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, వృద్ధులకు, గర్భిణులకు రక్త పరీక్షలు నిర్వహించి రోగులకు పలు సూచనలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈమె వెంట డాక్టర్ శక్తి ప్రియ, ఎం.ఆర్.సఖి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆశిషన్ టోప్నో, ఏ.ఎన్.ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొబ్బరికాయలు వేలం.. ఆలయానికి ఆదాయం

నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై వేంచేసి ఉన్న కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో భక్తుల ద్వారా సమర్పించబడే కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కుకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం ఆలయంలో నిర్వహించిన వేలంపాటలో ఆలయానికి ఆదాయం సమకూరింది. ఈ మేరకు ఈ వేలంపాట ద్వారా స్వామివారికి రెండు లక్షల 55,600 ఆదాయం లభించింది. తిరుమల తిరుపతి దేవస్థానం విజయవాడ జోన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ అధికారి వెంకటయ్య, ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సందీప్, సిబ్బంది గురవయ్య, కే.శ్రీనివాసరావు, దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు ఆధ్వర్యంలో ఏప్రిల్ ఒకటో తేదీ నుండి 2024 మార్చి 31వ తేదీ వరకు కాల పరిమితితో వేలంపాట నిర్వహించారు. అయితే ప్రస్తుత వేలంపాట కాలపరిమితి మార్చి 4వ తేదీతో ముగియనుండగా ప్రస్తుతం ఏప్రిల్ ఒకటి నుంచి కొత్తగా వేలంపాట ఖరారు చేశారు. దీనికి సంబంధించి మిగిలిన 26 రోజులకు ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం వెంటనే వేలంపాట నిర్వహించడం జరుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకటయ్య తెలిపారు.

## విజయవంతంగా సైన్స్ దినోత్సవం




నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులు ఈ సైన్స్ దినోత్సవ సందర్భంగా వివిధ రూపాల్లో పలు ప్రయోగాలను తయారుచేసి ఎగ్జిబిషన్ నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు యలమంచిలి ఉప విద్యాశాఖ అధికారి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో ఎంఈఓ డివిడి ప్రసాద్ పర్యవేక్షణలో ఈ సైన్స్ దినోత్సవం ప్రధానోపాధ్యాయులు నిర్వహించారు. నక్కపల్లి బాలిక ఉన్నత పాఠశాలతో పాటు వేంపాడు, డిఎల్ పురం, జానకాయపేట, రాజయ్యపేట, గొడ్డిచెర్ల, దేవవరం, చిన్నదొడ్డుగల్లు, పెద్ద బోధిగలం నక్కపల్లి బాలుర హైస్కూల్లో ఘనంగా నిర్వహించారు. హెచ్ఎం బి.పుష్యరాగం ఆధ్వర్యంలో బాలికలు వినూత్న రీతిలో పలు ప్రదర్శన నిర్వహించారు. ఇదిలా ఉండగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డి.ఎల్.పురంలో జాతీయ సైన్స్ దినోత్సవం అంతర్జాతీయ (దర్జీల) దినోత్సవంను నిర్వహించారు. విద్యార్థులతో తయారు చేసిన నమూనాల ప్రదర్శన కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేమగిరి నూకరాజు ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలు అన్నింటినీ చూసి విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రశంసించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రశంసించారు. బి.పుష్యరాగం మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులలో సృజనాత్మక శక్తి పెరుగుతుందని, విద్యార్థులలో శాస్త్ర సాంకేతిక రంగాల పట్ల ఇష్టం పెరుగుతుందని ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

## సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందాం


### పట్టభద్రులకు వీసం రామకృష్ణ పిలుపు



నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల నియోజకవర్గ నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైకాపా అభ్యర్థిగా బరిలో ఉన్న విద్యావంతుడు సీతంరాజు సుధాకర్‌ను గెలిపించుకుందామని మండలంలో ఉన్న పట్టభద్రులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన ముఖ్యులతో రామకృష్ణ చర్చించారు. బాధ్యతగా ప్రతీ ఒక్కరిని కలసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలను సచివాలయ వ్యవస్థ ద్వారా కల్పించిన ఉద్యోగ అవకాశాలను ఇలా ఎన్నో కార్యక్రమాలు వివరాలను వారికి తెలియజేసి ఓట్లు అడగదామని పార్టీ శ్రేణులకు సూచించారు. గ్రామాల వారీగా ఓటర్ల జాబితాను పరిశీలించారు. సమయం కొద్దిగా ఉండడంతో ప్రతి ఒక్కరిని రెండు మూడు సార్లు కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును సుధాకర్‌కు వేయాలని కోరారు. ఉత్తరాంధ్ర జిల్లాల అభివృద్ధి విషయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ఆలోచిస్తున్నారని, మరికొద్ది రోజుల్లో పరిపాలన కార్యక్రమాలను విశాఖ నుంచి శ్రీకారం చుట్టనున్నారని, ఈ నేపథ్యంలో ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరుగుతుందని, ఇది ప్రతి ఒక్కరు ఆలోచించి దేశంలో ఏ ఒక్క ముఖ్యమంత్రి చేయలేని విధంగా ముఖ్యమంత్రి చేపడుతున్న కార్యక్రమాలను గమనించి సీతం రాజు సుధాకర్‌ను గెలిపించుకుందామని రామకృష్ణ పిలుపునిచ్చారు. వైకాపా నాయకులు ఉప సర్పంచ్ వీసంరాజు, అల్లాడ కొండబాబు, ఎల్లేటి సత్యనారాయణ, గొడుగులు బంగార్రాజు, కొల్లాటి తాతాజీ, కోల్నాటి నానాజీ, తల్లా భార్గవ్, ఎంపీటీసీ గంట తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

## నక్కపల్లి ఆస్పత్రిలో సౌకర్యాలు మెరుగుపరచండి : సిపిఎం డిమాండ్



నక్కపల్లి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేసి ప్రమాదాల బారినపడిన క్షతగాత్రుల కు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలని, పేషెంట్లుకు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం, రాత్రి సమయాల్లో భోజనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం అనకాపల్లిలో వైద్య విధాన పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణకుమార్‌కి వినతిపత్రం అందజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, మండల కార్యదర్శి ఎం.రాజేష్‌లు కలసిన వారిలో ఉన్నారు.



మండల కేంద్రమైన నక్కపల్లి బాలికోన్నత పాఠశాలలో జాతీయ సైన్స్‌డే సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన వివిధ నమూనాలను పరిశీలిస్తున్న ప్రధానోపాధ్యాయురాలు పుష్యరాగం ఉన్న దృశ్యం (నక్కపల్లి, ప్రభాతవార్త)

# ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముందున్న వైసీపీ

గాజువాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మార్చి 13వ తేదీన జరగనున్న ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున ముందున్నారు. వాడవాడలా వైసీపీ కార్పొరేటర్లు, వార్డు ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. తమ పార్టీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని కోరుతున్నారు.

87వ వార్డు కణితిశెట్టిబలిజ వీధిలో వైసీపీ జిల్లా కార్యదర్శి బొడ్డ గోవింద్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేశారు. కార్యక్రమంలో చిత్రాడ వెంకటరమణ, పిన్నింటి సంతోష్, చిత్రాడ రాజు, ఆడారి శ్రీను, గెద్దాడ పద్మావతి, డి.రామిరెడ్డి, ఎల్.ఐ.సి నాయుడు, గెద్దాడ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మల్కాపురం జిల్లా



పరిషత్ పాఠశాల ఆవరణలో వార్డు కార్పొరేటర్ కొణతాల సుధ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్ తరుపున ప్రచారం చేశారు. మొదటి ఓటు ప్రాధాన్యత సీతంరాజు సుధాకర్‌కు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీహెచ్ నూకరాజు, బోస అప్పలరెడ్డి, వార్డు ఇంచార్జి దాడి సత్యనారాయణ, కొల్లి నూకరెడ్డి, సరగడం శ్రీనివాస్, సుబ్రమణ్యం పాల్గొన్నారు.



65వ వార్డు బానోజీతోటలో మూడవ రోజు ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఓటు నమోదు చేసుకున్న ప్రతీ ఇంటికి వెళ్లి సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మొదలవలస లోకనాధ్‌రావు, మద్దాల అప్పారావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్, మణికంఠ, పప్పల పుష్ప, చిన్నారావు, ధనరెడ్డి, బుజ్జి, కోనేటి రాజేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

75వ వార్డు విశాఖ విమల విద్యాలయంలో స్కూల్ టీచర్స్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి వైసీపీ అభ్యర్థి సీతంరాజు సుధాకర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, ధర్మాల శ్రీనివాసరెడ్డి, ములకలపల్లి వెంకటేశ్, టేకేటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

67వ వార్డులో డీసీఎస్ చైర్మన్ పల్లా చినతల్లి ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి హాజరయి పట్టభద్రులను సీతంరాజు సుధాకర్‌కు మొదటి ఓటు ప్రాధాన్యత కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మార్టుపూడి పరదేశి, ఎండీగౌస్, పల్లా పెంటారావు, అచ్చియ్య నాయుడు, రాజేష్, వెంకటేష్, సాహిద్, భీమరాజు, అన్నపూర్ణ, లక్ష్మీ, సూర్య, రవికుమార్, పల్లా శ్రీను, పల్లా సురేష్, వార్డు పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# జిఓనెం.3పై ప్రభుత్వం రివ్యూపిటిషన్ వేసిందా..?

## పిటిషన్ కాపీ బయటపెట్టండి-ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి ఆదివాసీ జెఏసి డిమాండ్

కొయ్యూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జిఓనెం.3పై ప్రభుత్వం రివ్యూపిటిషన్ వేసిందా? వేస్తే పిటిషన్‌కాపీ బయటపెట్టాలంటూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మిని ఉద్దేశించి ఆదివాసీజెఏసి రాష్ట్రవైస్‌చైర్మన్ మొట్టడంరాజుబాబు, జిల్లాకన్వీనర్ రామారావుదొర నిలదీసారు. మంగళవారం స్థానిక విలేకరులకు విడుదల చేసిన ఒకప్రకటనలో డిమాండ్ చేసారు. షెడ్యూలుప్రాంతంలో శతశాతం ఉద్యోగరిజర్వేషన్ కల్పించే జిఓనెం.3ని సుప్రీంకోర్టు రద్దుచేసిన వెంటనే ఆదివాసీసంఘాలు కరోనామహమ్మారిని కూడా ఖాతరు చేయకుండా రెండు తెలుగురాష్ట్రాల్లో రోడ్డెక్కి ర్యాలీలు, ధర్నాలుచేసి వినతులు, విన్నపాలు చేసిన సంగతి గుర్తుచేసారు. అయి నప్పటికీ ప్రభుత్వం నుండి గాని, ఆదివాసీ ఎమ్మెల్యేలనుండిగాని రివ్యూపిటిషన్ వేస్తామని హామీ ఇవ్వలేద న్నారు. 2021లో అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో రివ్యూపిటిషన్‌మీద నిర్ణయం తీసుకుంటారని ఆదివాసీజెఏసి ఆధ్వర్యంలో రెండురోజులు బంద్‌నిర్వహిస్తే గిరిజనసలహామండలి సమావేశం ఏర్పాటుచేసి పిటిషన్ వేయాలని నిర్ణయించి, సిఎంను కలిసి రివ్యూపిటిషన్ వేయాలని కోరడం జరిగిందన్నారు. అయిన ప్పటికీ పిటిషన్ వేయలేదన్నారు. ఆదివాసీ సంఘాలే పిటిషన్ వేసాయన్నారు. ఒకవేళ రివ్యూపిటిషన్‌వేస్తే ఆదివాసీ ఎమ్మెల్యేలుగాని, ఎంపిలుగాని, ప్రభుత్వంగాని ఇన్నాళ్లు ఎందుకు బహిర్గతం చేయలేదని ప్రశ్నించారు. అటు వంటిది ఎమ్మెల్సీ ఎన్నికలనేపథ్యంలో మాత్రం పిటిషన్ వేసామంటూ పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు.నిజంగా వేసేకాపీ బయటపెట్టాలని ఆదివాసీజెఏసినేతలు డిమాండ్ చేసారు.

# టాటా మోటార్స్ రీసైకిల్ విత్ రెస్పెక్ట్ ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

భారతదేశంలోన ఆటోమొబైల్ తయారీదారు టాటా మోటార్స్ ఈరోజు రాజస్థాన్‌లోని జైపూర్ లో దాని మొదటి రిజిస్టర్డ్ విహికల్ స్క్రాపింగ్ ఫెసిలిటీ ని రీసైకిల్ విత్ రెస్పెక్ట్ ప్రారంభించడం ద్వారా సుస్థిరమైన మొబిలిటీ వైపు నిబద్ధతతో గణనీయమైన ముందడుగు వేసింది. కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన గడ్కరీ ప్రారంభించిన ఈ అత్యాధునిక సదుపాయం సంవత్సరానికి 15,00వాహనాలు సామర్థ్యాన్ని కలిగి ఉంది జీవితాంతం వాహనాలను సురక్షితమైన స్థిరమైన ఉపసంహారణ కోసం పర్యావరణ అనుకూల ప్రక్రియలతో ప్రపంచ స్థాయిని అనుసరిస్తుంది అన్ని బ్రాండ్‌ల ప్యాసింజర్, వాణిజ్య వాహనాను స్క్రాప్ చేయడానికి ఇది టాటా మోటార్స్ భాగస్వామి రంగానగర్ వాహన్ ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా అభివృద్ధి చేయబడింది. పలువురు ఆటో రంగానికి చెందిన ప్రముఖులు భాగస్వామ్యం అయ్యారు.

# అందుబాటులోకి నూజివీడులో స్మార్ట్ బజార్

అల్లిపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రిలయన్స్ రిటైల్‌కు చెందిన భారీ ఫార్మాట్‌సూపర్‌మార్కెట్ స్మార్ట్ బజారు నూజివీడులో బస్టాండ్ ఎదురుగా తమ మొదటి స్టోరును ప్రారంభించింది. ఈ స్టోర్, విస్తృత శ్రేణి ఉత్పత్తులను ఒకే చోట అందించడం ద్వారా వీక్షిత షాపింగ్ అనుభవాలను అందించనుంది. వీటిలో గ్రోసరీ, పండ్లు ఇతర పాలుపదార్థాలు, నిత్యవసర సరుకుల కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ ఉంటాయి. ఈ స్టోర్ ఇప్పుడు స్మార్ట్ బజార్ ఇప్పుడు నూజివీడులోని సైతం తమ కార్యకలాపాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. దీంతో పాటు 20వేల వరకు అడుగుల విస్తీర్ణంలో ఈ షాపింగ్ ప్రాంగణాన్ని వినియోగదారులకు భారీ పొదుపు అత్యుత్తమ షాపింగ్ అనుభవాలను అందించే రీతిలో స్మార్ట్ బజార్ రూపొందించబడిందని ఆ స్టోర్ మేనేజర్ తెలిపారు.

# దర్జీల జీవనానికి రాష్ట్రప్రభుత్వం భరోసా కల్పించాలి

## ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ

అగనంపూడి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

టైలర్స్ డే సందర్భంగా జివిఎంసి 85వ వార్డు అగనంపూడిలో న్యూ ఆంధ్ర టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటి సభ్యులుతలారి శ్రీనివాసరావుని బలిరెడ్డి సత్యనారాయణ సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్య శ్రమజీవులైన టైలర్స్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి 50 ఏళ్ళకే పింఛన్ సదుపాయం కల్పించాలని టైలరింగ్ దుకాణాలకు విద్యుత్‌సరఫరా 200 యూనిట్ల వరకుఉచితంగా అందించాలని ఆదరణ పథకం కల్పించి టైలర్స్ అందరికీ ఉపాధి కల్పించాలని డిమాండ్ చేసారు. తలారి శ్రీనివాసరావుపై టైలర్స్ కులవృత్తి సంక్షేమానికి ఎనలేని కృషిచేస్తున్నారన్నారు. తలారి శ్రీనివాసరావు మాట్లాడుతూ టైలరింగ్ వృత్తిని నమ్ముకుని ఉన్న వారిపై రెడీమేడ్ రంగం తీవ్ర ప్రభావం చూపిస్తుందని టైలర్లను, కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు. విశాఖజిల్లా టైలర్స్‌అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దానాల పైడికొండ సభాధ్యక్షతవహించిన ఈ కార్యక్రమంలో అగనంపూడి అర్బికల్చర్ సొసైటి అధ్యక్షులునెల్లిశ్రీనివాసరావు జనసేన పార్టీ నాయకులు పామల వసంతరావు,జిల్లా టిడిపి ప్రతినిధి కసిపల్లి శ్రీనివాసరావుతోపాటు టైలర్స్ పాల్గొన్నారు.

# వేపాడ చిరంజీవిని గెలిపించాలి : బొండా జగన్

గాజువాక, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి తిరుమలనగర్ వర్కర్స్ పార్కు ప్రాంగణంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గాజువాక టీడీపీ తరపున వార్డు కార్పొరేటర్ బొండా జగన్ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థిగా వేపాడ చిరంజీవి విద్యావంతుడని తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విజయరామరాజు, సింహాద్రి, సిగిలపల్లి రవి, దుగ్గల రాజేంద్రప్రసాద్, రామ్మెస్ట్, ప్రసాద్, శ్రీనివాసరావు, ఎం.శ్రీనివాసరావు, గణేష్, వాసుదేవరావు, గోవిందరావు, సాయి, రెండుబాబు, రమణ, రాజేశ్వరరావు, అశోక్, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# నిస్వార్థమైన సేవల ద్వారా సమాజాభివృద్ధి

జగదాంబ, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

నిస్వార్థమైన సేవల ద్వారా సమాజాభివృద్ధికి తోడ్పడవచ్చని పిడిజిఆర్ టి.ఎస్.ఎచ్‌వాదేవి పేర్కొన్నారు. రోటరాక్ట్‌క్లబ్ ఆఫ్ వైజాగ్ కపుల్స్ సన్ ఇంటర్నేషనల్, రోటరాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రైమ్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని ఓ హోటల్లో జరిగిన 'సేవా మార్గంలో విద్యార్థుల పురస్కారం' కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గౌరవ అతిథిగా హాజరైన డిజిఆర్ ఆర్.బి.ఎస్ ప్రత్యూషజ్యోతి ప్రజ్వలన చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజాన్ని ప్రభావితం చేసే నిస్వార్థమైన సేవలు అందించే అవకాశం కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. పేదరిక నిర్మూలన, ఆరోగ్యం, వైద్యం, ఉపాధి తదితర అంశాల్లో ప్రభుత్వాలు చైతన్యవంతం తీసుకొస్తూ ప్రభుత్వాలు అందరం కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గౌరవ అతిథి డిజిఆర్ ఆర్‌బిఎస్ ప్రత్యూషజ్యోతి మాట్లాడుతూ సేవా పురస్కారాలతో ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపించే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో రోటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ రోహిణి, రోటరాక్ట్ చైర్మన్ ఆర్‌బిఎస్ సత్యనారాయణరెడ్డి, అధ్యక్షులు ఆర్.శుభోదయకుమార్, సెక్రటరీ వి.ఉమామహేష్, రోటరాక్ట్ క్లబ్ ఆఫ్ వైజాగ్ కపుల్స్ సన్ ఇంటర్నేషనల్, రోటరాక్ట్ క్లబ్ వైజాగ్ కపుల్స్ ప్రైమ్ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రగతికి దోహదపడనున్న పారిశ్రామిక సదస్సు

5వపేజీ తరువాయి

మందికి ఉద్యోగాలు లభించనున్నాయని మంత్రి అమర్నాథ్ వెల్లడించారు. 70శాతం వర్కింగ్ ఏజ్ గ్రూప్ కలిగిన ఆంధ్రప్రదేశ్ జీఎస్‌డిపిలో ప్రథమ స్థానంలో నిలిచిందని అని చెప్పారు హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్ రంగంలో పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఈ రంగంలో పెట్టుబడులు పేట్టేందుకు పలు దిగ్గజ కంపెనీలు ఆసక్తి చూపుతున్నాయని అన్నారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్ రంగంలో విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం, ప్రాంతాలను మేజర్ కాన్సెప్ట్ సీటీలుగా రూపుదిద్దుతున్నమని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్ట్‌కు ఆనుకుని 100 ఎకరాలో ఐటీ పార్క్‌లో ఏర్పాటు చేస్తున్నాను అని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి సెకనుకు ఒక సెల్ ఫోన్ తయారవుతోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇదిలా వుండగా 2023-28 సంవత్సరానికి గాను కొత్త పారిశ్రామిక విధానానిన అందుబాటులోకి తీసుకువస్తున్నామని అని చెప్పారు. పెద్దఎత్తున పరిశ్రమలను రాబట్టేందుకు అనువుగా ఈ పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ సమ్మిట్‌లో ఎంఓయూలు చేసుకున్న కంపెనీలు ఆరు నెలల్లో పరిశ్రమ స్థాపించేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి అడిషనల్ సపోర్ట్ ఉంటుందని అమర్నాథ్ చెప్పారు. కాగా మూడో తేదీ ఉదయం సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. సదస్సు జరిగే ప్రదేశంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని రాష్ట్రంలోని ఉన్న పరిశ్రమల ప్రగతిని ఎగ్జిబిషన్ ద్వారా అతిధులకు తెలియజేస్తామని చెప్పారు. తర్వాత సెషన్స్ ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. సదస్సుకు 25 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని 14 మంది అంబాసిడర్లు రానున్నారని వివిధ దేశాలకు చెందిన కార్యదర్శులు యూరోపియన్ యూనియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొనబోతున్నారని ఆయన చెప్పారు. నాలుగవ తేదీన పలు ఎంవోయూలు జరుగుతాయని తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్ సృజన పాల్గొన్నారు.

# విశాఖ పోలీస్ శాఖకు జీవీఎంసీ సహకారం

5వపేజీ తరువాయి

విశాఖపట్నం ఇండస్ట్రియనల్ వాటర్ సప్లై కంపెనీ లిమిటెడ్ ద్వారా సుమారు రూ 27.23 లక్షలతో వాహనాలను అందజేసినట్లు పేర్కొన్నారు. దీనివలన ప్రముఖుల భద్రతతో పాటుగా బీచ్ రోడ్లో పెట్రోలింగ్, మహిళల భద్రతకు ఉపయోగపడుతుందన్నారు. పోలీస్ శాఖకు పెట్రోలింగ్ వాహనాలను అందజేసి సహకరించిన జీవీఎంసీ కమిషనర్ రాజాబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

5వపేజీ తరువాయి

కనపరిచి ప్రతిభతో పాటు వాళ్లలో విజ్ఞానాన్ని ఆభరణంగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి డైరెక్టర్ మొల్లి అప్పారావు, 23వ వార్డు కార్పొరేటర్ గుడ్ల విజయసాయి, ప్రిన్సిపల్ సుధా, శ్రీకాంత్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్టు భోగాపురం 6 లైన్ల కోస్టల్ హైవే వేగవంతం చేయాలి

5వపేజీ తరువాయి

విద్యార్థులకు ప్రైవేటు పాఠశాలల్లో 1వ తరగతి అడ్మిషన్లో 25 శాతం రిజర్వేషన్ కల్పించడం అత్యంత ప్రశంసనీయమని విజయసాయిరెడ్డి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి తన బ్యాక్ గ్రౌండుతో సంబంధం లేకుండా ఉచితంగా, నిర్బంధంగా విద్య నేర్చుకునే హక్కు ఉందని అన్నారు.

### విశాఖ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు అందరూ ఆహ్వానితులే

విశాఖలో మార్చి 3, 4 తేదీల్లో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌కు ప్రతి ఒక్కరూ హాజరై రాష్ట్ర ప్రగతి, అందాలను ఆస్వాదించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రజలను ఆహ్వానించిన విషయాన్ని విజయసాయిరెడ్డి గుర్తు చేశారు. ఈ సందర్భంగా అందరినీ విశాఖ సదస్సులో కలుస్తానని సీఎం పేర్కొన్నట్లు తెలిపారు.

### ఏడాది బిడ్డకు గుండె మార్పిడితో పునర్జన్మ:

ఏడాది వయసు గల బిడ్డకు గుండె మార్పిడి విజయవంతంగా నిర్వహించి తిరుపతి శ్రీ పద్మావతి చిన్న పిల్లాల హృదయాలయ వైద్యులు ఊపిరి పోశారని విజయసాయిరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తి ఉచితంగా ఆపరేషన్ నిర్వహించినట్లు తెలిపారు. కేవలం నెల రోజుల వ్యవధిలో రెండు గుండె మార్పిడి ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించిన వైద్యులకు అభినందిస్తున్నానని ఆయన తెలిపారు.

# అగ్నిబాధితులకు ప్రభుత్వం నిత్యావసర సరుకుల పంపిణీ

## అందించిన తహశీల్దార్ తిరుమలరావు, రెవెన్యూ సిబ్బంది

కొయ్యూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

ఈనెల 22న మండలంలోని అంతాడపంచాయితీ, తాటిమానుపాలెంలో జరిగిన అగ్నిప్రమాదంలో నాలుగుపూరిళ్లు పూర్తిగా కాలిపోవడంతో ఏడు కుటుంబాలు నిరాశ్రయులైన సంగతి విధితమే. ఈమేరకు మంగళవారం ప్రభుత్వం ఏడుబాధిత కుటుంబాలకు నిత్యావసరసరుకులు మంజూరుచేయగా, వాటిని తహశీల్దార్ తిరుమలరావు, రెవెన్యూసిబ్బంది మండలసర్వేయర్ సత్యనారాయణ, వీఆర్వోలు పండయ్య, సత్యనారాయణ, నాగరత్నం, పలువురు రెవెన్యూసిబ్బంది, అలాగే సర్పంచ్ సుర్లచంద్రరావు, మాజీసర్పంచ్ ఇరువాడదేముడు, పలువురు గ్రామపెద్దలు, బాధితకుటుంబీకులు పాల్గొన్నారు.

# పిడతమామిడిలో జీడిమామిడి తోటలు దగ్ధం

కొయ్యూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని మర్రివాడపంచాయితీ, పిడతమామిడిగ్రామ పరిధిలోని పలువురు రైతులకు చెందిన జీడిమామిడితోటలు మంగళవారం దగ్ధమయ్యాయి. పిడతమామిడి గ్రామానికిచెందిన రైతులు పాసెలచిట్టిబాబు, సుర్లసోమరాజులకు చెందిన సుమారు నాలుగు ఎకరాల జీడిమామిడితోటలు పూర్తిగా కాలిపోయాయి. దీనితో బాధితరైతులు లబోదిబోమంటున్నారు. కాగా తరచూ అగ్నిప్రమాదాలు సంభవిస్తూ జీడిమామిడితోటలు దగ్ధమవుతుండటంపై రైతులు ఆందోళన చెందుతున్నారు. మొన్నటికిమొన్న మండలంలోని వైఎస్‌పాకలులో కొంతమంది రైతుల జీడిమామిడితోటలు దగ్ధమైన సంగతి విధితమే. కాగా జీడిమామిడితోటలు దగ్ధమై ఆర్థికంగా నష్టపోతున్న రైతులను ప్రభుత్వం ద్వారా ఆందుకోవాలని పలువురురైతులు కోరుతున్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించండి-ఉత్తరాంధ్ర అభివృద్ధి చేస్తాం

అనకాపల్లి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ పార్లమెంట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం తెలుగుదేశంపార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవిరావు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ముందుగా పార్లమెంట అధ్యక్షులు బుద్ద నాగజగదీ శ్వరరావు చిరంజీవిరావుకు కండువా వేసి సమావేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవిరావు మాట్లాడుతూ వైసిపి ఉద్యోగ ఉపాధ్యా నిరుద్యోగ యువతీ యుకులతోచెలగాటమాడుతుందని విభజన వల్ల నష్టపోయిన ఉత్తరాంధ్రకు రావాల్సిన విశాఖరైల్వే జోన్ వెనుకబడిన ప్రాంతాల నిధులు పోలవరం ఎడమ కాలువ సృజల స్రవంతి ప్రాజెక్టులు నత్తనడక నడుసుతన్నాయని విశాఖస్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ పారిశ్రామిక అభివృద్ధి కుంటుపడిందని అన్ని వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వం వల్ల నష్టం వాటిల్లుతుందని ఆవేదనను వ్యక్తం చేసారు. ఈ ఎన్నికల్లో పట్టభద్రులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు అందరూ ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ఎన్‌రాజు డాక్టర్ కెకె వి.ఎ.నారాయణరావు,కోట్ని బాలాజీ, మాదంశెట్టి నీలబాబు, బుద్ద కాశీ విశ్వనాధం, కాండ్రేగుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రూ.రెండు లక్షల కోట్ల పెట్టుబడుల లక్ష్యంగా విశాఖలో గోబల్ సమ్మిట్

≫ తెలిపారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీపట్టణం, భావన పాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్ర యాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ఉత్పత్తులకు సంబంధించి తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్నారు. రాష్ట్రంలో ఇండస్ట్రియల్, ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్సరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు. వీటిలో ప్రధానంగా టాయ్ క్లస్టరు, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్స్టైల్స్, సిమెంట్ క్లస్టరు, మెడికల్ డివెసెస్ మాన్యు ప్యాక్చరింగ్ క్లస్టర్, ఫార్మా, ఆటో మొబైల్ క్లస్టర్స్ ఉన్నాయన్నారు. ఏపీకి 974 కిలో మీటర్లు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందని తెలిపారు. పోర్టులను అనుసంధానం చేస్తూ పటిష్టమైన రహదారి వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉండటమే కాకుండా దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు. భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు, మరో పది గుర్తించిన ఓడ రేవులు ఉన్నాయన్నారు. వాటన్నింటిలో ప్రపంచ స్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణా జరుగుతోందన్నారు. కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా, ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు, ఓడ రేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిరా వ్వహణను అప్పగిస్తామన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు. వీటి ద్వారా ఏటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలు చిక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వా వర్శిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు,. అంతే కాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగుణంగా 8పిషింగ్ హార బర్లు నిర్మిస్తోందన్నారు. టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో మార్చి3,4 తేదిల్లో విశాఖలో నిర్వహించనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ ఏర్పాట్లు, ఇతరంశాలకు సంబంధించిన సమీక్షలో అధికారులకు సీఎం జగన్ సోలార్ గ్లాస ప్లాంట్ గురించి వివరించారు. కేంద్ర మంత్రులు, వ్యాపారవేత్తలు గ్లోబల్ సమ్మిట్‌కు హాజరవుతారని సీఎం జగన్ తెలిపారు. తరువాత వివిధ పారిశ్రామిక రంగాలపై సదస్సులుంటాయని వివరించారు. సమ్మిట్ ప్రాంగణంలో ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమ్మిట్‌కు హాజరైన వారికి అతిధ్యానికి ఏర్పాట్లు చేసామన్నారు. తొలిరోజు సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. ఈ దిశలో ఏర్పాట్లు ఎంత వరకు జరిగింది? ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. రెండో రోజు ముగింపు సందర్భంగా వివిధ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకునే విధంగా కార్యచరణ చేపట్టినట్లు తెలిపారు. విశాఖలో మార్చి 3,4 తేదీల్లో జరగనున్న గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ నిర్వహణకు సంబంధించి ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నట్లు అధికారుల నివేదికలను అనుసరించి సీఎం జగన్ తెలిపారు. ఈ సదస్సుకు సంబంధించి సీఎం జగన్ పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల్ వలవన్, ఆర్థిక ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎస్ఎస్‌రావత్, సమాచార శాఖ కమీషనర్ విజయకుమార్‌రెడ్డి నుంచి పలు వివరాలను తెలుసుకున్నారు. గ్లోబెల్ ఇన్వెస్టర్ సమ్మిట్ విజయవంతం అయ్యేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు.

# పారిశ్రామిక పెట్టుబడులకు స్వర్గధామం విశాఖ

5వ పేజీ తరువాయి

పలువురు పారిశ్రామిక ప్రముఖులు హాజరు కాబోతున్నారు. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పారిశ్రామిక ప్రముఖులను స్వయం గా ఆహ్వానించారు. గతంలో రాష్ట్రంలో జరిగిన పారిశ్రామిక సదస్సులకు భిన్నంగా వాస్తవికతకు దగ్గరగా ఈ గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ జరగబోతోంది. నిర్ధేశించుకున్న లక్ష్యాలను చేరుకునేం దుకు 14 రంగాలను రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసుకుంది. వీటిలో ఏరో స్పేస్ అండ్ డిఫెన్స్, అగ్రి అండ్ ఫుడ్ ప్రాసెసింగ్, ఆటో మొబైల్ అండ్ ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, పెట్రోలియం, పెట్రో కెమికల్స్, హెల్త్ కేర్ అండ్ మెడికల్ ఎక్విప్మెంట్స్, ఇండస్ట్రియల్ అండ్ లాజిస్టిక్స్ ఇంఫ్రాస్ట్రక్చర్, స్కిల్ డెవలప్మెంట్ అండ్ ఎడ్యుకేషన్, ఎమ్మెస్. ఎం.ఇ, స్టార్టప్స్ అండ్ ఇన్నోవేషన్, టెక్స్టైల్స్ అండ్ అపరల్స్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, ఫార్మా స్యూటికల్ అండ్ లైఫ్ సైన్సెస్, హయ్యర్ ఎడ్యుకేషన్ రంగాలు ఉన్నాయి. తూర్పు తీరంలో రోడ్డు, రైలు, జల, వాయు రవాణా నెట్ వర్క్ సౌకర్యం కల్గిన రెండవ పెద్ద పారిశ్రామిక నగరం విశాఖ. దేశంలోనే రెండు అతిపెద్ద ఓడరేవులను కలిగిన నగరంగా విశాఖ ప్రపంచ పటంలోకెక్కింది. విశాఖపట్నం మొత్తం జీడీపీలో సేవారంగం 55 శాతం వాటాను, పారిశ్రామికరంగం 35 శాతం వాటాను, 10 శాతం వాటాను వ్యవసాయం, ఇతర అనుబంధ రంగాల నుంచి లభిస్తున్నట్లు ఆర్థిక గణాంకాలు సూచిస్తున్నాయి. విశాఖ నుంచి దేశం నలుమూలల్లో ప్రయాణించేందుకు అనువైన ఫోర్ వే నెట్ వర్క్ మార్గం ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో పోర్టులు, సముద్ర వాణిజ్యం, సెజ్ లు, కారిడార్లు, భారీ పరిశ్రమలు, విద్యుత్తు పరిశ్రమలు, సర్వీసు సెక్టార్, వేలల్లో చిన్న తరహా పరిశ్రమలు, రక్షణ, ఫార్మా, ఆయుర్వేదం, ఐటి, వ్యవసాయం, గిరిజన ఉత్పత్తులు, మైనింగ్ పరిశ్రమ లు, విద్యాహబ్, హెల్త్ టూరిజం, అంతర్జా తీయ పర్యాటకం మొదలగు పలు రంగాల నుంచి విశాఖకు ఎంతో ఆదాయం లభిస్తోంది. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వం, వాణిజ్య వేత్తలతో స్నేహపూర్వక శైలి, పారదర్శక పరిపాలన, పటిష్ట వ్యవస్థ, కార్యాలయాలకు వెళ్లనవసరం లేకుండానే ఆన్ లైన్‌లో ఒక్కక్లిక్‌తో అన్ని అనుమతులు, సహజవనరులు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేకత. ఆంధ్రప్రదేశ్ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి 2021-22 మధ్య స్థిర ధరల వద్ద 11.43%. ఇది జాతీయ జీడీపీ అయిన 8.9% కంటే ఎక్కువ. తలసరి ఆదాయం గత సంవత్సరంలో రూ.1,68,480 నుండి 2020-21లో రూ.1,70,215కి పెరిగింది.

### మూడున్నరేళ్ళలో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక ఆవిష్కరణలు-సంస్కరణలు

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం జూన్ 2019 నుంచి డిసెంబర్ 2022 వరకూ వివిధ ఔట్‌రీచ్ కార్యక్రమాలను నిర్వహించింది. 2019 ఆగస్ట్‌లో నిర్వహించిన తొలి ఔట్ రీచ్‌లో 34 దేశాల రాయబారులు, హైకమిషనర్లు, కాన్సేట్ జనరల్‌లు భాగస్వామ్యమయ్యారు. ఫిబ్రవరి 11, 2022 నుండి ఫిబ్రవరి 17, 2022 వరకు దుబాయ్ ఎక్స్‌పోలో ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం పాల్గొంది. వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ దావోస్ లోనూ ముఖ్యమంత్రి నాయకత్వంలో మంత్రులు అధికారుల బృందం పర్యటించింది. గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల స్థాపన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.1,26,000 కోట్ల పెట్టుబడితో ప్రత్యక్ష, పరోక్షంగా 38,000 మందికి ఉపాధి కల్పించే 4 అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేసింది. 2019-2022లో ప్రభుత్వం రూ.72,905కోట్ల పెట్టుబడితో 60,518 మందికి ఉపాధి కల్పించేందుకు కట్టుబడి ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం 21 భారీ, మెగా ప్రాజెక్టులకు తగిన ప్రోత్సాహకాలను మంజూరు చేసింది. వాటిలో జిందాల్ స్టీల్ పవర్ లిమిటెడ్, ఇండోసోల్ సోలార్ ప్రైవేట్ లిమిటెడ్, జేఎస్ డబ్ల్యూ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి మేజర్ పరిశ్రమలు ఏపీలో ఈ మూడేళ్ల కాలంలో కొలువుదీరాయి.

### ఇవీ ప్రభుత్వ ప్రోత్సాహకాలు

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రభుత్వం ఈ క్రింది పారిశ్రామిక ప్రోత్సాహక విధానా లను అందజేస్తోంది. పారిశ్రామిక అభివృద్ధి విధానం 2020-23, రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలను పొడిగించడం. కొప్పర్తిలో వైఎస్‌ఆర్ జగనన్న మెగా ఇండస్ట్రియల్ హబ్, హబ్ లో వచ్చే యూనిట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాల ప్యాకేజీని ప్రారంభించారు. యాంకర్, ఇతర ఎలక్ట్రా నిక్ పరిశ్రమలను ఆకర్షించడానికి వైఎస్‌ఆర్ ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్ కొప్పర్తి, వై. ఎస్.ఆర్. జగనన్న బడుగువికాసం ప్రత్యేకించి షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలతో సహా వెనుక బడిన వర్గాలకు అదనపు ప్రోత్సాహాన్ని అందించాలనే దృక్పథంతో రూపొందించబడింది. టెక్స్ టైల్, అపెరల్, గార్మెంట్స్ పాలసీ 2018-2023, రాష్ట్రంలో టెక్స్‌టైల్ వాల్యూ యాడెడ్ యాక్టివి టీస్ స్థాపనకు వీలు కల్పించే పర్యావరణ వ్యవస్థను రూపొందించడం, ఆంధ్రప్రదేశ్ రిటైల్ పార్క్స్ పాలసీ 2021-26 వృద్ధిని మరింత ఉత్తేజపరచడం, అభివృద్ధికి ఊతమివ్వడం ఆంధ్రప్రదేశ్ లాజి స్టిక్స్ పాలసీ 2022-27 లాజిస్టిక్స్‌లో మౌళిక సదుపాయాల అంతరాలను పరిష్కరించడం. ఆంధ్రప్రదేశ్ ఎగుమతి ఎక్స్ పోర్ట్స్ ప్రమోషన్ పాలసీ 2022-27 ప్రపంచ శ్రేణి లాజిస్టిక్స్, ఎగు మతి, మౌళిక సదుపాయాల అభివృద్ధి ద్వారా దేశంలోనే అగ్రగామి ఎగుమతి కేంద్రంగా ఆంధ్ర ప్రదేశ్‌ని స్థాపించడానికి ప్రారంభించబడింది. వైఎస్‌ఆర్ ఏపీ వన్ ప్రభుత్వం. కేంద్ర బహుముఖ సామర్థ్య కేంద్రంగా పనిచేయడానికి ప్రత్యేక సెల్ వైఎస్‌ఆర్ ఏపీ వన్‌ని ఏర్పాటు చేయడమైనది.

### పెట్టుబడుల ప్రమోషన్, ఉపాధి కల్పన

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన జూన్ 2019-డిసెంబర్ 2022 కాలంలో పెట్టు బడుల వరద పారింది. 108 పెద్ద పరిశ్రమలు, 1,32,692 ఎమ్ఎస్ఎమ్ఈల స్థాపనతో మొత్తం రూ.71,618.33 కోట్ల పెట్టుబడులు తీసుకురావడంతో పాటు 10,70,086 మంది యువతకి ఉపాధి అవకాశాలను సృష్టించడం జరిగింది.

# గ్లోబల్ సమ్మిట్‌కు భారీ ఏర్పాట్లు

≫ పెద్దఎత్తున ఉద్యోగ అవకాశాలు లభిస్తు న్నాయని చెప్పారు. ఈ రంగంలో పెట్టుబడులు పేట్టేందుకు పలు దిగ్గజ కంపెనీలు ఆసక్తి చూపు తున్నాయని అన్నారు. ఐటీ అండ్ ఎలక్ట్రానిక్ రంగంలో విశాఖపట్నం, తిరుపతి, అనంతపురం, ప్రాంతాలను మేజర్ కాన్సెప్ట్ సీటీలుగా రూపుదిద్దు తున్నమని చెప్పారు. భోగాపురం ఎయిర్పోర్ట్‌కు ఆనుకుని 100 ఎకరాలో ఐటీ పార్క్‌లో ఏర్పాటు చేస్తున్నాను అని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి సెకనుకు ఒక సెల్ ఫోన్ తయారవుతోందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ హబ్స్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇదిలా వుండగా 2023-28 సంవత్స రానికి గాను కొత్త పారిశ్రామిక విధానానిన అందు బాటులోకి తీసుకువస్తున్నామని అని చెప్పారు. పెద్దఎత్తున పరిశ్రమలను రాబట్టేందుకు అనువుగా ఈ పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నామని మంత్రి వివరించారు. ఈ సమ్మిట్‌లో ఎంఓయూలు చేసుకున్న కంపెనీలు ఆరు నెలల్లో పరిశ్రమ స్థాపించేందుకు ముందుకు వస్తే ప్రభుత్వం నుంచి అడిషనల్ సపోర్ట్ ఉంటుందని అమర్నాథ్ చెప్పారు. కాగా మూడో తేదీ ఉదయం సదస్సు ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని మంత్రి అమర్నాథ్ చెప్పారు. సదస్సు జరిగే ప్రదేశంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని రాష్ట్రంలోని ఉన్న పరిశ్రమల ప్రగతిని ఎగ్జిబిషన్ ద్వారా అతిధులకు తెలియజేస్తామని చెప్పారు. తర్వాత సెషన్స్ ప్రారంభమవుతాయని ఆయన చెప్పారు. సదస్సుకు 25 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని 14 మంది అంబాసిడర్లు రానున్నారని వివిధ దేశాలకు చెందిన కార్యదర్శులు యూరోపియన్ యూనియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ నుంచి ప్రతినిధులు ఈ సమ్మిట్‌లో పాల్గొనబోతున్నారని ఆయన చెప్పారు. నాలుగవ తేదీన పలు ఎంవోయూలు జరుగుతాయని తెలిపారు.

# మంత్రి పదవులకు సిసోడియా, సత్యేంద్రజైన్ రాజీనామా

≫ కొట్టివేయాలని కోరుతూ సిసోడియా దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీం ధర్మాసనం డిస్మిస్ చేసింది.

దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణంలో వరుసగా చోటుచేసుకుంటున్న అనూహ్య పరిణామాలు అరవింద్ కేజ్రీవాల్ సర్కారును మరింత ఇర కాటంలో నెట్టింది. ఈ కేసులో మొదటి ముద్దాయిగా వున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాను గత ఆగస్టు నుంచి సిబిఐ, ఈడీ అరెస్టు చేయక పోవడం తె లిసిందే. సిసోడియాను సిబిఐ పలుమార్లు విచారించడంతో పాటు ఆయన ఇంటిని, కార్యాలయాన్ని సోదాలు చేయడం విదితమే. ఈ సందర్భంగా తన వద్ద ఏమీ లభిం చలేదని, సిబిఐ కావాలనే తనను టార్గెట్ చేసిందని సిసోడియా ఆరోపించగా దీనిపై సిబిఐ మౌనం వహించింది. ఇదే సమయంలో ఈ కేసుకు సంబంధించి సిబిఐ రెం డు ఛార్జిషీట్లు దాఖలు చేసినా సిసోడియా పేరును ఎక్కడా ప్రస్తావించలేదు. దీంతో లిక్కర్ స్కాంలో సిసోడియా అరెస్టు వుండక పోవచ్చని ఆప్ సర్కారు భావనకు వచ్చి ంది. అయితే ఎపి వైకాపా ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి అరెస్టు తరువాత వెలుగు చూసిన వివరాల ఆధారంగా గత ఆదివార ం నాడు సిసోడియాను సిబిఐ మరోసారి విచారణకు పిలిచింది. ఈ సందర్భంగా తనను సిబిఐ అరెస్టు చేసే వీలుందని సిసోడియా ముందుగానే అంచనాకు వచ్చారు. ఆ యన అనుకున్నట్లుగానే ఆదివారం నాడు ఎనిమిదిన్నర గంటల పాటు సిబిఐ విచారించి చివరకు అరెస్టు చేసింది. దీని తరువాత వెంటవెంటనే చోటుచేసుకున్న నాటకీ య పరిణామల మధ్య సోమవారం నాడు సిసోడియాను సిబిఐ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరు పరిచి ఐదు రోజుల కస్టడీకి తీసుకున్నారు. సిసో డియాను మంగళవారం నుంచి మార్చి నాలుగవ తేదీ వరకు సిబిఐ విచారించనుంది. మరోవైపు సిసిడియా అరెస్టు అక్రమమని ఆయన తరపున మంగళవారం నాడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలయ్యింది. సిసోడియా తరపు న్యాయవాది కృష్ణన్ ఈ పిటిషన్ దాఖలు చేయడంతో పాటు ఈ కేసులో వెంటనే బెయిల్ ఇవ్వాలని తన పిటిషన్‌లో కోరారు. దీనిపై మధ్యాహ్నం తరువాత సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణకు స్వీకరించింది. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు ఈ విషయంలో తాము ఏమీ చేయలేమని పేర్కొంది. సిబిఐ అరెస్టులో సుప్రీం ధర్మాసనం జోక్యం చేసుకోలేదని తేల్చి చెప్పిన కోర్టు, బెయిలుపై సైతం విచారించేందుకు నిరాకరించింది. సిసోడియా తమ వద్దకు వచ్చే ముందు ఢిల్లీ హైకోర్టును ఎందుకు సంప్రదించలేదని కోరింది. ఢిల్లీ హైకోర్టులో మొదట పిటిషన్ దాఖలు చేయాలని, అక్కడ విచారణ జరిగిన తరువాత తమ వద్దకు రావాలని, అప్పటి వరకు రావద్దని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ కేసులో సిబిఐ అరెస్టును తాము నివారించలేమని, దీనికి సంబంధించి సిసోడియా కు న్యాయపరంగా అనేక ప్రత్యామ్నాయాలు వున్నాయని వాటిద్వారా ముందుకు పోవాలని ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులో ఈ సమయంలో తాము జోక్యం చేసు కుంటే సమాజానికి తప్పుడు సంకేతాలు ఇచ్చినట్లవుతుందని ధర్మాసనం పేర్కొంది. ఇక బెయిలు విషయంలో ధర్మాసనం వ్యాఖ్యలు చేస్తూ దీనిపై హైకోర్టులో కూడా ప్ర యత్నాలు చేయవచ్చని పేర్కొంది. దీంతో తన అరెస్టు విషయంలో సుప్రీం కోర్టును ఆశ్ర యించి ఊరట పొందాలనుకున్న సిసోడియాకు నిరాశ తప్పలేదు.

### మంత్రి పదవులకు సిసోడియా, జైన్‌ల రాజీనామా...ఆమోదించిన కేజ్రీవాల్

ఇదిలావుండగా లిక్కర్ స్కాంలో అరెస్టయి సిబిఐ కస్టడీలో వున్న ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాతో పాటు అంతకు తొమ్మిది నెలల ముందు మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆరోగ్య మంత్రి సత్యేంద్ర జైన్‌లు తమ మంత్రి పదవులకు మంగళవారం రాజీనామా చేశారు. వీరిద్దరి రాజీనామాలను ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ వెంటనే ఆమోదించారు. సత్యేంద్ర జైన్ అరెస్టు తరువాత ఆయన నిర్వహించిన శాఖలతో పాటు మొత్తం 18 శాఖలను సిసోడియా నిర్వహించేవారు. అరెస్టయి న మంత్రులు ఇంకా కేబినెట్‌లో వుండడం ఏమిటని బిజెపి నేతలు విమర్శిస్తుండడంతో సిసోడియా, సత్యేంద్ర జైన్‌లు తమ మంత్రి పదవులకు రాజీనామా చేయగా వీ టిని కేజ్రీవాల్ ఆమోదం తెలిపారు. వీరిద్దరి రాజీనామాతో ఢిల్లీ కేబినెట్‌లో సిఎంగా అరవింద్ కేజ్రీవాల్‌తో పాటు కేవలం ఐదుగురు మంత్రులు మాత్రమే వున్నారు. తా జా పరిణామాల నేపథ్యంలో నాలుగైదు రోజుల్లో ఢిల్లీ మంత్రివర్గ విస్తరణ జరిగే వీలుందని వార్తలు వినవస్తున్నాయి.

# 'విరూపాక్ష' టీజర్‌కు పవర్‌స్టార్ ప్రశంస

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్ హీరోగా నటిస్తున్న లేటెస్ట్ మిస్టిక్ థ్రిల్లర్ విరూపాక్ష.. ప్రముఖ నిర్మాణ సంస్థలు శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర ఎల్ఎల్‌పి, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్‌పై ఈ సినిమా రూపొందుతోంది.. కార్తిక్ దండు దర్శకుడిగా బాపినీడు.బి. సమర్పణలో ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సంయుక్తా మీనన హీరోయిన్‌గా నటిస్తోంది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రం ఏప్రిల్ 21న పాన్ ఇండియా మూవీగా రిలీజ్‌కు సన్నద్ధమవుతోంది.. స్టార్ డైరెక్టర్ సుకుమార్ ఈచిత్రానికి స్క్రీన్‌ప్లే అందిస్తున్నారుఎ. ఈమూవీ టీజర్‌ను మార్చి 1న విడుదల చేస్తున్నారు. పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్ ప్రత్యేకంగా ఈ టీజర్‌ను వీక్షించారు. టీజర్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, ఎంటైర్ యూనిట్‌కు ఆయన ప్రశంసలు అందించారు. సినిమా చాలా పెద్ద వజియం సాధించాలన్నారు. చిత్ర నిర్మాత



బివిఎస్ఎన్ ప్రసాద్ మాట్లాడుతూ, మా బ్యానర్‌లోవచ్చిన బ్లాక్‌బసటర్ మూవీ అత్తారింటికి దారేది హీరో పవర్‌స్టార్ పవన్‌కల్యాణ్‌గారు ఇపుడు మా మూవీ విరూపాక్ష ట్రైలర్‌నచూశారని అన్నారు. ఆయనకెంతో నచ్చిందన్నారు. ఈ టీజర్‌ను తొలిసారిగా ఆయనకు చూపించటం జరిగిందన్నారు. మాకు చాలా ఆనందంగా ఉందన్నారు. అయననుంచి వచ్చిన ప్రశంసలు మాకెంతో ఎనర్జీని ఇచ్చాయన్నారు. ఇప్పటి వరకు తేజ్ చేసిన సినిమాలకు పూర్తిభిన్నమైన మూవీ అన్నారు. సరికొత్తగా ఉంటుందన్నారు. ఏప్రిల్ 21న పాన్‌ఇండియా మూవీగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సినిమాను రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.

# 'సూర్యాపేట్ జంక్షన్' ఐటమ్‌సాంగ్

యోగ లక్ష్మి ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై అనిల్‌కుమార్ ఎన్.శ్రీనివాసరావు సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రానికి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈశ్వర్ హీరోగా నైనా సర్వార్ హీరోయిన్‌గా ఐటమ్‌సాంగ్ గర్ల్ పూజ అభిమన్యు సింగ్ విలన్‌గా నటిస్తున్న చిత్రం సూర్యాపేట్ జంక్షన్.. ఈచిత్రం ఐటమ్ సాంగ్ సిసిసి కప్ విన్నర్స్ చేతులమీదుగా విడుదలైంది.. ఈ కార్యక్రమానికి సిసిసి టాలీవుడ్ టీం బాలీవుడ్ టీం సిసిసి అధ్యక్షుడు షకీల్,



ఈచిత్రం హీరో ఈశ్వర్, హీరోయిన్ నైన సర్వార్ ఐటమ్‌సాంగ్ గర్ల్ పూజా, హరిష్ పాల్గొన్నారు. హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, ఈచిత్రం త్వరలోరిలీజ్‌కు రెడీ అవుతోందన్నారు.. ప్రమోషన్స్‌లో భాగంగా మ్యాచింగ్ సాంగ్ ఓన్ కంపోజ్‌లో రీల్ చేసి మా యోగ లక్ష్మి ఆర్ట్స్ క్రియేషన్స్ సోషల్ మీడియా అకౌంట్‌కు టాగ్ చేయాలన్నారు. దానికంటే ముందు మా టీజర్‌ను వాళ్ల సోషల్‌మీడియా అకౌంట్‌లో పోస్ట్ చేసి రిజిస్టర్ అవ్వాలన్నారు. అలా చేసిన టాప్ రీచ్ వచ్చిన వీడియోకి రూ.లక్ష నగదు బహుమతి , ఫస్ట్ బెస్ట్ రీల్ చేసిన 10 వీడియోస్‌కు ఒక్కొక్కరికి రూ.10 వేలు, సెకండ్ బెస్ట్ 10 రీల్స్‌కు ఒక్కొక్కరికి రూ.5వేలు ఇవ్వబడుతుందన్నారు. ఈ కాంటెస్ట్ రీల్స్‌ను 10 రోజులలోపు పంపించాలని అన్నారు. కార్యక్రమంలో నైనా సర్వార్, పూజా తదితరులు పాల్గొన్నారు..

# 'సక్సెస్ వచ్చిన తర్వాతే అసలు లైఫ్ స్టార్ట్'


ప్రముఖ దర్శకుడు ఎస్వీ కృష్ణారెడ్డి తాజాగా తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆర్గానిక్ మామ హైబ్రిడ్ అల్లుడు'.. నటకిరీటి డాక్టర్ రాజేంద్రప్రసాద్, మీనా ప్రధానపాత్రల్లో నటిస్తున్నారు. కె.అచ్చిరెడ్డి సమర్పణలో అమ్ము క్రియేషన్స్ , కల్పన చిత్ర పతాకంపై శ్రీమతి కోనేరుకల్పన నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో సోహెల్, మృణాళిని జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి ఎస్వీకృష్ణారెడ్డి మాటలు కూడ రాశారు. మార్చి 3న ఈచిత్రంప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈసందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్‌ను



ఘనంగా నిర్వహించారు. ఇదే వేదికపై ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ కుమారుడు పుట్టినరోజు వేడుక కేక్‌ను కట్‌చేశారు. చిత్ర దర్శకుడు ఎస్వీకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ట్రైలర్ చూసిన ఇక్కడుననవారు వారు కొట్టిన చప్పట్లతో సినిమా విజయంపై మరింత విశ్వాసం పెరిగిందన్నారు. ఈచిత్రంలో విశేషాలు ఉన్నాయని అన్నారు. ప్రేక్షకుల్ని నవ్వుల్లో ముంచెత్తటానికి ప్రతి క్యారెక్టర్ రాసుకోవటం జరిగిందన్నారు. తెరపై పాత్రలు మిమ్మల్ని నవ్విస్తుంటే.. మీరు నవ్వుతూ ఉంటే చూడాలని నేను మార్చి 3వతేదీ కోసం ఎదురుచూస్తున్నానని అన్నారు. ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్ మాట్లాడుతూ, టీజర్ చాలా బాగా ఆకట్టుకుందని అన్నారు. తరాలు మారొచ్చేమో కానీ, సినిమా అనేది నిరంతరం సాగే ప్రపంచమన్నారు. సినిమా అనేది ఒక పరుగు లాంటిదని పేర్కొన్నారు. భావాన్ని బట్టి యాక్షన్ సన్నివేశాన్ని బట్టి సంగీతం ఇవి ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటాయన్నారు.. యూనిట్‌కు అల్‌దిబెస్ట్ అని అన్నారు. కార్యక్రమంలో చిత్ర సమర్పకుడు, ప్రముఖ నిర్మాత కె.అచ్చిరెడ్డి, హీరో సోహైల్, విలక్షణ నటుడు అజయ్‌ఘోష్, సంతోషం అధినేత, నిర్మాత సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, తదితరులు మాట్లాడారు.

# ముద్దుగుమ్మ కష్టం ఫలించింది

ఉర్ఫీ జావేద్.. సోషల్‌మీడియా ఫాలోవర్స్‌కు ఈమె గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు.. చిత్ర, విచిత్ర కాస్ట్యూమ్స్, వేషధారణతో ఆమె అభిమానులకు నిత్యం టచ్‌లోనే ఉంటుందనే సంగతి తెలిసిందే. అయితే ఈ కాస్ట్యూమ్స్ ధారణపై ప్రశంసలతోపాటు విమర్శలు వస్తుంటాయి.. అందుకేనేమో ఏకంగా అమ్మడికి ఇన్‌స్టాలో ఏకంగా 4.1 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. వెండితెర, బుల్లితెర, వెబ్‌సిరీస్‌ల్లో కన్పించకపోయినా ఆమెకు అనూహ్య ఫాలోయింగ్ ఉందంటే విశేషమే. ఇదిలా ఉంచితే , తాజాగా ఈభామ దేశంలోనే ప్రముఖ డిజైనర్ అబు జానీ సందీప్ భోస్లా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపికైంది.. ఇప్పటిదాకా విచిత్ర కాస్ట్యూమ్స్ ధరించి అభిమానులను



సంపాదించుకున్న ఉర్ఫీ ఇపుడు డీసెంట్ కాస్ట్యూమ్స్‌తో అందాల విందు వడ్డించనుంది. .తాజాగా బంగారు వర్ణంలో డిజైనర్‌తో ఆమె మెరుపులు చిందించిన ఫొటో ఒకటి ఇపుడు తెగవైరలవుతోంది.

# హాటీ విత్ హాట్‌డ్రెస్..

అందాల ముద్దుగుమ్మ కియారా అద్వానీ.. తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమైన పేరు. 2014లో ఫగ్లీ సినిమాతో ఆమె బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చారు. ఆ తర్వాత రెండేళ్ల గ్యాప్ తీసుకుని 2016-17లో రెండు చిత్రాల్లో నటించి మెప్పించారామె.. భరత్ అనే నేను.. సినిమాతో ఈ హాట్ బ్యూటీ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది.. తక్కువ కాలంలోనే ఎనలేని స్టార్‌డమ్‌ను సొంతం చేసుకుంది.. తాజాగా ఆమె రెడ్‌కలర్ డ్రెస్‌మెరిస్తూ ఫొటోలకు ఫోజులిచ్చింది. ప్రస్తుతం ఈఫొటోలు వైరల్ అవుతున్నాయి. దీంతో నెటిజన్లు హాటీ విత్ హాట్‌డ్రెస్..అంటూ కామెంట్లు పెడుతున్నారు. మరో వైపు ఇన్‌స్టా వేదికగానే 28.5 మిలియన్ల మంది ఫాలో వర్లు ఉన్నారు. ప్రియుడిని వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే.




# ప్రేమ, విధేయత కలిసినపుడు కుటుంబమే అన్నిటికంటే పెద్ద 'బలగం'

దిల్‌రాజు ప్రొడక్షన్స్ శిరీష్ సమర్పణలో హర్షిత్‌రెడ్డి , హన్షిత నిర్మిస్నుత్న చిత్రం బలగం.. ప్రియదర్శి, కావ్యా కళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు ప్రధాన తారాగణంగా నటిస్తున్నారు. వేణు ఎల్దండి దర్శకత్వం వహించారు. ఈసినిమా సెన్సార్ కార్య క్రమాలను పూర్తిచేసుకుని, యు సర్టిఫికెట్ అందుకుంది.. ఇపుడు మేకర్స్ బలగం సినిమాను మార్చి 3న రిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశ్శారు. విజయ్ దేవరకొండ చేతుల మీదుగా రిలీజ్ చేసిన ఈ ట్రైలర్ ఇపుడు సోషల్‌మీడియాలో అందరినీ ఆకట్టుకుంటోంది.. ఈ



ట్రైలర్‌లో ముఖ్యంగా ఊరి వాతావరణం, కల్మషం లేని మనస్తత్వాలను చూపించారు. ఇక ఊరి మనుషులకు ఉండే పంతాలు, పట్టింపులను చక్కగా చూపించారు. హీరో హీరోయిననడుల ప్రేమకథ కూడ కొత్తగా కన్పిస్తోంది.. ఊరిలోని ఓ ఇంట్లో అశుభం జరిగితే, ఊరంతా ఎలా స్పందిస్తుంది.. బంధుగణం ఎలా ప్రవర్తిస్తుంది.. అంటూ ఈట్రైలర్‌లో ఎంతో చక్కగా చూపించారు.. మీరేమైనా మనుషులేనారా. ఇజ్జత్ పోతాంది కదరా.. వంటి డైలాగులు ఆకట్టుకుంటున్నాయి.. ఈ ట్రైలర్ రిలీజ్ చేసిన అనంతరం విజయ్ దేవరకొండ మాట్లాడారు. ట్రైలర్ బాగుందన్నారు. యూనిట్‌కు కంగ్రాట్స్ అన్నారు. తెలంగాణ నేపథ్యాన్ని ఎంతో సహజంగా చూపించారని అన్నారు. దిల్‌రాజు మాట్లాడుతూ, కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ బ్యానర్‌ను స్థాపించినట్టు తెలిపారు. బలగం సినిమా అందరినీ కదిలిస్తుందని, కొత్తగా అన్పిస్తుందన్నారు. ఈచిత్రం మార్చి3న థియేటర్లలోకి రానుందని అన్నారు. ఈచిత్రంలో ప్రియదర్శి, కావ్యాకళ్యాణ్‌రామ్, సుధాకర్‌రెడ్డి, మురళీధర్‌గౌడ్ తదితరులు నటిస్తున్నారు.

# 'భూతద్ధం భాస్కర్ నారాయణ'

విభిన్నమైన మంచి చిత్రాల్లో నటిస్తూ నటుడిగా తనకుంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో శివ కందుకూరి.. ప్రసుత్తం ఒక ఆసక్తికరమైన సినిమాతో ప్రేక్షకులను అలరించనున్నారు.. శివ



కందుకూరి హీరోగా రాశీ సింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ'. ఈ సినిమాను స్నేహల్ జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు.. ఇదివరకే రిలీజైన మోషన్ పోస్టర్‌తో అంచనాలను పెంచింది ఈచిత్రం .. అలాగే ఈచిత్రం టీజర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది. ఈ టీజర్ మొదటి నుంచి చివరి వరకు ఆసక్తికరంగా సాగింది.. ఈసినిమాలో శివ కందుకూరి డిటెక్టివ్‌గా కన్పించనున్నారు. మంచి కథతో పాటు అద్భుతమైన విజువల్స్ అదిరిపోయే బ్యాగ్రౌండ్ స్కోర్‌తో ఈ టీజర్‌న ప్రెజెంట్ చేశారు. తాజాగా ఈచిత్రంన ఉంచి డప్పుకొట్టి చెప్పుకోనా.. అనే సాంగ్‌ను విడుదల చేశారు. ఈసినిమాకు విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ఈచిత్రం మార్చి31న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఉపేంద్ర 'కబ్జ' నుంచి మరోసాంగ్

ఇండియన్ రియల్‌స్టార్ ఉపేంద్ర హీరోగా నటిస్తున్న పాన్‌ఇండియా మూవీ 'కబ్జ'. పునీత్ రాజ్ కుమార్ జయంతి సందర్భంగా మార్చి 17న తెలుగు, కన్నడ, హిందీ, తమిళ, మలయాళ భాషల్లో వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ లెవల్‌లో విడుదల చేస్తున్నారు. ఇప్పటికే ఈసినిమా నుంచి రెండు పాటలు, టీజర్ విడుదలై మంచి స్పందన అందుకున్నాయి.. ప్రేక్షకులు సినిమాను ఎపుడు చూద్దామా? అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.. ప్రమోషనల్ యాక్టివిటీస్ శరవేగంగా జరుగుతు న్నాయి. తాజాగా ఈ మూవీ మూడో పాటగా పల్లి పల్లి బెల్లంపల్లి.. అనే పాటను యూనిట్ విడుదల చేసింది.. తొలి పాటను హైదరాబాద్, రెండో పాటు చెన్నై,లో గ్రాండ్‌గా విడుదల చేశారు. మూడో పాటను దర్శకుడు, నిర్మాత ఆర్. చంద్రు తన హోం టౌన్ షిడ్ల గట్టలో విడుదల చేశారు. భారీ ఎత్తున ఈ వెంట్‌ను నిర్వహించి ఆడియెన్స్ సమక్షంలోనే ఈసాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్‌వుడ్



కింగ్ శివరాజ్‌కుమార్ చేతులమీదుగా పాట విడుదలైంది.. ఆరోగ్యశాఖ మంత్రి కె.సుధాకర్, మాజీ మంత్రి హెచ్‌ఎం. రెవన్న, నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ ఆనంద్ పండిట్, కోప్రొడ్యూసర్ అలంకార్ పాండియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ పాట పక్కా మాస్ సాంగ్‌గా ఉంది. ఉపేంద్ర, తాన్యా హోప్ ఈపాటలో నర్తించారు. రవిబస్రూర్ సంగీతం అందించారు. ఈ పాటను తెలుగులో చంద్ర బోస్ రాశారు. శివరాజ్‌కుమార్ మాట్లాడుతూ, ఈసినిమాలో తాను కూడ భాగం అయినందుకు ఆనందంగా ఉందన్నారు. ఈ మూవీ కూడ కచ్చితంగా బ్లాక్‌బస్టర్ అవుతుందన్నారు. ఉపేంద్ర మాట్లాడుతూ, ఈమూవీకి రవి బస్రూర్ రియల్ హీరో అన్నారు. మాస్, క్లాస్, మెలోడీలతో అద్భుతమైన సంగీతం అందించారని అన్నారు. అలాగే ఆర్.చంద్రు ఈసినిమాతో ఓ ఫెస్టివల్‌ను క్రియేట్ చేశారని అన్నారు. ఇప్పటి వరకు చంద్రు ఎక్కడా కథనురివీల్ చేయలేదని, అదే సినిమాకు మెయిన్ హైలెట్ అన్నారు. శ్రియశరణ్ తదితరులు మాట్లాడారు.

# 'సామజవరగమన' గ్లింప్స్ విడుదల

హీరో శ్రీవిష్ణు మొదటి నుంచి విభిన్నమైన జోనర్‌లతో అలరిస్తూ ఉన్నారు. అయితే శ్రీవిష్ణు బిగ్గెస్ట్ స్ట్రెంత్ కామెడీ.. చాలా కాలం తర్వాత వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో సామజవరగమన అనే హోల్సమ్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు శ్రీవిష్ణు.. అనిల్ సుంకర



సగర్వంగా సమర్పిస్తున్న ఈచిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్ మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈసి నిమా లో శ్రీవిష్ణుకు జోడీగా రెబా మోనికా జాన్ నటిస్తోం ది.. శ్రీ విష్ణుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, సామజవరగమన మేకర్స్ ఒక గ్లింప్స్‌ను విడుదల చేశ్శారు.. వీడియో ఆహ్లాదకరమైన సంగీతంతో ప్రారంభమవుతుం ది.. తన గర్ల్ ఫ్రెండ్ వివాహం చేసుకోవాలని సిద్ధపడిన శ్రీవిష్ణు కు ఒక సమస్య ఎదురవు తోంది.. సామజవరగమన యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన పూర్తిఫ్యామిలీ ఎంటర్ టైనర్ అని గ్లింప్స్ గ్యారెంటీ ఇస్తుంది. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్ చాలా బాగుంది.. చాలా మంది కమెడియన్స్ ఉండటం వల్ల సినిమాలో తగినంత ఎంటర్ టైన్‌మెంట్ ఉంటుందని భరోసా ఇస్తోంది.. రామ్ అబ్బరాజు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్టుతో ముందుకు వచ్చారు.. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈసినిమా ఈ ఏడాది వేసవిలో విడుదల కానుంది..

# నా వల్ల 10మందికి మంచి జరిగితే అదే చాలు: ఆలీ

ప్రముఖ నటుడు, ఎపి సమాచారశాఖ ముఖ్యసలహాదారు ఆలీ మంగళవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. గత ఏడాది ఆస్ట్రేలియాలో జరిగిన కార్యక్రమలో గెస్ట్‌గా వెళ్లటం జరిగిందని, అక్కడ మన తెలుగువారంతా ఒకేమాట మీద ఉంటూ ఎంతో మందికి సాయం చేయటం నా కళ్లారా చూశానని అన్నారు. అపుడు అక్కడున్న తెలుగువారు విష్ణురెడ్డి, శశి కొలికండతో మాట్లాడానని, ఇంత మంచి పనిచేస్తున్నారు కదా అదే మన తెలుగువారికి చేయొచ్చు కదా అని



అన్నానని పేర్కొన్నారు. అందుకు వారు సరే అన్నారని, అయితే దాదాపు 60 మందికి పూఏగా వచ్చి ఎలా సాయం చేయాలని అడిగారని అన్నారు. అపుడు నేను కొన్ని సలహాలు ఇచ్చానని, కట్‌చేస్తే 9 నెలల తర్వాత ఆర్వేన్సిస్ ఎండి, సిఇఒ శశిగారు కంపెనీకి సంబంధించి ఆస్ట్రేలియన్ బ్రూస్ మ్యాన్‌ఫీల్డ్ ఇండియాకు తీసుకుని వచ్చారన్నారు. బాగా చదువుకుని ప్రతిభ ఉండి డబ్బులేక ఇబ్బంది పడే ఎంతోమందికి సాయం చేయటానికి ఇక్కడకు వచ్చారన్నారు. నావల్ల ఒక పది కుటుంబాలకు మంచి జరిగినా పర్వాలేదని అన్పించిందన్నారు. అందుకే ఆర్వేన్సిస్ కంపెనీకి ఇండియా బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేయటానికి మీ ముందుకు వచ్చానని అన్నారు. కార్యక్రమంలో ఆర్వేన్సిస్ సిఇఒ డైరెక్టర్ శశిధర్ కొలికండ మాట్లాడుతూ మా టీం అంతా మార్చి, 3,4 తేదీల్లో వైజాగ్‌లో జరిగే ఇన్వెస్ట్‌మెంట్ బిజినెస్ సమ్మిట్‌కు హాజరవుతున్నామని తెలిపారు. బ్రూస్ మాట్లాడుతూ, ఆలీగారి వంటివారు మా కంపెనీకి అండగా నిలబడటం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఆర్వేన్సిస్ హెడ్ ఆఫ్ ఆపరేషన్స్ సుకన్య కంభంపాటి తదితరులుపాల్గొన్నారు.

## హత్యకు పాల్పడిన నిందుతులు అరెస్టు



రణస్థలం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని పైడిభీమవరం పంచాయతీ పరిధిలో గల వరిశాం గ్రామ సమీపంలో ఆదివారం జరిగిన హత్యా ఘటన వివాహేతర సంబంధం కారణంగానే ప్రియుడుతో కలిసి భర్త జీరు బాలకృష్ణను భార్య జీరు సునీత పథకం ప్రకారమే హత్య చేయించినట్లు శ్రీకాకుళం డిఎస్పీ ఎమ్ మహేంద్ర తెలిపారు. హత్యకు పాల్పడిన నిందుతులను సోమవారం మండల కేంద్రంజెఆర్‌పురం పోలీస్‌స్టేషన్‌లో సిఐ ఆదాం, ఎస్ఐ రాజేష్ సమక్షంలో అరెస్టు చేశారు. రెండేళ్లుగా కంబాల వెంకటరమణతో అక్రమ సంబంధం సాగిస్తున్న నిందుతురాలు సునీత తన అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త బాలకృష్ణను హత్య చేయాలని పథకం వేసింది. ప్రియుడు వెంకటరమణ తన స్నేహితులు కొర్లాపు దుర్గాప్రసాద్ (అఖిల్), రోకలి రాములతో కలిసి ఈ హత్య చేశారు. బాలకృష్ణ హత్య కేసును పక్కా ఆధారాలతో కొన్ని గంటల్లోనే ఛేదించిన జెఆర్‌పురం సిఐ ఆదాం, ఎస్ఐ రాజేష్‌తో పాటు పోలీస్ సిబ్బందిన డిఎస్పీ అభినందించారు. అరెస్టు చేసిన నిందుతులను రిమాండ్‌కు తరలిస్తున్నట్లు డిఎస్పీ తెలిపారు

## బిజెపి అభ్యర్ధి మాధవ్‌ను గెలిపించండి



రణస్థలం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ బిజెపి మద్దతు అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన పివిఎన్ మాధవ్‌ను గెలిపించాలని బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎచ్చెర్ల ఇన్‌చార్జ్ నడుకుదిటి ఈశ్వరరావు సూచన మేరకు ఆపార్టీ నాయకులు జీరు గురునాధ్‌రెడ్డి,పతివాడ పైడినా యుడు సోమవారం మండలంలోని నారువ, అక్కయ్యపాలేం,మెంటాడ, గొల్లపేట, దోనిపేట గ్రామాల్లో ఇంటింటిప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర పట్టభద్రుల సమస్యలపై బిజెపి మద్దతు అభ్యర్థి మాధవ్ అవగాహ కలిగి ఉన్నారని గతంలో ఆయన ఎమ్మెల్సీగా శాసనమండలిలో పట్టభద్రుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు ఆలోచనతో సమర్థుడైన మాధవ్‌కు ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకుడుజీరు సూరప్పన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆమదాలవలసలో ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా...?



ఆమదాలవలస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఆమదాలవలస పురపాలక సంఘంలో ఖాళీగా జాగా కనిపిస్తే తెల్లవారే సరికి ఆ స్థలాన్ని అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. మున్సిపాలిటీలో గత మూడు సంవత్సరాల నుంచి ఇదే పనిగా అక్రమార్కులు పెట్టుకున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీలో కొందరు చోటా నాయకులు అధికారులను మభ్యపెట్టి రాత్రికి రాత్రే స్థలాలను కబ్జా చేస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. కొందరూ ద్వితీయశ్రేణి నాయకులు అయ్య చెప్పాడని, అమ్మ చెప్పిందని, బాబు చెప్పాడని వారి పేర్లు చెప్పుకుని రాత్రికి రాత్రి పలు స్థలాలను ఆక్రమించి బడ్డీలు ఏర్పాటు చేస్తున్నారని పలువురు అధికారులు ఆరోపణ. కొందరు అధికార పార్టీ నాయకులు ఖాళీ జాగా కనిపిస్తే అక్కడ ఒక పాక అయిన రాత్రి సమయంలో వేయక నిద్రపోవడం లేదని ఆ పార్టీ నాయకులే బహిరంగంగా చెప్పుకుంటున్నారు. ఇటీవల ఆమదాలవలస మున్సిపాలిటీలో ఈ అక్రమాలు ఎక్కువయ్యాయని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. గతంలో ప్రభుత్వ స్థలాలకు రక్షణగా అధికారులు నిలిచారు కాని నేడు అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం వల్ల అక్రమార్కులు అడ్డూ అదుపు లేకుండా పోయిందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల పెద్ద చెరువుకు ఆనుకుని ఉన్న ప్రదేశం మొత్తం కబ్జా చేశారు. మరికొద్ది రోజుల్లో ఆ చెరువు మొత్తం కబ్జా చేయడానికి పలువురు సిద్ధంగా ఉన్నారు. గతంలో ట్రెజర్ ఆవరణలో వైకాపాకి చెందిన వ్యక్తి అక్రమించి బడ్డీ ఏర్పాటుచేశారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీ ఆవరణలో, హెల్త్‌సెంటర్ ఆవరణలో చాలా వరకు ఆక్రమణలకు గురైంది. అంతే కాకుండా గత రెండు రోజుల నుంచి శ్రీపోలపోలమ్మ ఆవరణలో ఆక్రమణలకు పథకం సిద్ధం చేస్తున్నారు. అలాగే గత రెండు రోజుల కిందట నలుగురు వైకాపా సానుభూతిపరులకు నాలుగు బడ్డీలు ఆక్రమించి ఏర్పాటు చేశారు. జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఆమదాలవలసలో ఆక్రమణలు గురౌతున్నాయని వీటిపై జిల్లా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకుని ఆక్రమణలు అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## తెలుగు ఇండియన్ ఐడల్ ప్రోగ్రాంకి బిఎస్ఎఫ్ జవాన్



మందస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలో పొత్తంగి గ్రామానికి చెందిన నగిరి చక్రపాణి ఆహా టీవీలో ప్రసారమయ్యే తెలుగు ఐడల్ ప్రోగ్రాంకి ఎంపికయ్యారు. చక్రపాణి ఉద్యోగరీత్యా బిఎస్ఎఫ్ జవాన్. గ్రామంలో ఉన్న ఆలయం పైన కూడా పాటలు రాసి పాడటం జరిగింది. ప్రస్తుతం ఆయన మూడు నెలల పాటు సెలవులో ఉండి ఆహా టీవీలో ప్రసారమయ్యే తెలుగు ఇండియన్ ఐడిల్ కార్యక్రమానికి వెళ్లడం జరుగుతుంది. చక్రపాణి గొంతు చాలా బాగుంటుందని గ్రామస్తులు మరియు పెద్దలు కొనియాడారు.

## సిరిపురం ఉన్నత పాఠశాలలో సైన్ దినోత్సవం



మందస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పొత్తంగి సిరిపురం ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా సర్ సీవీరామన్ చిత్రపటానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు సిబ్బంది పూలమాలతో అలంకరించారు. అనంతరం పాఠశాలలో పని చేస్తున్న సైన్స్ ఉపాధ్యా యులను ఘనంగా సత్కరించారు. సైన్స్ యొక్క గొప్పదనాన్ని గూర్చి ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పరీక్షను నిర్వహించి అందులో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్. విశ్వనాధం సైన్స్ ఉపాధ్యాయులు ఎస్.సోమనాధ్, ఎస్.నారాయణరావు, తనూజ, హరితా రాణి మరియు ఇతర ఉపాధ్యాయులు కరుణాకర్, భీమారావు, సుశాంత్‌కుమార్ రౌళో, ఢిల్లీ, బాబూరావు, శశి, రమణారావు, మోహనరావు, రుద్రయ్య, వేణుగోపాల్, తుంబేశ్వర చౌదరి మరియు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## డిజిపురం హైస్కూల్‌లో విజ్ఞాన దిన వేడుకలు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం దండుగోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ విజ్ఞాన దినం వేడుకలు నిర్వహించారు. సైన్స్ ఉపాధ్యాయులు వీరభద్రరావు, ఆదికేశవరెడ్డి, జి.లక్ష్మిల ఆధ్వర్యంలో ఈ విజ్ఞాన దినం ఘనంగా నిర్వహించారు. మొదట పాఠశాలలోని జాతీయ నాయకుల విగ్రహాలకు, సి.వి.రామన్ చిత్రపటానికి పుష్పమాలాలంకృతులను ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య చేశారు. ఈ సందర్భంగా అన్ని తరగతుల విద్యార్థులు చేసిన ప్రాజెక్టుల ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రాజెక్టులలో బిందు సేద్యం, ఎత్తిపోతల పథకం, హైడ్రాలిక్ బ్రిడ్జి, సహజ దీపం, వర్షపునీరు సంరక్షణ, భూకంపం అలెర్ట్ అలారం, పవనవిద్యుత్, సెక్యూరిటీ అలారం, ప్రొజెక్టర్ రక్షిత మంచినీటి పథకం, అగ్నిపర్వతం నమూనా, పౌష్టిక ఆహారం, జంతు ప్రదర్శనశాల నమూనా, విండ్‌మిల్, వర్షపు నీటి సంరక్షణ, సైన్స్ రంగ వల్లికలు వంటి 59 సైన్స్ వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. ఈ ప్రదర్శనను తిలకించడానికి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వడ్డితాండ్ర, కాశీపురం, బృందావనం, కోటపాడు, కొత్తూరు, దండుగోపాలపురం పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు వచ్చి తిలకించారు. విద్యార్థులు సైన్స్ అనే అక్షర ఆకృతిలో కూర్చుని సైన్స్ పట్ల వారికి గల మక్కువను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.జానకిరామయ్య మాట్లాడుతూ పాఠశాలలో ఇటువంటి ప్రదర్శనలు నిర్వహించడం వలన విద్యార్థులలో ఆలోచన శక్తి, తార్కిక భావనలు అలవడి, పరిశీలనా శక్తి, ప్రశ్నించే తత్వం అలవడుతుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన క్విజ్, వ్యాసరచనలో మంచి ప్రదర్శన కనబర్చిన వారికి ఉత్తమ ప్రాజెక్టులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కరరావు, లక్ష్మీకాంతం, భవాని, సూర్యకాంతం, సునీత,పార్వతి, అరుణశ్రీ, ఉమ, చిన్నారావు, రాము, అప్పలరాజు, మార్కండేయులు, సిఆర్‌పి గిరి, రోజా కృష్ణవేణి, శివ, పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## వైకాపా ఎమ్మెల్సీల్ని గెలిపించండి



మందస, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

శ్రీకాకుళం జిల్లాలో ఎన్నో ఏళ్ల నుంచి బిసిలు బడుగు, బలహీన వర్గాలైన మత్స్యకార, యాదవ సామాజికవర్గానికి చెందిన ఓట్లుని రాజకీయంగా తెలుగుదేశం పార్టీ వాడుకుని వదిలేయడమే తప్పు? వాళ్లకి రాజ్యాధికారం కల్పించాలని ఒక్కసారి కూడా ఆలోచన చేయలేదు. కానీ వైఎస్సార్ సీపీ అధినేత సిఎం జగన్మోహన్‌రెడ్డి 2019లో అణగారిన వర్గానికి చెందిన మత్స్యకారులలో ఒకరైన మంత్రి డాక్టర్ అప్పలరాజు చట్టసభల్లోకి అవకాశం ఇచ్చారు. నేడు యాదవ సామాజికవర్గానికి చెందిన నర్తు రామారావు స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చి చట్టసభల్లో అడుగు పెట్టిస్తున్న ఘనత కేవలం వైఎస్సార్‌సీపీకే సాధ్యం అయ్యింది. దయచేసి విజ్ఞతతో ఉన్న గ్రాడ్యుయేట్ ఓటరు మహాశయులారా మార్చి 13న జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో జగనన్న సెలెక్ట్ చేసిన వైఎస్సార్ సీపీ అభ్యర్థులకి మీరు మనం కలిసి ఓట్లు వేసి గెలిపించి విశాఖపట్నం రాజధానికి ముందుగా సిఎంకు గిఫ్ట్‌గా వైఎస్సార్ హార్టికల్చర్ యూనివర్శిటీ మెంబర్ బత్తిన లక్ష్మణ్ వైకాపా కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## టీడీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడను గెలిపించండి



కొత్తూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీడీపీ తరపున ఉత్తరాంధ్ర పట్టభద్రుల బరిలో పోటీ చేస్తున్న వేపాడ చిరంజీవికి మీ యొక్క మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని గూనభద్ర యూనిట్ ఇన్‌చార్జ్ చింతాడ కోటేశ్వరరావు కోరారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒండ్రుజోల, కలిగాం, గులివిందలపేట, గూనభద్ర నిర్వాసిత కాలనీల్లోపర్యటించి ఓటర్లను కలిసి అభ్యర్థించారు. ముఖ్యంగా వైసీపీ పాలకులు అనుసరిస్తున్న ఆరాచక విధానాలు, ఉద్యోగ, కార్మిక వ్యతిరేక చర్యలను ఓటర్లకు వివరించారు. ప్రభుత్వ తీరును ప్రశ్నించడంతో పాటు సమస్యల పరిష్కారానికి పాటుపడే వేపాడను ఎమ్మెల్సీగా పెద్దల సభకు పంపించాలని సమాజంలో నిరుద్యోగుల బాధలు ఉద్యోగ మరియు పెన్షనర్ల సమస్యలు కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు బాధలు మొదలగు అంశాలతో పాటు వారి సమస్యలు పరిష్కార దిశగా అడుగులు వేస్తారని తెలిపారు. కార్యక్రమంలో కుంచాల దాసు, చోడవరపు లోకేష్, శివకేశవ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు



జలుమూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని జలుమూరు బాయ్స్ స్కూల్, కెజిబివి, యలమంచిలి ప్రధానోపాధ్యాయులు సిహెచ్.గోవిందరావు, శారదాదేవి, రఘుమాస్టారు పలు ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు మండలంలో జరిపినట్లు ఎంఇఓ బమ్మిడి మాధవరావు తెలిపారు. ఎంఇఓ గోవిందరావు, శారద రఘుమాస్టారు మాట్లాడుతూ భౌతిక శాస్త్రంలో భారత కీర్తి బావుటను ఎగురవేసి భారతదేశపు వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబెల్ బహుమతి విజేతగా అన్నింటికీ మించి భారతరత్నగా మనందరికీ సుపరిచితుడు. చంద్రశేఖర్ వెంకటరామన్ (సివిరామన్). జాతీయ విజ్ఞాన దినోత్సవం ఈ రోజునే సైన్స్‌డే పేర్కొనడమైనది. ప్రతి ఏడాది ఫిబ్రవరి 28 తేదీన సైన్స్‌డేగా జరుపుకుంటున్నామని తెలిపారు. 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్నారన్నారు. ఈ కార్యక్రమంలోపలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు వేణుగోపాలరావు, సిఆర్‌పి వైకుంఠరావు, ఆయా పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని శ్రీజగన్నాధపురం పంచాయతీకి అభివృద్ధి పనులకు కోటి రూపాయల నిధులు మంజూరైనట్లు నూక సత్యరాజు తెలిపారు. గతంలో అమరావతిలో టెక్కలి నియోజకవర్గం స్థాయి జరిగిన వర్క్‌షాప్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని కోటి రూపాయల నిధులు అడగడం జరిగిందని, అందుకు ఆయన స్పందిస్తూ నిధులు మంజూరు చేశారన్నారు. అందుకు గాను పంచాయతీ ప్రజల తరపున ముఖ్యమంత్రికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్‌కు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## కన్నీటి వీడ్కోలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళి ఈఓ రఘుపాత్రుని యోగేశ్వరరావు ఆదివారం రాత్రి మండలంలోని కిష్టిపురం కూడలిలో రోడ్డు ప్రమాదానికి గురై సోమవారం శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూమృతి చెందారు. అందరిలో కలివిడిగా ఉండే ఆయన మరణవార్త విని సహచర ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు జీర్ణించుకోలేకపోయారు. తన నివాసం టెక్కలిలోని ఎన్‌టిఆర్ నగర్‌కు మృతదేహం తీసుకు రాగా అప్పటికే వందలాది మంది చేరుకుని కన్నీటి వీడ్కోలు పలికారు. ఆయన విధులు నిర్వహించిన కోటబొమ్మాళి నుంచి తన స్నేహితులు పెద్దసంఖ్యలో తరలి వెళ్లారు. స్నేహితులు కడసారి చూసేందుకు వెళ్లిన వారంతా కన్నీరుమున్నీరయ్యారు. తన నివాసం టెక్కలిలోను, ఇటుకోటబొమ్మాళిలో విషాద చాయలు అలముకున్నాయి. పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు నివాళులు అర్పించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## మన్మధరావును సన్మానిస్తున్న వైవి సుబ్బారెడ్డి



జలుమూరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని పాగోడు, సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు దామ మన్మధరావును జిల్లా వైఎస్సార్ పంచాయతీ రాజ్ చాంబర్ అధ్యక్షులుగా సిఎం జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమింపబడినట్లు పాఠకులకు తెల్సిందే. మంగళవారం టీటీడీ చైర్మన్, రీజనల్ కోఆర్డినేటర్ అయిన వై.వి.సుబ్బారెడ్డి, విద్యాశాఖామంత్రి బొత్స సత్యన్నారాయణ, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసు, జిల్లా వైఎస్సార్ పార్టీ పంచాయతీరాజ్ అధ్యక్షులు దామ మన్మధరావును సన్మానం చేశారు. దామ మన్మధరావు మాట్లాడుతూ తన మీద ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించిన జిల్లా వైసీపీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాసుకు, రాష్ట్ర రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు, స్పీకర్ తమ్మినేని సీతారాంకు, మత్స్యశాఖ మంత్రి సీదిరి అప్పలరాజుకు, జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ, ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, ఇన్‌చార్జిలకు కృతజ్ఞతలు తెలుపుతూ మరింత బాధ్యతగా పని చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ఘనంగా సైన్స్‌డే వేడుకలు



సోంపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సోంపేట మండలంలో అన్ని పాఠశాలలో ఈరోజు సైన్స్‌డే వేడుకలు జరుపుకున్నారని మండల విద్యాశాఖాధికారి ఎస్.జోరాడు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా బారువ పంచాయతీలో ఉన్న అన్ని పాఠశాలలు విద్యార్థులు స్థానికబారువ రెగ్యులర్ పాఠశాలలో జరిగిన సైన్స్‌డే వేడుకలలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా విశ్రాంత ఉపాధ్యాయులు వై.విశ్వనాధ ం ఆధ్వర్యంలో జరిగిన నాణాలు ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఒక శాస్త్రసవేత్త కావాలి



నరసన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నరసన్నపేటలోని పలు విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రముఖ భారతీయ భౌతిక శాస్త్రవేత్త సర్ సివిరామన్ నోబెల్ బహుమతి పొందిన తేదీన జాతీయ వైజ్ఞానిక దినంగా ఫిబ్రవరి 28న విద్యార్థులు పలు వైజ్ఞానిక ప్రదర్శనలతో తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శించడం పరిపాటి. అందులో భాగంగా నరసన్నపేటలోని స్థానిక విజ్ఞాన్ విద్యానికేతన్, శ్రీజ్ఞానజ్యోతి స్కూల్, గీతాంజలి స్కూల్, విశ్వభారతి స్కూల్, జ్ఞానజ్యోతి స్కూల్, శర్వాణి స్కూల్, సాయిగాయత్రి స్కూల్, మినర్వా స్కూల్ నందు విద్యార్థిని విద్యార్థులు విశేషంగా పలు వైజ్ఞానిక ప్రదర్శనలు చేశారు. ఆయా సంస్థల యాజమాన్యాలు కూడా ప్రతిభ పాటవాలను ప్రదర్శించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ ప్రతి విద్యార్థి భవిష్యత్తులో ఒక శాస్త్రవేత్త కావాలని అందుకు ఇప్పటి నుంచే నూతనంగా ఆలోచించే సామర్థ్యాల్ని నైపుణ్యాన్ని కలిగి ఉండాలని సూచించారు.

## ఘనంగా పలు విద్యాసంస్థల్లో సైన్స్‌డే వేడుకలు



నరసన్నపేట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నరసన్నపేట మండలంలోని పలు పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చోడవరం ఎంపియుపి పాఠశాలలోని ప్రధానోపాధ్యాయిని రాజాపు దమయంతి సహోపాధ్యాయుడు యు.అప్పారావులు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. స్థానిక సత్యవరం హై స్కూల్ నందు హెచ్‌ఎం కృష్ణంరాజు ఇతర ఉపాధ్యాయు లు శాంతి, కృష్ణమూర్తి, కేశవరావు, భీమారావు, అమ్మినాయుడు, సునీత, పెద్దవాడు సమక్షంలో విద్యార్థులు రకరకాల సైన్స్ ప్రయోగాలను నిర్వహించి వివరించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థులకు అభినందించారు.

## కాకరాపల్లి థర్మల్ మృతులకు జనసేన నివాళులు



సంతబొమ్మాళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం పోతినాయుడుపేట గ్రామంలో 2011 ఫిబ్రవరి 28న జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన ఉద్యమకారులకు అమరుల స్థూపం వద్ద టెక్కలి జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో జనసేన నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ జీఓ నెంబరు 1108ని వెంటనేరద్దు చేయాలని ఉద్యమకారులపై అక్రమంగా బనాయించిన పోలీసు కేసులను భేషరతుగా ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో తన పాదయాత్రలో భాగంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఆనాడు టెక్కలిలో 2018 డిసెంబర్ 21న ఈ ప్రాంత పర్యటనలో ఈ ప్రాంత వాసులకు ఇదే హామీ ఇచ్చారని నేడు వారు అధికారంలోకి వచ్చి సుమారు నాలుగు సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు హామీలు నెరవేర్చలేదని డిమాండ్ చేశారు. తమ జనసేన ప్రభుత్వం వచ్చిన వెంటనే 1108 జీవోను రద్దు చేసి ఉద్యమకారులపై పెట్టిన కేసులను కూడా రద్దు చేస్తామని కణితి కిరణ్ తెలిపారు. ఉద్యమకారుడుగా గొప్పలు చెప్పుకున్న దువ్వాడ శ్రీనివాస్ తన ప్రభుత్వంలో తనపైన కేసులు కొట్టి వేయించుకున్నాడు తప్ప ఉద్యమకారులు కేసులు ఉపసంహరించకపోవడం చాలా బాధాకరమని ప్రభుత్వం వెంటనే స్పందించి 1108 జీఓను రద్దు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేడాడ త్రివేణి, లింగూడు కుమారస్వామి, అబోతు వెంకటరమణ, మెట్ట నరేష్, కొత్తూరు హరి, టెక్కలి నియోజకవర్గంలోని నాలుగు మండలాల జనసేన నాయకులు, ఎంపీటీసీ అభ్యర్థులు వార్డు మెంబర్లు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరికి జాతీయస్థాయి అవార్డు



రేగిడి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయస్థాయిలో సారాబాయి టీచర్ సైంటిస్ట్ అవార్డుకి రేగిడి సైన్స్ ఉపాధ్యాయిని బూరవెల్లి ఉమామహేశ్వరి ఎంపికయ్యారు. దేశవ్యాప్తంగా వేలాది మంది ఉపాధ్యాయులు పోటీ పడిన సారాభాయి టీచర్ సైంటిస్ట్ నేషనల్ అవార్డుకు జిల్లా పరిషత్ రేగిడి ఆమదాలవలస ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయిని బూరవెల్లి ఉమామహేశ్వరి ఎంపిక పట్ల మండల విద్యాశాఖాధికారి ఎం.వరప్రసాదరావు, హెచ్‌ఎం రామినాయుడు, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రామినాయుడు అవార్డు గ్రహీత ఉమామహేశ్వరి స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి జాతీయ, రాష్ట్రస్థాయిలో పాఠశాల స్థాయిలో ఆమె చేపడుతున్న వివిధ కార్యక్రమాలను ఇస్రో, డిఎస్‌టి అలాగే ఎన్‌సిఈఆర్‌టి సైంటిస్టులు జ్యూరీ సభ్యులుగా ఇంటర్వ్యూ నిర్వహించి ఈ అవార్డుకు ఎంపిక చేశారని తెలిపారు. ఈ అవార్డుకు మూడు స్థాయిలలో ఎంపిక ప్రక్రియ ఆన్‌లైన్‌లో నిర్వహించారు. ఈ మేరకు అవార్డు గ్రహీత ఉమామహేశ్వరి మాట్లాడుతూ జాతీయస్థాయిలో అవార్డు అందుకున్నందుకు చాలా ఆనందంగా ఉందని స్కూల్ యొక్క పేరు ప్రతిష్టలు మరింతగా తెచ్చే విధంగా కృషి చేస్తానని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కీర్తిప్రతిష్టలను దేశ వ్యాప్తంగా ఇనుమడింపజేసినందుకు ఎంఇఓ వరప్రసాదరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రామినాయుడు, సిబ్బంది, జిల్లా సైన్స్ ఆఫీసర్ కృష్ణారావు, వివిఎం స్టేట్ కోఆర్డినేటర్ ఎ.పున్నయ్య, రేగిడి గ్రామ సర్పంచ్ కమిడి రవిశంకర్, విద్యాకమిటీ చైర్మన్ ఎం.రామకృష్ణ, తదితరులు అవార్డు గ్రహీత ఉమామహేశ్వరికి అభినందించారు.

శ్రీకాకుళం వార్త 25 Glorious years



## సురక్షితంగా ప్రయాణించండి



వీరఘట్టం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రోడ్డుపై ప్రయాణించేవారు సురక్షితంగా గమ్యానికి చేరుకునే విధంగా డ్రైవింగ్ చేయాలని వీరఘట్టం పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఎం.హరికృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక బస్టాండ్ ఆవరణలో వాహనాలను తనిఖీ చేసిన సందర్భంగా మాట్లాడారు. కుటుంబానికి ఆసరాగా ఉండేందుకు రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రిబుల్ రైడింగ్ చేయవద్దని వేగ నియంత్రణ పాటించాలని అన్నారు. లైసెన్స్, ఇన్సు రెన్స్‌లు లేకుండా వాహనాలు నడపవద్దని, వేగ నియంత్రణ పాటించాలని అన్నారు. మైనర్ బాలురుకు వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు. తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీ చేసి వాహనాల పత్రాలను పరిశీలించారు.

## చైతన్యదీపిక క్విజ్‌పోటీలు



కవిటి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కవిటి మండలం రాజపురంలో శ్రీశయన చైతన్య యువజన సంఘం 30వ వార్షికోత్సవం సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. బొరివంక, రాజపురం, బెలగాం పాఠశాలలు విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దేవాడ మోహనరావు, మరిడి చిన్నప్పన్న, నూకరాజు, హేమాచలం, బల్ల జానకిరావు, సోమేశ్వరరావు, సాయిరాజ్, భాస్కరరావు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విజ్ఞాన ప్రదర్శనలు



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

జాతీయ సైన్స్‌డే సందర్భంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించిన విజ్ఞాన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. లొద్దపుట్టి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే సందర్భంగా తిరుమల రావు, వెంకటరావు, బాకి ఢిల్లీరావులను సన్మానించారు. కార్యక్రమంలో లక్ష్మీబాయి, హేమంతరావు, సబిత, మురళీధర్, జనార్ధన, జయలక్ష్మి పాల్గొన్నారు. స్వర్ణభారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో సైన్స్‌డే ప్రాజెక్టులు ఆకట్టుకున్నాయి. చైర్మన్ చాట్ల తులసీదాస్‌రెడ్డి సీవీరామన్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఎంఇఓ కె.అప్పారావు పాల్గొని 51 ప్రాజెక్టులు పరిశీలించారు. ఎజె కేశవ బృందాలు రెండు స్థానాలు కైవసం చేసుకోగా 24 ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. రమేష్, సందీప్‌మంజు, జ్యోతి, విజయలక్ష్మి, వాణి, జగదీష్, ధర్మరాజు, రవిశంకర్, భిర్లంగి ఉన్నత పాఠశాలలో సైన్స్‌డే వేడుకలు నిర్వహించారు. కొళిగాం స్కూల్‌లో హెచ్‌ఎం కె.శేషగిరిరావు ఆధ్వర్యంలో 30 ప్రాజెక్టులు ప్రదర్శించారు. మశాఖపురం, కొళిగాం, సైదాలపుట్టుగ విజేతలుగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నరేంద్రనాధ్ పట్నాయక్, రాణిబెహరా, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు. రత్తకన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ రొబిన్ కుమార్ పాడి ఆధ్వర్యంలో సైన్స్‌డే వేడుకలునిర్వహించారు. కార్యక్రమంలో సంతోష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. జ్ఞానభారతి ఇంగ్లీష్‌మీడియం స్కూల్‌లో సెక్రటరీ జోహార్‌ఖాన్ ఆధ్వర్యంలో సైన్స్‌డే వేడుకలు ఘనంగా జరిగాయి. శాంతినికేతన్ ఇంగ్లీష్‌మీడియం స్కూల్ ఆవరణలో చైర్మన్ దక్కత కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సైన్స్‌డే వేడుకలు నిర్వహించారు. సైన్స్ ఎగ్జిబిషన్‌ను ప్రదర్శించారు. ఎంఇఓ కె.అప్పారావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పూరి, సురేఖ, పద్మజ, శ్రీధర్, యశోద, శాంతి, త్రిష, లక్ష్మినారాయణ, నవ్య, తదితరులు పాల్గొన్నారు. ఎం.తోటూరు సత్యసాయి స్కూల్‌లో సైన్స్ ఎగ్జిబిషన్ ఆకట్టుకుంది. రవీంద్రభారతి పాఠశాలలో హెచ్‌ఎం గేదెల కన్నంనాయుడు ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు.

## చైన్ స్నాచింగ్ కేసును ఛేధించిన పోలీసులు



పాలకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పాలకొండ నగరపంచాయతీ ఇటీవల జరిగిన చైన్ స్నాచింగ్ కేసును ఛేధించి మరోమారు పాలకొండ పోలీసుల ఘనతను నిరూపించుకున్నారు. పంచాయతీ పరిధిలో ముదునూరు వారి వీధిలో ఒక మహిళ ఇంట్లో నాలుగు తులాల బంగారు చైన్‌ను దొంగిలించిన కేసులో ఎన్‌కె రాజపురం గ్రామానికి చెందిన మంతిన మణికంఠగా గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు మంగళవారం డిఎస్‌పి క్రిష్ణారావు విలేకర్ల సమావేశం నిర్వహించి చోరీ వివరాలను వెల్లడించారు. మణికంఠ ఇల్లు అద్దెకు కావాలని వచ్చి ఆమెకు నీళ్ల అడిగి ఆమె నీళ్ల తెస్తున్న సమయంలో మెడలో వున్న చైన్‌ను లాక్కువెల్లడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు దృష్టిలో పెట్టగా పాలకొండ సిఐ మురళీధర్ ఆధ్వర్యంలో టీంలు ఏర్పాటు చేసి కేసును ఛేధించామన్నారు. ఈ కేసును ఛేదించడంలో కృషిచేసిన సిసి రాజేష్, హోంగార్డు రమేష్, ఎఎస్ఐ శంకరరావు, సిసిఎస్, పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ దామోదరరావులను ఆయన అభినందించారు. అలాగే ఆన్‌లైన్‌లో లోన్‌లు ఇస్తామని నమ్మించి మోసం చేసినట్టు సబ్‌డివిజన్ పరిధిల 15 కేసులు నమోదు అయినట్టు అలాంటి వాటిని ప్రజలు నమ్మరాదని హితవు పలికారు. మైనర్లు డ్రైవింగ్ చేయడం వల్ల జరిగిన ప్రమాదాలు అధికమవుతున్నాయని, అటువంటి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే అధిక లోడ్‌తో వెల్లే వాహనాలపై చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్ట చేశారు. కార్యక్రమంలో సిఐ మురళీధర్, ఎస్ఐ శివప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

## ముదురుతున్న నీలమ్మకాలనీ రహదారి సమస్య



పాలకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పాలకొండ పట్టణంలో గత రెండు రోజులుగా రహదారి సమస్య వివాదం ముదురుతోంది. ఇటు అధికారులు గాని, అటు ప్రజాప్రతినిధులు గాని ఈ రహదారి సమస్యపై స్పందిచకపోవడంతో స్థానికులు సోమవారం రాత్రి సమావేశమై తమ ఆందోళనను వ్యక్తం చేశారు. నీలమ్మకాలనీ, ఆంజనేయ కాలనీల మధ్య ఈ రహదారి మార్గం వుండడంతో అనునిత్యం కాంప్లెక్స్‌కు, మెయిన్‌రోడ్డుకు ప్రజలు వచ్చేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ఇదే విషయమై స్థానిక కౌన్సిలర్‌తో పాటు పలువురు ఈ సమస్య పరిష్కారం కోసం ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. స్థల హక్కుదారులు స్థలం తమదంటూ రహదారి మార్గం కావాలంటే ప్రస్తుతం వున్న ధర ల ప్రకారం తమకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేయడంతో స్థానికులంతా తమకు తోచిన విరాళాలతో ఇచ్చేందుకు ముందుకు వస్తున్నారు. అయితే కాలనీలో ఎటువంటి గృహనిర్మాణాలైనా చేపట్టినపుడు ప్రజలు వెల్లేందుకు మార్గం లేకుండా చేయడం అమానుషమని, దీనిపై స్థానిక ప్రజాప్రతినిధులు కలుగజేసుకొని తమకు న్యాయం చేయాలని పెద్దలు కోరుతున్నారు. అలాగే పంచాయతీ కమిషనర్ ఇదే విషయమై దృష్టిసారించి స్థానికులకు న్యాయం చేయాలని కోరుతున్నారు. లేకుంటే ఈ రహదారి సమస్యపై కోర్టుకు వెల్లేందుకు కూడా సిద్దంగా వున్నట్టు స్థానికులు తెలుపుతున్నారు.

## మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్సీ కోడ్ ఉల్లంఘన!



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ప్రస్తుతం శాసనమండలి ఎన్నికల కోడ్ అమలులో ఉంటుండగా నిబంధనలకు విరుద్ధంగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించి కోడ్ ఉల్లంఘన జరిగింది. నెలవారీ మున్సిపల్ సాధారణ సమావేశం తప్పనిసరిగా నిర్వహించాలి. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నట్లయితే సమావేశం నిర్వహించి వాయిదా వేయాలి. అభివృద్ధి పనులకు ఆమోదం తెల్పకుండా ఎటువంటి చర్చ లేకుండా ముగించాలి. నెలలో ఒక సమావేశం నిర్వహించినట్లయితే కౌన్సిల్ సభ్యులకు గౌరవ వేతనం చెల్లించకూడదు. ఈ నేపథ్యంలో మంగళవారం నెల చివరిరోజు కావడంతో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్‌పిలక రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగింది. కమిషనర్ ఎన్.రమేష్ సమావేశంలో పాల్గొన్నారు. మున్సిపల్ అజెండాలో పలు అంశాలు ఉన్నాయి. వీటికి తోడు టేబుల్ అజెండా కూడా ఉండడం గమనార్హం. మీడియాకు సమాచారం లేకుండా రహస్యంగా సమావేశం నిర్వహించారు. ఈ విషయమై కమిషనర్, చైర్‌పర్సన్‌లను ప్రశ్నించగా కలెక్టర్ ఆదేశాలతో అనుమతి తీసుకుని సమావేశంనిర్వహిస్తున్నట్లు చెప్పారు. వాస్తవానికి అజెండాలో మున్సిపల్ బజారుగుత్త, వీధిగుత్త, ఆశీల్ల వసూలు, వేలంపాటల అంశం పొందుపరిచారు. ఈ అంశాన్ని వాయిదా వేసినట్లయితే మరో మూడుసాధారణ సమావేశాల వరకు అజెండాలోకి తీసుకు రాకూడదు. అలా వాయిదా వేస్తే వచ్చే నెలలో ఆశీల్ల వసూళ్లకు వేలం పాటలు నిర్వహించే అవకాశం మూడు నెలల వరకు కోల్పోతారు. మున్సిపాలిటీలో ముఖ్యమైన తాగునీటి సరఫరా వంటి అత్యవసర అంశాలు ప్రజా అవసరాలు దృష్ట్యా చేపట్టాల్సి ఉంది.

## తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



ఇచ్ఛాపురం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వేపాడ చిరంజీవి విజయం కోరుతూ ఆ పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధి 37వ బూత్‌లో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కాళ్ల జయదేవ్, పట్టణ ఐటిడిపి అధ్యక్షులు సాలిన జగదీష్, 17వ వార్డు ఇన్‌చార్జ్ జన్నెల సంతోష్‌కుమార్‌లు ప్రచారం నిర్వహించారు. బాలకృష్ణాపురం, పాయితారి, కొళిగాం పంచాయతీల పరిధిలో సాడి సహదేవరెడ్డి, మేరుగు సూర్యనారాయణ, సాడి ఢిల్లీ దక్కత రామారావు, కురస్వామి, శంకర్, లోహిదాసు, గణపతి, తదితరులు ప్రచారం నిర్వహించారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సాలిన ఢిల్లీ వేపాడ చిరంజీవికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

1-3Pg10:Layout 1 3/1/23 12:38 AM Page 1





# సిరీస్‌పై ఫోకస్ పెంచిన టీమిండియా

## నేడు ఇండోర్‌లో ఆసీస్‌తో మూడో టెస్ట్

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కీలకమైన మూడో టెస్టు బుధవారం ఇండోర్‌లో ప్రారంభం అవుతోంది. రెండుజట్లు ఇప్పటికే ఇండోర్‌లో తీవ్రస్థాయి కసరత్తుల్లో నిమగ్నం అయ్యాయి. ఇపుడు క్రికెట్‌ఫాన్స్ దృష్టిమొత్తం ఇండోర్‌స్టేడియంకు మారింది. మూడో టెస్టుపైనే రెండుజట్లు హోరాహోరీ పోరుకు దిగుతున్నాయి. ఇప్పటికే తొలిరెండు టెస్టుల్లో నెగ్గిన భారత్ సిరీస్‌పై కన్నేసింది. మూడో టెస్టులో నెగ్గినా లేదా డ్రాచేసుకున్న బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీ భారత్‌ఖాతాలోచేరుతుంది. తొలిరెండు మ్యాచ్‌ల్లోనూ ఓడిన ఆస్ట్రేలియా సిరీస్‌సొంతంచేసుకునే అవకాశాన్ని కోల్పోయింది. అయితే డ్రాచేసే అవకాశం మాత్రం ఉంది. అయితే వారి ఫామ్‌ను బట్టిచూస్తే ఇది కష్టమనే చెప్పాలి. మూడో టెస్టుకు ప్యాట్‌కమిన్స్ దూరం కావడంతో స్టీవ్‌స్మిత్ కెప్టెన్‌గా కొనసాగుతున్నాడు. భారత టీమ్‌లో కెఎల్‌రాహుల్‌పై ఇపుడు పెద్ద డిబేట్‌నడుస్తోంది. వరుసగా విఫలం అవుతున్న రాహుల్‌ను పక్కనపెట్టిన సూపర్‌ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్‌గిల్‌కు అవకాశం ఇవ్వాలని అభిమానులు కోరుతున్నారు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ఆడిన మూడు ఇన్నింగ్స్‌లో రాహుల్‌కేవలం 38 పరుగులుమాత్రమేచేసాడు. మరోవైపు ఈ ఏడాదిసెంచరీలమీద సెంచరీలుచేసిన శుబ్‌మన్‌గిల్‌మాత్రం బెంచ్‌కేపరిమితం అయ్యాడు. తొలిరెండు టెస్టులకు టీమిండియా వైస్‌కెప్టెన్‌గా ఉన్న రాహుల్‌ను ఆపదవినుంచి తప్పించారు. దాంతోమూడో టెస్టులో రాహుల్ ఆడేది అనుమానమే. అయితే మరో ఛాన్స్ ఇవ్వాలని భావిస్తే గిల్‌మరోసారి బెంచ్‌కే పరిమితం కావాల్సి ఉంటుంది. ఆస్ట్రేలియా టీమ్‌పరిస్థితికూడా సక్రమంగా లేదు. గాయాలతో జోష్ హేజిల్‌వుడ్, డేవిడ్ వార్నర్‌లు స్వదేశం వెళ్లిపోయారు. రెండో స్పిన్నర్‌గా వచ్చిన ఆగర్‌ను కూడా వెనక్కి పంపించారు. ఇక స్టీవ్‌స్మిత్, మార్నస్ లబుషేన్‌లు ఆశించినస్థాయిలో లేదు. సింపుల్‌గా చెప్పాలంటే ఆసీస్‌జట్టులో అయోమయపరిస్థితులున్నాయి. ఇక మూడో టెస్టులో జట్టుకు మార్పులుండే ఛాన్స్ ఉంది. కమిన్స్ స్థానంలో మిచెల్‌స్టార్క్, రెన్‌షా స్థానంలోగ్రీన్ తుదిజట్టులో ఆడే అవకాశం ఉంది. రెండో టెస్టులో ఆసీస్ కేవలం ఒక పేసర్‌తోమాత్రమే బరిలోకి దిగింది. ఇద్దరుపేసర్లతో బరిలోకి దిగాల్సివస్తేమాత్రం మాథ్యూఉనెమన్ స్థానంలో బొలాండ్ తుదిజట్టులో ఆడే అవకాశం ఉంది. ఇండోర్ వికెట్ తొలిరెండురోజులు పేసర్లకు అనుకూలించే అవకాశం ఉంది. తుదిజట్లపరంగా టీమిండియాలో రోహిత్‌శర్మ, శుభ్‌మన్‌గిల్/కెఎల్‌రాహుల్, పుజారా, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, శ్రీకర్‌భరత్, జడేజా, అక్షర్‌పటేల్, అశ్విన్, షమీ, సిరాజ్‌లుంటారు. ఇక ఆస్ట్రేలియా జట్టులో స్టీవ్‌స్మిత్ , ఉస్మాన్‌ఖవాజా, ట్రావిస్ హెడ్, మార్నస్ లబుషేన్, హ్యాండ్స్‌కాంబ్, గ్రీన్, క్యారీ, స్టార్క్, మర్ఫీ లయన్, బొలాండ్‌లు ఉంటారు.



# వాంఖడే స్టేడియంలో సచిన్ నిలువెత్తు విగ్రహం

**ముంబయి:** క్రికెట్ దేవుడుగా భావించే సచిన్‌టెండూల్కర్‌కు అరుదైన గౌరవం ఇవ్వాలని ముంబయి క్రికెట్ అసోసియేషన్‌నిర్ణయించింది. అందుకే ఇక్కడి వాంఖడే స్టేడియంలో సచిన్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటుచేస్తోంది. ఏప్రిల్ 24న సచిన్ 50వ జన్మదినం జరుపుకోనున్నాడు. ఇందుకు సరిగ్గా ఒక్కరోజు ముందు ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని ఎంసిఎ అధికారులు నిర్ణయించారు. భారత క్రికెట్‌కు ఎనలేని సేవచేసిన సచిన్‌కు కృతజ్ఞతగా ఈ విగ్రహం ఏర్పాటుచేస్తున్నట్లు వివరించారు. ఇందుకు సచిన్‌సైతం అంగీకరించాడు. విగ్రహాన్ని ఎక్కడ ఏర్పాటుచేయాలన్న అంశంపై ఇంకా నిర్ణయానికి రాలేదని ఎంసిఎ అధ్యక్షుడు అమోల్‌కాలే తెలిపారు. సచిన్ భారతరత్న అందుకున్న క్రీడాకారుడని, క్రికెట్‌కు ఏస్థాయిలో కృషిచేసాడో అందరికీ తెలుసునని అందుకే ఉడతాభక్తిగా ఆయన్ను ఇలా గౌరవించాలనిభావిస్తున్నట్లు తెలిపారు. వాంఖడే స్టేడియంలో ఇప్పటికే సచిన్ టెండూల్కర్ స్టాండ్ ఉంది. ఇక్కడే సచిన్ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఆడాడు. అంతేకాదు 2011లో వన్డే వరల్డ్‌కప్‌నెగ్గి తన చిరకాల వాంఛను సచిన్‌పూర్తిచేసింది కూడా ఇక్కడే. ఇలాసచిన్‌కెరీర్‌లో ఎన్నో మరిచిపోలేని ఘటనలకు సాక్షీభూతం అయిన వాంఖడే స్టేడియంలో ఇపుడు ఆతని నిలువెత్తు విగ్రహం ఏర్పాటు చేయడం విశేషం. దేశంలో ఇలాంటి విగ్రహాలు అత్యంత అరుదుగా మాత్రమే ఏర్పాటుచేస్తారు. నాగ్‌పూర్‌లోని విసిఎ స్టేడియం, ఆంధ్రలోని విడిసిఎ స్టేడియం, ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలలో మాజీ లెజెండ్ సికెనాయుడు విగ్రహం ఉంది. ఇండోర్‌లోని హోల్కర్‌స్టేడియంలోనే ఆసీస్ భారత్‌జట్లమధ్య మూడో టెసున టజరుగుతోంది. టెండూల్కర్ తన కెరీర్‌లో 200 టెస్టుమ్యాచ్‌లు 463వన్డేలు ఆడాడు. తన కెరీర్‌లో వందశతకాలు సాధించినఏకైక క్రికెటర్‌గా నిలిచాడు.

బోర్డర్‌గవాస్కర్ మూడోటెస్టుకోసం

# ఎర్రమట్టితో ఇండోర్‌పిచ్

**ఇండోర్:** బోర్డర్ గవాస్కర్ సిరీస్‌లో మూడో టెస్టు ఇండోర్ వేదికగా బుధవారం ప్రారంభం అవుతుంది. ధర్మశాల వేదికగా ఈ టెస్టు జరగాల్సి ఉన్నా బిసిసిఐ వేదికను ఇండోర్‌కు మార్చింది. తొలి రెండు టెస్టుల్లో భారత స్పిన్నర్ల దెబ్బకు గజగజలాడినఆసీస్‌కు ఇండోర్‌పిచ్ ఊరటనిచ్చేదిగా ఉంది. ఎర్రమట్టితోరూపొందించిన ఈపిచ్ పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. పర్యాటక జట్టుకు ఇది ఒక గుడ్‌న్యూస్. స్టీవ్‌స్మిత్ నేతృత్వంలో బరిలోకి దిగుతున్న ఆసీస్ మిచెల్‌స్టార్క్, కామెరాన్‌గ్రీన్ చేరికతో బలంగా మారింది. ఇక పిచ్‌పరంగాచూస్తే నాగ్‌పూర్, ఢిల్లీ పిచ్‌లతోపోలిస్తే



ఇండోర్‌పిచ్‌మీద బ్యాటింగ్‌చేయడాన్ని బ్యాటర్లు ఆస్వాదిస్తారు. ఇండోర్‌పిచ్‌ను ఎర్రమట్టితో రూపొందించడంతో తొలుత పేస్, బౌన్స్‌కు అనుకూలిస్తుంది. బ్యాటర్లకు కూడా పిచ్‌నుంచి సహకారం అందుతుంది. బౌన్సీ పిచ్‌ల మీద ఆడటం ఆసీస్ ఆటగాళ్లకు కొట్టిన పిండి. ఇండోర్‌లో మొదటి ఇన్నింగ్స్ సగటు 353 పరుగులుగా ఉంది. భారత్ ఆసీస్ మూడో టెస్టుకోసమే మధ్యప్రదేశ్‌క్రికెట్ అసోసియేషన్ ప్రత్యేకించి ముంబైనుంచి ఎర్రమట్టిని రప్పించి హోల్కర్‌స్టేడియంలో పిచ్‌ను రూపొందించింది. ఇటుకముక్కలతో ఈ ఎర్రమట్టిని తయారుచేసారు. ఉపరితలం గట్టిగా ఉండటంవల్ల బంతి ఎక్కువగా బౌన్స్ అవుతున్నది. ముంబయిలోని వాంఖడే, బ్రబౌర్న్ స్టేడియంలలోనూ బంతి ఇలాగే బౌన్స్ అవుతుంది.



# ఐపిఎల్‌సీజన్‌మొత్తం అందుబాటులో ఉంటా!: ఇంగ్లండ్‌కెప్టెన్ బెన్‌స్టోక్స్

**చెన్నై:** ఐపిఎల్ 2023సీజన్‌చివరి అంకం మ్యాచ్‌లకు అందుబాటులో ఉండబోడని జరుగుతున్న ప్రచారంపై చెన్నై సూపర్‌కింగ్స్ సూపర్‌రిచ్ క్రికెటర్ ఇంగ్లండ్ టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ స్పందించాడు. న్యూజిలాండ్‌తోరెండో టెస్టులో పరుగు తేడాతో ఓటమి అనంతరం స్టోక్స్ మాట్లాడుతూ తాను ఐపిఎల్ సీజన్ మొత్తానికి అందుబాటులో ఉంటానని వెల్లడించాడు. తన ప్రస్తుత శారీరక స్థితిపై సిఎస్‌కె కోచ్ స్టీఫెన్ ఫ్లెమ్మింగ్‌తో తరచూ మాట్లాడుతున్నానని, ఐపిఎల్‌కోసం ఫిట్‌గా ఉండేందుకు తీవ్రంగా శ్రమిస్తానని తెలిపాడు. తన మోకాలి సమస్యలపై కూడ ఆస్టోక్స్ వివరణ ఇచ్చాడు. దీర్ఘకాలంగా వేధిస్తున్న మోకాలి సమస్యలపై పోరాటంచేస్తున్నానని ఫిజియోలు డాక్టర్లసాయంతో పైచేయి సాధించి పదేళ్లకెరీర్‌లో వందశాతం తన పాత్రకు న్యాయంచేసానన్నాడు. ఐపిఎల్ తర్వాత తన దృష్టి మొత్తం యాషెస్ సిరీస్‌పైనే ఉంటుందని, ప్రతిష్టాత్మక సిరీస్‌లో బెస్ట్ స్ట్రోక్స్ ఇచ్చేందుకు కృషిచేస్తానన్నాడు. ఐపిఎల్ ఫైనల్‌మ్యాచ్‌జరిగే తేదీకి అంటే మే 28 సరిగ్గా నాలుగురోజుల తర్వాత జూన్ ఒకటవ తేదీనుంచి ఇంగ్లండ్ ఐర్లాండ్‌తో టెస్ట్‌మ్యాచ్ ఆడాల్సి ఉంది. ఆతర్వాత వెంటనేజూన్ 16వ తేదీనుంచి స్వదేశంలో ఆస్ట్రేలియాతో ఐదుమ్యాచ్‌ల యాషెస్‌సిరీస్ ఉంటుంది.

# భారత్ అధికారులను జీవితాంతం గుర్తుంచుకుంటా..!

## పాక్ దిగ్గజ ఫాస్ట్‌బౌలర్ వసీమ్ అక్రమ్



**కరాచి:** పాకిస్థాన్ ఫాస్ట్‌బౌలర్ దిగ్గజం వసీం అక్రమ్ తన భార్య చనిపోయినపుడు భారత్ అధికారులు స్పందించిన తీరు ఎన్నటికీ మరువలేనని వివరించాడు. అక్రమ్‌భార్య హుమా అక్రమ్ 2009లో చెన్నైలోని ఒక ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. నాటి అనుభవాలను గుర్తుచేసుకున్న అక్రమ్ భారత్ అధికారులు విశేషంగా స్పందించినట్లు తెలిపారు. తన భార్య గుండె, కిడ్నీ సమస్యలతో బాధపడుతుండటంతో అమ్ ఆమెను తీసుకుని 2009 అక్టోబరులో సింగపూర బయలుదేరారు. ఇంధనం నింపుకోడంకోసం విమానం చెన్నై ఎయిర్‌పోర్టులో దిగింది. ఆసమయంలోనే హుమా అపస్మారకస్థితిలోకి వెళ్లింది. ఆసమయంలో అక్రమ్ కన్నీటిపర్యంతం అయ్యాడు. భారత వీసా లేకపోవడంతో దిక్కుతోచనిస్థితిలోకి వెళ్లిపోయాడు. చెన్నై ఎయిర్‌పోర్టులోని కొందరు సెక్యూరిటీ అధికారులు, కస్టమ్స్ ఇమ్మిగ్రేషన్ అధికారులు అక్రమ్‌ను గుర్తుపట్టారు. వీసాగురించి బాధపడకండి ముందు మీభార్యను ఆసుపత్రికి తీసుకెళ్లండి వీసా సంగతి మేంచూస్తాం అని చెప్పారు. తన జీవిత చరిత్ర సుల్తాన్ ఎ మెమోయిర్ గురించి ఒక క్రీడా మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వెల్లడించారు. ఒక క్రికెటర్‌గా, ఒక మనిషిగా వారి సాయాన్ని నేనెప్పటికీ మరిచిపోలేనని అక్రమ్ తన జీవితచరిత్రలో రాసుకున్నాడు.



# టి20 ప్రపంచకప్‌కు భారత్ మహిళాజట్టు క్వాలిఫై!

**న్యూఢిల్లీ:** దక్షిణాఫ్రికాలో ముగిసిన మహిళల టి20 ప్రపంచకప్‌లో రెండు గ్రూప్‌లలో మొదటి మూడుస్థానాల్లో నిలిచిన జట్టు 2024 టి20 ప్రపంచకప్‌కు నేరుగా అర్హత సాధించాయి. ఇందులోభారత జట్టుకూడా ఉంది. గ్రూప్వన్‌నుంచి ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా గ్రూప్2నుంచి ఇంగ్లండ్, భారత్,వెస్టిండీస్ క్వాలిఫై అయ్యాయి. బంగ్లాదేశ్ వేదికగా జరిగే ఈమెగా టోర్నీలో మొత్తం పదిజట్లు పాల్గొంటాయి. ఇందులో ఆరుజట్లు నేరుగా క్వాలిఫైకాగా పాయింట్లపట్టికలో మెరుగైన స్థానంలో ఉన్న పాకిస్థాన్‌కూడా ఈటోర్నీకి అర్హత సాధించింది. ఆతిథ్య జట్టుగా బంగ్లాదేశ్ క్వాలిఫై అయింది. 2024 ఆరంభంలో జరిగే గ్లోబల్ క్వాలిఫయర్‌లో మిగిలిన రెండు బెర్తులు ఖరారవుతాయి. 2023 టి20 ప్రపంచకప్‌లో భారత్‌కు నిరాశే ఎదురయింది. కీలకమైన సెమీస్‌లో బలమైన ఆసీస్‌పై చివరివరకూ పోరాడి ఐదుపరుగులతేడాతో ఓటమి పాలయింది. దక్షిణాఫ్రికాతో టైటిల్‌పోరులో ఆస్ట్రేలియా 19 పరుగుల తేడాతో విజయంసాధించి ఆరోసారి ఛాంపియన్‌గా నిలతిచినసంగతి తెలిసిందే.

# బిలియనీర్ నంబర్‌వన్‌గా మళ్లీ ఎలాన్ మస్క్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** ప్రపంచ కుబేరుల జాబితాలో ఎలాన్ మస్క్ మరోసారి అగ్రస్థానానికి చేరారు. బ్లూమ్‌బెర్గ్ సూచి ప్రకారం సోమవారం మార్కెట్లు ముగిసే సమయానికి మస్క్ ఆస్తుల విలువ సుమారు 187.1 బిలియన్ డాలర్లకు చేరింది. దీంతోఆయన ఇప్పటి వరకు ప్రథమ స్థానంలో ఉన్న ఎల్‌విఎంహెచ్ చైర్మన్ బెర్నార్డ్ ఆర్నాల్ట్‌ను వెనక్కి నెట్టేసినట్లైంది. ప్రస్తుతం ఆర్నాల్ట్ ఆస్తుల విలువ 185.3 బిలియణ్ డాలర్లుగా ఉంది. తాజాగా టెస్లా షేర్ల విలువ పెరగడంతో మస్క్ మరోసారి ఈ సూచీలో అత్యున్నత స్థానానికి చేరారు. వాస్తవానికి గతేడాది నవంబరు-డిసెంబర్ మధ్యలో టెస్లా అధిపతి మస్క్ ఆస్తుల విలువ ఏకంగా 200 బిలియన్ డాలర్లు పతనమైంది. ఈ క్రమంలో చరిత్రలో అత్యంత భారీగా సంపదను కోల్పోయిన వ్యక్తిగా రికార్డు సృష్టించినట్లు గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ కూడా ప్రకటించింది. 2021లో నవంబర్‌లో 340 బిలియన్ డాలర్లున్న ఆస్తులు గతేడాది చివర్లో దాదాపు 137 బిలియన్ డారల్లకు పడిపోయాయి. దీంతో బెర్నార్డ్ ఆర్నాల్ట్ ప్రపంచ కుబేరుడి స్థానం దక్కించుకున్నారు. మస్క్ కంపెనీ టెస్లా షేర్లు కొవిడ్, చైనా లాక్‌డౌన్‌ల కారణంగా 65శాతం విలువ కోల్పోయాయి. 2022 సంవత్సరం టెస్లాకు అత్యంత దారుణంగా గడిచిందని నిపుణులు చెబుతున్నారు. ఆ కంపెనీ దాదాపు 700 బిలియన్ డాలర్లు కోల్పోయింది. మస్క్ గతేడాది మైక్రోబ్లాగింగ్ సైట్ ట్విట్టర్‌ను 44 బిలియన్ డాలర్లు వెచ్చించి కొనుగోలుచేశారు. అనంతరం దాని పునర్ వ్యవస్థీకరణపై దృష్టిపెట్టారు. ఆ సంస్థ



రోజుకు 4 మిలియన్ డాలర్లు కోల్పోతోందని నవంబర్‌లో ట్విట్టర్‌లో పేర్కొన్నారు. దీంతో వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టి దాదాపు 50శాతం మందికిపైగా ఉద్యోగులను తొలగించారు.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 28:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం కూడా నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల సంకేతాలతో ఉదయం లాభాల్లో మొదలైన దేశీయ సూచీలు, కొద్ది సేపటికే నష్టాల్లోకి మళ్లాయి. రోజంతా ఒడుదుడుకులకు లోనయ్యాయి. జిడిపి గణాంకాలు వెలువడనున్న నేపథ్యంలో మెటల్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. చివరికి సెన్సెక్స్ 326.23 పాయింట్ల క్షీణించి 58,962.12 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ కూడా 88.75 పాయింట్లు క్షీణించి 17,303.95 పాయింట్ల వద్ద నిలిచింది. ఎంఅండ్ఎం, ఏసియన్ పెయింట్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, అల్ట్రాటెక్ సిమెంట్, హెచ్‌డిఎఫ్‌సి వంటి షేర్లు లాభపడగా, టాటా స్టీల్, రిలయన్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇన్ఫోసిస్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. జీ ఎంటర్‌టైన్‌మెంట్ ఎంటర్‌ప్రైజెస్ షేర్లు మరోసారి పరుగులు పెట్టాయి. కంపెనీ దివాలా ప్రక్రియపై ఎన్‌సిఎల్‌ఎటి స్టే విధించడంతో ఎఫ్అండ్ఒ విభాగంలో నుంచి



తొలగించాలన్న నిర్ణయాన్ని ఎన్ఎస్ఇ ఉపసంహరించుకుంది. దీంతో సోమవారం 6.44 శాతం పెరగ్గా, మంగళవారం 6.26 శాతం మేర పుంజుకొని రూ.194.40 వద్ద నిలిచింది. అదానీ గ్యాస్, అదానీ ట్రాన్స్‌మిషన్ మినహా ఆ గ్రూపునకు చెందిన షేర్లు మంగళవారం లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు ఏకంగా 14.90శాతం లాభంతో రూ.177.85 పెరిగి రూ.1371 వద్ద స్థిర పడింది.

# వేదాంత షేరు పతనం

**ముంబై, ఫిబ్రవరి 28:** ప్రస్తుతం దేశంలోని చాలా కంపెనీలు తమ అప్పుల భారాన్ని తగ్గించుకోవడం కోసం సతమతమవుతున్నాయి. ఇటీవల అదానీ గ్రూప్ కంపెనీల విషయంలోనూ ఇన్వెస్టర్లు ఆందోళన చెందడానికి వెనుక అసలు కారణం కూడా అధిక రుణాలే. వరుసగా 8 ట్రేడింగ్ సెషన్ల నుంచి వేదాంత లిమిటెడ్ షేర్లు క్షీణించాయి. రానున్న కాలంలో గ్రూప్ 2 బిలియన్ డాలర్ల నిధులను సేకరించడం ప్రారంభం కానుందనే అంచనాల తరుణంలో స్టాక్ మంగళవారం ఏకంగా 9శాతం క్షీణించింది. ఇంట్రాడేలో ఈస్టాక్ 5.24 శాతం నష్టంలో రూ.272.30 వద్ద ట్రేడయింది. గత 8 రోజులుగా స్టాక్ ధర ఏకంగా 15శాతం పడిపోయింది. గ్లోబల్ రేటింగ్స్ సంస్థ ఎస్అండ్‌పి మైనింగ్ బిలియనీర్ అనిల్ అగర్వాల్ నేతృత్వంలోని వేదాంత రిసోర్సెస్ గురించి ఒక నివేదికలో పేర్కొంది. సమీప భవిష్యత్తులో కంపెనీ రెండు బిలియన్ డాలర్ల నిధులను సేకరించాలని చూస్తోందని అందులో తెలిపింది. దీని కోసం కంపెనీ ఇటీవల తన అంతర్జాతీయ జింక్ ఆస్తులను హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ విక్రయించాలని యోచిస్తోంది. అయితే దీనికి భారత ప్రభుత్వం అంగీకరించలేదు. కేంద్రం మోకాలు అడ్డుపెడితే కంపెనీ క్రెడిట్ రేటింగ్ వెంటనే ఒత్తిడిని ఎదుర్కోవాల్సి ఉంటుందని రేటింగ్‌సంస్థ స్పష్టం చేసింది. దాదాపు 20 యేళ్ల కిందట ప్రైవేటీకరించబడిన హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ కంపెనీలో కేంద్ర ప్రభుత్వానికి దాదాపు 29.54శాతం వాటా ఉంది. అందువల్ల వేదాంత రిసోర్సెస్ తన ఆస్తులను విక్రయించాలనే ప్లాన్‌కు ప్రభుత్వం అనుకూలంగా లేదు. ఆస్తుల మదింపుతో సహా ప్రభుత్వం అనేక ఆందోళనలను లేవనెత్తింది. ఈ ఆస్తులను వేదాంత రిసోర్సెస్ దాదాపు 3 బిలియన్ డాలర్లకు విక్రయించాలని చూస్తోంది.

# ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 9శాతానికి వడ్డీరేట్ల పెంపు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ఆర్‌బిఐ వరుసగా కీలక రెపో రేటును పెంచుతూ వస్తుండడం బ్యాంకు డిపాజిట్లను ఆకర్షణీయంగా మార్చేసింది. గతేడాది మే నుంచి ఇప్పటి వరకు ఆర్‌బిఐ రెపోరేటును 2.50 శాతం పెంచింది. బ్యాంకులు రుణాలు ఇచ్చేందుకు ఈ రేటు కీలకంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఫిక్స్‌డ్ డిపాజిట్ల రేట్లు కూడా రెపో రేటు ఆధారంగా చలిస్తుంటాయి. ప్రముఖ వాణిజ్య బ్యాంకుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లు 7శాతంగా ఉంటే, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు గరిష్టంగా 9శాతం వరకు ఆఫర్ చేస్తున్నాయి. యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు వివిధ కాల వ్యవధి కలిగిన ఎఫ్‌డిలపై 4.50-9శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు అయితే అర శాతం అధికరేటు లభిస్తుంది. అంటే గరిష్టంగా 9.50శాతం రేటుకు ఎఫ్‌డి చేసుకోవచ్చు. 1001 రోజుల డిపాజిట్‌పై ఈ రేటు అమల్లో ఉంది. ఇసాఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50శాతం నుంచి గరిష్టంగా 8.10 శాతం వరకు ఎఫ్‌డిలపై రేట్లను అమలు చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు అరశాతం అదనపు రేటు లభిస్తుంది. 999 రోజుల డిపాజిట్లపై 8.10 శాతం అమల్లో ఉంది. జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8.10 శాతం వరకు వివిధ కాలవ్యవధి డిపాజిట్లపై రేట్లను ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజన్లకు అరశాతం అధిక రేటు లభిస్తుంది. ఫిన్ కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు కనిష్టంగా 3శాతం, గరిష్టంగా 8.11శాతం రేటును ఎఫ్‌డిలపై ఆఫర్ చేస్తోంది. ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8శాతం వరకు అమల్లో ఉన్నాయి. 560 రోజుల డిపాజిట్‌పై 8శాతం రేటు పొందవచ్చు. సీనియర్ సిటిజన్లకు ఇదే డిపాజిట్‌పై 8.75శాతం రేటును ఆఫర్ చేస్తోంది. ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 8శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు 0.75శాతం అధిక రేటును ఆఫర్ చేస్తోంది. 700 రోజుల డిపాజిట్‌పై సాధారణ కస్టమర్లు 8శాతం, 60 యేళ్లు నిండిన వారు 8.75శాతం రేటును పొందవచ్చు. సూర్యోదయ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు 4.5శాతం నుంచి 8.51శాతం మధ్య రేట్లు అమల్లో ఉన్నాయి. సీనియర్ సిటిజన్లకు పావు శాతం అధిక రేటును ఇస్తోంది.




# వాణిజ్యం

# ఆర్‌బిఐ గవర్నర్‌తో బిల్ గేట్స్ చర్చలు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** ప్రపంచ కుబేరుల్లో ఒకరు, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు 'బిల్ గేట్స్ మంగళవారం ముంబైలో రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్‌ని కలిసి విస్తృత చర్చలు జరిపారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని ఆర్‌బిఐ ఒక ట్వీట్ ద్వారా తెలిపింది. మోస్ట్ పాపులర్ బిజినెస్ మ్యాన్ అయిన బిల్ గేట్స్ ఆరోగ్యం, విద్య, ఇతర రంగాలలో వ్యాపార అవకాశాలను అన్వేషించడానికి భారతదేశంలో ప్రత్యేక పర్యటనలో ఉన్నారు. ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే భారతదేశంలో వనరులు పుష్కలంగా ఉన్నాయి. ప్రతి రంగంలోనూ భారతదేశంలో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఎంతటి పెద్ద సమస్యలనైనా ఒకేసారి ఎదుర్కొనే సత్తా భారతదేశానికి ఉందని, అనేక విషయాల్లో ప్రపంచానికి భారత్ నాయకత్వం వహించగలదని కూడా బిల్ గేట్స్ ఇండియాను కొనియాడారు. భారత్‌ను చూస్తే భవిష్యత్తుపై ఆశ కలుగుతోందని, ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశమైనప్పటికీ, ప్రపంచానికి స్ఫూర్తిదాయకంగా నిలిచే పనులు ఎన్నో చేయగలుగుతోందని ఇటీవల గొప్పగా ప్రశంసించారు.



# 4.5 లక్షల కోట్లకు సెమీకండక్టర్ల మార్కెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28:** దేశీయంగా స్మార్ట్‌ఫోన్‌ల దగ్గరి నుంచి వేరబుల్ పరికరాల వరకు, కంప్యూటర్ల నుంచి డేటా స్టోరేజ్‌ల వరకు అన్ని రకాల ఉత్పత్తులకు భారీ గిరాకీ ఉంది. ఈ నేపథ్యంలో భారత సెమీకండక్టర్ మార్కెట్ 2026 నాటికి రూ.4.55 లక్షలకోట్లతో గణనీయమైన వృద్ధిని సాధించనుందని ఒక నివేదిక తెలిపింది. అంతర్జాతీయ మార్కెట్లలో నెలకొన్న డిమాండ్‌కు తోడు దేశీయంగా ప్రభుత్వం పిఎల్‌ఐ, డిఎల్‌ఐ వంటి పథకాల ద్వారా పెట్టుబడులను ఆకర్షిస్తున్న తరుణంలో ఈ వృద్ధిసాధ్యమని నివేదిక అభిప్రాయపడింది. ఇదేస్థాయి వృద్ధిని కొనసాగించడంవల్ల సెమీకండక్టర్ల గ్లోబల్ మార్కెట్లో భారత్ కీలకపాత్ర పోషించడంతో పాటు 2030 నాటికి రూ.7లక్షల కోట్లను అధిగమిస్తుందని తెలిపింది.

# కృత్రిమ మేధ రేసులో మెటా..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 28:** బిగ్ టెక్ కంపెనీల మధ్య ఏఐ వార్ మొదలైంది. ఇప్పటికే మైక్రోసాఫ్ట్ చాట్‌జిపిటితో ముందుకు వస్తుండగా, గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ బార్డ్ పేరిట చాట్‌జిపిటి తరహా ఏఐ టూల్‌ను అభివృద్ధిచేస్తోంది. ఈ విషయంలో తామేమీ తక్కువ కాదంటోంది ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా. ఇందుకోసం కంపెనీలో ఓ ఉన్నతస్థాయి ప్రొడక్ట్ గ్రూప్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు మెటా చీఫ్ ఎగ్జిక్యూటివ్ మార్గ్ జుకర్‌బర్గ్ తాజాగా ప్రకటించారు. ఇందులో భాగంగా తొలుత వాట్సాప్, ఇన్‌స్టాలో చాట్‌జిపిటి తరహా సేవలను అందుబాటులోకి తీసుకురానుంది. కృత్రిమ మేధకు సంబంధించి ఓ టీమ్‌ను ఏర్పాటు చేశామని, దానికి మెటా చీఫ్ ప్రొడక్ట్ ఆఫీసర్ క్రిస్ కాక్స్ నేతృత్వం వహిస్తారని జుకర్‌బర్గ్ తెలిపారు. ఈ టీమ్ భవిష్యత్‌లో వివిధ రూపాల్లో ప్రజలకు సంబంధించి అన్ని అవసరాలు తీర్చేవిధంగా ఏఐ పర్సనాస్‌ను రూపొందించనుందని తెలిపారు. ఇందుకోసం కొంత ఫౌండేషన్ వర్క్ అవసరమన్నారు. ప్రస్తుతానికి టెక్ట్స్, ఇమేజెస్, విడియో, బహుళ మోడల్ రూపంలో అందించగలిగే అవకాశాలను పరిశీలిస్తున్నామని తెలిపారు. ఓ వైపు మాంద్యం భయాలు వెంటాడుతుండడం, వృద్ధి నెమ్మదించడం వంటి కారణాలతో వేలాది ఉద్యోగాలను బిగ్ టెక్ కంపెనీలు తొలగిస్తున్నాయి. మరోవైపు ఏఐపైనా దృష్టిపెడుతున్నాయి. ఈ విషయంలో ఒకదాన్ని మించి మరొకటి పోటీపడుతున్నాయి. మైక్రోసాఫ్ట్ బింగ్ చాట్‌బాట్‌ను తీసుకురాగా, గూగుల్ కూడా బార్డ్‌ను ప్రకటించింది. స్నాప్‌చాట్ కూడా తమ యాప్‌లో చాట్‌జిపిటి తరహా బాట్‌ను జోడిస్తున్నట్లు ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942-271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.